www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

బుధవారం | 14-3-2018 | పేజీలు: 20 + 28 | వెల: రూ. 5.00 | సంపుటి: 58 సంచిక: 328 |
శ్రీహేవళంబినామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరరుతువు, ఫాల్గుణమాసం, బహుళపక్షం; తిథి: ద్వాదశి మ. 3.46 తదుపరి త్రయోదశి; నక్షత్రం: శ్రవణం మ. 3.06 తదుపరి ధనిష్ఠ; వర్జ్యం: రా. 7.27-9.11; దుర్ముహూర్తం: మ. 12.01-12.49; అమృతఘడియలు: తె. 5.54 ను.; రాహుకాలం: మ. 12.00-1.30; సూర్యోదయం: 6.28; సూర్యాస్తమయం: 6.22 | హైదరాబాద్ సిటీ

Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad | Bangalore and Chennai




లలితా జ్యువెల్లరిలో
వజ్రాభరణాల సంబరాలు!
ఉగాది శుభాకాంక్షలు
క్యారెట్
రూ.46000 నుంచి!
V.A గ్రాముకు రూ.975 మాత్రమే
100% Quality. E-F Colour Grade & VVS Clarity.
మా దగ్గర కొన్న వజ్రాభరణాలకు 100% ఎక్స్ఛేంజ్ చేసుకునే సౌకర్యం మరియు 85% క్యాష్‌బాక్ సౌకర్యం.
అన్ని వజ్రాభరణాలకు అంతర్జాతీయ స్థాయి సర్టిఫికెట్ అందజేస్తాం.
(Certified by Internationally Recognized Gemmology Bodies.)

వజ్రపు వ్యాసం (సెంట్లలో)	సాధారణంగా మార్కెట్‌లో వజ్రాల ధర (ఒక క్యారెట్‌కు)	వజ్రాల న్యాయమైన ధర (ఒక క్యారెట్‌కు)
0 నుంచి 0.0749	రూ.67000 నుంచి 76000	రూ.46000
0.0750 నుంచి 0.1349	రూ.76000 నుంచి 85000	రూ.66500
0.1350 నుంచి 0.1749	రూ.98500 నుంచి 105000	రూ.83000
0.1750 నుంచి 0.2249	రూ.108500 నుంచి 112000	రూ.94000

ధరలు సర్వదేశ ఎగుమతి దిగుమతులకు తగినట్లు నిర్ణయించబడతాయి.
మరెవరికీ సాధ్యంకాని సదుపాయమిది!
ఇదివరకు ఉన్న తరుగు 8% | ఉగాది కానుక తరుగు 7%
ఇదివరకు ఉన్న తరుగు 8% | ఉగాది కానుక తరుగు 7%
ఇదివరకు ఉన్న తరుగు 9% | ఉగాది కానుక తరుగు 8%
ఇదివరకు ఉన్న తరుగు 9% | ఉగాది కానుక తరుగు 8%
100% నాణ్యత - BIS 916 హాల్‌మార్క్
మీరు మునుపెన్నడూ చూడని ఆకట్టుకునే లక్షలాది డిజైన్లతో లెక్కలేనన్ని కౌంటర్లు.
ఆదా చేయాలంటే.. పోల్చి చూడండి!
మీరు చేయాల్సిన నాలుగు విషయాలు
1. మనసుకు నచ్చిన నగను మొబైల్‌లో క్లిక్ చేసి, దానికి 'ఎస్టిమేట్ స్లిప్' మా వద్ద తీసుకోండి.
2. నగ ఫొటో, ఎస్టిమేట్‌స్లిప్‌ను పెట్టుకుని కనీసం నాలుగైదు షోరూంలలో ధరలు పోల్చిచూడండి.
3. BIS 916 హాల్‌మార్క్ ముద్ర ఉందా అని సరిచూసుకోండి.
4. ఏ షోరూంలో అయితే మీకు నచ్చిన నగ తక్కువ ధరకు లభిస్తోందో అక్కడే కొని లబ్ది పొందండి.
ఓ షోరూంలో డిజైన్ నచ్చి, అక్కడ తరుగు అధికంగా ఉంటే.. ఆ నగను మొబైల్‌లో క్లిక్ చేసి, ఎక్కడ తరుగు తక్కువగా ఉంటుందో అక్కడే చూపించి, ఆర్డర్ చేసి కొనుక్కోండి.
LALITHAA JEWELLERY
SALES ESTIMATE
కనువిందు చేసే సంప్రదాయ మరియు వినూత్నమైన వెండిసామగ్రి.
మార్కెట్‌లోనే అతి తక్కువ ధరకు అందిస్తున్నాం!
Lalithaa ®
లలితా జ్యువెల్లరి మార్ట్ ప్రై. లిమిటెడ్
హైదరాబాద్ : 6-3-883, SBR సౌక్, రాజీవ్‌గాంధీ విగ్రహం ఎదురుగా, సోమాజిగూడ సర్కిల్. ఫోన్: 040 - 6748 6677.
వైజాగ్ : 29-1-75/1, ఆర్‌టీసీ బస్టాండ్, ద్వారకా నగర్. ఫోన్: 0891 - 6600001.
తిరుపతి : 481/482, రెడ్డి అండ్ రెడ్డి కాలనీ, మాస్కో రోడ్డు. (V.V. మహల్ రోడ్డు). ఫోన్: 0877 - 666 0505 / 0606 / 7888.
చెన్నై • మదురై • తిరుచ్చి • పుదుచ్చేరి • కుంభకోణం • బెంగళూరు • రామనాథపురం • కోయంబత్తూరు • సేలం • నాగర్‌కోవిల్ www.lalithaajewellery.com



www.andhrajyothy.com
హైదరాబాద్ సిటీ
ఆంధ్రజ్యోతి
బుధవారం 14-3-2018



Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad | Bangalore and Chennai



తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో మంగళవారం తీవ్ర నాటకీయ పరిణామాలు సంభవించాయి. సోమవారం బడ్జెట్ సమావేశాల తొలిరోజు గవర్నర్ ప్రసంగం సందర్భంగా చేతికందింది విసిరి కొట్టడం ద్వారా శాసన మండలి చైర్మన్ కె. స్వామిగౌడ్ కంటి గాయానికి కారకులైన కాంగ్రెస్ శాసన సభ్యుల మీద ఊహించిన విధంగానే వేటు పడింది. ముఖ్యంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్‌కుమార్‌ల శాసన సభ్యత్వాలను రద్దు చేస్తూ సభ సంచలనాత్మక నిర్ణయం తీసుకుంది. ప్రతిపక్ష నాయకుడు జానారెడ్డి సహా 11 మంది కాంగ్రెస్ శాసన సభ్యులను ప్రస్తుత సభాకాలం ముగిసేవరకు సస్పెండ్ చేశారు. శాసనమండలి నుండి ఆరుగురు కాంగ్రెస్ సభ్యులను ఈ సభాకాలానికి బహిష్కరించారు. ఇది అన్యాయం అంటూ ఆక్రోశిస్తున్న కాంగ్రెస్ నాయకులు జనంలోకి వెళ్లి తాడోపేడో తేల్చుకొనేందుకు సిద్ధపడుతుండగా, కఠిన చర్యకు తగిన ప్రాతిపదికలు ఉన్నాయంటూ ప్రభుత్వం తన వైఖరిని గట్టిగా సమర్థించుకుంటోంది. సార్వత్రిక ఎన్నికలకు మరో ఏడాది సమయం ఉన్నప్పటికీ రాష్ట్రంలో రాజకీయ వాతావరణం ఇప్పటికే వేడెక్కి సెగలు కక్కుతుండటం గమనార్హం!



తెలుగు రాష్ట్రాల శాసనసభ చరిత్రలో తొలిసారి

ఇద్దరిపై వేటు

కఠినంగానే ఉంటాం

అరాచకశక్తుల పీచమణిచేస్తాం

- సభ హుందాతనం విషయంలో రాజీపడం
- సంస్కారహీనంగా ప్రవర్తిస్తే ఊరుకోం
- గవర్నర్‌ను కొడదామనుకున్నట్లు వాళ్లే అన్నారు
- అది స్వామిగౌడ్‌కు తగిలిందని వాళ్లే చెప్పారు
- లైవ్‌లో ప్రపంచమంతా ఆ మాటలు వింది
- సస్పెన్షన్ నిర్ణయం కఠినమే.. కానీ తప్పదు
- అంతిమ న్యాయ నిర్ణేతలు ప్రజలే

6

- నా ఆరోగ్యంపై నాలుగేళ్లుగా విష ప్రచారం
- సర్కార్ ఏర్పడిన ఐదో రోజు నుంచే అసహనం
- కాంగ్రెస్ అరాచకాలకు ఈ ఘటన పరాకాష్ఠ
- సభలో తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ కేసీఆర్

కోమటిరెడ్డి, సంపత్ సభ్యత్వం రద్దు

- తెలంగాణ అసెంబ్లీ సంచలన నిర్ణయం.. ప్రతిపక్ష నేత సహా కాంగ్రెస్ పక్షమంతా సస్పెన్షన్
- జానారెడ్డితో పాటు శాసనసభలో 11 మందిపై చర్య.. బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకూ
- మండలిలోని ఆరుగురు కాంగ్రెస్ సభ్యుల వెలి.. ప్రతిపాదించిన హరీశ్.. బలపర్చిన మజ్లిస్
- మరో ఇద్దరిపైనా వేటు యోచన?.. స్వామిగౌడ్‌పై దాడి దుర్మార్గం, దురదృష్టకరం: స్పీకర్

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): అరాచకాన్ని సహించేది లేదన్న అధికార పక్షం శాసనసభలో పాశుపతాస్త్రాన్ని ప్రయోగించింది. అసెంబ్లీ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఇద్దరు ఎమ్మెల్యేలపై స్పీకర్ వేటు వేశారు. గవర్నర్ బడ్జెట్ ప్రసంగానికి అడ్డు తగలడం, మండలి చైర్మన్ స్వామిగౌడ్ గాయపడడానికి కారకులయ్యారనే అభియోగాలతో కాంగ్రెస్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సంపత్‌కుమార్ శాసన సభ్యత్వాన్ని రద్దు చేసింది. తెలుగు రాష్ట్రాల అసెంబ్లీ చరిత్రలో శాసనసభ్యత్వాన్ని రద్దు చేయడం ఇదే మొదటిసారి. బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకూ ఇటు శాసనసభలోనూ అటు

మిగతా 7వ పేజీలో...

సెమీ ఫైనల్!

మేలో నల్లగొండ, అలంపూర్ ఉప ఎన్నిక

- రెండు ఖాళీలపై గెజిట్ నోటిఫికేషన్.. ఈసీకి వర్తమానం
- ముఖాముఖి పోరే.. ఇతర ఉప ఎన్నికల కంటే భిన్నం

7

- నల్గొండ టీఆర్ఎస్ అభ్యర్థి భూపాల్.. అలంపూరే తేలాలి



దీక్షలో కూర్చున్న కోమటిరెడ్డి, సంపత్‌లతో జానారెడ్డి, మల్లు భట్టి విక్రమార్క

48 గంటల దీక్ష

దాడి అబద్ధం.. నిజమైతే విజువల్స్ చూపండి

- స్వామిగౌడ్‌కి దెబ్బ తగలలేదు.. కాంగ్రెస్‌ను బద్నాంచేసే నాటకం
- సస్పెన్షన్ అన్యాయం.. యావత్ తెలంగాణకు అవమానం
- ఇది కేసీఆర్ కుటుంబానికీ, తెలంగాణ ప్రజలకు మధ్య పోరాటం
- కేసీఆర్‌ను గద్దె దించుతాం.. ప్రజాస్వామ్య రక్షణ దీక్షలో ఉత్తమ్
- రాష్ట్రంలోనూ, సభలోనూ సర్కారుది నియంతృత్వ పోకడే
- అసెంబ్లీలో పోతేనేం.. 4 కోట్ల గుండెల్లో సభ్యత్వం: కోమటిరెడ్డి

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): "గవర్నర్ ప్రసంగం సమయంలో శాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్‌పై దాడి జరిగిందనడంలో ఎలాంటి వాస్తవం లేదు. అది పూర్తిగా నాటకం. కాంగ్రెస్‌ను బద్నాం చేయడానికే ఇలాంటి ప్రచారం

మిగతా 8వ పేజీలో...

నక్సల్స్ ప్రతీకారం

- సీఆర్‌పీఎఫ్ వాహనం పేల్చివేత
- తొమ్మిది మంది జవాన్ల మృతి
- దాడిలో 100 మంది నక్సల్స్
- బైక్‌లపై అనుసరిస్తున్న జవాన్లపైనా కాల్పులు, బాంబులు

18



గేట్ తరహాలో ఐఐటీ-జేఈఈ

- ఉపసంఘం నిర్ణయం
- ఆన్‌లైన్‌లో పరీక్షలు
- మే 20న 2 సెషన్లలో..

20

SBI

17

ఎస్‌బీఐ కస్టమర్లకు ఊరట

- పెనాల్టీ చార్జీలు 75% తగ్గింపు
- ఏప్రిల్ 1 నుంచి అమలులోకి

ఆధార్‌కు గడువు లేదు

- మార్చి 31 డెడ్‌లైన్ నిరవధిక పొడిగింపు

18

- రాయితీలు పొందాలంటే సంధానం తప్పదు: సుప్రీం

45 నిమిషాల ముందే చేరుకోవాలి

5 నిమిషాలు ఆలస్యంగా వచ్చినా అనుమతి

- రేపటి నుంచే పదో తరగతి పరీక్షలు.. హాజరుకానున్న 5,38,867 మంది విద్యార్థులు

13

- కాపీయింగ్ జరిగితే ఇన్విజిలేటర్లదే బాధ్యత.. డీఈవోలు, ఎంఈవోలు కూడా బాధ్యులే
- ఫిర్యాదులకు టోల్ ఫ్రీ నంబర్.. బస్సుల్లో ఉచిత ప్రయాణం.. వెల్లడించిన విద్యాశాఖ డైరెక్టర్







ఏపీ కనపడదా?

ఢిల్లీని తలదన్నే రాజధాని ఇస్తామనలేదా?

ఇప్పుడు 1500 కోట్లిచ్చి హేళన చేస్తారా?

- ప్రత్యేక హోదా ఐదేళ్లిస్తామని చెప్పలేదా?
- నాలుగేళ్లయ్యాక ప్యాకేజీకి 'ఎస్పీవీ' అంటారా?
- ఆరునెలల్లో అన్నీ తేల్చాలని చట్టంలో లేదా?
- ఇన్నేళ్లయ్యాక.. కాదు, కుదరదు అని చెబుతారా?
- సెంటిమెంటు పేరిట ప్రత్యేక రాష్ట్రం ఇవ్వలేదా?
- కట్టుబట్టలతో వస్తే మాత్రం నిధులు ఇవ్వరా?
- హైవేల ద్వారా కేంద్రానికి మేం చేసిందే ఎక్కువ
- బీజేపీని, కేంద్రాన్ని ఎలా అర్థం చేసుకోవాలి?
- కెమికల్ కాంప్లెక్స్‌లతో కేంద్రానికీ ఆదాయం
- రెవెన్యూ లోటుపై మొదటి నుంచే మతలబులు
- చట్టంలో పెట్టినవి, హామీలు అన్నీ ఇవ్వాల్సిందే
- బాబు డిమాండ్.. భావోద్వేగంతో కంటతడి



భావోద్వేగంతో కంటతడి పెడుతున్న ఏపీ సీఎం

అమరావతి, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): "ఎన్నికల ముందు బీజేపీతో పొత్తు ఎందుకు పెట్టుకున్నాం? రాష్ట్రాన్ని తిరిగి కోలుకునేలా చేస్తామని, అభివృద్ధికి తోడ్పడతామని ఢిల్లీని తలదన్నే రాజధాని నిర్మిస్తామని చెప్పారు. ప్రత్యేక హోదా ఐదేళ్లపాటు ఇస్తామన్నారు. అందుకే చేతులు కలిపాం! సెంటిమెంటుతో తెలంగాణ ఇచ్చారు. 60ఏళ్ల కష్టపడిన తర్వాత కట్టుబట్టలతో వచ్చేసిన వారికి మాత్రం సెంటిమెంట్‌తో నిధులు ఇవ్వరా?" అని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రాన్ని, బీజేపీని గట్టిగా నిలదీశారు. నవ్యాంధ్రకు న్యాయం చేయాల్సిందేనంటూ మంగళవారం అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారు. దీనిపై చంద్రబాబు

మిగతా 18వ పేజీలో...

ఇంత నిర్లక్ష్యమా?

- న్యాయం చేయాల్సింది కేంద్రమే!
- ఏపీ శాసనసభలో ప్రత్యేక తీర్మానం



కయ్యం – వియ్యం

ఇంతకాలమూ కాలుదువ్వినవారే ఇప్పుడు చర్చలకు సిద్ధపడటం చూసి ప్రపంచం నిర్ఘాంతపోతున్నది. అమెరికా ట్రంప్‌కు, ఉత్తరకొరియా కిమ్‌కు అనేక సారూప్యాలున్నాయి. స్వభావాలు ఒక్కటే కాబట్టే, ప్రజా శ్రేయస్సుకంటే, వ్యక్తిగతమైన సంతృప్తికే ప్రాధాన్యం ఇచ్చేవారు కనుకనే శిఖరాగ్ర సమావేశం ఇట్టే నిర్ణయమైపోయింది. ఇప్పటిదాకా ఒకరినొకరు ఒకరు చూసుకోనివారు, జంధ్యాల సినిమాలో మాదిరి నోటికొచ్చిన పదాలన్నింటితోనూ తిట్టుకున్నవారు ఇలా హఠాత్తుగా శాంతికాముకులుగా మారి, కూర్చుని మాట్లాడుకోబోతున్నామని అంటే ప్రపంచం నిర్ఘాంతపోదా?

'సన్నాహాలు, సనసిక్షితులతో నిమిత్తం లేదు, ఎదురెదురుగా కూర్చుని మాట్లాడుకుందాం' అని ప్రతిపాదించిన కిమ్‌ను, వెంటనే తలూపిన ట్రంప్‌ను అభినందించాల్సిందే. సమయం, తేదీ ఖరారు కాలేదని అమెరికా అంటున్నప్పటికీ, మే నెలలో జరుగుతాయన్న ఉత్తరకొరియా మాటే నిజం కావచ్చు. దక్షిణకొరియా ఒలింపిక్స్‌లో ఉత్తరకొరియా పాల్గొనడం, ట్రంప్‌కుమార్తె ఇవాంక అక్కడకు పోవడం ఈ పరిణామాలకు పునాది. ఈ ప్రతిపాదనలో కిమ్ అనేక హామీలు ఇచ్చినట్టు అమెరికా చెబుతున్నది. అణునిరాయుధీకరణకు సిద్ధమనీ, కనీసం సమావేశం ముగిసేవరకూ క్షిపణిపరీక్షలు జరపబోనని కిమ్ హామీ ఇచ్చినట్టూ వైట్‌హౌస్ అంటున్నది. ఆ లేఖలోని హామీలు, కోరికలు ఏమిటో ఎవరికీ తెలియదు కానీ, ఈ కీలకమైన సందర్భంలో కిమ్ కిమ్మనకపోవడం విశేషం. కిమ్ ప్రతిపాదనలో నిజాయితీ ఉండబట్టే ట్రంప్ తక్షణం సరేనన్నారని కొందరి విశ్లేషణ. ఉత్తరకొరియా దాటికి గడగడలాడిపోతున్న దక్షిణకొరియా ఎప్పటినుంచో కిమ్‌ను రెచ్చగొట్టవద్దని ట్రంప్‌ను ప్రాధేయపడుతున్నది. కిమ్‌ను నయాన తప్ప భయాన లొంగదీయడం అసాధ్యమని ఆ దేశం అంటున్నది. ఈ నేపథ్యంలో, కిమ్ ప్రతిపాదనపట్ల దక్షిణకొరియా వెలిబుచ్చుతున్న ఆశాభావానికి విలువ ఇవ్వకపోయినా, నిరంతరం కిమ్‌ను అనుమానించే, నిందించే జపాన్ వైఖరిలో వచ్చిన మార్పు కూడా కొంత విశ్వాసం కలిగిస్తున్నది. కిమ్ ప్రతిపాదనలు నమ్మశక్యం కానివని, ట్రంప్ అంగీకారం సరైనది కాదని తొలుత వ్యాఖ్యానించిన జపాన్, దక్షిణకొరియా ఇంటలిజెన్స్ అధినేత రాక తర్వాత సానుకూలంగా మారిపోయింది.

ఎక్కడ, ఎప్పుడు, ఎలా అన్న విషయాలు ఇదమిత్థంగా తేలలేదు కనుక, ఎవరికి తోచింది వారు చెబుతున్నారు. ఉభయకొరియాల మధ్యా ఉన్న సంధిగ్రామం పాన్ మున్‌జమ్‌లో వీరిద్దరూ భేటీ అవుతారని కొందరు, రెండుదేశాలతోనూ సంబంధం లేని చైనా వంటి మరోచోట భేటీ జరుగుతుందని మరికొందరు. ట్రంప్ రమ్మంటే వాషింగ్టన్ వెళ్లడానికి కూడా కిమ్ సిద్ధంగా ఉన్నారని ఇంకొందరు అంటున్నారు. సముద్రం మధ్యలో చర్చలు జరుపుతారని, ఎలాగూ ఫలితమివ్వవు కనుక అక్కడే ముంచేసి తిరిగొస్తారని కొన్ని అనుమానపక్షులు అంటున్నాయి. అధికారం చేపట్టిననాటినుంచి ఒక్క విదేశీ అధినేతను కూడా కలవని కిమ్ ఈ చర్చలకు ముందు దక్షిణకొరియా అధ్యక్షుడు మూన్ జే ఇన్‌ను కలుసుకోబోతున్నారు. పరస్పరం కలబడే ఇద్దరినీ ఒకచోట కూర్చోబెడుతున్నది ఆయనే. అమెరికా–ఉత్తరకొరియా మధ్య ఉద్రిక్తతలు పతాకస్థాయికి చేరిన తరువాత కూడా నేరుగా అధ్యక్షులనే చర్చలకు ఒప్పించగలగడం చిన్న విషయం కాదు. ట్రంప్ అధ్యక్షుడిగా ఎన్నికకాగానే ఓ శక్తిమంతమైన క్షిపణిని ప్రయోగించి వెల్‌కమ్ చెప్పినట్టు, హైడ్రోజన్ బాంబు పరీక్షలతోనూ కిమ్ ఆయనను ఎంతో రెచ్చగొట్టాడు. కిమ్ గిల్లుతున్న కొద్దీ ట్రంప్ మరింత రెచ్చిపోతూ యుద్ధవిమానాలతోనూ, సైన్యంతోనూ, మారణాయుధాలతోనూ కొరియా ద్వీపకల్పాన్ని నింపేయడం ఆరంభించారు. ఈ ఇద్దరి మధ్యా మాటల యుద్ధానికి అంతే లేకపోయింది. ఐక్యరాజ్యసమితి తొట్టతొలి ప్రసంగంలోనే కిమ్‌ను అవమానకరమైన పేర్లతో సంబోధించిన ఘనత ట్రంప్‌ది. ఇంతటి ఉద్రేకపూరితమైన వాతావరణం ఒక్కసారిగా చల్లబడిపోయినందుకే అత్యధికులకు ఈ చర్చల మీద నమ్మకం కలగడం లేదు. తొందరపాటు నిర్ణయాలకు, ఆవేశానికే ప్రతీకైన ట్రంప్ ప్రమాదాలను పసిగట్టకుండా కిమ్ హామీలకు తలూపివేస్తున్నారని కొందరి భయం. రెండు దేశాల అధ్యక్షులు చర్చలకు కూర్చోబోయే ముందు దిగువ, మధ్యస్థాయి భేటీలు అనేకం జరిగి, కీలకమైన అంశాల్లో అడుగుముందుకు పడి, వివాదాస్పదమైనవి పైస్థాయి చర్చల్లో పరిష్కారం కావడం సహజంగా జరిగే ప్రక్రియ. అంతా సవ్యంగా, పరిష్కారానికి వీలైన వాతావరణం ఉన్నదనుకున్నప్పుడే అధ్యక్షులు నేరుగా చర్చలకు కూర్చుంటారు. ఇంతవరకూ మర్యాదలు, అంశాలు, వ్యతిరేకతలు వంటివేవీ కాక వాతావరణం అంటూ ఏదీలేని స్థితిలో ఇలా అధ్యక్షులు నేరుగా భేటీకావడం వల్ల విఫలం తప్ప విజయం అసాధ్యమని కొందరి వాదన. ఈ స్థాయి చర్చలు ఒక సారి విఫలమైతే యుద్ధమే తప్ప మరోపరిష్కారం మిగలదని వారి భయం. అణునిరాయుధీకరణ, అణ్వాయుధాల తయారీ, అణ్వాయుధ దేశంగా ఉత్తరకొరియాను గుర్తించడం, కొరియా ద్వీపకల్పం నుంచి అమెరికా తన సమస్త సైనికశక్తిని ఉపసంహరించుకోవడం ఇత్యాదివి సులువుగా పరిష్కారమయ్యే అంశాలు కావు. కిమ్, ట్రంప్ వైఖరి తెలిసిన ప్రపంచం ఈ భేటీని అనుమానిస్తున్నప్పటికీ, భేటీ సజావుగా సాగి ఈ అంశాల్లో ఎంతోకొంత పురోగతి సాధించగలిగితే ఇరువురూ చరిత్రలో నిలిచిపోతారు.

ప్రియమైన పదవతరగతి విద్యార్థులారా!

ఇన్నాళ్ళు అమ్మచాటు బిడ్డగా, నాన్న ప్రేమ మూటగా, గురువు జ్ఞాన అర్థిగా సాగిన మీ జీవితం ఇప్పుడు బయటి ప్రపంచంలోకి అడుగుపెట్టబోతుంది. అందుకు తొలిమెట్టయిన పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న మీ అందరికీ శుభాకాంక్షలు.

మిమ్మల్ని మీరు నిరూపించుకునే ఈ ప్రయత్నంలో మీకు అంతా శుభమే జరుగుతుంది. ఎందుకంటే సంవత్సరమంతా కష్టపడి అభ్యాసం ఆరోప్రాణంగా బతికారు కదా! అటువంటి మీ కష్టం జీవితమంతా శుభంగా నిలవాలంటే, సమయాన్ని వృథా చేయకండి. అలాగే జవాబులు రాసే విషయంలో కూడా మీమీద మీరు నమ్మకాన్ని కలిగి ఉండండి. ఇతరులపై ఆధారపడితే మీ ముందు జీవితంలో కూడా ఇంకొకరిపై ఆధారపడే పరిస్థితి రావచ్చు. అంతేకాదు మనం చదివిన చదువూ జీవితానికి ఉపయోగపడాలి కానీ సర్టిఫికెట్‌కి కాదు. అట్లా నేర్చుకోకుండా సంపాదించుకున్న మార్కులు మిమ్మల్ని ఎప్పటికీ విజయతీరాన్ని చేర్చలేవు. అందుకే ఒక ప్రణాళిక ప్రకారం సమయాన్ని విభజించుకొని పద్ధతిగా చదవండి. అప్పుడు విజయం మీకు దాసోహమవుతుంది. రాని విషయాల గురించి ఎక్కువగా గాబరాపడకండి. వచ్చిన వాటినే సంతోషంగా రాసి, రానివాటిని కొద్దికొద్దిగా నేర్చుకొనే ప్రయత్నం చేయండి. ప్రతి ఒక్కరు అన్ని విషయాల్లో నిష్ణాతులు కాలేరు. ఒక్కొక్కరు ఒక్కో విషయంలో ప్రతిభ కలిగి ఉంటారు.

అంతేకాదు పిల్లలూ! కష్టపడి పని చేసే తత్వం, కొద్దిపాటి ఆలోచనా జ్ఞానం, ప్రణాళికతో కూడిన పయనం మీకుంటే చాలు. మీకిష్టమైన ఏ రంగంలోనైనా తిరుగులేని విజేత అవుతారు. కానీ పదవతరగతి మాత్రం మీరు కఠినమనుకున్న సబ్జెక్టుల్లో అయినా కనీసం పాస్ కావాలి కదా! అందుకు కొంచెం కష్టపడాల్సి ఉంటుంది అంతే.

మన భారతీయ విద్యార్థులు, అందులో తెలుగు తేజాలు జగతికి జ్ఞాన బీజాలని ఎప్పుడూ ఋజువు అవుతున్నదే కదా!అదే స్ఫూర్తితో ముందుకు వెళ్ళాలని ఆకాంక్షిస్తూ, శుభాకాంక్షలతో,

సదా మీ విజయాన్ని కాంక్షించే,
తెలుగు ఉపాధ్యాయిని,

– పద్మ త్రిపురారి

సభా ప్రతిష్టంభన ఎవరికి మేలు?

ఇండియాగేట్



స్థూలంగా చూస్తే పార్లమెంట్‌ను స్తంభింపచేస్తున్నది ప్రతిపక్షాలు అనే అభిప్రాయం కలుగుతుంది. రకరకాల విన్యాసాలు, వేషధారణలు, ప్లకార్డులతో సభల్లో నినాదాలు చేస్తున్నవారిదే అంతా తప్పు అనిపిస్తోంది. వారిని ఆ పరిస్థితికి పురికొల్పిందెవరో ఆరా తీస్తే అది అధికార పక్షమేనని అర్థమవుతుంది.

■ ఎ. కృష్ణారావు

శీతాకాలం చెదరి, ఆకులు రాలే కాలం వసంతాగమనానికి సూచికను అందిస్తున్న వేళ భారత ప్రజాస్వామ్యంలో అత్యంత ముఖ్యమైన వ్యవస్థకు చిహ్నమైన పార్లమెంట్ భవనం బీటలు వారినట్లు కనపడుతోంది. లోక్‌సభలో చర్చలు ఆలకిం చేందుకు, నేతల్ని చూసేందుకు ఉదయాన్నే బారులుకట్టిన వీక్షకులు, స్కూలు పిల్లలు కనపడతారు. వారు తమకు కేటాయించిన సమయానికి గంట ముందు లోపలికి వచ్చి, అడుగడుగునా తనిఖీలకు గురై, విశాలమైన ప్రాంగణాన్నీ, భవనాన్ని చూసి ఆశ్చర్యపోతూ గేట్ నంబర్ 2 గుండా ప్రవేశించి మెట్లెక్కి గ్యాలరీలో కూర్చుని కూర్చోగానే ఎంపీలు నినాదాలుచేస్తూ వెల్‌లోకి దూసుకు రావడం, స్పీకర్ మరుసటి రోజుకు వాయిదా వేయడం క్షణాల్లో జరిగిపోతుంది. అంతే భద్రతా సిబ్బంది వారిని మళ్లీ బయటకు పంపిస్తే ఉదయం నుంచీ లోపలికి రావడానికి తాము పడ్డ కష్టాలు గుర్తుకు వచ్చి, 'చోటా మోదీ బడా మోదీ ఏక్ హై.... వీ వాంట్ స్పెషల్ స్టేటస్, కావేరీ బోర్డును ఏర్పాటు చేయాలి' అన్న నినాదాలు తమ చెవుల్లో మార్మోగుతుండగా ఇంటి దారిన పడతారు. కనీసం రాజ్యసభలోనైనా వారికి ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ వెంకయ్య నాయుడు ఎంపిల ధోరణిని నిరసిస్తూ, పార్లమెంట్ ప్రమాణాలు గుర్తుచేస్తూ చేసే అనర్గళ ప్రసంగం వినే అవకాశం లభిస్తుంది. ఏమైనా పార్లమెంట్ నినాదాలు వినేందుకు, ధర్నాలు చూసేందుకు, ఒకరిపై ఒకరు దూషణ భూషణలు చేసేందుకు ఉపయోగించుకునే



ప్రదేశం అనే అభిప్రాయం వారి మనస్సుల్లో స్థిరపడిపోతుంది.

ఈ ఏడాది ఫిబ్రవరిలో పార్లమెంట్ తొలివిడత బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైన తర్వాత మొత్తం 9 రోజుల్లో కేవలం నాలుగు రోజులు మాత్రమే సభ సజావుగా జరిగింది. రాష్ట్రపతి ప్రసంగం, ఆర్థిక సర్వే, బడ్జెట్ ప్రవేశపెట్టడం, వాటిపై చర్చ పూర్తి కాగానే సభ్యులు వెల్‌లోకి దూసుకురావడం ప్రారంభించారు. ప్రధానంగా ఎన్డీఏ భాగస్వామ్య పార్టీ అయిన తెలుగుదేశం సభ్యులు బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరగడం, ఇతర డిమాండ్లను పరిష్కరించకపోవడంతో నిరసన తెలిపారు. సభ మధ్యంతర విరామం కోసం వాయిదా పడి మళ్లీ మార్చి 5న మలివిడత బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైన తర్వాత కూడా ఇదే పరిస్థితి కొనసాగింది. ఈ సారి డిఎంకె, అన్నాడిఎంకె, తృణమూల్ కాంగ్రెస్ తదితర పార్టీల సభ్యులు కూడా వెల్‌లోకి ప్రవేశించి ప్లకార్డులతో నినాదాలు చేయడం కొనసాగించారు. దాదాపు ఏడు రోజులుగా పార్లమెంట్ సాగడం లేదు. పార్లమెంట్‌లో బిజెపి బలం 274 కాగా కాంగ్రెస్ బలం 48. ఈ 322 మంది సభ్యులు పోగా ప్రస్తుతం 214 మంది ప్రాంతీయ పార్టీలు, వామపక్ష పార్టీలకు చెందిన వారే. ఒక పార్టీ మెజారిటీ సభ్యులతో అధికారంలోకి వచ్చినప్పటికీ ఒక బలమైన ప్రతిపక్ష పార్టీ లేకపోతే పార్లమెంట్‌లో పరిస్థితి ఎలా ఉంటుందో ప్రస్తుతం సభ జరుగుతున్న తీరే నిదర్శనం. 2019లో ఈ పరిస్థితి మరింత తీవ్రతరమవుతుందా, కాంగ్రెస్ పుంజుకోకపోతే బిజెపి, కాంగ్రెసేతర పార్టీలు ఎలా పార్లమెంట్‌ను శాసిస్తాయి అన్నది ఆసక్తికరమైన పరిణామం.

విచిత్రమేమంటే రాష్ట్రపతి ప్రసంగం, బడ్జెట్‌పై చర్చ పూర్తి కావడం, ముఖ్యమైన బిల్లులు ఆమోదం పొందేలా చూసుకోవడం తప్ప ప్రభుత్వానికి పార్లమెంట్ సజావుగా సాగాలన్న ఆసక్తి ఉన్నట్లు కనపడడం లేదు. బడ్జెట్ సమావేశాల మొదటి నాలుగు రోజులు మాత్రం అడపాదడపా ఉభయ సభల్లో తళుక్కుమని మెరిసి, ప్రసంగ పాటవం ప్రదర్శించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆ తర్వాత తన దృష్టి విదేశీ పర్యటనలు, విదేశీ అతిథుల ఆహ్వానం, ఎన్నికల రాజకీయాలు వంటి పార్లమెంట్ వెలుపలి కార్యకలాపాలపై మళ్లించారు. బిజెపి అధ్యక్షుడు అమిత్ షాకు కూడా ఎన్నికల వ్యూహారచనపై దృష్టి మళ్లించేందుకు పార్లమెంట్ ప్రతిష్టంభన అవకాశం కలిగించింది. గతంలో పార్లమెంట్ వ్యవహారాల శాఖ మంత్రులుగా ఉన్న కమల్ నాథ్, గులాంనబీ ఆజాద్, వెంకయ్యనాయుడు లాంటి వారు సభ సజావుగా జరిగేందుకు ఇతర పార్టీల నేతలతో చర్చించేవారు. యుపిఏ హయాంలో ప్రస్తుతం బిజెపికున్న సంఖ్యా బలం లేనందువల్ల కమల్ నాథ్ అన్ని రకాల మార్గాలను ఉపయోగించి ముఖ్యమైన బిల్లులను ఆమోదింపచేసుకునేవారు. ఇప్పుడు ఆ వ్యూహరచన చేసే శక్తి గానీ, స్వతంత్రత కాని ప్రస్తుత పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి అనంత్ కుమార్‌కు లేవు.

ఇచ్చింది. బోర్డు ఏర్పాటు చేసినా, పథకాన్ని ప్రకటించినా కర్ణాటక ఎన్నికల్లో ప్రజలు తమను వ్యతిరేకిస్తారని బిజెపికి తెలుసు. ఎన్నికల కమిషన్ షెడ్యూలుతో పాటు ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చి నిర్ణయాన్ని వాయిదా వేసేందుకు అవకాశం కోసం ప్రభుత్వం సహజంగానే ఎదురు చూస్తుంది. మరి తమిళనాడు ఎంపిలు వెల్‌లోకి వచ్చి నిరసన తెలిపితే పార్లమెంట్ ప్రతిష్టంభనకు ఎవర్ని నిందించాలి?

యుపిఏ హయాంలో బడ్జెట్ ఆమోదించడానికి తనకు అవకాశం ఇవ్వాల్సిందిగా అప్పటి ఆర్థిక మంత్రి ప్రణబ్ ముఖర్జీ తెలంగాణ ఎంపిలను ప్రాధేయపడాల్సి వచ్చింది. ఆతర్వాత కొద్ది రోజులకు ఆంధ్రా ఎంపిలు నిరసన తెలిపితే అధికార పక్షమే చూస్తూ ఉండిపోవాల్సి వచ్చింది. ఒక సమస్యను అన్ని వర్గాలకూ సానుకూలంగా ఎలా పరిష్కరించాలో తెలియకుండా వ్యవహరించినందువల్లే నాడు ఆ పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు మళ్లీ ఎన్డీఏ భాగస్వామ్యంలో ఉన్న తెలుగుదేశం ఎంపిలే గందరగోళం సృష్టించడానికి కారణం కూడా అధికార పక్షమే. నిజానికి ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన హామీలను ఇరు వర్గాలకు ఆమోదయోగ్యంగా అమలు చేసిఉంటే, ముఖ్యంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్నేహపూర్వక వాతావరణం ప్రదర్శించి వుంటే నాలుగు సంవత్సరాల తర్వాత తెలుగుదేశం ఎంపిలు వెల్‌లోకి ప్రవేశించే అవసరం ఉండేది కాదు. అదే విధంగా తెలంగాణ ప్రభుత్వం కోరిన రిజర్వేషన్‌పై చర్చలు జరిపి ఉంటే వారూ వెల్‌లోకి దిగేవారు కాదు. సుప్రీంకోర్టు ఆదేశించిన విధంగా కావేరీ నదీ జలాల బోర్డు ఏర్పాటు చేసి ఉంటే తమిళనాడు ఎంపిలు వెల్‌లోకి వచ్చే వారు కాదు. అన్నిటికన్నా ముఖ్యంగా నీరవ్ మోదీ ఉదంతంపై ఏ రూపంలోనైనా చర్చకు తాము సిద్ధమేనని సమావేశాలకు ముందే ప్రకటించి ఉంటే, వాయిదా తీర్మానాలను అంగీకరించి ఉంటే ప్రతిపక్షాలు గందరగోళం సృష్టించి ఉండేవి కావు. కాని నీరవ్ మోదీ ఉదంతంపై చర్చ జరిగితే ఆ చర్చ ఎటువైపైనా మళ్లవచ్చు. బ్యాంకింగ్ వ్యవస్థ కుప్పకూలిపోవడానికి కారణాలపై చర్చ జరగవచ్చు. వాట్సాప్‌లో, ఫేస్‌బుక్‌లో ఏ ఆరోపణలనైనా, ఎవరి పైనైనా కుమ్మరించి ప్రచారాల్నీ, దుష్ప్రచారాల్నీ సాగించడానికి అవకాశం ఉంటుంది కాని పార్లమెంట్‌లో చర్చ జరిగినప్పుడు దాచేస్తే దాగని సత్యాలు బయటకు వచ్చే అవకాశాలు ఉంటాయి. ఎన్నికల సంవత్సరంలో ఇలాంటి చర్చలు తమకు ఆరోగ్యకరం కావని ప్రభుత్వానికి తెలుసు. ఇవికాక తెర వెనుక తేల్చాల్సిన ఎన్నో రాజకీయ సమస్యలు ఉన్నాయి. కొన్ని కొన్ని సార్లు కాంగ్రెస్ పార్టీ నిరసన ప్రదర్శించేందుకు అసలు కారణాలు వేరే ఉండవచ్చు. కొన్ని పార్టీలు నిరసన తెలపకపోవడానికీ కారణాలు ఉండవచ్చు. పార్లమెంట్ రాజకీయాలను నిశితంగా గమనించేవారికి ఈ ముసుగులో గుద్దులాట అర్థమవుతుంది. కాని అధికార పార్టీ వాటిని అర్థం చేసుకుని పరిష్కరించుకోకపోతే పార్లమెంట్ సమావేశాలు ఇలాగే సాగుతాయి.

నిజానికి తాము ప్రతిపక్షంగా ఉన్న రోజుల్లో పార్లమెంట్‌ను ప్రతిష్టంభింపచేసిన బిజెపితో పోలిస్తే ఇవాళ ప్రతిపక్షాలు చేస్తున్న ప్రతిష్టంభన తక్కువ. 2జీస్పెక్ట్రమ్, బొగ్గుబ్లాకుల కేటాయింపులు, కామన్‌వెల్త్ క్రీడలపై బిజెపి నేతలు ఉభయ సభల్లో రోజుల తరబడి గందరగోళం సృష్టించారు. 'పార్లమెంట్ సాగేందుకు అనుమతించకపోవడం కూడా ప్రజాస్వామ్యంలో ఒక పద్ధతి' అని అప్పుడు ప్రతిపక్ష నేత సుష్మా స్వరాజ్ సమర్థించుకున్నారు. ఇక రాజ్యసభలో బిజెపి నేతగా ఉన్న అరుణ్ జైట్లీ కూడా 2012 లో రాసిన ఒక వ్యాసంలో సభను ప్రతిష్టంభింపచేయడం ద్వారా తాము ఒక సందేశం పంపామని చెప్పారు. 'పార్లమెంట్ లో జవాబుదారీ విధానాన్ని కాలరాసినప్పుడు, చర్చలను ఈ జవాబుదారీ విధానాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఉపయోగించుకుంటున్నప్పుడు, పార్లమెంట్‌ను స్తంభింపచేయడం ప్రతిపక్షాలు అవలంబించే న్యాయసమ్మతమైన వ్యూహం' అని ఆయన చెప్పుకున్నారు. 'పార్లమెంట్ పని సాగనివ్వకపోవడమే ముఖ్యమైన పని..' అని ఆయన వాదించారు. ఇప్పుడు అరుణ్ జైట్లీ ఆర్థిక మంత్రి అయ్యారు. నాడు పార్లమెంట్ స్తంభింపచేయాడన్ని వ్యూహంగా భావించిన జైట్లీ ఇప్పుడు ప్రతిపక్షాలను సభా కార్యకలాపాలకు విఘాతం కలిగించే శక్తులుగా అభివర్ణిస్తున్నారు.

స్థూలంగా చూస్తే ప్రస్తుతం పార్లమెంట్‌ను స్తంభింపచేస్తున్నది ప్రతిపక్షాలు, ఇతర పార్టీల సభ్యులు అనే అభిప్రాయం కలుగుతుంది. రకరకాల విన్యాసాలు, వేషధారణలతో, ప్లకార్డులతో సభల్లో నినాదాలు చేస్తున్న వారిదే అంతా తప్పు అని అనిపిస్తోంది. కాని వారిని ఆ పరిస్థితికి పురికొల్పిందెవరో ఆరా తీస్తే అది గతంలోనైనా, ఇప్పుడైనా అధికార పక్షమేనని అర్థమవుతుంది. కొన్ని సమస్యలను ప్రభుత్వం పరిష్కరించగలిగి ఉండి కూడా పరిష్కరించడానికి సంసిద్ధత వ్యక్తం చేయకపోవడానికి కూడా కారణాలు ఉండవచ్చు. ఉదాహరణకు కర్ణాటక, తమిళనాడుల మధ్య నదీజలాల వివాదాన్ని పరిష్కరించేందుకు బోర్డును ఏర్పాటు చేసే విషయంపై ఒక పథకాన్ని రూపొందించేందుకు సుప్రీం కోర్టు ఆరు వారాల పాటు సమయం

పార్లమెంట్‌ను ఏదో రకంగా వాయిదా వేసి, ఆర్థిక పద్దులను మూకుమ్మడిగా గిలటిన్ చేసి ఆమోదించి ప్రజాక్షేత్రంలో ప్రవేశించడమే అసలు లక్ష్యమని మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన ఎజెండాను చూస్తేనే అర్థం అవుతుంది. అసలు ఎజెండా వేరే ఉండగా పార్లమెంట్ ఎజెండాపై ప్రభుత్వానికి ఎందుకు శ్రద్ధ ఉంటుంది?

(ఆంధ్రజ్యోతి ఢిల్లీ ప్రతినిధి)

'స్మార్ట్' సంఘాలు!

రాచరిక వ్యవస్థ అమలులో ఉన్న ఏ దేశంలోనైనా ప్రజా సంఘాలకు స్థానముండదు. భావస్వేచ్ఛకు, వాక్ స్వాతంత్ర్యానికి అసలే ఆస్కారముండదు. అలనాడు హైదరాబాద్ సంస్థానం ప్రజా జీవితంలో ఎటువంటి సంఘాలు ఉండేవి కావు. సంఘ నిర్మాణం జరగకుండా నిజాం ప్రభుత్వం ముందుజాగ్రత్త చర్యలు తీసుకొనేది. ప్రజలు సంఘటితమవ్వడాన్ని ప్రజాస్వామ్య పాలకులూ సహించలేరు కదా. మరి కట్టుదిట్టమైన రాచరిక పాలనలో ఉన్న నేటి గల్ఫ్ దేశాలన్నింటిలోనూ ఎవరు కూడా ఏ రకమైన సంఘాన్ని ఏర్పాటు చేయడానికి అవకాశం లేనే లేదు. అందునా జీవనోపాధికి వచ్చిన ఇతర దేశాల ప్రజలు సంఘాలు ఏర్పాటు చేసుకోవడం పూర్తిగా చట్ట విరుద్ధం.

ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రముఖులు కొందరు సంఘాల పేరిట దుబాయిలో ఫేస్‌బుక్ ఖాతాలు తెరిచారు. అయితే దుబాయి ప్రభుత్వం హెచ్చరించడంతో ఆ అకౌంట్లు డిలీట్ చేసారు. ఫేస్‌బుక్‌లో ఒక రాజకీయ వ్యాఖ్య చేసినందుకు ఒక తెలుగు ప్రవాస యువకుడు జైలు పాలయ్యాడు. కారాగారంలో మగ్గుతూ దాదాపుగా మతిస్థిమితం కోల్పోయాడు. ఆ యువకుడిని ఆదుకోవడానికి మన దౌత్యాధికారులు ప్రయత్నించినా అతనికి కనీసం బెయిల్ కూడా దొరకలేదంటే గల్ఫ్ దేశాలలో చట్టాలు ఎంత కఠినంగా ఉంటాయో ఊహించుకోవచ్చు.

ఈ ఎడారి దేశాలలో పెద్ద సంఖ్యలో నివసిస్తున్న వివిధ దేశాల వారు, ముఖ్యంగా భారతీయులు తమ సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా అప్పుడప్పుడు స్థానిక చట్టాలకు లోబడి ఏమైనా సాంస్కృతిక కార్యకలాపాలు అదీ నాలుగు గోడల మధ్య జరుపుకొంటుంటారు. అటువంటి సందర్భాలలో భారతీయ అధికారుల విజ్ఞప్తితో స్థానిక ప్రభుత్వాధికారులు అందుకు అనుమతిస్తారు. ఈ వేడుకలు, కార్యకలాపాలలో రాజకీయాలు లేదా సామాజిక సమస్యలను ప్రస్తావిస్తూ అరబ్బులను, వారి సంప్రదాయాలను, చట్టాలను వేలెత్తి చూపడం నిషేధం. నిజానికి ఈ విషయమై గల్ఫ్ దేశాల అధికారుల కంటే ముందు భారతీయ అధికారులే అభ్యంతరం తెలుపుతారు.

ఒక్క స్మార్ట్ ఫోన్ ఉంటే చాలు పలువురు ప్రవాసులు రాత్రికి రాత్రి సంఘాలుగా ఏర్పడుతున్నారు. ఈ సంఘాల నాయకులకు సేవాభావం తక్కువ. హైదరాబాద్ వెళ్ళి మీడియా ముందు మాట్లాడడానికి వీరికి సమయం, సందర్భం లభిస్తుందిగానీ తమ కళ్ళెదుట ఎవరైనా నిస్సహాయంగా ఉంటే వారిని కనీసం కారులో ఎక్కించుకొని ఆస్పత్రికో లేదా లేబర్ కోర్టుకో తీసుకు వెళ్ళే తీరిక ఉండదు!

ఈ నేపథ్యంలో కార్యక్షేత్రంలో నలుగురిలో నారాయణగా ఉంటూ కొందరు సేవా దృక్పథంతో వ్యవహరిస్తుంటారు. వివిధ అంశాలపై ఒక స్పష్టమైన అవగాహన ఉండడంతో పాటు రాజకీయ ఆసక్తిని కూడా వీరు ప్రదర్శిస్తుంటారు. ఇటువంటి వారు ప్రవాస ప్రముఖులుగా గుర్తింపు పొందేవారు. మరి కొందరు తమ కుటుంబాల ఉల్లాసం కొరకు నలుగురితో కలిసి అప్పుడప్పుడూ విందులు, వినోదాలు ఏర్పాటు చేసుకోవడానికై భాషా సంస్కృతుల పేరిట సంఘాలు నెలకొల్పుకోవడం జరిగేది. కానీ ఇప్పుడు పరిస్థితి మారిపోతోంది. ఎజెండా అవసరం లేకుండా ఒక్క స్మార్ట్ ఫోన్ ఉంటే చాలు చాలామంది రాత్రికి రాత్రి సంఘాలుగా ఏర్పడుతున్నారు. ఈ సంఘాలకు నాయకులు అడ్డగోలుగా పుట్టుకొస్తున్నారు. వీరికి సేవాభావం తక్కువ. ఈ నాయకుల తాపత్రయమంతా సామాజిక మాధ్యమాలలో చౌకబారు ప్రచారం కొరకేనని చెప్పక తప్పదు.

తమ ప్రయోజనాలను సాధించుకోవడానికి సమస్యలను అన్వేషిస్తున్నారు. ఎవరెవరో మాటలను మరీ అరువు తెచ్చుకొని మాట్లాడుతున్నారు. తాము లేవనెత్తుతున్న సమస్యలపై వీరికి కనీస అవగాహన ఉందని కూడా చెప్పలేము. అటు ఇటు తిరిగి ఎక్కడో ఏడారిలో స్థానిక ప్రభుత్వం చేయవల్సిన పనిని స్వదేశంలోని రాష్ట్ర ప్రభుత్వాల నెత్తిన మోపి చేతులు దులుపుకొంటున్నారు. పని వేళలు ముగించుకొని వచ్చిన తర్వాత సాయంత్రం కాలక్షేపం కొరకు ఫేస్‌బుక్ సేవలు చేయడానికి వస్తున్న నాయకుల సంఖ్య రోజురోజుకీ పెరిగిపోతున్నది. గల్ఫ్ దేశాలలో ఫేస్‌బుక్‌తో కాకుండా క్షేత్ర స్థాయిలో ఒక ప్రభుత్వ కార్యాలయం నుంచి మరొక ప్రభుత్వ కార్యాలయానికి తిరగవల్సి ఉంటుంది. ఇది డిజిటల్‌గా సాధ్యం కాదు. అదే కనుక సాధ్యమైతే సినీ నటి శ్రీదేవి కేసు వ్యవహారం ఈ–మెయిళ్ళ ద్వారా జరిగి వుండాల్సింది. కానీ ఆ విధంగా జరుగలేదనే వాస్తవాన్ని గుర్తించాలి.

మన కేరళ సోదరులు క్షేత్రస్థాయిలో ఉండి పని చేస్తారు. అందరికీ వీలైన విధంగా తోడ్పాటు అందిస్తారు. మరి మనమో? మనతో అది కాని పని. అదే ఫేస్‌బుక్‌లో కామెంట్ అంటే ఒకే గానీ కష్టాల్లో ఉన్న వ్యక్తిని, ఎంతదూరంలో ఉన్నా వెళ్ళి ఆదుకోవడం అంటే కుదరని పని. హైదరాబాద్ వెళ్ళి మీడియా ముందు మాట్లాడడానికి తెలుగు ప్రవాస నాయకులకు సమయం, సందర్భం లభిస్తుంది. అయితే తమ కళ్ళెదుట ఎవరైనా నిస్సహాయంగా ఉంటే వారిని కనీసం కారులో ఎక్కించుకొని ఆస్పత్రికో లేదా లేబర్ కోర్టుకో తీసుకు వెళ్ళే తీరిక ఈ నాయకులకు ఉండదు.

■ మొహమ్మద్ ఇర్ఫాన్
ఆంధ్రజ్యోతి గల్ఫ్ ప్రతినిధి

చైతన్య దీప్తి చెన్నబోయిన కమలమ్మ

భూమికోసం, భుక్తికోసం, పీడిత జనవిముక్తికోసం సాగిన వీర తెలంగాణ సాయుధ రైతాంగపోరాటంలో ప్రాణాలకు తెగించి పోరాడిన వీరనారి చెన్నబోయిన కమలమ్మ తన 91వ ఏట 2018 మార్చి10న అమరులైనారు.

వరంగల్ జిల్లా నెల్లికుదురు మండలం నేనాల గ్రామంలో దొరల గడీల్లో బానిసగా మగ్గుతున్న మహిళకు జన్మించింది కమలమ్మ. ఆమెకు 7వ ఏటనే దొరలకు బానిసగా పనిచేస్తున్న చెన్నబోయిన ముకుందం అలియాస్ అప్పన్నతో వివాహమయ్యింది. వీరిద్దరివీ మూడుతరాలుగా బానిస కుటుంబాలే. వరంగల్ జిల్లా నెల్లికుదురు మండలం నేనాల గ్రామం కమలమ్మదికాగా, మర్రిపెడ మండలంలోని కిర్లంచర్ల రాంపురం అప్పన్నది. అత్యాచారాలు, పేదరికం, అభద్రతతో అల్లకల్లోలమైన నాటి వ్యవస్థలో కమ్యూనిస్టు పార్టీ పెట్టిన సంఘం వివిధ కళారూపాలతో ప్రజలను జాగృతం చేస్తూ, పీడిత ప్రజలకు ధైర్యాన్నీ, విశ్వాసాన్నీ ఇచ్చింది. కులవర్గ తారతమ్యాలు లేకుండా బాధితజనం సంఘంలో చేరనారంభించారు. భూస్వాముల, రజాకార్ల పీడన నుండి విముక్తి కోసం చరిత్రాత్మకమైన తెలంగాణ సాయుధ పోరాటానికి సిద్ధమయ్యారు. ఉక్కుడేగలాంటి రాజ్యాన్నీ, దాని సైన్యాన్నీ ఢీకొనేందుకు ప్రాణాలకు తెగించి ఉద్యమ కార్యాచరణలోకి అడుగుపెట్టారు. బానిస బతుకు వెతలను మాపాలని ప్రతినబూనిన వేలాది వీరులతో పాటు కమలమ్మ, అప్పన్నలు కూడా తమ పది నెలల పసివాడిని అప్పన్న చెల్లెలుకు అప్పగించి ఉద్యమంలోకి వెళ్ళిపోయారు. అంతకన్నా ముందే ఆమె ఇద్దరు సోదరులూ సాయుధ ఉద్యమంలోకి వెళ్ళారు. నాడు పేద రైతులు, రైతు కూలీలు, వెట్టి బానిసలు కొత్త ఆశతో వెలుగు ప్రపంచాన్ని చూసే నమ్మకంతో చావు బతుకులకు తెగించి ఉద్యమంలోకి దిగారు. అలాంటి స్త్రీలలో సి.హెచ్. కమలమ్మ, సుగుణమ్మ, ప్రియంవద, చిట్యాల అయిలమ్మ, వజ్రమ్మ, ఎరుకల గండెమ్మ, సూర్యావతి, ఆరుట్ల కమలాదేవి, మల్లు స్వరాజ్యం, ప్రమీలా తాయి, లలితమ్మ, పెసర సత్తెమ్మ, సాలమ్మ, రజియాబేగంలు కొందరు మాత్రమే. ఆ పోరాట కాలంలో స్త్రీలు సాయుధ రజాకార్ల, దొరల గుండాల నుండి తమను తాము రక్షించుకోవాడానికీ, అటు గ్రామాలను దోపిడీల నుంచి రక్షించడానికీ ఆత్మరక్షణ, గ్రామ రక్షణ దళాలుగా ఏర్పడి చేతికి ఏది దొరికితే అది ఆయుధంగా చేసుకొని, వడిసెల రాళ్ళు, కారంప్పొడి జాడీలు చేతబట్టి పోలీసులనూ, రజాకార్లనూ తరిమి కొట్టేవాళ్ళు.

ఎందరో మహిళలు దళాల్లోచేరి ఎన్నోరకాల శిక్షణలు పొందారు. కఠినమైన క్రమ శిక్షణతో పనిచేశారు. పార్టీకి చెందిన మహిళా బృందంలో చెన్నబోయిన కమలమ్మ చురుగ్గా పనిచేశారు. ఆమె ఉద్యమంలో వైజ్ఞానిక దళంలో పనిచేశారు. మంచి కంఠం ఉండటం వల్ల పాటలు పాడుతూ, గొల్ల సుద్దులు లాంటి ప్రజా కళారూపాల ప్రదర్శనలిస్తూ గ్రామాల్లో తిరుగుతూ పనిచేశారు. డాక్టర్లతో శిక్షణ తీసుకొని దళ క్యాంపుల్లో గాయపడిన, జబ్బుపడిన వారికి ఇంజక్షన్లు ఇవ్వడం, ప్రాథమిక చికిత్సలు చేసి సేవలు చేయడం లాంటి పనులూ చేసింది. సర్యాలర్లనూ రాసింది.

కమలమ్మ 17వ ఏట అజ్ఞాతంలోనే గర్భం ధరించి మరో మగ పిల్లవాడికి జన్మనిచ్చింది. దళ కార్యకళాపాలకూ, భద్రతకూ పసి పిల్లవాడి వల్ల ప్రమాదం ఉంది కాబట్టి పిల్లవాడిని ఎవరికైనా ఇచ్చిరమ్మని ఉద్యమ నాయకులు ఆదేశించడంతో మరో కామ్రేడ్ సాయంతో రెండు రోజులు నడుచుకుంటూపోయి బొగ్గుట్ట (ఇల్లంద) ప్రాంతంలో ఒక కోయ బొగ్గు గని కార్మికునికి 6 నెలల బిడ్డను ఇచ్చి, తిరిగి వచ్చి ఉద్యమ పనుల్లో చేరిపోయింది. ఏళ్ళ తరబడి ప్రమాదకరమైన పరిస్థితుల్లో దళ సభ్యులతో పాటుగా సరైన తిండీ, నీళ్ళూ



నివాళి

తెలంగాణ ఎనిమిదవ తరగతి సోషల్ స్టడీస్ ఆంగ్ల పాఠ్య పుస్తకంలో కమలమ్మ గురించిన పాఠాన్ని చేర్చారు. 2016 మార్చ్ 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమెను విశిష్ట మహిళా పురస్కారంతో సత్కరించింది. తెలంగాణ గడ్డ మీద ధీర వనితలైన రుద్రమ, సమ్మక్కసారలక్క, చిట్యాల ఐలమ్మలతో పోల్చదగిన వీరనారి కమలమ్మ.

లేకుండా గంజి జావకాచుకొని తాగి దళజీవితం గడిపింది. క్యాంపులు మారుతూ మైళ్ళకొద్దీ అడవుల్లో నడుస్తూ ఖమ్మం, మానుకోట, గార్ల ప్రాంతాల్లో తిరుగుతూ ఉద్యమకారులైన మల్లుస్వరాజ్యం, ఆచ్చమాంబ తదితరులతో కలిసి పనిచేసింది. యూనియన్ సైన్యాలొచ్చి హైద్రాబాద్ సంస్థానాన్ని స్వాధీనంచేసుకొని ఉద్యమకారులు కనిపిస్తే కాల్చి చంపుతున్న కాలంలో కూడా అజ్ఞాత జీవితం గడిపింది.

1952లో సాయుధ పోరాటం విరమణ జరిగిన తర్వాతే, భర్తతో కలిసి బయటి ప్రపంచంలోకి వచ్చింది. పార్టీ సభ్యురాలిగా, పార్టీ అనుబంధ సంస్థ అయిన మహిళా సమాఖ్యలో, బీడీ కార్మికుల సంఘంలో పనిచేసింది. తన కుటుంబాన్నంతా ప్రజా కళాకారులుగా తీర్చిదిద్ది పార్టీకీ, ప్రజలకు సేవలందించింది. పార్టీ మహాసభల్లో పాల్గొంటూ నిర్మొహమాటంగా తన అభిప్రాయాలను ప్రకటించేది. సౌత్ ఆఫ్రికాలో ఒక ఫోటో ప్రదర్శనలో చిట్యాల అయిలమ్మ, చెన్నబోయిన కమలమ్మల ఫోటోలను పెట్టారు. తెలంగాణ ఎనిమిదవ తరగతి సోషల్ స్టడీస్ ఆంగ్ల పాఠ్య పుస్తకంలో కమలమ్మ గురించిన పాఠాన్ని చేర్చారు. 2016 మార్చ్ 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమెను విశిష్ట మహిళా పురస్కారంతో సత్కరించింది. తెలంగాణ గడ్డ మీద ధీర వనితలైన రుద్రమ, సమ్మక్కసారలక్క, చిట్యాల ఐలమ్మలతో పోల్చదగిన వీరనారి కమలమ్మ. ఆ తేజోమూర్తికి నీరాజనాలు!

■ అనిశెట్టి రజిత

ప్రాణం అలంకారమైతే మరణమే మంచిది!

'మనిషి స్వేచ్ఛగా జీవించగలిగే హక్కులో, ఇష్టపూర్వకంగా మరణించగలిగే స్వేచ్ఛ అంతర్భాగమా? కాదా?' అన్న విషయం దశాబ్దాల తరబడి భారత ప్రధాన న్యాయస్థానం ముందు పదే పదే చర్చకొస్తున్నది. నాటి 'రతినం వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా' కేసు మొదలు నిన్నటి 'జియాన్ కౌర్ వర్సెస్ స్టేట్ ఆఫ్ పంజాబ్' వరకు ఇదే చర్చ. ఇప్పుడు, కామన్ కాజ్ అనే సంస్థ వేసిన కేసులో భారత ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రా ఆధ్వర్యంలోని నలుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం, ఇష్టపూర్వక మరణం రాజ్యాంగ హక్కు కాదంటూనే 'మరణం అనివార్యం అయినపుడు గౌరవ ప్రదమైన మరణాన్ని పొందటం' కూడా రాజ్యాంగం ప్రసాదించిన జీవించే హక్కులో భాగమే అని ప్రకటించింది. దీంతో, దశాబ్దాల తరబడి తిరస్కరిస్తూ వస్తున్న యుథనేసియాను (మెర్సీకిల్లింగ్ – గౌరవప్రదమైన మరణం) చివరికి భారతదేశం ఆమోదించినట్లయింది.

వారి వయసు 18 అయినా, 80 అయినా కూడా మనుషులందరూ వీలున్నంత వరకు జీవించడానికే ఇష్టపడతారు, ఎవరూ జీవితాన్ని పండుటాకులా భావించరు, రాలిపోవడానికి అంగీకరించరు. అయినప్పటికీ అనుకోని సందర్భాలలో కొంతమంది దేహాంగాలు సహకరించక పోవచ్చు. సహజమైన జీవితాన్ని కోల్పోయినపుడు మనిషి మరణానికి సున్నితమైన మార్గాన్ని చట్టబద్ధంగా చూపడం సాధ్యమా? అన్న విషయాన్ని ధర్మాసనం క్షుణ్ణంగా పరిశీలించి 'వైద్యాన్ని తిరస్కరించే హక్కు వ్యక్తుల సహజ హక్కు, తిరస్కరణకు గల కారణాలు చెప్పాలంటూ ఒత్తిడి తెచ్చే అధికారం చట్టాలకు, రాజ్యాంగానికి కూడా లేదు' అని ప్రకటించింది.

ఆధునిక వైద్యం మనిషి మరణించే పరిస్థితులను సంక్లిష్టం చేస్తూ, జీవం లేని జీవితకాలాన్ని పెంచుతూ రోగికీ, అతని ఆత్మీయులకు బాధను, వేదనను పెంచుతోంది. కోలుకోవడం అసాధ్యమైన స్థితిలో జీవితాన్ని బలవంతంగా పొడిగించడం గౌరవంగా జీవించడమనే హక్కును భంగపరచడమే అవుతుంది. ఆస్ట్రేలియా, కెనడా, యుకె, సింగపూర్, డెన్మార్క్ లాంటి ఎన్నో దేశాలలో ఖచ్చితంగా కోలుకోవడం సాధ్యం కాని రోగులకు నొప్పి, ఇతరత్రా బాధలు లేని మరణాన్ని అందించే ఏర్పాట్లు, చట్టాలు ఉన్నాయి. యంత్రాల సాయంతో కేవలం ప్రాణాలను నిలిపి ఉంచడం అర్థంలేని చర్య, ప్రకృతి విరుద్ధం కూడా. సున్నితమైన మరణం మనిషి ప్రాథమిక హక్కు.

యుథనేసియా రెండు రకాలు. 1) ఆక్టివ్ యుథనేసియా 2) పాసివ్ యుథనేసియా. విషపూరితమైన మందులు ఇతరత్రా ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయడం ద్వారా ప్రాణాలు తీయడం ఆక్టివ్ యుథనేసియా. వైద్యసేవలు, చికిత్స నిలిపివేయడంలాంటి చర్యల ద్వారా ప్రాణాలు తీయడం పాసివ్ యుతనేసియా. దాదాపు ప్రపంచంలో అత్యధిక దేశాలు పాసివ్ యుతనేసియానే అంగీకరించాయి, భారత సర్వోన్నత న్యాయస్థానం కూడా దీనికే అంగీకారం తెలిపింది. రోగిని చంపడం వేరు, రోగిని చనిపోనివ్వడం వేరు. పాసివ్ యుథనేసియా ద్వారా రోగిని చనిపోనివ్వడానికి మాత్రమే ఆస్కారమున్నది.

సునాయాస మరణాన్ని (యుథనేసియా) అంగీకరిస్తూ సుప్రీం కోర్టు అనేక నిబంధనలు విధించింది. పార్లమెంటు ప్రత్యేకమైన చట్టం చేసేవరకు సుప్రీం కోర్టు ఆదేశాలు అమలులో ఉంటాయి. మానసికంగా దృఢంగా ఉన్న వయోజనుడు, తాను అచేతనుడైన సందర్భంలో తిరిగి కోలుకోలేని పరిస్థితులు ఏర్పడినప్పుడు వైద్యసేవలు, చికిత్సను నిరాకరించవచ్చు. అటువంటి సందర్భంలో సంబంధిత హాస్పిటల్ నిర్వాహకులు టీం ఆఫ్ డాక్టర్స్‌తో తీర్మానించి అతని కోరిక సరియైనదే అని భావిస్తే ఆ విషయం కుటుంబసభ్యులకు తెలియచెప్పి, తదుపరి సంబంధిత జిల్లా కలెక్టర్‌కు తెలియజేయాలి. సదరు జిల్లా కలెక్టర్ జిల్లా ప్రధాన వైద్య అధికారి నాయకత్వంలో 20 సంవత్సరాలకు తగ్గని సీనియారిటీ కలిగిన



యంత్రాల సాయంతో కేవలం ప్రాణాలను నిలిపి ఉంచడం అర్థంలేని చర్య, ప్రకృతి విరుద్ధం కూడా. సున్నితమైన మరణం మనిషి ప్రాథమిక హక్కు.

వివిధ విభాగాలలో నిష్ణాతులైన ముగ్గురు డాక్టర్లతో కూడిన కమిటీ వేయాలి, సదరు కమిటీ తమ అభిప్రాయాన్ని స్థానిక ప్రథమశ్రేణి న్యాయమూర్తికి తెలియజేయాలి, సదరు న్యాయమూర్తి అన్నీ పరిశీలించి, రోగిని, అతని ఆత్మీయులను సంప్రదించిన పిదప తీర్మానిస్తే సంబంధిత డాక్టర్లు వైద్యం నిలిపివేయడం చేయవచ్చు. ఒకవేళ రోగి ఎటువంటి వీలునామా రాయలేకపోయినా సంబంధిత డాక్టర్లు అతను మరణించడం అనివార్యమనీ, అచేతనంగా ఉండటం మినహా కోలుకోలేడనీ భావిస్తే సదరు రోగి కుటుంబ సభ్యుల సమ్మతి తీసికొని, సంబంధిత కలెక్టరు ద్వారా నిపుణుల కమిటీకి పంపించి, తదుపరి న్యాయమూర్తి ఆధ్వర్యంలో రోగికి వైద్యం నిలిపివేయవచ్చు. అచేతనావస్థలో ఉన్న మనిషికి సునాయాస మరణం అందించడం డాక్టర్ల వృత్తి ద్రోహం కాదు, వారు క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాదు.

మరణం తప్ప మరోమార్గం లేని దుర్భర పరిస్థితుల్లో సున్నితమైన, అనవసర పొడగింపు లేని మరణాన్ని పొందగలగడం కూడా గౌరవప్రదమైన జీవితమే అవుతుంది.

■ చందుపట్ల రమణకుమార్ రెడ్డి
న్యాయవాది

హోదా పోరు







ఏపీకి ప్రత్యేక హోదా కోసం ఉద్యోగ సంఘాల జేఏసీ పోరు హోరెత్తింది. అన్ని జిల్లాల్లో ఉద్యోగ సంఘాలతో పాటు ప్రజలు స్వచ్ఛందంగా ఆందోళన బాట పట్టారు. ఏపీ ఎన్జీవోస్ ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం విశాఖ, ఒంగోలు, శ్రీకాకుళం, విజయవాడ, గుంటూరు పట్టణాల్లో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల జేఏసీల ఆధ్వర్యంలో భారీ ర్యాలీలు నిర్వహించారు. విభజన సమయంలో ఇచ్చిన 19 హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. విభజన హామీలు అమలుపరిచే వరకు ప్రజల పక్షాన రాజీలేని పోరాటానికి ఉద్యోగసంఘాల జేఏసీ సిద్ధంగా ఉందని జేఏసీ ఏపీ అధ్యక్షుడు అశోక్‌బాబు విజయవాడలో స్పష్టం చేశారు.

రైల్వే జోన్ బాధ్యత మాదే

▸▸ బీజేపీ పక్ష నేత విష్ణుకుమార్ రాజు




అమరావతి, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): "రైల్వే జోన్ రాదని ఎవరు చెప్పారు? మా పార్టీ వాళ్లు ఎవరూ చెప్పలేదు. రైల్వే అధికారుల కమిటీ పరిశీలించి, సాంకేతికంగా సాధ్యంకాదని నివేదిక ఇచ్చింది. దీనిపై రాజకీయ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ వచ్చి తీరుతుంది. తెచ్చే బాధ్యత మాదే. కేంద్రం త్వరలో సానుకూల నిర్ణయం తీసుకుంటుంది" అని బీజేపీ ఏపీ శాసనసభాపక్ష నేత విష్ణుకుమార్ రాజు చెప్పారు. మంగళవారం అసెంబ్లీలో ప్రత్యేక హోదా, విభజన హామీలపై చర్చ సందర్భంగా, మీడియా పాయింట్ వద్ద, ఏబీఎన్-ఆంధ్రజ్యోతితో ఆయన మాట్లాడారు. వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌తో తమకు రహస్య ఒప్పందాలేవీ లేవని స్పష్టం చేశారు. జగన్‌తో పబ్లిక్‌గా గాని, రహస్యంగా గానీ తామెలాంటి సంప్రదింపులు జరపలేదని, ప్రత్యేక హోదాపై అవగాహన లేకుండానే ప్రస్తుత పరిస్థితుల్లో హోదా వస్తుందో రాదో చెప్పలేనని అన్నారు. టీడీపీ ఓట్ల కోసమే ప్రజలను రెచ్చగొట్టి రోడ్లపైకి తీసుకొస్తోందని విమర్శించారు.

ఏపీకి అన్యాయం జరిగితే..

18 కోట్ల తెలుగువారు తిరగబడతారు

▸▸ కేంద్రానికి విప్ కూన రవి హెచ్చరిక



కూన రవి కుమార్



అనిత

అమరావతి, మార్చి 13(ఆంధ్రజ్యోతి): ప్రత్యేక హోదా, విభజన హామీల విషయంలో కేంద్రం అనుసరిస్తున్న వైఖరిపై టీడీపీ శాసనసభ్యులు అసెంబ్లీలో తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. విభజన హామీలపై శాసనసభలో మంగళవారం చర్చ జరిగింది. ఈ చర్చలో మొదట ప్రసంగించిన ప్రభుత్వ విప్ కూన రవి కుమార్ మాట్లాడుతూ..'ప్రత్యేక హోదా రాష్ట్ర ప్రజలకు సెంటిమెంట్‌గా మారింది. మహాభారతంలో కౌరవులు 100 మంది, పాండవులు 5 మందే అయినా వారిపై ఎవరైనా యుద్ధానికి వస్తే తాము 105 మందిమని చెబుతారు. అలాగే ఉమ్మడి రాష్ట్రంలో 8 కోట్ల మంది తెలుగువారిని విభజించారు. ఏపీకి అన్యాయం జరిగితే మాత్రం ప్రపంచవ్యాప్తంగా ఉన్న 18 కోట్ల మంది తెలుగువారు ఒక్కటై కేంద్రంపై తిరగబడతారు' అని హెచ్చరించారు. విభజన హామీలను నెరవేర్చాలని సీఎం చంద్రబాబు 29 సార్లు ప్రధాని, కేంద్రమంత్రులు చుట్టూ తిరిగినా కేంద్రానికి కనికరం కలగలేదన్నారు. ఏపీలోని వెనుకబడిన జిల్లాలకు రూ.350 కోట్లు కేటాయించిన కేంద్ర ప్రభుత్వం, ఈ విషయం ప్రధాని కార్యాలయానికి తెలియదని మళ్లీ వెనక్కి తీసేసుకున్న ఘనత బీజేపీకే దక్కుతుందన్నారు. విభజన చట్టంలో ఏపీకి 11 జాతీయ సంస్థలను ఏర్పాటు చేయాలని ఉండగా..వీటికి రూ.9,654 కోట్ల నిధులు ఇవ్వాలని అన్నారు. బీజేపీ ప్రభుత్వం ఇప్పటి వరకూ 9 సంస్థలనే కేటాయించి రూ.680 కోట్లు మాత్రమే ఇచ్చిందన్నారు. అదేసమయంలో ఏపీ ప్రభుత్వం 9 జాతీయ సంస్థల ఏర్పాటుకు రూ.11,182 కోట్లు విలువ చేసే భూములు కేటాయించిందని వివరించారు.

విగ్రహాలకిస్తారు..రాజధానికి ఇవ్వరా?

ఇతర రాష్ట్రాల్లో విగ్రహాలు పెట్టేందుకు ఇస్తున్న నిధులు కూడా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి ఇవ్వడం లేదని పాయకరావుపేట ఎమ్మెల్యే అనిత విమర్శించారు. రూ.3.25లక్షల కోట్లు అడిగితే రూ.12వేల కోట్లు ఇచ్చారని తెలిపారు. ఇతర రాష్ట్రాలతో పోల్చితే ఏపీకి నాలుగేళ్లలో కేంద్రం ఇచ్చింది అణా, బేడా, అర్ధణా తప్ప ఇంకేం లేదన్నారు. రైల్వే జోన్ రాష్ట్రానికి ఇచ్చి తీరాల్సిందేనని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి డిమాండ్ చేశారు. ఎవడబ్బ సొమ్మూ తమకు అవసరం లేదని, ఇవ్వాల్సినవే అడుగుతున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేక హోదా 5 కోట్ల మంది ప్రజల హక్కు అని, కేంద్రం కచ్చితంగా ఇవ్వాలని కదిరి ఎమ్మెల్యే చాంద్‌బాషా అన్నారు. తిరుపతి సభలో తల్లిని చంపి బిడ్డను తీశారని అప్పట్లో మోదీ అన్నారని, ఈ నాలుగేళ్లలో ఆ తల్లికి ఏం చేశారని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి ప్రశ్నించారు. నిధులివ్వకుండా ప్రజల్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.

ఇంత నిర్లక్ష్యమా?

▸▸ న్యాయం చేయాల్సింది కేంద్రమే!.. శాసనసభలో ప్రత్యేక తీర్మానం

కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ, రాష్ట్రానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం అసెంబ్లీలో చేసిన తీర్మానం సారాంశం ఇది...

"ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లోని అంశాలు, ఆనాటి ప్రధాని ఇచ్చిన హామీల అమలులో జరుగుతున్న జాప్యం, వీటి విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి పట్ల రాష్ట్ర శాసనసభ తీవ్ర అభ్యంతరం, నిరసన వ్యక్తం చేస్తోంది. రాష్ట్ర విభజన అశాస్త్రీయంగా జరిగింది. నూతనంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీరని అన్యాయం చేసింది. ఆస్తులు, అప్పుల విభజనలో, విద్యుత్ పంపిణీలో, పన్నుల వసూళ్లు - తిరిగి చెల్లింపుల్లో మిక్కిలి నష్టం జరిగింది. విభజన బిల్లు రాజ్యసభలో ఆమోదింప చేయడానికి ఆనాటి ప్రధానమంత్రి ఆరు హామీలతో కూడిన ప్రకటన చేశారు. అందులో ముఖ్యమైనవి... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రెవెన్యూ లోటును, బుందేల్‌ఖండ్ తరహాలో వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక సాయం! విభజన చట్టం ప్రకారం రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్రం ఆర్థిక సాయం చేయాలి. రాష్ట్రానికి రైల్వేజోన్ రావాలి. ఉక్కు కర్మాగారం స్థాపించాలి. ఓడ రేవు రావాలి. పెట్రో కెమికల్ పరిశ్రమ ఏర్పాటు కావాలి. నియోజకవర్గాల సంఖ్య పెరగాలి. అనేక విద్యా, పరిశోధన సంస్థలు ప్రారంభించాలి. ఉమ్మడి సంస్థల విభజన పూర్తి కావాలి."

రైల్వేజోన్ ఏర్పాటులో జాప్యమెందుకు?

▸▸ రైల్వే, ఏపీ ప్రభుత్వాలను ప్రశ్నించిన హైకోర్టు

హైదరాబాద్, మార్చి 13(ఆంధ్రజ్యోతి): ఏపీ పునర్ వ్యవస్థీకరణ చట్టం నిబంధనల ప్రకారం ఏపీలో రైల్వేజోన్ ఏర్పాటు చేయాలంటూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై హైకోర్టు స్పందించింది. రైల్వేజోన్ ఏర్పాటులో జాప్యమెందుకు జరుగుతుందని ప్రశ్నించింది. ఈ దిశగా తీసుకున్న చర్యలను వివరిస్తూ కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని రైల్వేశాఖతోపాటు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ విచారణను 4 వారాలపాటు వాయిదా వేసింది.

అశోక్, సుజనా ప్రసంగ పాఠంపై అభ్యంతరాలు

న్యూఢిల్లీ, మార్చి13(ఆంధ్రజ్యోతి):కేంద్రమంత్రి వర్గం నుంచి అశోక్‌గజపతి రాజు, సుజనాచౌదరి రాజీనామా చేసి 4 రోజులు దాటినా నిబంధనల ప్రకారం వారు ఉభయసభల్లో చేయాల్సిన ప్రసంగ పాఠాలకు రెండు సభల సచివాలయాలు అభ్యంతరం తెలుపుతున్నట్లు తెలిసింది.

సస్పెండ్ అయినా వెనక్కి తగ్గొద్దు: బాబు


అమరావతి, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): సమ న్యాయం లేకుండా విభజన చేసి పార్లమెంటులో ఏపీకి అన్యాయం చేశారని, అక్కడే న్యాయం జరగాలని చంద్రబాబు స్పష్టం చేశారు. అప్పటిదాకా విశ్రమించరాదని టీడీపీ ఎంపీలకు సూచించారు. సోమవారం ఉదయం ఆయన ఢిల్లీలో ఉన్న పార్టీ ఎంపీలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.

22 మంది ఎమ్మెల్యేలకు హైకోర్టు నోటీసులు

హైదరాబాద్, మార్చి 13(ఆంధ్రజ్యోతి): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచి టీడీపీలో చేరిన 22 మంది ఎమ్మెల్యేలకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. పార్టీ మారిన వారిని అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ దాఖలైన పిల్‌పై విచారణ సందర్భంగా హైకోర్టు మంగళవారం ఈ నోటీసులు ఇచ్చింది.

'ఇంగ్లిష్ కమ్యూనికేటివ్' సిలబస్ తొలగింపు

న్యూఢిల్లీ, మార్చి 13: తొమ్మిదో తరగతి విద్యార్థులకు ఇకపై 'ఇంగ్లిష్ కమ్యూనికేటివ్' సబ్జెక్టు ఉండదని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) వెల్లడించింది. దీంతోపాటు.. ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ, ఈ-పబ్లిషింగ్ అండ్ ఈ-ఆఫీస్ సబ్జెక్టులను తొలగిస్తున్నట్లు ప్రకటించింది.



ఉండవల్లి ఓటర్లుగా సీఎం కుటుంబీకులు

తాడేపల్లి, మార్చి 13: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఆయన కుటుంబ సభ్యులు ఇక నుంచి ఉండవల్లి ఓటర్లే. రాష్ట్ర విభజన తరువాత సీఎం సహా మంత్రులు, ఉద్యోగులు నవ్యాంధ్ర రాజధానికి వచ్చి విధులు నిర్వహిస్తున్నారు. పలువురు ఆంధ్రరాష్ట్ర నివాసులై ఉంటున్నారు. ఈ క్రమంలో ఉండవల్లి కరకట్ట వద్ద ఉంటున్న ముఖ్యమంత్రి కుటుంబం కూడా తాడేపల్లి మండలం ఉండవల్లి గ్రామ పంచాయతీలో ఓటర్లుగా నమోదు చేసుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా భువనేశ్వరి, లోకేశ్, నారా బ్రాహ్మణిలు ఇంటి నంబర్ 3-781/1లో నివసిస్తున్న ఓటర్లుగా నమోదయ్యారు.

జనంలోకి జనసైన్యం!

▸▸ నేడు జనసేన పార్టీ ఆవిర్భావ మహా సభ

అమరావతి, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): జనంలోకి జనసైన్యం వస్తోంది. జనసేన పార్టీకి దశా దిశా వెల్లడించేందుకు ఆ పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ సిద్ధమయ్యారు. బుధవారం గుంటూరు జిల్లా నాగార్జున యూనివర్సిటీ ప్రాంతంలోని కాజా వద్ద నిర్వహిస్తున్న జనసేన ఆవిర్భావ దినోత్సవ సభా వేదిక తుది మెరుగులు దిద్దుకొంది. కేంద్రానికి వ్యతిరేకంగా, ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన దిశగా తెలుగు ప్రజలు కదులుతున్న తరుణంలో, జరుగుతున్న ఈ బహిరంగ సభను సక్సెస్ చేసేందుకు ఆ పార్టీ శ్రేణులు నడుం బిగించాయి. జనసమీకరణ కోసం ప్రత్యేక బస్సులను ఏర్పాటుచేశాయి. సభా వేదిక ఏర్పాట్లు, సభలో ప్రస్తావనకు వచ్చే అంశాలపై మంగళవారం విజయవాడలో ముఖ్యనేతలతో పవన్ సమీక్షించారు.



నేడు మంత్రిమండలి భేటీ

- బడ్జెట్‌కు ఆమోదం తెలపనున్న కేబినెట్

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): సీఎం కేసీఆర్ అధ్యక్షతన ప్రగతిభవన్‌లో బుధవారం సాయంత్రం 5గంటలకు మంత్రిమండలి సమావేశం కానుంది. ఈ భేటీలో 2018-19 బడ్జెట్‌పై చర్చించి, మంత్రిమండలి ఆమోదం తెలపనుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సర బడ్జెట్ రూ.1,49,646 కోట్ల కంటే అదనంగా 15 నుంచి 19 శాతం మధ్య పెంపుతో ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. అంటే 2018-19 బడ్జెట్ రూ.1.72లక్షల కోట్ల నుంచి 1.78 లక్షల కోట్ల మధ్య ఉండబోతోంది. ఆనవాయితీ కొనసాగింపులో భాగంగా బడ్జెట్‌ను కేబినేట్ ఆమోదించనుంది. 15న మంత్రి ఈటల బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టనున్నారు.

మంత్రుల మాట

ఎన్ఆర్ఐ పాలసీని ప్రకటిస్తాం: కేటీఆర్



హైదరాబాద్, మార్చి 13(ఆంధ్రజ్యోతి): గల్ఫ్, దుబాయి లాంటి దేశాల్లో చనిపోయిన వారిని రప్పించేందుకు, వలసలు వెళ్లే వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్ఆర్ఐ పాలసీని తీసుకొస్తుందని ఐటీ, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి కేటీఆర్ తెలిపారు. మంగళవారం శాసనసభ ప్రశ్నోత్తరాల సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్ఆర్ఐ పాలసీపై ప్రభుత్వానికి స్పష్టమైన అవగాహన ఉందన్నారు. గల్ఫ్‌లో చనిపోయిన తెలంగాణ వారికి అక్కడి ప్రభుత్వం పాస్‌పోర్టు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతోందని ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సభ దృష్టికి తెచ్చారు. కాగా, పట్టణాభివృద్ధి సంస్థలకు త్వరలో పాలక మండళ్లను నియమిస్తామని కేటీఆర్ శాసనమండలిలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి, నారదాసు లక్ష్మణ్‌రావు ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు. ఎస్సీలు, ఎస్టీల్లో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు టీ-ప్రైడ్ పథకంలో ఆర్థిక సాయం చేసేందుకు ఎస్‌సీపీ, టీఎస్‌పీల నుంచి ప్రభుత్వం రూ.300 కోట్లు కేటాయించిందన్నారు. ఎస్సీ, ఎస్టీ పారిశ్రాకవేత్తలకు 35%, మహిళా పారిశ్రామికవేత్తలకు 45% చొప్పున పెట్టుబడి రాయితీ ఇస్తున్నామన్నారు.

జిల్లా కేంద్రాల్లో డయాగ్నస్టిక్ హబ్‌లు: లక్ష్మారెడ్డి



హైదరాబాద్, మార్చి 13(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని 20 జిల్లాల్లో 40 డయాగ్నస్టిక్ హబ్‌లు ఏర్పాటు చేస్తామని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి తెలిపారు. పీహెచ్‌సీల్లో సేకరించిన రక్త నమూనాలను హబ్‌లకు పంపించి రోగ నిర్ధారణ పరీక్షలు చేస్తామన్నారు. హైదరాబాద్‌లో నారాయణగూడలోని ఐపీఎంలో హబ్‌ను ఏర్పాటు చేశామన్నారు. రోగాలను ముందుగా గుర్తించేందుకు ఇమ్యూనైజేషన్, ప్రివెన్షన్, ఎర్లీ డిటెక్షన్, ట్రీట్‌మెంట్ అనే నాలుగు పద్ధతులు పాటిస్తున్నామన్నారు.

త్వరలో బర్రెల పంపిణీ: తలసాని



హైదరాబాద్, మార్చి 13(ఆంధ్రజ్యోతి): గొర్రెల లభ్యత లేనిచోట బర్రెల పంపిణీ చేపట్టే ప్రతిపాదన ఉందని పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ వెల్లడించారు. రాష్ట్రంలో 2 లక్షల మందికి 50.44 లక్షల గొర్రెలు పంచామని, పశుగ్రాసం ఇస్తున్నామన్నారు. అంతకుముందు గొర్రెలు దొరకకుంటే బర్రెలైనా పంపిణీ చేయాలని ఎమ్మెల్యే వెంకటేశ్వరరెడ్డి ప్రతిపాదించారు.

హైకోర్టు విభజన కేంద్ర పరిధిలో ఉంది: అల్లోల



హైదరాబాద్, మార్చి 13(ఆంధ్రజ్యోతి): హైకోర్టు విభజన కేంద్రం పరిధిలో ఉందని, తెలంగాణకు ప్రత్యేక హైకోర్టు ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రిని, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని కోరామని న్యాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి తెలిపారు. పార్లమెంటులోనూ సభ్యులు ఆందోళన చేస్తున్నారని, న్యాయవాదులు కూడా కేంద్రమంత్రిని కలిశారని మంత్రి తెలిపారు. ప్రత్యేక హైకోర్టు లేకపోవడంతో తెలంగాణ న్యాయవాదులు మోసపోతున్నారని ఎమ్మెల్యే వి.శ్రీనివాస్‌గౌడ్ విచారం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో రాక్ గార్డెన్ నిర్మాణ పనుల్లో జాప్యం జరుగుతోందని బీజేపీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి అన్నారు. అక్కడి ఖాళీ స్థలం కబ్జాకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇందులో డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉస్మానియా ఆస్పత్రికి సంబంధించిన స్థలంలో కొత్త ఆస్పత్రి నిర్మించాలని బీజేపీ సభ్యుడు రాజాసింగ్ కోరారు.

సాగుకు రుణ పరిమితి త్వరలో ఖరారు: పోచారం




హైదరాబాద్, మార్చి 13(ఆంధ్రజ్యోతి) : సాగుకు అవసరమైన మొత్తాన్ని రైతులకు రుణంగా ఇచ్చేందుకు బ్యాంకర్ల సమావేశంలో రుణపరిమితిని ఖరారు చేస్తామని వ్యవసాయ మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి శాసనమండలిలో హామీ ఇచ్చారు. పాతూరి సుధాకర్ రెడ్డి, గంగాధర్‌గౌడ్ ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. రైతులకు విత్తనాలను గ్రామాల్లోనే పండించి సీడ్స్ కార్పొరేషన్ ద్వారా సరఫరా చేస్తామన్నారు. వ్యవసాయ శాఖ 10 సీడ్స్ ఫాంలు నిర్వహిస్తోందన్నారు. రైతులకు ఆహార ధాన్యాల విత్తనాలపై 50%, పప్పుధాన్యాలపై 60% సబ్సిడీ ఇస్తామన్నారు.

ప్రత్యామ్నాయం సూచిస్తే పరిశీలిస్తాం: కడియం



హైదరాబాద్, మార్చి 13(ఆంధ్రజ్యోతి): 13 ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న ఎంఈవోల పదోన్నతి కోర్టు పరిశీలనలో ఉన్నందున అందరికీ ఆమోదయోగ్యమైన ప్రత్యామ్నాయాలు సూచిస్తే పరిగణనలోకి తీసుకుంటామని ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి మండలిలో తెలిపారు. బీజేపీ సభ్యుడు రామచంద్రరావు, అధికార పార్టీ సభ్యులు సుధాకర్‌రెడ్డి, పూల రవీందర్, జనార్దన్ తదితరుల ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. రాష్ట్రంలో 528 ఎంఈవో పోస్టుల్లో 43 మంది మాత్రమే రెగ్యులర్ పోస్టుల్లో పనిచేస్తున్నారని, మిగిలిన వాటిలో హెడ్‌మాస్టర్‌లను ఇన్‌చార్జులుగా నియమించామన్నారు. ఎంఈవోల పదోన్నతుల వివాదంపై మార్చి 31న హైకోర్టులో జరిగే పరిశీలనకు హాజరు కావాలని అడ్వొకేట్ జనరల్‌కు ప్రభుత్వం సూచించిందన్నారు.

వృద్ధాప్య పెన్షన్ల పంపిణీలో ఐరిష్: జూపల్లి



హైదరాబాద్, మార్చి 13(ఆంధ్రజ్యోతి): వృద్ధులు పెన్షన్లు పొందడానికి చేతి వేళ్ల గుర్తులను బయోమెట్రిక్ యంత్రం నిర్ధారించలేకపోవడంతో ఐరిస్ టెక్నాలజీతోని ప్రవేశపెడ్తున్నామని పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మండలిలో తెలిపారు. అధికార పార్టీ సభ్యులు సుధాకర్‌రెడ్డి, ఫరీదుద్దీన్‌ల ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. రాష్ట్రంలో 38.95 లక్షల మందికి ఆసరా పెన్షన్లు అందిస్తున్నామన్నారు. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నందున సౌర విద్యుత్ మోటారు పంపుసెట్లకు డిమాండ్ లేదని విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి తెలిపారు.

కఠినంగానే ఉంటాం

అరాచకశక్తుల పీచమణిచేస్తాం.. సభ హుందాతనం విషయంలో రాజీపడం

- సంస్కారహీనంగా ప్రవర్తిస్తే ఊరుకోం
- నిర్ణయం కఠినమే.. కానీ తప్పదు
- అంతిమ న్యాయ నిర్ణేతలు ప్రజలే
- కాంగ్రెస్ అరాచకాలకు ఈ ఘటన పరాకాష్ఠ
- శాసనసభలో విరుచుకుపడ్డ కేసీఆర్
- కాంగ్రెస్ సభ్యుల సస్పెన్షన్ నిర్ణయాన్ని పూర్తిగా సమర్థించిన సీఎం

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): "శాసనసభను నడిపే విషయంలో కఠినంగా ఉంటాం. సభ గౌరవాన్ని, హుందాతనాన్ని కాపాడే విషయంలో ఎట్టి పరిస్థితుల్లో కూడా రాజీపడం. మేం చేసేది తప్పయితే, అంతిమ నిర్ణేతలు ప్రజలే. ఈ సభకు కానీ, సభ్యులకు కానీ అంతిమ న్యాయ నిర్ణేతలు ప్రజలే! కాబట్టి.. ప్రజా కోర్టు ముందుకు పోవాల్సిందే. మా అభిప్రాయం ప్రకారం, భగవంతుడు మాకిచ్చిన తెలివితేటల ప్రకారం.. తప్పకుండా మేం ఒప్పే చేస్తున్నాం. ఎందుకంటే.. ఈ అరాచకాన్ని ప్రజలు సహించరు" అని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ సభ్యులపై వేటు వేసి, వారిని బయటికి తరలించిన తర్వాత, మంగళవారం అసెంబ్లీలో సీఎం మాట్లాడారు. ఇవాళ రాష్ట్రం మంచిగా ఉందని, అన్ని రకాలుగా మంచి పద్ధతుల్లో పోతోందని, సరైన చర్యలు తీసుకున్నందుకు అభినందనలు తెలియజేస్తున్నా అని అన్నారు. "నిర్ణయం కఠినమే. కానీ, తప్పదు. ఎందుకంటే.. నేరుగా సభలో ఘటనలు జరిగిన తర్వాత, 'మేం కొడదామనుకున్నది గవర్నర్ గారిని. తప్పిపోయి స్వామి గౌడ్ గారికి తగిలింది' అని వారే స్వయంగా లైవ్‌లో చెబితే నేను కూడా విన్నా. ఇంత దారుణమేంటి అధ్యక్షా! నేను అప్పీల్ కూడా చేసిన. ఇంత అసహన వైఖరి ఎందుకు? రాజకీయాల్లో ఇంత అసహన వైఖరి పనికొస్తుందా!? నిన్నటి చర్య.. కాంగ్రెస్ సభ్యులు చేస్తున్న అరాచకాలకు పరాకాష్ఠ. సమాజం సిగ్గుతో బాధపడే పరిస్థితి" అని ఆక్షేపించారు.

మేమొచ్చిన ఐదో రోజు నుంచే..



తెలంగాణలో తాము అధికారంలోకి వచ్చిన ఐదో రోజు నుంచే కాంగ్రెస్ నేతల అసహనం మొదలైందని సీఎం కేసీఆర్ చెప్పారు. "ఐదో రోజు.. అది కూడా ప్రధానిని కలవడానికి ఢిల్లీ వెళితే, మా జెండా దిమ్మెలు కూలగొట్టిన్రు. నా దిష్టిబొమ్మలు తగలబెట్టిన్రు. ఐదో రోజే ఇంత అసహనం ఎక్కడి నుంచి వచ్చింది అధ్యక్షా!? తెలంగాణ వచ్చిన సందర్భంలోనూ ఇష్టమొచ్చిన మాటలు మాట్లాడిన్రు" అని మండిపడ్డారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత ఎన్నికలు జరిగాయని, తమకు ఇచ్చిన సీట్లలో మూడో వంతునే కాంగ్రెస్‌కు ఇచ్చారని ఎద్దేవా చేశారు. అయినా, ఈ ప్రభుత్వం ఉండదని, కూలిపోతుందంటూ ప్రచారం చేశారని సభ దృష్టికి తెచ్చారు. ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం గురించి ఏమనుకుంటున్నారని తెలియజెప్పేవి ఎన్నికలేనని, 2014లో తమ ప్రభుత్వం వచ్చాక అనేక ఎన్నికలు జరిగాయని, ఒక్క ఎన్నికలో కూడా కాంగ్రెస్ గెలవలేదని గుర్తు చేశారు. "రెండు ఎంపీ ఎన్నికలు కావచ్చు. శాసనసభ ఉప ఎన్నికలు కావచ్చు. జీహెచ్ఎంసీ ఎన్నికలు కావచ్చు. మునిసిపల్ ఎన్నికలు కావచ్చు. చివరికి అచ్చంపేట మునిసిపాలిటీ ఎన్నికల్లోనూ అంతే. ప్రజల తిరస్కరణతో అసహన వైఖరి ప్రదర్శిస్తున్నారు" అని విరుచుకుపడ్డారు.

చస్తానని దుష్ప్రచారం

నాలుగేళ్లుగా తనపై విషపూరిత ప్రచారం జరుగుతోందని సీఎం కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. "నాకేదో జబ్బు వచ్చినట్లు.. నేను అమెరికా పోతున్నట్లు.. కేసీఆర్ ఆడనే సచ్చిపోతున్నట్లు.. నాలుగేళ్లయింది.. పోతనే ఉన్నా..సచ్చిపోతున్నట్లు చెబుతారా!? ఇంత దారుణమా? వినడానికే బాధగా ఉంది" అని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత చీప్ పాలిటిక్స్ ఏమిటని ప్రశ్నించారు. తాను ప్రజలకు జవాబుదారీ అని, సస్పెన్షన్లపై సభ నిర్ణయం తీసుకుందని, ఏకగ్రీవంగా తీర్మానం చేసిందని, వంద శాతం ఇదే తమ స్పష్టమైన వైఖరి అని తేల్చి చెప్పారు.

ఓర్వలేకే అరాచకాలు

నాలుగేళ్లుగా రాష్ట్రంలో శాంతిభద్రతలు బ్రహ్మాండంగా ఉన్నాయని, ప్రజలకు రక్షణ ఉందని, దానిని చూసి ఓర్వలేకే అరాచకాలు సృష్టిస్తున్నారని సీఎం కేసీఆర్ విమర్శించారు. "సభ లోపల కావచ్చు. బయట కావచ్చు. నేను కఠినంగా హెచ్చరిస్తున్నా. అరాచక శక్తుల పీచమణచడంలో ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ వెనకడుగు వేయదు" అని సీఎం హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అరాచక శక్తులను సహించే పరిస్థితే లేదన్నారు. "మేం రాజకీయ నాయకుల మనే ముసుగులో ఇష్టమొచ్చినట్లు అక్రమాలు చేస్తామంటే సహించడం జరగదు. చట్టాలున్నాయి. ఎవరైనా సరే వాటికి లోబడి పనిచేయాలి. సంస్కారవంతంగా పనిచేయాలి. సంస్కారహీనంగా కాదు. ఇష్టమొచ్చినట్లు మేం ఏమైనా చేయగలమంటే ఊరుకోం. నేరస్థులు కావచ్చు.. అరాచక శక్తులు కావచ్చు.. వాళ్లు ఎవరైనా ఊరుకోం" అని తీవ్రంగా హెచ్చరించారు.

పారిపోయే వంకతోనే..

శాసనసభలో కూర్చుంటే తమకు ఎటువంటి ఉపయోగం లేదని, ఏదో వంకతో సస్పెండ్ చేయించుకోవాలని, అది కూడా ఎక్కువ రోజులు సస్పెండ్ చేయించుకోవాలని ముందే నిర్ణయించుకుని కాంగ్రెస్ సభ్యులు సభకు వచ్చారని సీఎం కేసీఆర్ ఆరోపించారు. ఇందుకు గవర్నర్ ప్రసంగంలోనే రభస సృష్టించాలని వచ్చారని మండిపడ్డారు. "మేం అందరికీ అప్పీల్ చేశాం. అక్కడ రాష్ట్రపతి, ఇక్కడ గవర్నర్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించడం ద్వారా బడ్జెట్ సమావేశాలను ప్రారంభించడం రాజ్యాంగ విధి. మర్యాదగా ఉందాం అని అప్పీల్ చేశాం. గవర్నర్ ప్రసంగంపై మాట్లాడే అవకాశం ఉండగా, అరుపులు, పెడబొబ్బలు, పెన్నులతో కొట్టడమేంటి?" అని ప్రశ్నించారు. ఇది బాధాకరం.. దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. "అనేక రాష్ట్రాల్లో బడ్జెట్ గిలెటిన్ అయ్యే సందర్భాలు చూస్తున్నాం. సుదీర్ఘ చర్చలు జరిపి.. అన్ని పద్దులు ఆమోదించుకుంటున్నాం. ఇందుకు వివిధ సందర్భాల్లో ప్రశంసలు వచ్చాయి" అని కేసీఆర్ చెప్పారు.

కౌన్సిల్ చైర్మన్‌వి నాటకాలంటారా!?

ఏ అంశంపైనైనా, ఎన్ని రోజులైనా చర్చించడానికి తాము సిద్ధమని, సభ జరపడానికి తాము సిద్ధమని గత సమావేశాల్లోనే తేల్చి చెప్పామని సీఎం కేసీఆర్ గుర్తు చేశారు. బీఏసీలో మీరు ఏ అంశం అయినా ప్రతిపాదించవచ్చని కుండ బద్ధలు కొట్టామన్నారు. ఎవరూ ఊహించని విధంగా, చరిత్రలో ఎప్పుడూ జరగని విధంగా గత అసెంబ్లీ సమావేశాలను నిర్వహించామని తెలిపారు. ఏ అంశంపైనైనా, ఎన్ని రోజులైనా చర్చించడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పిన తర్వాత ఇక గొడవకు ఆస్కారం ఎక్కడ ఉందని ప్రశ్నించారు. "నిన్న కౌన్సిల్ చైర్మనే ఆస్పత్రి పాలయ్యేలా అరాచకం సృష్టించారు. బల్లలపై విసిరికొట్టి.. మార్షల్స్ అడ్డమొంటే బల్లలు ఎక్కి కొట్టారు. పైగా, మండలి చైర్మన్ నాటకమాడుతున్నారు అని అంటారా? కౌన్సిల్ చైర్మన్‌కు నాటకమాడాల్సిన అవసరమేంటి? ఆయనకు ఆ అవసరం ఏముంటది? నిన్న కామ్‌గా.. హుందాగా కూర్చుని పోతే.. ఈ దురదృష్టమెందుకు వస్తది?" అని ప్రశ్నించారు.

జానా ఏం చేశారో మీకు తెలుసా?

- అందుకు మా దగ్గర రిపోర్టులున్నాయి
- కాంగ్రెస్‌తో కలుస్తామంటే కలిసిపోండి: కేసీఆర్
- జానారెడ్డిని సస్పెండ్ చేయడం తప్పిదం
- బీఏసీలో పశ్చాత్తాపం, బాధ వ్యక్తం చేశారు
- అంత అసహనం పనికిరాదు: కిషన్ రెడ్డి

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): ప్రతిపక్ష నేత జానారెడ్డిని కూడా సస్పెండ్ చేయడంపై మంగళవారం ముఖ్యమంత్రి కేసీఆర్, బీజేపీపక్ష నేత కిషన్ రెడ్డి మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం జరిగింది. జానారెడ్డిని సస్పెండ్ చేయడాన్ని కిషన్ రెడ్డి తప్పుబట్టారు. అయితే, ఆయన సస్పెన్షన్‌పై సభ నిర్ణయం తీసేసుకుందన్న సీఎం కేసీఆర్.. సభలో ఆయన ఏం చేశారో మీకు తెలుసా!? అని నిలదీశారు. ఫుటేజీలు చూసిన తర్వాతే ఆయనపైనా చర్య తీసుకున్నామని స్పష్టం చేశారు. ఇద్దరూ ఏం మాట్లాడారంటే..





కిషన్‌రెడ్డి: కాంగ్రెస్ సభ్యులపై సస్పెన్షన్, సభ్యత్వం రద్దు విషయంలో సభా నాయకులను ఒక్కసారి పిలిచి.. మాట్లాడి ఉంటే బాగుండేది. పార్లమెంటరీ వ్యవస్థలో ఇలా ఎవరు చేసినా తప్పే. నిన్న బీఏసీలో ప్రతిపక్ష నేత జానారెడ్డి కూడా పశ్చాత్తాపం.. బాధను వ్యక్తం చేశారు. నాలుగేళ్ల నుంచి ప్రతిపక్ష నాయకుడిగా జానారెడ్డి సమావేశాలకు ఏ రకంగా సహకరిస్తున్నారో మీకు తెలుసు. ఆయన్ను సస్పెండ్ చేయడం సభకు శోభను తీసుకురాదు. ముఖ్యమంత్రి తర్వాత సభలో అంత ప్రధానమైన వ్యక్తి ప్రతిపక్ష నేత. అటువంటి వ్యక్తిపై, అకారణంగా చర్యలు తీసుకోవడం దురదృష్టకరం. ప్రస్తుతం పార్లమెంట్‌లో టీఆర్ఎస్ సభ్యులు కూడా ప్లకార్డులు పట్టుకుని లేని సమస్యలను సృష్టిస్తున్నారు.

సీఎం కేసీఆర్: అరాచకాలకు మేం మద్దతు ఇస్తాం అని మీరు అంటే మాకెటువంటి అభ్యంతరం లేదు. అలాగే, ఈ సభలో లేని పార్లమెంట్ సభ్యుల గురించి మాట్లాడే అధికారం మీకు లేదు. మళ్లీ ఇదొక అరాచకం. ఏదీ పడితే అది మాట్లాడితే అరాచకం. మేం మైకులు విసిరేయడం లేదు. పార్లమెంట్‌లో అన్ని పార్టీలూ వెల్‌లోకి పోతున్నాయి. అక్కడి 543 మందిలో మావాళ్లు 13, 14 మందే. ఇష్యూ సాంద్రతను బట్టి ఎంపీల నిరసన ఉంటుంది. జానారెడ్డి ఏం చేసిండో మీకు తెలుసా!? మా దగ్గర లేవా రిపోర్టులు? ఏమీ లేకుండానే సస్పెండ్ చేస్తామా? జానారెడ్డి గారంటే మాకు గౌరవం లేదా? అందరికంటే ముందు, ఎక్కువగా 'పెద్దలు జానారెడ్డిగారు' అని నేనే గౌరవించిన. ఆయన్ను మీదేసుకుంటానంటే వేసుకోండి. సందర్భం దొరికింది కాబట్టి పార్టీల్లేవు, సిద్ధాంతాల్లేవు.. కలిసి పోతామంటే కలిసి పోండి.

కిషన్ రెడ్డి: ఇంత అసహనం మంచిది కాదు. మేం చెప్పింది వినడానికి సిద్ధంగా లేకుంటే ఎట్లా!?

సీఎం కేసీఆర్: వితండవాదాలు వద్దు. సభ నిర్ణయం తీసేసుకుంది. ముగ్గురున్నోళ్లు.. నలుగురున్నోళ్లు సభను చేతిలోకి తీసుకుంటే మిగతా సభ్యులు ఏం కావాలి!?

కిషన్‌రెడ్డి: జానారెడ్డిని సస్పెండ్ చేయడం తప్పిదం. గతంలో టీడీపీ సభ్యుడు సభలో లేకపోయినా.. ఎక్కడో ఖమ్మంలో ఉన్నా ఇక్కడ సస్పెండ్ చేశారు. ఎవరి దయాదాక్షిణ్యాలతో మేం సభకు రాలేదు. ప్రజల తరపునే మాట్లాడుతున్నాం.

దేశ రాజకీయాల్లో తెలంగాణ కింగ్ మేకర్

- 2019లోనూ కేసీఆర్ మళ్లీ గెలుస్తారు
- అయితే.. ప్రజలకు దూరంగా ఉంటున్నారు
- ముస్లింలకు 12 శాతం, ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి
- రాష్ట్రంపై కేంద్రం సవతి తల్లి ప్రేమ: అక్బరుద్దీన్
- ప్రసంగంలో ప్రశంసలతో పాటు విమర్శలు



హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): దేశ రాజకీయాల్లో తెలంగాణ రాష్ట్రం కింగ్ మేకర్ పాత్ర పోషించనుందని, థర్డ్‌ఫ్రంట్‌లో టీఆర్ఎస్‌ది కీలకపాత్ర అవుతుందని అసెంబ్లీలో ఎంఐఎం శాసనసభా పక్షనేత అక్బరుద్దీన్ ఒవైసీ అన్నారు. 2019లోనూ మళ్లీ టీఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు. అదే సమయంలో సీఎం కేసీఆర్ ప్రజలకు దూరంగా ఉంటున్నారని, ఇది ప్రజలు అనుకుంటున్నదేనని అన్నారు. 'ఈ విషయాన్ని మీ పక్కన కూర్చున్న వారు మీకు చెప్పలేక పోతున్నారు. నేను మీకు మిత్రుడిని కాబట్టి అసెంబ్లీ రికార్డుగా చెబుతున్నాను' సీఎం కేసీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మంగళవారం అసెంబ్లీలో అక్బరుద్దీన్ సుమారు గంట పాటు ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ప్రశంసిస్తూనే కొన్ని విమర్శలు కూడా చేశారు. సుధీర్ కమిషన్ రెండో నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లు, ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని చెప్పారు. ఎస్సీ, ఎస్టీలతో సమానంగా మైనారిటీలకు.. పరీక్షలు, అర్హత వయసుల్లో సడలింపులు ఇవ్వాలన్నారు. ఎస్సీల మధ్య వర్గీకరణ వివాదం, ఎస్టీల్లో ఆదివాసీలు-లంబాడీల మధ్య వివాదాలను పరిష్కరించాలని కోరారు. వక్ఫ్‌బోర్డులో అక్రమాలు జరుగుతున్నాయన్నారు. పాతబస్తీకి అభివృద్ధి ఫలాలు అందడం లేదని చెప్పారు. తెలంగాణపై కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపుతోందని విమర్శించారు. పెద్ద నోట్ల రద్దు సమయంలో ఉత్తరప్రదేశ్‌కు ఎక్కువగా, తెలంగాణకు తక్కువగా నోట్లను పంపిణీ చేశారని విమర్శించారు. నిజాం ప్రభుత్వం తర్వాత.. ప్రస్తుత ప్రభుత్వంలోనే భూ రికార్డుల ప్రక్షాళన జరిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నా... కేంద్రం సహకరించడం లేదని విమర్శించారు. కేంద్రం సరైన మద్దతు ధర ఇవ్వని కారణంగా... రైతుల ఆత్మహత్యలు జరుగుతున్నాయన్నారు. బంగారు తెలంగాణకు పూర్తిగా సహకరిస్తామని ప్రకటించారు.

జానారెడ్డిపై సస్పెన్షన్ ఎత్తివేయాలి

జానారెడ్డి నిస్సహాయుడని, ప్రతిపక్ష నేత అయిన ఆయనపై సస్పెన్షన్ ఎత్తివేయాలని అక్బరుద్దీన్ డిమాండ్ చేశారు. సభలో జరిగిన సంఘటనల రికార్డులను మీడియాకు విడుదల చేసి, ఆ సంఘటనపై విచారణకు ఆదేశించాలని కోరారు. సభ్యులు గౌరవప్రదంగా, సభ హుందాతనం కాపాడే విధంగా వ్యవహరించాలే తప్ప... వీధి పోరాటాలు చేస్తూ రౌడీల్లా వ్యవహరించొద్దు అని అన్నారు. సభలో నిరసన వ్యక్తం చేయడానికి బలమైన సాధనంగా మైక్ ఉండగా.. ప్లకార్డులు తీసుకొని రావడం ఏమిటని, అసలు ప్లకార్డులను సభలోకి అనుమతించరాదని కోరారు. ఒక పార్టీ బయట ప్రజలను కొట్టిచంపుతుంటే.. కాంగ్రెస్ పార్టీ సభను లించింగ్ చేస్తోందన్నారు. ఈ సంఘటన విషాదకరం. 60 ఏళ్లు కాంగ్రెస్ మోసం చేసిందని, దేశంలో వరుస ఓటములతో ఆ పార్టీలో అసహనం పెరిగిందని చెప్పారు. ఆ అసహనాన్ని ఆ పార్టీ సభ్యులు సభలో ప్రదర్శిస్తున్నారన్నారు. సభలో జరిగిన సంఘటనపై ఆ పార్టీ సభ్యులు క్షమాపణ చెప్పకుండా సమర్థించుకునేవిధంగా మాట్లాడడం క్షమించరాని చెప్పారు. సోమవారం జరిగిన ఘటన సభ చరిత్రలోనే కాదు.. ప్రజాస్వామ్య చరిత్రలోనే చీకటి రోజు అని అన్నారు.

దేశానికి తెలంగాణ పాఠాలు

- 45వేల కోట్లతో 36 సంక్షేమ పథకాలు: కొప్పుల
- రైతులకు పెట్టుబడి సాయం పథకంపై ప్రశంసలు: పల్లా
- అంతా బాగుంటే.. ఆత్మహత్యలెందుకు?: రాంచందర్‌రావు
- సభ, మండలిలో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం



హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): సంక్షేమ పథకాల అమలులో దేశానికి పాఠాలు నేర్పే స్థాయిలో తెలంగాణ రాష్ట్రం ఉందని ప్రభుత్వ విప్ కొప్పుల ఈశ్వర్ అన్నారు. రూ.45వేల కోట్లతో 36 సంక్షేమ పథకాలు చేపట్టి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధిచేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మంగళవారం శాసనసభలో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం సందర్భంగా ఆయన ప్రసంగించారు. 'ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పనిచేసే వాడు రాజకీయ నాయకుడు.. ప్రజల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని పనిచేసే వాడు రాజనీతిజ్ఞుడు.. కేసీఆర్ రాజనీతిజ్ఞుడు. భారీ, మధ్య తరగతి ప్రాజెక్టుల ద్వారా గోదావరి నీళ్లను రైతుల పొలాలకు మళ్లిస్తున్నాం. దేశ ఆర్థిక వృద్ధిరేటు 2014లో 5.9%గా ఉంటే తెలంగాణ వృద్ధిరేటు 4%గా ఉంది. ప్రస్తుతం దేశ ఆర్థిక వృద్ధి రేటు 7.5% కాగా తెలంగాణ వృద్ధిరేటు 8.6%గా ఉంది. తలసరి ఆదాయంలోనూ జాతీయ సగటు కంటే మెరుగ్గా ఉన్నాం. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా పాత, కొత్త ఆయకట్టు కలిపి 36లక్షల ఎకరాలకు నీరు అందించేందుకు చర్యలు చేపట్టాం. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు ఇస్తున్నాం.' అని చెప్పారు. కేసీఆర్ కిట్లు, సౌకర్యాల మెరుగుతో ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్యను 33 నుంచి 40శాతానికి చేరిందన్నారు. మండలిలో ప్రశ్నోత్తరాల అనంతరం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై పల్లా రాజేశ్వర్‌రెడ్డి చర్చను ప్రారంభించి మాట్లాడారు. రైతులకు ఎకరాకు రూ.4వేల చొప్పున సాయం అందించే పథకానికి అన్ని వర్గాల నుంచి ప్రశంసలు అందుతున్నాయన్నారు. కోటి ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలు రెండేళ్లలో సాకారం కానున్నాయని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు గవర్నర్ ప్రసంగంలో ప్రతిఫలించాయన్నారు. గతంలో యథా రాజా తథా ప్రజా అనే వారని, కేసీఆర్ పాలనలో యథా ప్రజా తథా రాజాగా మారిందని నారదాసు లక్ష్మణ్‌రావు అన్నారు. బీజేపీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు మాట్లాడుతూ వ్యవసాయరంగం బాగుంటే రైతుల ఆత్మహత్యలు ఎందుకు జరిగాయని ప్రశ్నించారు. గవర్నర్ ప్రసంగంలో కొత్త విషయాలేవీ లేవని ఆరోపించారు. గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి ఉభయసభల్లో బుధవారం ప్రభుత్వం సమాధానం ఇవ్వనుంది.

ఉపఎన్నికలొస్తే వార్ వన్‌సైడే!

- టీఆర్ఎస్ గెలుపు ఖాయం
- కాంగ్రెసోళ్లు టెర్రరిస్టుల్లా ప్రవర్తించారు
- సవాల్ చేస్తే వీడియో ఫుటేజీ ఇస్తాం
- గవర్నర్‌కు తగిలితే రాష్ట్రం పరువుపోయేది
- మంత్రులు తలసాని, జగదీశ్, మహేందర్‌రెడ్డి
- దాడికి సూత్రధారులు ఉత్తమ్, జానా : విప్‌లు





హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): భారీ సంఖ్యలో అమాయక ప్రజల ప్రాణాలు తీసిన తర్వాత టెర్రరిస్టులు ఎలాగైతే సంతోష పడతారో.. శాసనసభలో మండలి చైర్మన్‌పై హెడ్‌ఫోన్ విసిరిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా అలాగే సంతోషించారని మంత్రులు జగదీశ్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి ఆరోపించారు. శాసనసభ నుంచి బహిష్కరణకు గురైన సభ్యులు ప్రాతినిధ్యం వహిస్తున్న నల్లగొండ, ఆలంపూర్ స్థానాలకు ఉప ఎన్నికలు వస్తే వార్ వన్‌సైడేనని, టీఆర్ఎస్ గెలుపు ఖాయమని మరో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ స్పష్టం చేశారు. మంగళవారం వారు మీడియాపాయింట్ వద్ద మాట్లాడారు. శాసనసభలో సోమవారం ప్రణాళిక ప్రకారమే దాడి జరిగిందన్నారు. తాము గవర్నర్‌ను లక్ష్యంగా చేసుకున్నామని, గురి తప్పి శాసన మండలి చైర్మన్‌కు తగిలిందని కోమటిరెడ్డి ప్రకటించడమే ఇందుకు నిదర్శనమని చెప్పారు. మంగళవారం కూడా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ స్పీకర్‌ను విమర్శిస్తూ మరోరకమైన దాడికి పాల్పడ్డారన్నారు. ప్రధాన ప్రతిపక్ష నేత జానారెడ్డిని సస్పెండ్ చేయడాన్ని మంత్రులు సమర్థించారు. ఘటన అంతా జానారెడ్డి సమక్షంలోనే జరిగిందని, ఆయనే ముఠా నాయకుడని చెప్పారు. వీడియో ఫుటేజీలను బహిర్గతం ఎందుకు చేయలేదన్న ప్రశ్నకు.. సభ్యత్వం రద్దు, సస్పెన్షన్‌కు వ్యతిరేకంగా సభ్యులు సవాల్ చేసినప్పుడు వాటిని బహిర్గతం చేస్తామని తెలిపారు. గవర్నర్ గాయపడి ఉంటే రాష్ట్రం పరువు పోయేదని తలసాని వ్యాఖ్యానించారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా విజయం టీఆర్ఎస్‌దేనని నల్లగొండ శాసనసభా స్థానాన్ని ఉద్దేశించి ఆ జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డి చెప్పారు. గవర్నర్‌పై దాడికి టీపీసీసీ చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ప్రతిపక్ష నేత జానారెడ్డిలే సూత్రధారులని ప్రభుత్వ చీఫ్ విప్ పాతూరి సుధాకర్‌రెడ్డి, మండలిలో విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, విప్‌లు గొంగిడి సునీత, నల్లాల ఓదేలు టీఆర్ఎస్ఎల్పీలో విలేకరుల సమావేశంలో వెల్లడించారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్ శాసనసభ్యత్వాన్ని రద్దు చేయడం సరైన నిర్ణయమన్నారు. కొందరు కాంగ్రెస్ సభ్యులు స్వామిగౌడ్‌కి ఫోన్ చేసి 'నిజంగానే గాయమైందా?' అని ఆరా తీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



ఇద్దరిపై వేటు

(మూడో పేజీ తరువాయి)

మండలిలోనూ మొత్తం కాంగ్రెస్ శాసనసభాపక్షాన్నంతా సస్పెండ్ చేశారు. ప్రతిపక్ష నేత జానారెడ్డి సహా శాసనసభలో 11 మందిపై, మండలిలో ఆరుగురు కాంగ్రెస్ సభ్యులపై వేటు వేశారు. రెండో రోజు మంగళవారం ఉదయం శాసనసభ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఆ వెంటనే స్పీకర్ మధుసూదనాచారి సోమవారం అసెంబ్లీలో జరిగిన పరిణామాలను ప్రస్తావించారు. "నిన్న శాసనసభలో చాలా దుర్మార్గమైన, దురదృష్టకరమైన ఘటన జరిగింది. దీనికి తీవ్ర మనస్తాపం తెలియజేస్తున్నా" అంటూ విచారం వ్యక్తం చేశారు. ఆ ఘటనపై తీర్మానం ప్రవేశ పెట్టాలంటూ శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి హరీశ్‌రావును కోరారు. దాంతో "గవర్నర్ ప్రసంగం సందర్భంగా జరిగిన ఘటనకు కారణమైన ప్రతిపక్ష నేత కె.జానారెడ్డి, సభ్యులు జీవన్‌రెడ్డి, గీతారెడ్డి, చిన్నారెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, డీకే అరుణ, మల్లు భట్టి విక్రమార్క, పద్మావతి రెడ్డి, డి.మాధవరెడ్డి, వంశీచంద్‌రెడ్డి, టి.రామ్మోహన్‌రెడ్డిలను బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు సస్పెండ్ చేయాలంటూ హరీశ్‌రావు తీర్మానం ప్రతిపాదించారు. సభ్యుల అభిప్రాయం తీసుకున్న స్పీకర్.. దానిని మూజువాణి ఓటుతో ఆమోదిస్తున్నట్లు ప్రకటించారు. వెంటనే ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి, సంపత్ కుమార్ శాసన సభ్యత్వ రద్దు తీర్మానాన్ని మంత్రి హరీశ్ రావు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన సుభాష్ కశ్యప్ రచించిన పార్లమెంటరీ ప్రొసీజర్స్ పుస్తకంలోని పేజీ 122 పేరా 7.1లోని పార్లమెంటరీ సంప్రదాయాన్ని ఉటంకించారు. "పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం చదవడం అత్యంత పవిత్రమైన కార్యక్రమం. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యులు పరిపూర్ణ హుందాతనాన్ని, మర్యాదను పాటించాలి. సభ్యుల చర్యలతో రాష్ట్రపతి ప్రసంగానికి భంగం కలిగినా, ఆటంకం కలిగినా.. ఆయనను పార్లమెంటు సభ్యుడిగా అనర్హుడిని చేయవచ్చు" అని పేర్కొన్న సెక్షన్‌ను చదివి వినిపించారు. "అసెంబ్లీలో జరిగిన ఘటనపై మీ ఆవేదనను, బాధను మీరే వ్యక్తం చేశారు. గవర్నర్ ప్రసంగం సందర్భంగా జరిగిన ఘటనపై సభ తీవ్ర విచారం, దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తోంది. సభ్యులు కోమటిరెడ్డి, సంపత్‌కుమార్ చర్య సభ గౌరవ మర్యాదలకు విఘాతం. వారిని శాసన సభ్యులుగా కొనసాగించడం సరైంది కాదు. అందుకే, రాజ్యాంగంలోని క్లాజ్ 3 ఆఫ్ 194 ప్రకారం అసెంబ్లీ సభ్యత్వం నుంచి వారిద్దరినీ బహిష్కరించాలని కోరుతున్నా" అంటూ హరీశ్ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. వెంటనే, మూజువాణి ఓటుతో తీర్మానం ఆమోదం పొందినట్లు స్పీకర్ ప్రకటించారు. బీఏసీలో క్లిప్పింగ్ చూసిన తర్వాత, ఉద్దేశపూర్వకంగా, కావాలనే దాడి చేసినట్లు తేలిందని, అనివార్య పరిస్థితుల్లోనే కఠిన నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని ప్రకటించారు. ఆయన నిర్ణయాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ సభ్యులు ఆందోళన ప్రారంభించారు. దాంతో, "గౌరవ సభ్యులు సభను వదిలిపెట్టి పోవాలి. నిన్న చాలా దురదృష్టకరమైన ఘటన జరిగింది. నాలుగేళ్లపాటు సభను ఆదర్శంగా నడుపుకొన్నాం. సస్పెండైన, బహిష్కరణకు గురైన సభ్యులంతా బయటికి పోవాలి. నిన్నటి ఘటన చాలా దుర్మార్గ చర్య. నాలుగేళ్ల శాసనసభ చరిత్రకు కళంకం వంటిది" అంటూ స్పీకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సమయంలో సభలోకి వచ్చిన మార్షల్స్.. కోమటిరెడ్డిని బయటికి పంపించడానికి ప్రయత్నించారు. మార్షల్స్‌కు, ఆయనకు మధ్య వాగ్వాదం జరిగింది. అప్పటికే కాంగ్రెస్ సభ్యులు బయటకు వెళ్తుండగా సభ లోపే నిరసన తెలుపుతుండడంతో స్పీకర్ మరోసారి జోక్యం చేసుకున్నారు. దాంతో, నిరసన వ్యక్తం చేస్తూనే జానారెడ్డి బయటకు వెళ్లిపోయారు. మరో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి, మార్షల్స్‌కు మధ్య తోపులాట జరిగింది. ఇదే మహిళా మార్షల్స్ గీతారెడ్డిని చుట్టు ముట్టారు. స్పీకర్ నిర్ణయంపై నిరసన తెలుపుతూ, హెడ్‌ఫోన్ ... ఆమె కూడా బయటకు వెళ్లిపోయారు. ఇద్దరు ఎమ్మెల్యేల శాసనసభ్యత్వాన్ని రద్దు చేస్తూ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. వెనువెంటనే, రెండు స్థానాలు ఖాళీ అయినట్లు కేంద్ర ఎన్నికల కమిషన్‌కు అసెంబ్లీ కార్యాలయం సమాచారం అందించింది.

మండలిలోనూ...

మండలిలో కాంగ్రెస్‌కు ఆరుగురు సభ్యులు ఉంటే.. వారందరినీ బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు సస్పెండ్ చేశారు. జూబ్లీ హాల్లో ఏపీ అధికారుల నుంచి స్వాధీనం చేసుకున్న శాసన మండలి హాల్లో మంగళవారం ఉదయం మండలి సమావేశాన్ని నిర్వహించారు. అధ్యక్ష స్థానంలో కూర్చున్న వెంటనే, చైర్మన్ స్వామిగౌడ్‌పై జరిగిన దాడిని డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ తీవ్రంగా ఖండించారు. ఆ తర్వాత ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి సస్పెన్షన్ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. మండలి చైర్మన్ స్వామిగౌడ్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ, బాధ్యులైన ఆరుగురు కాంగ్రెస్ సభ్యులు షబ్బీర్ అలీ, పొంగులేటి సుధాకర్‌రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఆకుల లలిత, దామోదర్‌రెడ్డి, సంతోష్‌కుమార్‌లను బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు సస్పెండ్ చేయాలంటూ తీర్మానాన్ని ప్రతిపాదించారు. దానిని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. దాంతో, తమను ఎందుకు సస్పెండ్ చేశారో కారణం చెప్పాలంటూ సభ్యులు పొంగులేటి, కోమటిరెడ్డి ప్రశ్నించారు. సస్పెండైన సభ్యులు సభలో మాట్లాడడానికి అనుమతించేది లేదని, బయటకు వెళ్లాలని డిప్యూటీ చైర్మన్ నిర్దేశించారు. చైర్మన్‌పైనే దాడులు.. దౌర్జన్యాలకు పాల్పడితే సస్పెండ్ చేయక ఏం చేస్తారని అధికార పార్టీ సభ్యులు ప్రశ్నించారు. మార్షల్స్ రంగ ప్రవేశం చేయడంతో నినాదాలు చేసుకుంటూ కాంగ్రెస్ సభ్యులు బయటకు వెళ్లిపోయారు.



సెమీ ఫైనల్!

మేలో నల్గొండ, అలంపూర్ ఉప ఎన్నిక

- నల్లగొండ టీఆర్ఎస్ అభ్యర్థిగా భూపాల్
- వంశీచంద్, రామ్మోహన్ రెడ్డిలపైనా వేటు?

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): వచ్చే ఏడాది ప్రథమార్థంలో జరగనున్న పొలిటికల్ ఫైనల్‌కు సెమీ ఫైనల్ మ్యాచ్ ఈ ఏడాది మేలో జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. రెడ్ల ప్రాబల్యం అధికంగా ఉండే నల్లగొండ, దళితులకు రిజర్వు చేసిన అలంపూర్‌ల్లో కాంగ్రెస్, టీఆర్ఎస్ మధ్య ఈ మ్యాచ్ జరగనుంది. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలతోపాటే మే నెలలోనే ఈ రెండు ఉప ఎన్నికలు జరగనున్నాయని రాజకీయ వర్గాలు తెలిపాయి. అసెంబ్లీలో జరిగిన రగడ అనూహ్య మలుపులకు కారణమవుతోంది. బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకున్నారని, మండలి చైర్మన్ స్వామిగౌడ్‌ను గాయపరిచారనే అభియోగంతో నల్లగొండ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే సంపత్‌కుమార్‌లపై అసెంబ్లీ వేటు వేసింది. వారి శాసన సభ్యత్వాలు రద్దు చేయడమే కాకుండా.. నల్లగొండ, అలంపూర్ అసెంబ్లీ స్థానాలు ఖాళీ అయినట్లు సాయంత్రానికే నోటిఫై చేశారు. గెజిట్ నోటిఫికేషన్ కూడా ప్రచురించారు. ఈ విషయాన్ని కేంద్ర ఎన్నికల సంఘానికి బుధవారం పంపించడం లాంఛనమే. తద్వారా, రాష్ట్రంలో మరో ఉప ఎన్నికకు రంగం సిద్ధమైనట్లే. సాధారణ ఎన్నికలకు ఇంకా ఏడాది సమయం ఉన్న నేపథ్యంలో ఉప ఎన్నికలకు నగారా మోగనుంది. సాధారణంగా దేశవ్యాప్తంగా వేర్వేరు కారణాల వల్ల ఖాళీ అయిన లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలకు ఒకేసారి ఉప ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయటం ఆనవాయితీగా వస్తోంది. కొన్ని రాష్ట్రాల సాధారణ ఎన్నికలతోపాటు ఇతర రాష్ట్రాల్లో ఖాళీ ఏర్పడ్డ స్థానాలకు ఉప ఎన్నికల షెడ్యూల్ విడుదల చేస్తుంటుంది. షెడ్యూల్ ప్రకారం మేలో కర్ణాటక శాసనసభకు ఎన్నికలు జరగాల్సి ఉంది. ఇప్పటికే నల్లగొండ, అలంపూర్ అసెంబ్లీ స్థానాల ఖాళీలు నోటిఫై కావడంతో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలతోపాటు ఉప ఎన్నికలు రావడం ఖాయమని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

అనూహ్యంగా స్వీయ పరీక్ష

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ఉద్యమ సమయంలో జరిగిన ఉప ఎన్నికలకు, రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిన ఉప ఎన్నికలకు, మేలో జరుగుతాయని భావిస్తున్న నల్లగొండ, అలంపూర్ ఉప ఎన్నికలకు చాలా తేడా ఉంటుందనే అభిప్రాయాలు రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక వేర్వేరు కారణాలతో మెదక్, వరంగల్ లోక్‌సభ, నారాయణఖేడ్, పాలేరు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరిగాయి. అన్నింటిలోనూ అధికార టీఆర్ఎస్ విజయఢంకా మోగించింది. కాంగ్రెస్ సభ్యుల మరణంతో ఖాళీ అయిన నారాయణఖేడ్, పాలేరు స్థానాలను కూడా టీఆర్ఎస్ గెల్చుకోవడం ఆ పార్టీ ప్రాబల్యాన్ని చాటింది. కాగా, మారిన రాజకీయ పరిణామాలు, దాదాపు ఏడాదిలో సాధారణ ఎన్నికలు రానున్న నేపథ్యంలో నల్లగొండ, అలంపూర్ ఉప ఎన్నికలను టీఆర్ఎస్, కాంగ్రెస్‌లు ప్రతిష్ఠాత్మకంగా భావిస్తాయనడంలో సందేహం లేదు. ఇరు పార్టీలు సర్వశక్తులనూ ఒడ్డే అవకాశం ఉందనే అంచనాలు అప్పుడే వెలువడుతున్నాయి. రాష్ట్రంలోని మిగిలిన పూర్వ జిల్లాలతో పోలిస్తే, నల్లగొండ, మహబూబ్‌నగర్‌లలో తాము బలంగా ఉన్నట్లు కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. ఉప ఎన్నికలు రాబోతున్న రెండు స్థానాలూ ఇక్కడివే. ఇక్కడ గెలుపునకు కాంగ్రెస్ శక్తి వంచన లేకుండా పనిచేసే అవకాశం ఉంది. మరో వైపు, టీఆర్ఎస్ ఎప్పటి నుంచో సాధారణ ఎన్నికలకు ముందు సెమీ ఫైనల్‌లో తమ బలాన్ని నిరూపించుకోవాలని భావిస్తోంది. పొరుగున ఏపీలో నంద్యాల ఉప ఎన్నికల్లో గెలుపు తర్వాత అక్కడి అధికార టీడీపీ ఆత్మ విశ్వాసం రెట్టింపైన క్రమంలో ఇక్కడ కూడా ఆ తరహా ఉప ఎన్నిక ఒకటి ఎదుర్కోవాలని సీఎం, టీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ 10 నెలల కిందటే భావించినట్లు ప్రచారం జరిగింది. ఇటీవల రైతు సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన గుత్తా సుఖేందర్‌రెడ్డితో నల్లగొండ లోక్‌సభా స్థానానికి రాజీనామా చేయించి, ఉప ఎన్నికను ఆహ్వానించి, స్వీయ పరీక్ష పెట్టుకోవాలని భావించినట్లు ప్రచారం జరిగింది. అయితే, పరిస్థితులు అనుకూలించకపోవటంతో ఆయన ఈ విషయంలో వెనక్కి తగ్గారని ఇప్పటికీ పార్టీ నేతలు గుర్తుచేసుకుంటారు. అనూహ్యంగా ఇప్పుడు నల్లగొండ, అలంపూర్‌ల్లో ఉప ఎన్నికలు రావటం అనివార్యమని తెలుతుండటంతో, ఈ రెండు స్థానాలను గెల్చుకోవటానికి అధికార పార్టీగా టీఆర్ఎస్ విశ్వప్రయత్నం చేస్తుందని భావిస్తున్నారు. తద్వారా కాంగ్రెస్‌కి బలం ఉందని భావిస్తున్న నల్లగొండ, మహబూబ్‌నగర్‌లోనే ఆ పార్టీని దెబ్బకొట్టడం, సాధారణ ఎన్నికల ముందు ఆ పార్టీని చతికిలపడేయటం, తమ విజయానికి బాట వేసుకోవటం వంటి లక్ష్యాలను నెరవేర్చుకోవచ్చని టీఆర్ఎస్ భావిస్తోంది.

మరో ఇద్దరు ఎమ్మెల్యేలపైనా వేటు యోచన?

కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సంపత్ కుమార్ తరహాలోనే మరో ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేల సభ్యత్వాన్ని కూడా రద్దు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఆ జాబితాలో కల్వకుర్తి ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. సభ వీడియోలను మళ్లీ వీక్షించిన నేపథ్యంలో వంశీ, రామ్మోహన్ ప్రవర్తించిన తీరు కూడా బాగా లేదని ప్రభుత్వం గుర్తించినట్లు తెలుస్తోంది. అయితే, ఈ సెషన్ ముగిసే వరకు సస్పెన్షన్‌కు గురైన కాంగ్రెస్ సభ్యుల్లో వీరు కూడా ఉన్నారు. ఒకసారి సస్పెన్షన్ వేటు వేసిన వారిపై తిరిగి బహిష్కరణ వేటు వేస్తారా? అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. వారు చేసిన తప్పును మొదటి సరిగా గుర్తించక సస్పెన్షన్‌తో సరిపెట్టామని, చేసిన తప్పు పెద్దగా ఉన్నట్లు గుర్తించి సభ్యత్వ రద్దు నిర్ణయం తీసుకునే అవకాశాలు లేకపోలేదని ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి.

నల్లగొండ టీఆర్ఎస్ అభ్యర్థి భూపాల్‌రెడ్డి!

- అలంపూర్ అభ్యర్థిపై తకరారు

నల్లగొండ, అలంపూర్ ఉపఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థులు ఎవరనే విషయం అప్పుడే చర్చనీయాంశమైంది. కాంగ్రెస్ నుంచి సభ్యత్వ వేటుకు గురైన వారే తిరిగి బరిలోకి దిగనున్నారు. వారికి దీటుగా అభ్యర్థులను పోటీకి దించాలని అధికార టీఆర్ఎస్ భావిస్తోంది. నల్లగొండ నుంచి ఇటీవలే టీడీపీని వీడి టీఆర్ఎస్‌లో చేరిన కంచర్ల భూపాల్‌రెడ్డి అభ్యర్థి కానున్నారు. ప్రస్తుతం ఆయన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా కొనసాగుతున్నారు. అనుకోకుండా వచ్చిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని ఆయన ఎదుర్కోవడం దాదాపు ఖాయమే. మరో అసెంబ్లీ స్థానం అలంపూర్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సంపత్‌కుమార్‌ను ఎదుర్కొనే టీఆర్ఎస్ అభ్యర్థిపై తకరారు నెలకొంది. అక్కడ పార్టీ అభ్యర్థిత్వం రేసులో మంద శ్రీనాథ్, అబ్రహం, బండారి భాస్కర్ ఉన్నారు. పార్టీ జిల్లా నేతల అభిప్రాయం మేరకు అభ్యర్థి ఎంపికపై కేసీఆర్ నిర్ణయం తీసుకోనున్నారు.

క్రమ'శిక్ష'ణ చర్య సబబే

- తప్పు చేయవద్దని కోరినా వినలేదు.. అందుకే కఠిన నిర్ణయం
- సస్పెన్షన్ చర్యను సమర్థించుకుంటున్న ప్రభుత్వ వర్గాలు

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ, శాసనమండలి వేదికగా కాంగ్రెస్ సభ్యులపై తీసుకున్న క్రమ'శిక్ష'ణ చర్యను రాష్ట్ర ప్రభుత్వ, అధికార టీఆర్ఎస్ వర్గాలు పూర్తిగా సమర్థించుకుంటున్నాయి. క్షమించరాని నేరం చేసినప్పుడు.. శిక్ష కూడా అదే స్థాయిలో ఉండటం సబబు అని పేర్కొంటున్నాయి. బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా సోమవారం ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తున్నప్పుడు ఆయనపై దాడికి యత్నించడం, మండలి చైర్మన్ స్వామిగౌడ్‌ను గాయపరిచారనే కారణంతో ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేల సభ్యత్వాన్ని రద్దు చేసి, మిగిలిన సభ్యులపై ఈ సెషన్ ముగిసే వరకు సస్పెన్షన్ వేటు వేయడం సంచలనం సృష్టించింది. అయితే ఈ విషయంలో తాము ఆచితూచి శాస్త్రీయంగా వ్యవహరించామని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. "గవర్నర్ ప్రసంగానికి సహకరించాలని అసెంబ్లీ స్పీకర్ అన్ని రాజకీయ పార్టీల శాసనసభాపక్ష నేతలకు చెప్పినట్లుగానే కాంగ్రెస్ నుంచి జానారెడ్డి, మల్లు భట్టి విక్రమార్కను కోరారు. అయినప్పటికీ ఆ పార్టీ సభ్యులు గవర్నర్ ప్రసంగానికి అడ్డు తగిలారు. ఆయనపై దాడికి విఫలయత్నం చేశారు. గవర్నర్ పక్కనే కూర్చున్న మండలి చైర్మన్‌ను గాయపరిచారు. పార్లమెంటులోనూ టీఆర్ఎస్ ఎంపీలు తెలంగాణ సమస్యల పరిష్కారానికి ఆందోళన చేస్తున్నప్పటికీ.. రాష్ట్రపతి ప్రసంగాన్ని అడ్డుకోలేదు. అంతేకాకుండా ఇక్కడ అసెంబ్లీలో నిరసన తెలిపే క్రమంలో కాగితాలను విసరటానికే కాంగ్రెస్ సభ్యులు పరిమితం కాలేదు. హెడ్ ఫోన్లను చైర్ వైపు విసిరారు. విరిగిన మైకులు, విసిరిన హెడ్ ఫోన్లనూ చూశాం. పైగా కాంగ్రెస్ సభ్యులు బయటికి వెళ్లి.. తమ టార్గెట్ గవర్నర్ అని, కానీ.. గురి తప్పి మండలి చైర్మన్ స్వామిగౌడ్‌కు దెబ్బ తగిలిందని నేరాన్ని అంగీకరించారు. తప్పు చేశామని ఒప్పుకున్నాక కూడా శిక్ష వేయకుండా ఎలా ఉంటాం? అందుకే తీవ్రమైన నిర్ణయం తీసుకున్నాం" అని అధికార పార్టీ ముఖ్యుడొకరు వివరించారు. కాంగ్రెస్ సభ్యులపై చర్య తీసుకోవడానికి ముందు దేశ పార్లమెంటు, వివిధ రాష్ట్రాల చట్టసభల్లో సభ్యుల సస్పెన్షన్/బహిష్కరణ సందర్భాలను కూడా పరిగణనలోకి తీసుకున్నట్లు మరో నాయకుడు చెప్పారు. సభ్యుల ప్రవర్తన అనుచితంగా ఉన్నప్పుడు సస్పెన్షన్ వేటు, సభ్యత్వం రద్దు చేసే అధికారం స్పీకర్‌కు ఉంటుందని, గతంలో వెలువడ్డ కోర్టు తీర్పులు, రాజ్యాంగ నిబంధనలు ఆ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయని తెలిపారు.

న్యాయ పోరాటానికి కాంగ్రెస్ నిర్ణయం

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ సభ్యుల సభ్యత్వం రద్దు, సస్పెన్షన్ల విషయంలో ఏం చేయాలనే అంశంపై సుదీర్ఘంగా సాగిన సీఎల్పీ భేటీలో చర్చ జరిగింది. మంగళవారం శాసనసభ సమావేశాలు ప్రారంభమైన కొద్దిసేపటికే సభ్యులందర్నీ సస్పెండ్ చేయడం, ఇద్దరి సభ్యత్వాన్ని రద్దు చేయడంతో కాంగ్రెస్ నేతలు ఆశ్చర్యానికి లోనయ్యారు. వారంతా విపక్ష నేత జానారెడ్డి చాంబర్‌లో కూర్చొని చర్చిస్తుండగానే అక్కడి నుంచి వెళ్లిపోవాలని భద్రతా సిబ్బంది సూచించారు. దాంతో సీఎల్పీ కార్యాలయానికి వచ్చి సమావేశాన్ని కొనసాగించారు. న్యాయ నిపుణులను పిలిపించుకుని సలహాలు తీసుకున్నారు. మూకుమ్మడిగా సభ్యులంతా రాజీనామాలు చేద్దామన్న ప్రతిపాదన రాగా.. మెజారిటీ సభ్యులు తోసిపుచ్చారు. దీంతో సభ్యత్వం రద్దయిన వారు, సస్పెన్షన్‌కు గురైన వారు విడివిడిగా హైకోర్టులో బుధవారం పిటిషన్లు వేయాలని నిర్ణయించారు. దీనిపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లు భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ చర్యపై న్యాయపరంగా పోరాటానికి అన్ని విధాలా వెసులుబాటు ఉందంటూ కొన్ని కేసుల్ని ఉదహరించారు. పంజాబ్, హరియాణా హైకోర్టు 1977లో హర్‌ద్వారీ లాల్ కేసులో దేశంలోని ఒక చట్టసభ సభ్యుల్ని బహిష్కరించేందుకు వీలులేదని చెప్పిందన్నారు. దీనికి విరుద్ధంగా 1986లో మధ్యప్రదేశ్ హైకోర్టు సభకు బహిష్కరించే హక్కు ఉందని తెలిపిందన్నారు. "ఈ రెండు కేసులపై 2007లో సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది. సభకు సభ్యుల్ని బహిష్కరించే హక్కు ఉందని పేర్కొంది. అయితే న్యాయపరమైన సమీక్ష చేసే అధికారం కోర్టుకు ఉంటుందని స్పష్టం చేసింది" అని వివరించారు. "సహజ న్యాయసూత్రం ప్రకారం ఒక సభ్యుడి ప్రవర్తనపై అభ్యంతరం ఉంటే నోటీసు ఇవ్వాలి. వివరణతో సంతృప్తి చెందకపోతే ఎథిక్స్ కమిటీకి సిఫారసు చేయాలి. ఇదేదీ జరగని పక్షంలో న్యాయపరమైన చర్యలకు దారి తీస్తుంది" అని అన్నారు. సభ్యుల బహిష్కరణతో స్పీకర్ నిర్ణయాన్ని సమీక్షించే అవకాశం న్యాయస్థానానికి కల్పించినట్లయిందని అన్నారు.

నా విశ్వరూపం చూపిస్తా

- ఆట ఇప్పుడే మొదలైంది: సంపత్



హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): అసలైన ఆట ఇప్పుడే మొదలైందని, ఇకపై తన విశ్వరూపం చూపిస్తానని కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ అన్నారు. ఇంకోసారి ఎన్నికల్లో పోటీ చేయకుండా రూలింగ్ తెచ్చినా సరేనన్నారు. తన శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేసిన అనంతరం అసెంబ్లీ ప్రాంగణంలో సంపత్ విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే పదవి పోతే జీతం ఆగిపోతుందే మోగానీ.. ప్రజలతో తన సంబంధాలనుఎవరూ తెంచలేరని, ప్రజల గుండెల్లో ఎంతో విలువైన స్థానాన్ని సంపాదించుకున్నానని చెప్పారు. సభ్యత్వం రద్దుపై న్యాయనిపుణులు, పార్టీ పెద్దల సలహాలు తీసుకుంటానన్నారు.

కేసీఆర్ ముఖం చూసే బాధ తప్పుతుంది

- అసెంబ్లీకి వచ్చే అవకాశం లేనప్పుడు ఎమ్మెల్యే పదవెందుకు?
- రాజీనామా చేసి ప్రజల్లోకి వెళ్తా: కోమటిరెడ్డి వెంకటరెడ్డి



హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): అసెంబ్లీకి వచ్చే అవకాశం లేనప్పుడు ఎమ్మెల్యే పదవి ఎందుకని కాంగ్రెస్ మాజీ శాసనసభ్యుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. అసెంబ్లీకి రాకుండా ఉండటం వల్లనైనా కేసీఆర్ ముఖం చూసే బాధ తప్పుతుందని వ్యాఖ్యానించారు. తన శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేసిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. తన అనుచరుడు బొడ్డుపల్లి శ్రీనివాస్‌ను టీఆర్ఎస్ వాళ్లు హత్య చేయించారని, హత్యా రాజకీయాలకు నిరసనగా తాను పది రోజుల క్రితమే రాజీనామా చేయాలని భావించానన్నారు. ఎమ్మెల్యే పదవికి తానే రాజీనామా చేసి ప్రజల్లోకి వెళ్తానని ప్రకటించారు. హత్యారోపణలు ఎదుర్కొంటున్న వారికి కేసీఆర్ ఎమ్మెల్యే టికెట్, మంత్రి పదవి ఇచ్చారని ఆరోపించారు. ఇప్పటికే తన అనుచరుడిని చంపేశారని, తనను కూడా చంపేందుకే సభ్యత్వంపై వేటు వేశారని కోమటిరెడ్డి ఆరోపించారు. దీనిపై ప్రజల్లోకి వెళ్లి పోరాడతానన్నారు. 'కేసీఆర్ కూతురు పార్లమెంటులో పోడియం వద్ద, వెల్‌లోకి వెళ్లి నిరసన తెలపవచ్చు.. మేం నిరసన తెలిపితే తప్పా?' అని ప్రశ్నించారు.

చట్టసభల చరిత్రలో 'వేటు'

- తెహల్కా స్కాంలో 11 మంది బహిష్కరణ
- 1977లో ఇందిరాగాంధీపై వేటు
- రోజా, కరణం బలరాం కేసుల్లోనూ..!

హైదరాబాద్, మార్చి 13: శాసన సభ్యులపై స్పీకర్ వేటు వేయవచ్చా!? వారి శాసన సభ్యత్వాన్ని రద్దు చేయవచ్చా!? చట్టసభల్లో సభ్యుల ప్రవర్తన ఆధారంగా వారిపై చర్య తీసుకోవచ్చా? కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సంపత్ కుమార్‌లపై తెలంగాణ అసెంబ్లీ వేటు వేసిన తర్వాత మంగళవారం వివిధ వర్గాలు వ్యక్తం చేసిన సందేహాలివి. గతంలో ఇటువంటి సందర్భాలు ఉన్నాయా అనే చర్చ కూడా జరిగింది. అసెంబ్లీలోనే కాదు.. పార్లమెంటులోనూ ఇటువంటి ఘటనలు జరిగాయి. మరో విశేషం ఏమిటంటే.. సాక్షాత్తూ ఇందిరా గాంధీయే ఇటువంటి బహిష్కరణ వేటును ఎదుర్కొన్నారు. ఆ వివరాలు..

తెహల్కా ఆపరేషన్ (2005)

లోక్‌సభలో ప్రశ్నలు వేసేందుకు కొందరు ఎంపీలు అనైతికంగా, చట్టవిరుద్ధంగా కొందరు వ్యక్తుల నుంచి లంచం తీసుకోవడాన్ని స్టింగ్ ఆపరేషన్ ద్వారా బట్టబయలు చేసింది తెహల్కా వార్తా సంస్థ. మారు పేర్లతో 11 మంది ఎంపీలను సంప్రదించింది. వారితో జరిపిన లావాదేవీలను రహస్య కెమెరాల్లో చిత్రీకరించింది. ఈ వివరాలను 2005లో ఆజ్‌తక్ చానెల్‌లో ప్రసారం చేసింది. ఆ కుంభకోణం దేశ పార్లమెంటరీ చరిత్రలో మాయని మచ్చలా మిగిలిపోయింది. ఆ 11 మందినీ పార్లమెంట్ మొదట సస్పెండ్ చేసింది. వారిలో 10 మంది లోక్‌సభ సభ్యులు కాగా- ఒకరు రాజ్యసభ సభ్యుడు. లోక్‌సభ ఎంపీల్లో బీజేపీకి చెందినవారు ఐదుగురు, బీఎస్పీ కి చెందిన వారు ముగ్గురు, కాంగ్రెస్, ఆర్జేడీలకు చెందిన వారు ఒక్కొక్కరు ఉన్నారు. రాజ్యసభ సభ్యుడు బీజేపీకి చెందిన వారు. తర్వాత అప్పటి స్పీకర్ సోమ్‌నాథ్ చటర్జీ దీనిపై పవన్‌కుమార్ బన్సల్ నేతృత్వంలో ఐదుగురు సభ్యులతో ఓ కమిటీ వేశారు. 9 రోజులపాటు విచారణ జరిపిన అనంతరం ఆ ఎంపీలందరిపైనా వేటు వేయాలని, వారి సభ్యత్వం రద్దు చేయాలని కమిటీ సూచించింది. తదనుగుణంగా స్పీకర్ వారి సభ్యత్వాలను రద్దు చేశారు. రాజ్యసభ చైర్మన్ భైరాన్ సింగ్ షెకావత్ కూడా ఇదే నిర్ణయం తీసుకున్నారు. బహిష్కృత ఎంపీలు సుప్రీంకోర్టుకెక్కి పార్లమెంటులో తమ వాదన వినిపించేందుకు అవకాశం దక్కలేదని ఫిర్యాదు చేశారు. కానీ ఎంపీల బహిష్కరణ సబబేనని చీఫ్ జస్టిస్ వైకే సభర్వాల్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం 4-1 మెజార్టీతో 2006 జనవరి 10న తీర్పు ఇచ్చింది.

ఏపీలో రోజా కేసు



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ఎమ్మెల్యే రోజా 2015లో చేసిన వ్యాఖ్యలు, ఆమె ప్రవర్తన ఆధారంగా ఆర్టికల్ 194 (3) ప్రకారం ఆమెను ఏడాదిపాటు సస్పెండ్ చేశారు. దీనిపై రోజా సుప్రీం కోర్టు వరకూ వెళ్లి పోరాడినా దానిని సమీక్షించే అధికారాన్ని, తుది నిర్ణయాన్ని కోర్టు స్పీకర్‌కు, రాష్ట్ర అసెంబ్లీకి వదిలేసింది.

మహారాష్ట్రలో విద్యాసాగర్ రావుపైనా దాడి!

దేవేంద్ర ఫడణవీస్ నేతృత్వంలోని మహారాష్ట్ర బీజేపీ ప్రభుత్వం 2014 నవంబరు 12న విశ్వాస పరీక్షను ఎదుర్కొని నెగ్గింది. అంతకు ముందు సభనుద్దేశించి ప్రసంగించడానికి వచ్చిన గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్‌రావుకు చేదు అనుభవం ఎదురైంది. ఐదుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాహుల్ బోంద్రే, అబ్దుల్ సత్తార్, అమర్ కాలే, వీరేంద్ర జగ్‌తప్, జైకుమార్ గోరె ఆయనను ద్వారం వద్దే అడ్డుకున్నారు. తోపులాట జరిగింది. మార్షల్స్ గవర్నర్ చుట్టూ వలయంగా ఉన్నా, కాంగ్రెస్ సభ్యులు చొచ్చుకెళ్లి ఆయనను నిలువరించడానికి ప్రయత్నించారు. ఆ క్రమంలో విద్యాసాగర్ రావు 'చేతికి గాయమైంది'. ఈ విషయాన్ని ప్రభుత్వమే సభలో వెల్లడించింది. గవర్నర్ పట్ల అనుచితంగా ప్రవర్తించిన నేరానికి ఆ ఐదుగురినీ రెండేళ్లపాటు సభ నుంచి వెలి వేశారు. మహారాష్ట్రలో ఎవరి శాసన సభ్యత్వం రద్దు చేయలేదు. కానీ, అసెంబ్లీ ఏర్పడిన నాటి నుంచి దాదాపు ఐదున్నర దశాబ్దాల్లో 172 మందిపై నిరవధికంగా సస్పెన్షన్ వేటు పడింది. ఏడాది, రెండేళ్లకుపైగానే సస్పెండ్ చేశారు.

నాడు సుప్రీం చెప్పిందేంటి?

రాజారామ్ పాల్ వర్సెస్ లోక్‌సభ కేసును ప్రస్తావిస్తూ జస్టిస్ వైకే సభర్వాల్ నేతృత్వంలోని సుప్రీం బెంచ్ తన రూలింగ్‌లో ఈ కింద విషయాలను సుస్పష్టంగా వివరించింది. చట్టసభ నుంచి బహిష్కరణ అనేది రాజ్యాంగంలోని ఆర్టికల్ 105 (3) ప్రకారం- పార్లమెంటుకు లేదా అసెంబ్లీ కి ఉన్న హక్కు. వీటిని చట్టప్రకారం పార్లమెంటే నిర్వచించగలదు. ఏ కారణాల కింద ఒక సభ్యుడిపై వేటు వేశారన్నదానికి రాజ్యాంగ లేదా చట్టపరమైన కారణాలు వెల్లడించాల్సిన అవసరం లేదు. రాజ్యాంగంలోని 105, 194 అధికరణాలు పార్లమెంట్‌కు లేదా అసెంబ్లీలకు గల విశిష్ట అధికారాలు, హక్కులను స్పష్టంగా వివరిస్తున్నాయి. రాజ్యాంగం వాటికి ఆ రకమైన రక్షణను కూడా కల్పిస్తోంది. చట్టసభ నుంచి బహిష్కరణ, వేటు పడ్డ సదరు సభ్యుడి అనర్హత ...రెండూ దాదాపుగా ఒకటే అని భావించవచ్చు. ఎందుకంటే రెండింటి ప్రభావం ఒకటే. రాజ్యాంగంలని 102, 191 అధికరణాలు వేటు పడ్డ ఎంపీ లేదా ఎమ్మెల్యేల అనర్హతకు వీలు కల్పిస్తున్నాయి. వేటు పడ్డ సభ్యుడి అనర్హత అనేది కేవలం ఆ సభ పదవీకాలానికి మాత్రమే పరిమితమైన కోణంలో చూడాలి. 1951నాటి ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం నిర్వచించిన అనర్హత అనేది దీనికి వర్తించదు. (అంటే 102, 191 అధికరణాల కింద చెప్పిన అనర్హత వేరు, 1951 నాటి చట్టంలోని అనర్హత వేరు..)

మధ్యప్రదేశ్‌లో..

మధ్యప్రదేశ్ శాసనసభలో అనుచిత ప్రవర్తనకు 2012లో ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాకేశ్ సింగ్, కల్పనా పరులేకర్‌లను సభ బహిష్కరించింది. మైక్‌లు విరగ్గొట్టి, విసిరేసి, పుస్తకాలను చించేసి వారు సభలో తీవ్ర రభస సృష్టించారు. వారి సీట్లలో మళ్లీ ఎన్నికలు జరపాలని ఈసీకి సూచించింది. ఆ తర్వాత రాజీ యత్నాలు, అన్నివైపుల నుంచి ఒత్తిళ్లు రావడంతో ఆ నిర్ణయాన్ని జూలై 28న ఉపసంహరించుకుంది.

ఇందిరాగాంధీపై కూడా..




సాక్షాత్తూ ఇందిరా గాంధీని లోక్‌సభ నుంచి బహిష్కరించారని తెలుసా!? ఈ ఘటన 1977 నవంబర్ 18న జరిగింది. సభా కార్యకలాపాలకు అడ్డు తగులుతున్నందుకు, రెచ్చగొట్టేట్లు ప్రవర్తించినందుకు, లోక్‌సభ అధికారులను అడ్డుకున్నందుకు, వారిపై కేసులు పెడుతున్నందుకు, బెదిరింపులకు పాల్పడుతున్నందుకు ఆమెపై వేటువేశారు. అలాగే, 1976 నవంబర్ 15న రాజ్యసభ సభ్యుడిగా ఉన్న సుబ్రహ్మణ్య స్వామిపై అనుచిత ప్రవర్తన కారణంగా వేటు వేశారు. ఇవే కాదు... అనేక ఇతర కేసుల్లో కూడా చట్టసభల సభ్యులపై చర్యలు తీసుకొన్న ఉదంతాలు, వాటిని కోర్టులు సమర్థించిన దృష్టాంతాలు ఉన్నాయి. 1966 ఆగస్టు 29న యశ్వంతరావు మేఘావల్ వర్సెస్ మధ్యప్రదేశ్ అసెంబ్లీ కేసులో ఇద్దరు సభ్యులపై బహిష్కరణ వేటు వేసిన కేసులో అక్కడి హైకోర్టు శాసనసభ స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని సమర్థించింది. సభ్యుల ప్రవర్తన నేపథ్యంలో ఎలాంటి చర్యలనైనా తీసుకునే అధికారం శాసనసభకు ఉందని తేల్చింది. ఆర్టికల్ 194 (3) ప్రకారం చర్యలు తీసుకోవచ్చని తెలిపింది. శాసనసభ నిబంధనలు రూపొందించుకోకపోయినప్పటికీ, శాసనసభ తీర్మానం చేసి చర్యలు తీసుకోవచ్చని పేర్కొంది.

కరణం బలరాం కేసు..

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2008 మార్చిలో ఎమ్మెల్యే కరణం బలరాం ఒంగోలు జిల్లా పర్యటన సందర్భంగా స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై ఆరు నెలలపాటు శాసనసభ నుంచి సస్పెండ్ చేశారు. స్పీకర్ సురేశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై గాదె వెంకటరెడ్డి నేతృత్వంలో నైతిక ప్రవర్తన నియమావళి కమిటీ ఆయనను ఆరునెలల పాటు సస్పెండ్ చేయాల్సిందిగా సిఫార్సు చేసింది.

విజయ్ మాల్యా కేసు..

రూ.9400 కోట్ల రుణం ఎగ్గొట్టి పారిపోయిన లిక్కర్ వ్యాపారి, కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ మాజీ అధినేత విజయ్ మాల్యాను రాజ్యసభ సభ్యత్వం నుంచి తొలగించాలని శరద్ యాదవ్ నేతృత్వంలోని కమిటీ సిఫార్సు చేసింది. అయితే, ఈ సిఫార్సులు సమర్పించడానికి ఒక రోజు ముందే మాల్యా రాజీనామా చేసేశారు. అయినా ఆయనపై వేటు వేసినట్లే లెక్క అని విచారణ కమిటీ ప్రకటించింది.



ఎమ్మెల్యేల సభ్యత్వం రద్దు అప్రజాస్వామికం: ఖుంటియా

న్యూఢిల్లీ, మార్చి 13(ఆంధ్రజ్యోతి): తెలంగాణలో ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేల సభ్యత్వాన్ని రద్దు చేయడం, 11 మంది ఎమ్మెల్యేలను, పలువురు ఎమ్మెల్సీలను సస్పెండ్ చేయడాన్ని ఆ పార్టీ కేంద్ర నాయకత్వం ఖండించింది. ఇది అప్రజాస్వామిక చర్యగా ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జీ ఆర్‌సీ ఖుంటియా అభివర్ణించారు. పార్లమెంటులో టీఆర్ఎస్ ఎంపీలు వెల్‌లోకి వెళ్లి గందరగోళం చేస్తున్నప్పుడు లేని తప్పు.. అసెంబ్లీలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేస్తే తప్పయిందా అని ప్రశ్నించారు. టీఆర్ఎస్ నేతలు తమను తాము ప్రజాస్వామ్యవాదులమని అనుకోవడం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు.

గాయం.. బూటకం

- సీఎం కేసీఆర్ ఆడించిన నాటకం
- చైర్మన్‌పై అసలు దాడే జరగలేదు
- స్పీకర్ తీరుపై రాష్ట్రపతికి ఫిర్యాదు చేస్తాం
- ఇక ప్రజల్లోనే తేల్చుకుంటాం: ఉత్తమ్



హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): శాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్‌కు గాయం తగిలిందనడం బూటకమని, అది సీఎం కేసీఆర్ ఆడిస్తున్న నాటకమని టీపీసీసీ అధ్యక్షుడు ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆరోపించారు. చైర్మన్‌పై అసలు దాడే జరగలేదని అన్నారు. మంగళవారం శాసనసభ నుంచి సస్పెండైన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. స్వామిగౌడ్‌పై తాము దాడి చేశామనడం పచ్చి డ్రామా అని, గవర్నర్ ప్రసంగం సమయంలో నిరసన తెలిపేందుకు కనీస అవకాశం కూడా ఇవ్వకుండా తమ సభ్యులపై మార్షల్స్‌తో బలప్రయోగం చేయించారని తెలిపారు. 'శాసనసభలో మేం ఒకవైపు కూర్చున్నాం. చైర్మన్ ఇంకోవైపు కూర్చున్నారు. మేం ఏదైనా విసిరితే అది ఎడమ కంటికి తగలాలి. కానీ, అదేమైనా మిసైలా? తిరుగుతూ వెళ్లి కుడికంటికి తగలడానికి? సభలో ఉన్నంతసేపు ఆయన బాగానే ఉన్నారు. ప్రసంగం అనంతరం గవర్నర్‌కు వీడ్కోలు కూడా పలికారు. కేవలం సీఎం కేసీఆర్ ఆదేశం, హరీశ్‌రావు సూచన మేరకే ఆస్పత్రిలో చేరారు. ఈ విషయాన్ని స్వామిగౌడ్ స్వయంగా చెప్పారు' అని ఉత్తమ్ అన్నారు. ప్రతిపక్ష సభ్యుల్ని మూకుమ్మడిగా సస్పెండ్ చేయడం అన్యాయమని, దేశ చరిత్రలోనే ఇలాంటి సంఘటన ఎక్కడా జరగలేదని ఉత్తమ్ పేర్కొన్నారు. ఇతర పార్టీల వారిని బలవంతంగా పార్టీలో చేర్చుకోవడం, చేరని వారిని ప్రలోభపెట్టడం, దానికీ లొంగకపోతే సస్పెండ్ చేయడం ప్రభుత్వం పనిగా మారిందన్నారు. సభ ప్రారంభమవుతూనే హరీశ్‌రావు తీర్మానం ప్రవేశపెట్టడం, దానిని స్పీకర్ పాస్ చేయడం పరిపాటిగా మారిందన్నారు. స్పీకర్ ప్రజాస్వామ్యబద్ధంగా విధులు నిర్వహిస్తున్నారా.. అనే అనుమానం కలుగుతోందని, ఆయన వైఖరిపై రాష్ట్రపతికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. కేసీఆర్ దోపిడీని ప్రశ్నిస్తామని, ప్రజా సమస్యలపై నిలదీస్తామనే భయంతోనే తమను సభ నుంచి బయటకు గెంటివేశారని ఆరోపించారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, అప్పుడు టీఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెబుతామని అన్నారు.

ప్రజాస్వామ్యం ఖూనీ అయింది

- స్పీకర్ నిర్ణయం అప్రజాస్వామికం: జానా




హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): ఉభయ సభల్లోని కాంగ్రెస్ సభ్యులను సభ నుంచి సస్పెండ్ చేయడం దురదృష్టకరమని సీఎల్పీ నేత కె.జానారెడ్డి అన్నారు. దీనిని బ్లాక్‌డేగా కాంగ్రెస్ పరిగణిస్తోందని తెలిపారు. ప్రభుత్వం అణిచివేతకు పాల్పడుతోందని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని ఆరోపించారు. స్పీకర్ నిర్ణయం అప్రజాస్వామికమని, నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. ప్రతిపక్షం మొత్తాన్ని సభలో లేకుండా చేసి సభను నడపాలనుకోవడం ప్రజాస్వామ్యబద్ధం కాదన్నారు. దీనిపై తాము న్యాయసలహా తీసుకుంటామని చెప్పారు. పార్లమెంటులో నిరసన వ్యక్తం చేస్తున్న టీఆర్ఎస్.. ఇక్కడ మాత్రం దానికి భిన్నంగా వ్యవహరించడం సరికాదన్నారు. ప్రజలు ఎన్నుకున్న సభ్యులను పోలీసులతో గెంటివేయించడం దారుణమన్నారు. తమను సభ నుంచి పంపించినా తాము ప్రజల తరఫున ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొంతు విప్పడం ఆపబోమని, ప్రజాసభలో విషయం తేల్చుకుంటామని తెలిపారు. చివరకు సభలో హుందాగా వ్యవహరిస్తూ వచ్చిన తనపై కూడా వేటు వేయడం బాధ కలిగించిందన్నారు.

ప్రజాస్వామ్యంపై అతిపెద్ద దాడి: భట్టి



హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే తమపై వేటు వేసిందని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సభ్యుల నుంచి కనీస అభిప్రాయం తీసుకోకుండా, నిబంధనలకు విరుద్ధంగా సస్పెండ్ చేయడం దారుణమన్నారు. స్పీకర్ నిర్ణయం ప్రజాస్వామ్యంపై జరిగిన అతి పెద్ద దాడిగా ఆయన అభివర్ణించారు. బడ్జెట్‌పై ప్రతిపక్షాలు మాట్లాడతాయనే ఆలోచనతోనే తమను బయటికి పంపారని, అసెంబ్లీని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంగా మార్చేశారని ఆరోపించారు. ఇరుపక్షాల అభిప్రాయాలు తీసుకొని.. ఎవరి తప్పో తెలుసుకొని నిర్ణయం తీసుకోవాల్సిన స్పీకర్.. ఏకపక్షంగా వ్యవహరించారని అన్నారు.

సీసీ ఫుటేజీలు బయటపెట్టాలి: రేవంత్



హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): అసెంబ్లీలో ఉన్న ఆరు సీసీ ఫుటేజీలు బయటపెడితే స్వామిగౌడ్‌పై దాడికి సంబంధించిన అసలు నిజాలు బయటపడతాయని కాంగ్రెస్ నేత, ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి అన్నారు. ఇదంతా కేసీఆర్ ఆడిస్తున్న నాటకమని స్పష్టంగా అర్థమవుతోందన్నారు. ప్రతిపక్షాలు తప్పు చేశాయని తెలిస్తే ఎలాంటి చర్యలు తీసుకున్నా తమకు అభ్యంతరం లేదన్నారు. మంగళవారం ఆయన మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ.. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మైక్ విసరడంతో స్వామిగౌడ్ కంటికి గాయమయిందనడం అవాస్తవమన్నారు. టీఆర్ఎస్ కుట్రపూరితంగానే ఇలాంటి ఆరోపణలు చేస్తోందన్నారు. కోమటిరెడ్డి విసిరినదే చూపిస్తున్నారు తప్ప.. ఎవరికి తగిలిందో ఎందుకు చూపించడం లేదని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు తాను కంటిపరీక్ష చేయించుకోవడానికి సరోజినీ ఆస్పత్రికి వెళ్లినట్లు స్వామిగౌడ్ చెప్పారని, ఆయన చెప్పకనే అసలు నిజం చెప్పేశారని అన్నారు. రైతాంగ సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాడనే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని బహిష్కరించారని ఆరోపించారు.



గాంధీభవన్‌లో కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్‌కుమార్ దీక్ష సందర్భంగా మాట్లాడుతున్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, హాజరైన కార్యకర్తలు

48 గంటల దీక్ష

(మూడోపేజీ తరువాయి)

చేస్తున్నారు. గవర్నర్ ప్రసంగానికి నిరసనలు తెలిపే సమయంలో ఎన్ని రకాలుగా ఆలోచించినా స్వామిగౌడ్‌కి దెబ్బ తగిలే అవకాశం లేదు. ఒకవేళ తగిలిందనుకుంటే దానికి సంబంధించిన విజువల్స్ చూపించండి. ఫుటేజ్ విడుదల చేయండి" అని టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ డిమాండ్ చేశారు. విజువల్స్ చూపించడం లేదంటే స్వామిగౌడ్‌పై దాడి జరిగిందని చెప్పడం పూర్తిగా నాటకమన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వానికి ఇదే చివరి బడ్జెట్ కావడంతో ప్రజా సమస్యలపై తామెక్కడ నిలదీస్తామోననే భయంతోనే సభ నుంచి తమను సస్పెన్షన్ చేశారని, ఇద్దరి సభ్యత్వాన్ని రద్దు చేశారని చెప్పారు. దీనికి నిరసనగా తాము 48 గంటల పాటు నిరసన వ్యక్తం చేయాలని నిర్ణయించామని చెప్పారు. మంగళవారం సాయంత్రం 5 గంటలకు "కేసీఆర్ హటావో... తెలంగాణ బచావో" నినాదంతో ప్రజాస్వామ్య పరిరక్షణ నిరాహార దీక్షను కాంగ్రెస్ పార్టీ ప్రారంభించింది. సభ్యత్వ రద్దుకు గురైన కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్‌కుమార్‌లు దీక్షను ప్రారంభించారు. ఇతర ఎమ్మెల్యేలు, ఎంపీలు కూడా ఇందులో పాలుపంచుకుంటారు. ప్రారంభ దీక్షకు సీఎల్పీ నేత జానారెడ్డి, మండలి విపక్ష నేత షబ్బీర్ అలీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లు భట్టి విక్రమార్క, ఎమ్మెల్యేలు జీవన్‌రెడ్డి, చిన్నారెడ్డి, డీకే అరుణ, రామ్మోహన్‌రెడ్డి, పద్మావతి, రేవంత్‌రెడ్డి, వంశీచంద్ రెడ్డి, ఎమ్మెల్సీలు ఆకుల లలిత, దామోదర్‌రెడ్డి, సీనియర్ నేతలు వి.హనుమంతరావు, దానం నాగేందర్, మర్రి శశిధర్‌రెడ్డి, గూడూరు నారాయణరెడ్డి, అంజన్ కుమార్ యాదవ్, నగేష్ ముదిరాజ్, బండ కార్తీక తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య చరిత్రలో ఇది అత్యంత బాధాకరమైన దినమన్నారు. ఇప్పుడు పోరాటం కేసీఆర్ కుటుంబానికీ, తెలంగాణ ప్రజలకు మధ్య సాగుతోందని చెప్పారు. దేశ చరిత్రలోనే మొత్తం ప్రధాన ప్రతిపక్షాన్ని వెలేయడం ఇదే తొలిసారన్నారు. ఇందుకు కేసీఆర్ సిగ్గుపడాలని వ్యాఖ్యానించారు. విపక్ష నేత సహా అందరినీ సస్పెండ్ చేయడం, ఇద్దరి సభ్యత్వాన్ని రద్దు చేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు. గవర్నర్ ప్రసంగంలో రైతుల ఆత్మహత్యల గురించి, వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు గురించి, దళిత, గిరిజనులకు మూడెకరాల భూమి గురించి, మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ల గురించి ప్రస్తావన ఉంటుందనుకుంటే అన్నీ అబద్ధాలే ఉన్నాయని చెప్పారు. అందుకే, తాము నిరసన తెలపాలని భావించామని అన్నారు. సభామధ్యంలోకి(వెల్) వెళ్లి నిరసన తెలిపే ప్రయత్నం చేయబోతోంటే తమను మార్షల్ అడ్డుకొని దాడి చేశారని ఆరోపించారు. పన్నెండు మంది సభ్యుల కోసం 50-60 మంది మార్షల్స్‌ని అక్కడ మోహరించారని చెప్పారు. తామందరం లోపల ఉండగానే స్వామిగౌడ్‌కి గాయమైందనడం ఒట్టి నాటకమని, అది అబద్ధపు ప్రచారమని చెప్పారు. స్వామిగౌడ్ అంటే తమకెంతో గౌరవమని, ఉద్యమ కాలంలో కలిసి పని చేశామని, కేసీఆర్ నాటకంలో ఆయనను పావుగా వాడుకున్నారని అన్నారు. తాము ఎన్ని రకాలుగా ఆలోచించినా స్వామిగౌడ్‌కి గాయం అయ్యే అవకాశాలే లేవని చెప్పారు. తమను ఎందుకు సస్పెండ్ చేస్తున్నారని ప్రశ్నించినా సమాధానం లేదని చెప్పారు. గతంలో బెంచీలు ఎక్కి, మార్షల్స్‌ను నెట్టి గవర్నర్‌పై దాడి చేసిన చరిత్ర హరీశ్‌రావుదని, ఆయన తమపై తీర్మానం ప్రవేశపెట్టడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గవర్నర్ ప్రసంగంలో ప్రజా సమస్యలు లేనందున నిరసన తెలిపే ప్రయత్నం చేశామన్నారు. సభలో తమకు నిరసన వ్యక్తం చేయడం తప్ప దాడిచేసే ఉద్దేశమేదీ లేదని చెప్పారు. దానికే బహిష్కరించారని, దేశంలోగానీ, ఉమ్మడి రాష్ట్రంలో గానీ ఇలాంటి నిర్ణయం తీసుకోలేదని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేయడం దురదృష్టకరమని చెప్పారు. ఇద్దరి సభ్యత్వాన్ని రద్దు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రతిపక్షం లేకుండా చేసే ఏ చర్య అయినా నియంతృత్వమే అవుతుందని చెప్పారు. కాంగ్రెస్ సభ్యుల్ని బహిష్కరించడం రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదనడానికి నిలువెత్తు నిదర్శనమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ కార్యకర్తలు నిరసనలు తెలిపే ప్రయత్నం చేస్తే అరెస్టులు చేశారనీ, ప్రభుత్వం రాష్ట్రాన్ని పోలీసు రాజ్యంగా మార్చిందని ఆరోపించారు. ఇక కాంగ్రెస్‌ను ప్రతి ఇంటికీ తీసుకువెళ్తామన్నారు. సీఎల్పీ నేత జానారెడ్డి మాట్లాడుతూ, సామాజిక న్యాయాన్ని ప్రజలకు అందించాలనే ఉద్దేశంతో సోనియా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారన్నారు. ప్రజాభిప్రాయాన్ని మన్నించి ప్రజాస్వామ్య స్ఫూర్తితో తెలంగాణలో పాలన సాగుతుందని భావించామని, టీఆర్ఎస్ ప్రజలకు తప్పుడు హామీలిచ్చి అధికారంలోకి వచ్చిందని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం అప్రజాస్వామికంగా, నియంతృత్వ పోకడలతో పాలిస్తోందన్నారు. సభలో కూడా ఇదే ధోరణి ప్రదర్శిస్తోందని ఆరోపించారు. షబ్బీర్ అలీ మాట్లాడుతూ, రాష్ట్ర చరిత్రలో ఇది బ్లాక్ డే అన్నారు. కేసీఆర్ లాంటి వాళ్లు ఎందరో వచ్చారని, ఎందరో పోయారని, ఆయన కూడా త్వరలో వీచే కాంగ్రెస్ గాలికి కొట్టుకుపోతారని వ్యాఖ్యానించారు. చివరి బడ్జెట్ అనగానే కేసీఆర్ భయపడి పోయారన్నారు. తాము బస్సు యాత్ర అనగానే ఆయన ఢిల్లీ అన్నారని, మొత్తం మీద కేసీఆర్‌కు కాంగ్రెస్ భయం పట్టుకుందని వ్యాఖ్యానించారు. తెలంగాణను కేసీఆర్ ముక్కునో, మొహాన్నో చూసి ఇవ్వలేదనీ, కేవలం విద్యార్థుల త్యాగాలు, నిరుద్యోగుల ఆకాంక్షల కోసం ఇచ్చిందని చెప్పారు. కేసీఆర్ కుటుంబంలో అధికార పదవుల్లో ఇంతకు ముందు నలుగురు ఉంటే ఇపుడు ఐదుగురు తయారయ్యారన్నారు. రాజ్యసభ ఎన్నికల్లో ఓట్లు కూడా వేసే వీలు లేకుండా కేసీఆర్ కుట్రలు పన్నారని ఆయన ఆరోపించారు.

4 కోట్లమంది గుండెల్లో సభ్యత్వముంది

అసెంబ్లీలో తమ సభ్యత్వం రద్దయినా తమకు నాలుగు కోట్ల మంది ప్రజల్లో సభ్యత్వం, మద్దతు ఉందని కోమటిరెడ్డి, సంపత్ అన్నారు. వీరంతా కేసీఆర్‌కు తగిన బుద్ధి చెబుతారన్నారు. ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, సభ్యులను బహిష్కరించే అధికారం స్పీకర్‌కు లేదన్నారు. గవర్నర్ ప్రసంగం సమయంలో ఘటన జరిగినందున నిర్ణయాధికారం ఆయనకే ఉంటుందని చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా స్పీకర్ తీసుకున్న నిర్ణయం చట్టపరంగా నిలవదన్నారు. కాంగ్రెస్ సభ్యులు మద్యం తాగి వచ్చారని మండలి ప్రభుత్వ విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై రేవంత్ మండిపడ్డారు. దమ్ముంటే అసెంబ్లీకి సీఎం వచ్చే సమయంలో బ్రీత్ అనలైజర్‌తో పరీక్షలు చేయాలని, ఎవరు తాగి వస్తున్నారో అప్పుడు తెలుస్తుందని వ్యాఖ్యానించారు. కేసీఆర్‌ది నీచ చరిత్ర అనే విషయం స్వామిగౌడ్, శ్రీనివాస్‌గౌడ్‌లకు తెలుసన్నారు.

మాకు దారి చూపించారు

- బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ప్రతిపక్ష సభ్యుల బహిష్కరణకు మార్గం సుగమం చేశారు
- శాసనసభ్యత్వం రద్దు సరికాదు: లక్ష్మణ్



హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): శాసనసభలో నిరసన తెలిపిన కాంగ్రెస్ సభ్యుల్లో ఇద్దరిని సభ నుంచి బహిష్కరించడం ద్వారా థర్డ్ ఫ్రంట్ అధినేత, సీఎం కేసీఆర్ తమకు ఓ దారి చూపించారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.లక్ష్మణ్ అన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న 22 రాష్ట్రాల్లో సభకు ఆటంకం కలిగిస్తున్న ప్రతిపక్ష సభ్యులను స్పీకర్లు బహిష్కరించేందుకు మార్గం సుగమమయిందని వ్యాఖ్యానించారు. నిరసన తెలిపిన కాంగ్రెస్ సభ్యులను సస్పెండ్ చేయడం వరకు పర్వాలేదని, కానీ.. కోమటిరెడ్డి, సంపత్‌ల శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయటం సరికాదని అన్నారు. కాగా కాంగ్రెస్ ఎమ్మెల్యేల సభ్యత్వాల రద్దు, బహిష్కరణ నిర్ణయం కేసీఆర్ నియంతృత్వ పాలనకు నిదర్శనమని బీజేఎల్పీ నేత జి.కిషన్‌రెడ్డి అన్నారు. సభలో చర్చించకుండా, సభ్యులను సంప్రదించకుండా, ఎథిక్స్ కమిటీకి పంపకుండా స్పీకర్ ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారని విమర్శించారు. మంగళవారం ఆయన బీజేపీ, టీడీపీ ఎమ్మెల్యేలతో కలిసి మీడియాపాయింట్ వద్ద మాట్లాడారు. ఇంత తీవ్ర నిర్ణయం గతంలో ఏ స్పీకర్ కూడా తీసుకోలేదని, కుర్చీలోనుంచి కూడా లేవని జానారెడ్డిని సస్పెండ్ చేయడమేంటని ప్రశ్నించారు. పార్లమెంటులో సీఎం కుమార్తె, ఎంపీ కవిత ఆందోళన చేస్తే లేని అభ్యంతరం, శాసనసభలో ప్రతిపక్షాలు చేస్తే ఎందుకని ప్రశ్నించారు. ఇది రాష్ట్రానికే ఓ దుర్దినమని వ్యాఖ్యానించారు. సభలో తనకు కేవలం మూడు నిమిషాలు మాత్రమే మాట్లాడేందుకు అనుమతినిచ్చిన ప్రభుత్వం.. మజ్లిస్ సభ్యుడు అక్బరుద్దీన్‌కు 15 నిమిషాలు అవకాశమిచ్చిందన్నారు.

సీఎం వైఖరి సమర్థనీయం కాదు

- స్పీకర్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి: సండ్ర
- డబ్బా కొట్టేవారే ఉండాలా?: ఆర్.కృష్ణయ్య



కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని టీడీపీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం కాంగ్రెస్ సభ్యులను సస్పెండ్ చేసిన అనంతరం సభను బాయ్‌కాట్ చేసిన టీడీపీ, బీజేపీ సభ్యులు బీజేఎల్పీ కార్యాలయంలో సమావేశమయ్యారు. కొద్దిసేపటికి సీఎల్పీ నేత జానారెడ్డి కూడా ఈ భేటీకి హాజరయ్యారు. సభలో జరిగిన పరిణామాలపై చర్చించారు. విపక్ష సభ్యుల పట్ల సీఎం వైఖరి సమర్థనీయంగా లేదని ఈ సందర్భంగా సండ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కాగా ప్రభుత్వానికి అనుకూలంగా మాట్లాడుతూ, డబ్బా కొట్టే ఎమ్మెల్యేలే శాసనసభలో ఉండాలా? అని టీడీపీ ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించేందుకు నగరంలో ర్యాలీలు, సభలు, సమావేశాలు ఏర్పాటు చేయాలనుకున్నా అనుమతించడం లేదని, సభలోనూ ప్రతిపక్షాలు మాట్లాడకుండా గొంతు నొక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

వింత పోకడలకు వేదికవుతున్న అసెంబ్లీ: చాడ

కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై చర్య సరికాదని, సభ్యులు చేసిన చిన్న తప్పుకు పెద్ద శిక్ష వేశారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి అన్నారు. రాష్ట్ర అసెంబ్లీ వింత పోకడలకు వేదికైందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే ప్రజా కోర్టులో శిక్ష తప్పదని సీఎం కేసీఆర్‌ను హెచ్చరించారు. ఒక పార్టీ తరఫున గెలిచి మరో పార్టీలో అధికారం అనుభవిస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలకు సిగ్గుండాలని దుయ్యబట్టారు.



గాంధీభవన్‌లోని దీక్షా వేదిక వద్దే నిద్రిస్తున్న కోమటిరెడ్డి, సంపత్



నల్లగొండ క్లాక్‌టవర్ వద్ద కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దిష్టిబొమ్మ శవయాత్ర దృశ్యాలు.



గాంధీభవన్ ఎదుట సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను తగలబెడుతున్న యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు

కంటికి శస్త్రచికిత్స అక్కర్లేదు

- కోలుకుంటున్న స్వామిగౌడ్.. పూర్తిగా తగ్గేవరకు ఆస్పత్రిలోనే: వైద్యులు



ఆస్పత్రిలో స్వామిగౌడ్‌కు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

మెహిదీపట్నం/హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): శాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్ రెండో రోజు కూడా సరోజినీదేవి ప్రభుత్వ కంటి ఆస్పత్రిలో ఇన్‌పేషెంట్‌గా చికిత్స పొందుతున్నారు. కంటి కార్నియాకు అయిన గాయానికి శస్త్రచికిత్స అవసరం లేదని, మందులతోనే పూర్తిగా నయమవుతుందని వైద్యులు తెలిపారు. కార్నియాకు గాయమవడం వల్లే ఇన్‌పేషెంట్‌గా ఉంచుకొని చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. మంగళవారం సాయంత్రం వరకు గాయం దాదాపు 75 శాతం మానిందని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవీందర్‌గౌడ్ వెల్లడించారు. రెండు మూడు రోజుల్లో పూర్తిగా నయమవుతుందని, అవసరమైన చికిత్స అందిస్తున్నామని తెలిపారు. బుధవారం ఉదయం మరోసారి పరీక్షలు నిర్వహిస్తామన్నారు. తర్వాతే డిశ్చార్జి చేసే విషయాన్ని పరిశీలిస్తామని వివరించారు. గ్లకోమా నిపుణులు డాక్టర్ వెంకటరత్నం, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ రాజలింగం కూడా స్వామిగౌడ్‌ను పరిశీలించారు. కుటుంబ సభ్యులు ఆయన్ను డిశ్చార్జ్ చేయాలని అడుగుతున్నా.. కార్నియాకు అయిన గాయం పూర్తిగా నయమయ్యేవరకు ఆస్పత్రిలోనే ఉండాలని డాక్టర్లు తేల్చిచెప్పారు.

రిజర్వేషన్లపై టీఆర్ఎస్ ఆందోళన ఉధృతం

- స్పీకర్ పోడియం వైపు దూసుకెళ్లిన ఎంపీలు
- ఏడో రోజూ స్తంభించిన లోక్‌సభ

న్యూఢిల్లీ, మార్చి 13(ఆంధ్రజ్యోతి): రిజర్వేషన్ల అంశంపై లోక్‌సభలో టీఆర్ఎస్ ఆందోళన ఉధృతమైంది. 'ఒకే దేశం.. ఒకే పన్ను' అంటూ జీఎస్టీ తీసుకొచ్చారని, దేశమంతా ఒకేసారి ఎన్నికలు జరగాలని ప్రతిపాదించినప్పుడూ మద్దతు పలికామని, మరి అన్ని రాష్ట్రాలకు ఒకే తరహా రిజర్వేషన్లు ఎందుకు తీసుకురావడం లేదంటూ నిరసన తెలిపారు. దీంతో లోక్‌సభ వరుసగా ఏడో రోజూ స్తంభించింది. సభ ప్రారంభం కాకముందే టీఆర్ఎస్ ఎంపీలు జితేందర్‌రెడ్డి, వినోద్‌కుమార్, సీతారాంనాయక్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, నగేశ్, దయాకర్, మల్లారెడ్డి, కొండా విశ్వేశ్వరరెడ్డి, కొత్త ప్రభాకర్ ప్లకార్డులతో వెల్‌లోకి దూసుకొచ్చారు. అదే సమయంలో ప్రత్యేక హోదాపై టీడీపీ, వైసీపీ ఎంపీలూ వెల్‌లోకి వచ్చారు. కావేరీ వాటర్ మేనేజ్‌మెంట్ బోర్డు ఏర్పాటుపై అన్నాడీఎంకే ఎంపీలు, నీరవ్ మోదీ అంశంపై తృణమూల్ కాంగ్రెస్ స్పీకర్ పోడియం చుట్టూ చేరి 'చిన్న మోదీ.. పెద్ద మోదీ వేరు కాదు' అంటూ పెద్ద ఎత్తున నినాదాలిచ్చారు. దీంతో సభ ప్రారంభమైన 2 నిమిషాల్లోనే స్పీకర్ సుమిత్రా మహాజన్ మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. అనంతరం సభ తిరిగి ప్రారంభమైనా పరిస్థితిలో మార్పులేదు. సభ కార్యక్రమాలు చేపట్టేందుకు స్పీకర్ ప్రయత్నించగా ఆమె ముఖం కెమెరాకు కనిపించకుండా శ్రీనివాస్‌రెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి ప్లకార్డులు అడ్డు పెట్టారు. దీంతో టీవీ తెరపై టీఆర్ఎస్ ప్లకార్డులు మాత్రమే కనిపించాయి. స్పీకర్ సభను నిర్వహిస్తుండగా 10 నిమిషాల తర్వాత ఎంపీలు 'ఓ' అంటూ అరవడంతో స్పీకర్ చెవులు మూసుకోవాల్సి వచ్చింది. గందరగోళంగా మారడంతో సభను తదుపరి రోజుకు వాయిదా వేశారు.

గాంధీ విగ్రహం ఎదుట నిరసన

సభ తొలిసారి వాయిదా పడిన తర్వాత టీఆర్ఎస్ ఎంపీలు పార్లమెంట్ ఆవరణలోని గాంధీ విగ్రహం వద్దకొచ్చి రిజర్వేషన్లపై రాష్ట్రాలకు స్వేచ్ఛ కల్పించాలంటూ నినాదాలిస్తూ ఎండలోనే నిలబడ్డారు. కేంద్రం దిగొచ్చేదాక పోరాటం చేస్తామన్నారు. ఆర్టికల్ 16(4)ని సవరించాలని ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. కేంద్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్లలో 200 కులాలను చేర్చాలని అభ్యర్థనలు పెట్టుకొని ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్నామని ఎంపీ సీతారాంనాయక్ వెల్లడించారు. బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఒకే రీతిలో స్పందిస్తున్నాయని, ఇది కేంద్ర దురహంకారానికి నిదర్శమన్నారు.

స్టార్ కిడ్

'బాద్‌షా' కూతురు వచ్చేస్తుందోచ్!



బాలీవుడ్ సూపర్‌స్టార్ షారుక్‌ఖాన్‌కు ప్రపంచవ్యాప్తంగా అభిమానులున్నట్లే... ఆయన కూతురు సుహానాఖాన్‌కు సోషల్ మీడియాలో విపరీతమైన ఫాలోయింగ్ ఉంది. 17 ఏళ్ల సుహానా ఫ్రెండ్స్‌తో ఉన్నా, విదేశాలకు వెళ్లినా, ఫంక్షన్లకు హాజరైనా వెంటనే ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక ఫోటో పోస్ట్ చేస్తుంది. ఆమె ఫోటోలకు యూత్‌లో యమా క్రేజ్ ఉంది. ట్రెండ్‌ను ఫాలో అవుతూ, ఆమె ధరించే ఔట్‌ఫిట్స్ ముందు సినీతారలు వెలవెలపోవాల్సిందే. అందుకే చాలామంది సుహానాను తెరపై కనిపించాల్సిందిగా రిక్వెస్ట్ చేస్తుంటారు. 'అయితే త్వరలోనే సుహానా తెరపై కనిపిస్తుంద'ని సాక్షాత్తు ఆమె తల్లి గౌరీఖాన్ వెల్లడించారు. ఇటీవల 'హలో... హాల్ ఆఫ్ ఫేమ్' అవార్డుల ఫంక్షన్‌కు హాజరైన గౌరీఖాన్ 'సుహానా ఒక మ్యాగజైన్ కవర్‌పేజీ కోసం షూటింగులో పాల్గొంది. అది ఏ మ్యాగజైన్ అనేది ఇప్పుడే చెప్పను కానీ ఈ ఏడాది ఆ ఎగ్జయిటింగ్ మూవ్‌మెంట్ కోసం ఎదురుచూస్తున్నా' అన్నారు.

సుహానా ఇప్పటికే కొన్ని నాటకాల్లో నటించారు. ఆ నాటకాల్లో తన కూతురు నటన చూసిన షారుక్ ఫిదా అయ్యారు. "సుహానాలో నటి కావాలనే ఆసక్తి ఉంది. అయితే చదువు పూర్తయిన తర్వాత బాలీవుడ్‌లోకి ప్రవేశిస్తే ఎలాంటి అభ్యంతరం లేదు. ఆమె నా నుంచి నటన నేర్చుకోవాలని అనుకోవడం లేదు. తనదైన శైలిలోనే నటిగా నిరూపించుకోవాలనుకుంటోంది" అని షారుక్ చెప్పారు. అయితే సుహానాలోని నటి ఇప్పటికే ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఎంతోమందికి పరిచయమైంది. మ్యాగజైన్ కవర్‌పేజీలకు పోజులిస్తోందంటే ఈ ఏడాదే 'బాద్‌షా' కూతురును తెరపై చూడొచ్చంటున్నాయి బాలీవుడ్ వర్గాలు.



వాడు 'ప్రేమ' అన్నాడు. ఆమె నమ్మింది.
పెళ్లిచేసుకున్నాడు. కొత్త జీవితం మొదలైందని ఉబ్బితబ్బిబ్బైంది.
కానీ ఆ సంతోషం కొన్నాళ్లే...
తాళి ఎగతాళి చేసింది. 'నాతిచరామి' అన్నోడు తార్చడానికి సిద్ధమయ్యాడు.
ఎదురించే ధైర్యం లేక వేశ్యగా మిగిలిపోయింది.
కానీ ఆ నరకకూపంలో ఎన్నాళ్లు...
తెగించి పోరాడింది. తనలాగే వ్యభిచార వృత్తిలో మగ్గుతున్న 1200 మంది జీవితాలకు కొత్తదారి చూపింది.
భారత రాష్ట్రపతి చేతుల మీదుగా ఇటీవల 'నారీ శక్తి పురస్కారం' అందుకుంది.
గత 20 ఏళ్లుగా వేశ్యావృత్తిపై అలుపెరగని పోరాటం చేస్తున్న 'చైతన్య మహిళా మండలి' వ్యవస్థాపకురాలు బండారి జయమ్మ విజయం వెనుక ఎన్నో కన్నీటి చారలు. ఆ వేదనా భరిత పోరాటం ఆమె మాటల్లోనే...

తనలాంటి ఎందరికో తల్లిగా మారింది!

ఆ రోజు మధ్యాహ్నం ఆరు నెలల చంటిబిడ్డకు పాలిచ్చిన తర్వాత, పక్కింట్లో అప్పగించి, రోజూలాగే 'అడ్డా' (విటులను ఆకర్షించే స్థలం) మీదికెళ్లాను. సికింద్రాబాద్ రెతిఫైల్ బస్‌స్టేషన్ పరిసర ప్రాంతాల్లో తిరుగుతున్న నన్ను పోలీసోళ్లు పట్టుకొని బూతులు తిడుతూ, తన్నుకుంటూ పోలీస్‌స్టేషన్‌కి తీసుకెళ్లి కేసు నమోదు చేశారు. 'ఇంట్లో పసిపాపను వదిలొచ్చాను సార్... నన్ను వదిలేయండి' అని వాళ్ల కాళ్లావేళ్ల పడినా ప్రయోజనం లేదు. రాత్రంతా జైల్లోనే నిర్బంధించారు. బిడ్డకు పాలివ్వకపోవడంతో పాలిండ్లు గడ్డలుకట్టాయి. ఏం చేయాలో పాలుపోక, ఆ జైలు గోడలకానుకొని రొమ్ము పాలను పిండేశాను. తర్వాత రోజు న్యాయస్థానంలో నిల్చోబెట్టారు. అంతకుముందే 'జడ్జిగారి ముందు నువ్వు ఏం మాట్లాడకూడదు. తప్పయిపోయింది. ఇంకెప్పుడూ చేయను సార్ అని మాత్రమే చెప్పు" అని లాయర్లు, పోలీసులు నన్ను గదమాయించారు. 'ఐదు రోజులు జైలు శిక్ష !' అని చదువుతున్న జడ్జిగారి తీర్పుకు అడ్డుపడి, "సార్, నాకు పసిబిడ్డ ఉంది. నిన్నటి నుంచి దానికి పాలుకూడా పట్టలేదు" అని గట్టిగా ఏడ్చాను. నా గోడును విన్న న్యాయమూర్తిగారు 100 రూపాయల జరిమానాతో వదిలేశారు. ఒక రోజంతా ఆకలితో నా బిడ్డ ఎలా ఉందోనని ఏడ్చుకుంటూ ఇంటికి పరుగుతీశాను. పాల కోసం గుక్కపట్టి ఏడుస్తున్న నా బిడ్డ ముఖం చూసి, బిడ్డకు పాలివ్వలేని ఈ జీవితం ఎందుకు అని నాలో నేను కుమిలిపోయాను. కొత్త జీవితం ప్రారంభించాలన్న కసి ఆ క్షణమే మొదలైంది.

◆ రొంపిలోకి అలా..!

నా సొంతూరు నల్గొండ జిల్లా నకిరేకల్. చిన్నతనంలోనే అమ్మానాన్న చనిపోతే, అమ్మమ్మ పెంచింది. నన్ను బాగా చదివించాలని ఆమె కోరిక. క్లాస్‌ఫస్ట్‌తోపాటు, లీడర్‌ను కూడా. పదోతరగతిలో అమ్మమ్మ చనిపోయింది. దాంతో చదువుకు దూరమయ్యా. 'జయమ్మను చదవించండి... కావాలంటే మేం సహాయం చేస్తాం' అని స్కూల్ ప్రధానోపాధ్యాయుడు స్వయంగా మా ఇంటికొచ్చి మేనమామతో చెప్పారు. కానీ ఆయన అందుకు ఒప్పుకోలేదు. చదువు మానేసి కూలీ పనులకెళ్లేదాన్ని. జీవితం అలా సాగుతున్న క్రమంలో బంధువుల పెళ్లిలో ఓ వ్యక్తి పరిచయమయ్యాడు. ప్రేమగా మాట్లాడాడు. ఇంట్లోవాళ్లకు తెలియకుండా యాదగిరిగుట్టలో పెళ్లి చేసుకున్నాం. ఉప్పల్‌లో కాపురం పెట్టాడు. ఏడాది తర్వాత పాప పుట్టింది. ఈ లోపు డబ్బు గొడవ మొదలెట్టాడు. రోజూ తాగొచ్చి తన్నేవాడు. నన్ను వ్యభిచారం చేసి డబ్బు సంపాదించమన్నాడు. ఆదుకునే దిక్కులేక, కట్టుకున్నోడు పెడుతున్న బాధలు భరించలేక వేశ్యగా మారాల్సి వచ్చింది. ప్రేమించి పెళ్లిచేసుకున్నోడే నన్ను దగ్గరుండి మరీ వ్యభిచారంలోకి దింపాడు. సాయంత్రానికి నేను తెచ్చిన డబ్బును లాక్కునేవాడు. ఆరోగ్యం బాగోలేక ఏరోజైనా అడ్డామీదకి వెళ్లకపోయినా, డబ్బు సంపాదించకపోయినా ఆ రోజు నా ఒంటిపై బెల్టు దెబ్బలు పొంగేవి. ప్రత్యక్షనరకం అంటే ఏమిటో అప్పుడే తెలిసింది.

◆ రొంపి బయటకు ఇలా..!

నాలాగే మోసపోయి, వంచనకు గురై, పిల్లలను పోషించుకోడానికి గత్యంతరం లేక వ్యభిచార కూపంలోకి దిగిన ఎంతో మంది మహిళలు, అమ్మాయిల వ్యథలను నేను దగ్గరుండి చూశా. నాలాగా మరే అమ్మాయి ఈ రొంపిలోకి రాకుండా చేయాలనుకున్నాను. నా ఆలోచనను తోటి వారికి చెప్పాను. విన్నవారంతా నవ్వారు. 'అసలు నువ్వేం చేయగలవు... మన జీవితాల్ని ఎలా మార్చగలవు?' అంటూ ప్రశ్నలు సంధించారు. అప్పుడు వాటన్నింటికీ నా వద్ద సమాధానం లేదు. ఆ సమయంలోనే నిశీధి రేయిలో వెలుగు కిరణంలా స్వచ్ఛంద సంస్థ కార్యకర్త జయసింహ థామస్ పరిచయమయ్యారు. ఆయన సలహా, సూచనతో ఎయిడ్స్ నియంత్రణ ప్రాజెక్టులో కార్యకర్తగా చేరాను. వ్యభిచార వృత్తికి స్వస్తి చెప్పాను. సెక్స్ వర్కర్లను సంఘటితం చేసి, వారిలో మార్పు తేవాలన్న నా ఆలోచనను థామస్‌కి చెప్పాను. అలా 2001లో 'చైతన్య మహిళా మండలి' సంస్థను నెలకొల్పి, నూతన జీవితాన్ని ప్రారంభించా.



'నారీశక్తి' పురస్కారం అందుకుంటూ.. రాష్ట్రపతి నుంచి

◆ పోలీస్ స్టేషన్‌లో ధర్నా..!

వ్యభిచార వృత్తి నుంచి ఓ మహిళ బయటకు రావడమంటే అంత ఆషామాషీ కాదు. అమ్మాయిల్ని ఆ రొంపిలోకి దింపే ముందు బ్రోకర్లు వారిని తాగుడు, డ్రగ్స్, సరదాలు, జల్సాల వంటివాటికి బానిసల్ని చేస్తారు. ఆ వ్యసనాలన్నింటి నుంచి వారిని బయటకు తీసురాకుండా వారిలో మార్పు సాధ్యం కాదు. హైదరాబాద్‌లోని సెక్స్ వర్కర్లందరితో మేం పనిచేస్తున్నాం. పోలీసులు, ఆకతాయిల నుంచి హింస, వేధింపులు ఎదుర్కొన్న సందర్భంలో వారికి అండగా నిల్చిన సంఘటనలు ఎన్నో. 2011లో ఓ సెక్స్‌వర్కర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఆ అమ్మాయి మర్మాంగం వద్ద సీఐ బూటు కాలుతో తన్నడంతో పాటు, తీవ్రంగా హింసించాడు. విషయం నా దృష్టికి రావడంతో వెంటనే పోలీస్టేషన్‌కి పరుగుతీశాను. నన్ను చూసిన ఆ సీఐ నోటితో చెప్పలేని బూతులు తిట్టాడు. బెదిరించాడు. అయినా నేను వెనక్కి తగ్గలేదు. పోలీస్ స్టేషన్‌లో ధర్నాకి కూర్చున్నాను. నా పోరాటానికి మీడియా సహకారం తోడైంది. చివరికి ఆ సీఐ సస్పెండ్ అయ్యాడు. ఈ 20 ఏళ్లలో 1200 మంది సెక్స్ వర్కర్లను ఆ వృత్తి నుంచి బయటకు తీసుకురాగలిగాను.

◆ పోలీసుల చెంత దక్కిన గౌరవం...!

'మహిళలు, అమ్మాయిల అక్రమరవాణ నివారణ చర్యలు' అంశంపై కొద్దిరోజుల క్రితం పోలీసు అధికారులు ఓ సదస్సు నిర్వహించారు. అందులో భాగంగా నన్ను మాట్లాడాల్సిందిగా ఓ సీనియర్ ఐపీఎస్ అధికారిణి ఆహ్వానించారు. ఆ సమావేశంలో పాల్గొన్న ఏసీపీ, సీఐ స్థాయి అధికారులందరికీ ఆ అధికారిణి నన్ను "మేడం" అంటూ గౌరవంగా సంబోధిస్తూ పరిచయం చేశారు. సమావేశం అనంతరం ఓ సీఐ నా దగ్గరకు వచ్చి, "జయమ్మగారు ఎలా ఉన్నారు. మిమ్మల్ని చూస్తుంటే గర్వంగా ఉంది.



ప్రధాని మోదీతో...

అప్పుడు మిమ్మల్ని అరెస్టు చేసింది నేనే" అని గుర్తుచేశారు. ఒకప్పుడు అదే పోలీసుల చేత తిట్లు, చివాట్లు, దెబ్బలతో పాటు అవమానాలు ఎదుర్కొన్న నేను, వారి నుంచే గౌరవం అందుకోవడం నా జీవితంలో మర్చిపోలేను.

◆ మరెవ్వరూ ఇటు రాకుండా..!

వ్యభిచార వృత్తిలో మగ్గుతున్న వారి పిల్లలు కూడా ఈ వృత్తిలో కొనసాగడం నన్ను తీవ్రంగా కలచివేసింది. రెండోతరానికి కూడా ఈ శాపం తప్పదా అని వేదనకు గురయ్యాను. అదే సమయంలో కొంత మంది పిల్లలు అనాథలుగా మిగలడం బాధేసింది. 2011లో 'చైతన్య మహిళా మండలి హ్యాపీ హోం' పేరుతో బాలల వసతి గృహాన్ని ప్రారంభించాను. ప్రస్తుతం అందులో 45 మంది పిల్లలున్నారు. వారిలో కొందరు తల్లిదండ్రులు లేనివారు ఉన్నారు. తల్లి వదిలేసిన పిల్లలు కూడా ఉన్నారు. మేం వ్యభిచారం చేసుకోడానికి లైసెన్సు ఇవ్వమని అడగడం లేదు. ఆ రొంపి నుంచి మహిళలను బయటకు తీసుకొచ్చేందుకు శాస్త్రీయమైన విధానాల్ని అవలంభించాలని కోరుతున్నాం. మరే అమ్మాయి వ్యభిచార వృత్తిలోకి రాకుండా అడ్డుకోవాలన్నది నా అభిమతం. ఇప్పటికే ఈ వృత్తిలో మగ్గుతున్న వారిని పౌరులుగా గుర్తించి, వారు గౌరవప్రదమైన జీవితాన్ని గడిపేందుకు కార్యాచరణ రూపొందించాలని ప్రభుత్వాన్ని అడుగుతున్నాం.

◆ అవార్డులు ఎన్నో...!

ఇన్నేళ్ల నా కృషిని గుర్తించిన భారత ప్రభుత్వం మహిళా దినోత్సవం సందర్భంగా 'నారీ శక్తి పురస్కారం' ప్రదానం చేయడం ... అది కూడా రాష్ట్రపతి గారి చేతుల మీదుగా అందుకోడం గర్వంగా భావిస్తున్నా. గతేడాది ఏప్రిల్‌లో అప్పటి రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ చేతులమీదుగా సీఐఐ జాతీయ పురస్కారాన్ని కూడా అందుకున్నా. 20ఏళ్ల క్రితం కోర్టులో న్యాయమూర్తి ఎదురుగా చేతులు కట్టుకొని నిల్చున్న నేను, ఇప్పుడు ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి, ఐపీఎస్, ఐఏఎస్ అధికారుల వంటి ప్రముఖుల చెంత అవార్డు అందుకోడం... ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించడం నా జీవితంలో మర్చిపోలేని సంఘటనలు.

• వెంకటేశ్

వెజిట్రబుల్స్

ఇది 'పచ్చి' నిజం

ఆకలి మీద ఉన్నారు. వేడివేడిగా అన్నం, ఘుమఘుమలాడే గుత్తి వంకాయ కూర ఇవన్నీ మనసులో ఊరిస్తూ ఉంటాయి. కానీ ఇంటికెళితే డైనింగ్ టేబుల్ మీద పచ్చి వంకాయలు దర్శనమిస్తే... ఇక షేక్ అయిపోవడం ఖాయం. అయితే కష్టమైనా సరే పచ్చి కూరగాయలే బెటర్ అన్నది 'పచ్చి' నిజం.

పోషకాలు మాయం!

❖ మార్కెట్లో కూరగాయలు కొనగానే వేడి వేడి నూనెలో కారం, ఉప్పు, మసాలా దట్టించి వేయించడం అప్పుడప్పుడు మానేయాలని నిపుణులు అంటున్నారు.



❖ కూరగాయలు, ఆకుకూరల్లో ఉండే సి-విటమిన్, కీలకమైన ఎంజైమ్స్ ఆహారం అరుగుదలకు ఎంతో ఉపయోగపతాయి. అయితే కూరగాయలను వేడిచేస్తే ఇటువంటి పోషకాలు మాయమైపోతాయి.

స్టీమ్ చేసుకోండి

❖ కూరగాయలను వేయించడం ఒక్కటే మార్గమా కాదు....ఇంకో దారి కూడా ఉంది. ఉడకబెట్టండి. అంటే చాలా తక్కువ ఉష్ణోగ్రతతో, నీళ్లతో కూరగాయలను చాలా లైట్ స్టీమ్‌లో వంట చేయాలి.

❖ అలాగే కూరగాయలతో వంట చేశాక, మిగిలిన నీళ్లలో బోలెడ్ని పోషకాలు ఉంటాయి. ఈ నీళ్లతో మాంసం సూప్ చేసుకోవచ్చు. అలాగే నూడుల్స్‌నూ వండుకోవచ్చు.

క్యాన్సర్‌కు చెక్

❖ పచ్చి ఆకుకూరల్లో మైరోసినేజ్ అనే ఎంజైమ్ ఉంటుంది. క్యాన్సర్ కారకాలైన కార్సినోజెన్స్‌కు ఈ ఎంజైమ్ చెక్ చెబుతుంది.

మెదడుకు రక్ష!

❖ టమాటాల్లో ఉండే లైకోపిన్ అనే పిగ్మెంట్ రోగనిరోధక శక్తిని పెంచడమే కాకుండా గుండెను అన్ని రకాల వ్యాధుల నుంచి దూరంగా ఉంచుతుంది.

❖ వీటిలో ఉండే ఫోలిక్ యాసిడ్ వల్ల ఎర్ర రక్త కణాలు అభివృద్ధి చెందడమే కాకుండా మెదడు, నాడీ వ్యవస్థలపై మంచి ప్రభావం చూపుతుంది.

కిచెన్ టిప్స్

ఇలా చేయండి

* వడియాల పిండిలో కొద్దిగా నిమ్మరసం వేస్తే తెల్లగా వస్తాయి.
* మినపప్పులో ఇనుప వస్తువు ఏదైనా వేస్తే త్వరగా నానుతుంది.
* బ్రెడ్ ప్యాకెట్‌లో బంగాళాదుంప ముక్కలు ఉంచితే పాడవదు.
* నూనెలో కొంచెం చింతపండు వేస్తే పొంగకుండా ఉంటుంది.
* పులుసులో ఉప్పు ఎక్కువైతే చపాతీ పిండిని ఉండలుగా చేసి, వేసి కాసేపయ్యాక తీసేయాలి.

సమ్మర్ జ్యూస్

ఖుస్ షర్బత్



కావలసినవి:

ఖుస్(వట్టివేరు) - 70 గ్రాములు, మంచి నీళ్లు - ఐదు కప్పులు, పంచదార - నాలుకు కప్పులు.

తయారీ:

❖ గడ్డి నుంచి వేర్లను కత్తెరతో కట్ చేయాలి.
❖ గడ్డి, వేర్ల(వాడితే) మీద ఉన్న మట్టిని, ఇసుకను శుభ్రంగా కడిగేయాలి.
❖ గడ్డిని తరిగి పన్నెండు గంటలు నీళ్లలో నానబెట్టాలి.
❖ ఆ నీళ్లను వడకట్టి పంచదార కలపాలి.
❖ ఈ మిశ్రమాన్ని స్టవ్ మీద పెట్టి పంచదార కరిగే వరకు గరిటెతో కలుపుతూ వేడిచేయాలి.
❖ ఈ సిరప్‌ను పట్టుకుంటే చేతి వేళ్లకు అతుక్కుంటుంటే స్టవ్ మీద నుంచి గిన్నె పక్కకు తీయాలి.
❖ వేడి సిరప్‌ను వడకట్టి శుభ్రమైన గాజు సీసాలో పోసి, మూత పెట్టాలి.
❖ గది ఉష్ణోగ్రతకు చేరుకున్నాక సిరప్‌ను ఫ్రిజ్‌లో నిల్వ చేయాలి.
❖ ఒక గ్లాసు నీళ్లలో పావు సిరప్ వేసి కలిపితే ఖుస్ షర్బత్ రెడీ.
❖ వేసవి దాహార్తికి చెక్ పెట్టేందుకు ఇది చాలా బాగా పనిచేస్తుంది.

పేరెంటచ్

పిల్లలకు ఆ ఛాయిస్ ఇవ్వాలి!



ఏవో కొన్ని కారణాల వల్ల పిల్లలకు పుస్తకంలోని ఒకటి రెండు పాఠ్యాంశాలు సగం సగంగానే అర్థమై ఉండవచ్చు. ఆ పాఠంతాలూకు సందేహాల్ని నివృత్తి చేసుకునే అవకాశం ఆ తర్వాత కూడా రాకపోవచ్చు. అలాంటప్పుడు ఆ అంశానికి సంబంధించిన అస్పష్టత వాళ్ల మనసులో అలా కొనసాగుతూనే ఉంటుంది. పరీక్షల సమయంలో పిల్లలు ఆ పాఠాలను చదవకుండా దాటవేస్తుంటారు. అది గమనించిన తల్లిదండ్రులు ఆ అంశం గురించే పదేపదే అడుగుతుంటారు. ఇది వాళ్లను తీవ్రమైన అసహనానికీ, అలజడికీ గురిచేస్తుంది. అంతిమంగా ఆత్మన్యూనతా భావానికి కూడా గురిచేస్తుంది. దాంతో బాగా చదవగలిగే పాఠ్యాంశాలపై కూడా మనసు లగ్నం కాదు. పరీక్షల్లో ఒకవేళ వదిలేసిన పాఠ్యాంశాల మీదే ఒకటి రెండు ప్రశ్నలు వచ్చినా, వాటిని ఛాయిస్ కింద వదిలేసే అవకాశం పిల్లలకు ఎలాగూ ఉంటుంది కదా! అంత మాత్రానికి పిల్లలను అవి చదివితీరాల్సిందేనని ఒత్తిడి చేయడం దేనికి?

నిజానికి తల్లిదండ్రుల్లో ఇలా మొదలైన ఈ ధోరణి పిల్లలు పెద్దవాళ్లయ్యే కొద్దీ అలా పెరుగుతూనే ఉంటుంది. పిల్లల అభిప్రాయాల్ని, ఆలోచనల్ని కావాలని నిర్బంధించడం క్రమక్రమంగా వాళ్లకో అలవాటుగా మారుతుంది. ఇది తల్లిదండ్రులకూ, పిల్లలకూ మధ్య దూరాన్ని పెంచుతుంది. ఫలితంగా, యుక్తవయసు వచ్చేనాటికి పిల్లలు కూడా తల్లిదండ్రుల సలహాలనూ, సూచనలనూ లెక్కచేయరు. లేత వయసులో వాళ్లమీద ఒత్తిడి చేస్తే, ఆ తర్వాత కాలంలో పిల్లల ధోరణి దురుసుగా మారుతుంది. అందుకే కొన్ని విషయాల్లోనైనా పిల్లలకు ఛాయిస్ ఇవ్వాలి. అది పిల్లల ఆత్మవిశ్వాసాన్నీ, తల్లిదండ్రులకూ వాళ్లకూ మధ్యనున్న ఆత్మీయతనూ కాపాడుతుంది.

స్వయంకృషి

ఇష్టంతో మొదలు పెట్టిన 'గీత' ఆమె రాతనే మార్చింది.
బీటెక్ చదివి ఏ ఇంజనీర్‌గానో సెటిలవ్వక ఇంటి పట్టునే కూర్చుని బొమ్మలు గీస్తోంది.
రొటీన్ ఉద్యోగాలకు భిన్నంగా అభిరుచికి పట్టం కట్టి... చార్‌కోల్ ఆర్టిస్ట్‌గా ప్రశంసలు
అందుకుంటున్న 23 ఏళ్ల కీర్తి ప్రత్యూష నెల్లూరి సృజన చిత్రం 'నవ్య'కు ప్రత్యేకం...



గీత మార్చిన రాత

మనలోని సృజన బయటకు రావాలంటే దానికి ప్రోత్సాహం కావాలి. అది నాకు తల్లిదండ్రుల రూపంలో దొరికింది. బీటెక్ చదివిన నేను... ఇంట్లో కూర్చుని పిచ్చి ఏవో బొమ్మలు వేసుకుంటానంటే.. 'నీ ఇష్టం... నచ్చింది చేసుకో' అంటూ అమ్మ, నాన్న స్వేచ్ఛనిచ్చారు. నాన్న అనిల్‌కుమార్ ఎల్ఐసీ ఉద్యోగి. అమ్మ సరస్వతి బీఎస్ఎన్ఎల్‌లో పనిచేస్తున్నారు. పుట్టింది... పెరిగింది విశాఖపట్టణంలోనే. మొదటి నుంచీ మెరిట్ స్టూడెంట్‌నే అయినా... ఎందుకో చదువయిపోయిన తరువాత ఉద్యోగం కోసం పుట్టిన గడ్డను వదిలి వెళ్లడమనేది నాకు మొదటి నుంచీ ఇష్టం ఉండేది కాదు. ఆంధ్రా విశ్వవిద్యాలయంలో మెకానికల్ ఇంజనీరింగ్‌లో బీటెక్ (2016) చేసినా... రొటీన్ ఉద్యోగం కోసం పరుగెత్తకపోవడానికి బహుశా ఇది కూడా ఒక కారణమై ఉంటుంది.

అనుకోకుండా ప్రేమ పెరిగింది...

చిన్నప్పుడు అందరిలా నాకు కూడా బొమ్మలు వేయడమంటే ఎంతో ఆసక్తి ఉండేది. చదువులో పడ్డాక అవసరమైన డ్రాయింగ్‌కే పరిమితమయ్యాను. అప్పటి నుంచే నా అభిరుచిని కొనసాగించి ఉంటే... ఇప్పటికి ఎంతో సాధించేదాన్నేమో!



ఇంజనీరింగ్ అయిపోగానే పిల్లల పుస్తకాలకు బొమ్మలు గీసే ఉద్యోగంలో చేరాను. అక్కడే నా ఆసక్తి మరింత పెరిగింది. అయితే సృజనకు చోటు లేని రొటీన్ ఉద్యోగంలా అనిపించి మానేశాను. అమ్మా నాన్న పొద్దున్నే ఉద్యోగానికి వెళ్లిపోతారు. ఇంట్లో ఒక్కదాన్నే... బోర్ కొట్టేది. దీంతో బొగ్గుతో బొమ్మలు వేయడం మొదలుపెట్టాను. ఒంటరిగా కూర్చోవడం వల్ల బొమ్మపై పూర్తి ఏకాగ్రత పెట్టగలిగేదాన్ని. అలా కనీసం ఐదారు గంటలు బొమ్మలతోనే గడిచిపోయేది. అలా అనుకోకుండా ఈ కళపై ప్రేమ పెరిగింది. ప్రస్తుతం రోజుకు పది గంటలు గీతల్లోనే జీవిస్తున్నానంటే నమ్మలేకపోతున్నా. రెండేళ్ల నుంచీ ఇదే నా ప్రపంచం.

> **'అర్జున్‌రెడ్డి' నుంచి చాక్లెట్ బాక్స్...**
>
> నేను వేసిన బొమ్మలతో విశాఖపట్టణంలో రెండు ప్రదర్శనలు నిర్వహించాను. అందులో ఒకటి చారిటీ కోసం. 'అర్జున్‌రెడ్డి' హీరో విజయ్ దేవర కొండ ఫొటో గీసి ఆయనకు పంపాను. చాలా ఇంప్రెస్ అయ్యారు. జనవరి ఫస్ట్‌కి చాక్లెట్స్ గిఫ్ట్ బాక్స్ పంపారు. తమిళ సినీ డైరెక్టర్ వెంకట్ ప్రభూ డ్రాయింగ్స్ అద్భుతమంటూ కాంప్లిమెంట్ ఇచ్చారు. ఇంకా ఎందరో కళాకారులు, ప్రముఖుల నుంచి ప్రశంసలు, అభినందనలు అందాయి. ఇది నాలో మరింత కొత్తగా బొమ్మలు గీసేలా ఉత్సాహాన్ని నింపుతోంది. ఏ1 నుంచి ఏ5 సైజు వరకు గీస్తున్నాను. ప్రముఖ ఆర్టిస్ట్ జూలియానా ఐర్న్ నాలా సొంతంగా నేర్చుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించారు. 'నన్ను మించిపోతావ్' అంటూ ఆమె ఇచ్చిన కాంప్లిమెంట్ అన్నింటి కంటే ఎక్కువ సంతృప్తినిచ్చింది.

ఇష్టపడి కష్టపడితే ఏదైనా సాధ్యం...

చార్‌కోల్ ఆర్టిస్ట్‌గా నా ప్రయాణం చాలా చిన్నది. అయితే ఎవరి వద్దా శిష్యరికం చేయకుండా ఏ కళలోనైనా సరే రాణించడం అంత సులువు కాదనేది నాకు అర్థమైంది. అయితే కళపై నాకున్న అమితమైన ఇష్టం, అంకితభావమే ముందుకు నడిపిస్తున్నాయేమో! అందుకే ఇంజనీరింగ్ వైపు కెరీర్ చూసుకోవాలని ఎప్పుడూ అనిపించలేదు. ఉద్యోగమే చేయాలని ఇంట్లో వాళ్లూ బలవంతం చేయలేదు. అలా గీతను ప్రేమించడం మొదలు పెట్టాను. బొగ్గుతో చిత్రాలు గీసే వారి గురించి నెట్‌లో ఆరా తీశాను. ఆ బొమ్మలపై పరిశోధన చేశాను. సామాజిక మాధ్యమాల్లో ఇలాంటి కళాకారులను ఫాలో అయ్యేదానిని. రాత్రి వచ్చిన ఆలోచనలకు ఉదయం నలుపు తెలుపు వర్ణాలతో రూపం ఇవ్వడం మొదలుపెట్టాను. బాగున్నాయనుకున్న వాటిని ఇన్‌స్టాగ్రామ్‌లో అప్‌లోడ్ చేసేదాన్ని. ఫ్రెండ్స్ నుంచి వచ్చే అభినందనలు ప్రోత్సాహాన్నిచ్చేవి. నెమ్మదిగా నాలో నైపుణ్యం పెరిగింది. బొమ్మల్లో కచ్చితత్వం కనిపించింది. నలుగురికీ నా ప్రతిభ గురించీ తెలిసింది.



మూడొందల చిత్రాలు...

ఒకే బొమ్మలో ఎక్కువ భావాలు పలికించాలనేది నా ప్రయత్నం. సూర్యోదయాలు, సూర్యాస్తమయాలు తదితర ల్యాండ్‌స్కేప్‌లపై తొలుత ఎక్కువ దృష్టి పెట్టేదాన్ని. తరువాత తరువాత పోట్రెయిట్స్ గీయడం ప్రారంభించాను. చార్‌కోల్ పెన్సిల్స్ ఇక్కడ దొరకవు. బయట నుంచి ఆర్డర్ చేసుకుంటున్నాను. ఇప్పటి వరకూ 300 చిత్రాలు వేశాను. వాటన్నింటినీ జాగ్రత్తగా ఫ్రేమ్ చేయించాలి. లేదంటే శ్రమంతా వృధా అవుతుంది. నా వర్చ్యువల్ గురువులు సదాశివన్ సావంత్, క్రియా నూత్రిన్. వాళ్ల స్ఫూర్తితోనే బొమ్మలు గీస్తున్నా. సదాశివన్(ముంబై) కూడా ఎవరి వద్దా నేర్చుకోలేదు. నా బొమ్మలకు మిత్రుల నుంచి మంచి ప్రోత్సాహం లభిస్తుంది. వారి ద్వారా చాలా మందికి తెలిసింది. కొంత కాలానికి 'పోట్రేట్స్ గీస్తావా' అని అడిగేవారు. ఓకే అన్నాను. దాంతో నిదానంగా ఆదాయం రావడం మొదలైంది. ప్రస్తుతం దేశంలోని అన్ని ప్రధాన నగరాల నుంచే కాకుండా... అమెరికా, బ్రిటన్‌ల నుంచి కూడా ఆర్డర్లు వస్తున్నాయి. అయితే నాకు డబ్బు ప్రధానం కాదు. నా శ్రమకు తగిన గౌరవం, గుర్తింపు దక్కుతున్నాయి... అది చాలు! కనీసం రోజుకు ఒక బొమ్మ గీస్తాను. ఎక్కువగా ల్యాండ్‌స్కేప్స్, కాన్సెప్ట్ డ్రాయింగ్స్ ఉంటాయి.

ఆర్ట్ స్కూల్ పెట్టాలి...

ఆర్ట్స్‌లో చాలా రకాలు ఉన్నాయి. మోడరన్ ఆర్ట్ నేర్చుకోవాలని ఉంది. ఆర్ట్ స్కూల్ పెట్టాలన్నది లక్ష్యం. పుస్తకాలు ఎక్కువగా చదువుతా. ఆ ఊహల్లోంచి కొన్ని బొమ్మలు గీస్తా. ఊళ్లు తిరుగుతాను... అక్కడి దృశ్యాలకు ప్రాణం పోస్తాను. చెప్పాలంటే బొమ్మలతోనే ఎక్కువ మాట్లాడుతుంటా. అదే నా లోకం!

● **వాసు**, విశాఖపట్నం

ఫొటోలు: రామకృష్ణ

ఎలా చెప్పను!

ఎక్కడ ఉన్నా... ఏంచేస్తున్నా!

ఆనందం వెన్నంటే దుఃఖమూ ఉంటుంది. ప్రేమ ఉన్న చోటే బాధా ఉంటుంది. సినిమాల్లో ఇలాంటి డైలాగులు విన్నప్పుడు ఏదో ఫ్లో కోసం వాడారనుకునేవాడిని గానీ... అవీ అనుభవం నుంచి పుట్టినవేనని నాకు అనుభవంలోకి వస్తే గానీ తెలియలేదు. ఇంజనీరింగ్‌లో మెరిట్‌తో క్యాంపస్ సెలక్షన్స్‌లోనే ఉద్యోగం వచ్చింది. చదువు అయిపోగానే అందులో చేరాను. రోజూ ఆఫీస్‌కు వెళ్లడం... పనేదో చూసుకోవడం... కాస్త ఖాళీ దొరికితే సహోద్యోగులతో చిట్‌చాట్ చేయడం... ఇలా రోజులు గడుస్తున్నాయి. అంతా హ్యాపీ.

అనుకోకుండా ఓ రోజు లిఫ్ట్‌లో వస్తుంటే ఓ అమ్మాయి తారస పడింది. మతి పోగొట్టే అందం. వద్దనుకుంటూనే మళ్లీ ఓసారలా తన వైపు చూశాను. లిప్‌స్టిక్ పెదవులు... బుగ్గలకు టచప్ మెరుగులు... ముఖంపై వాలుతున్న కురులు... ఇవన్నీ చాలవన్నట్టు బ్రైట్ కలర్ మోడ్రన్ డ్రెస్ వేసిందేమో... అప్సరసే దిగివస్తే ఇలా ఉంటుందనిపించింది నా కంటికి! లిఫ్ట్ ఆగింది. నేను దిగేశాను. లంచ్ బ్రేక్‌లో క్యాంటీన్‌కు వెళితే ఈ 'అందం' అక్కడ మెరిసింది. అనుకోకుండా చూపులు కలిశాయి. వాకబు చేస్తే తెలిసింది.. తనూ మా ఆఫీసేనని. పేరు అను. పని చేసేది పై ఫ్లోర్‌లోనే. అలా తరచూ లిఫ్ట్‌లో కలుస్తున్నాం. కానీ మాటలు లేవు.

ఓసారి ఇది నా సహచరుల కంట పడింది. అప్పటి నుంచి వాళ్లు నన్ను ఆట పట్టించడం మొదలు పెట్టారు. నాకు ఆ అమ్మాయంటే తగని మోజని ప్రచారం చేశారు. అలాంటిదేమీ లేదని చెప్పినా వినలేదు. పైగా తనను నేను ప్రేమిస్తున్నానంటూ కొత్త బాణీ అందుకున్నారు. నిజానికి తనపై నాకెలాంటి ఫీలింగ్స్ లేవు. అసలు నా మనసులోనే తను లేదు. కాకపోతే అందమైన అమ్మాయి ఎదురుపడినప్పుడు అందరిలా నేనూ కళ్లార్పకుండా చూస్తున్నానంతే! ఈ విషయం సహచరులకు చాలాసార్లు చెప్పాను. వాళ్లు వినే పరిస్థితుల్లో లేరు. ఒకరోజు క్యాంటీన్‌లో అను ఉండగా... 'అదిగోరా నీ హృదయ దేవత వచ్చింది' అంటూ బిగ్గరగా అన్నారు. అది తను విన్నది. నాకు కంగారెత్తింది. ఎక్కడ అను వచ్చి కోపంగా రియాక్ట్ అవుతుందోనని ముఖం దాచుకున్నా. అప్పుడైతే తనేమీ మాట్లాకుండా లంచ్ చేసి వెళ్లిపోయింది. తరువాత లిఫ్ట్‌లో కనిపించినప్పుడు ఓ చిరునవ్వు విసిరింది. నాకు సిగ్గనిపించింది. దానికి ఎలా రియాక్ట్ అవ్వాలో అర్థం కాలేదు. నవ్వీ నవ్వనట్టు నేనూ ఓ నవ్వు నవ్వాను. క్యాంటీన్‌కు వెళితే పక్కన వచ్చి కూర్చుంది. హాయ్ చెప్పాను. 'నేనంటే మీకంత ఇష్టమా' అని అడిగింది. పరిచయంలో తొలి డైలాగే అలా వస్తుందని ఊహించలేదు. 'లేదు... ఫ్రెండ్స్ ఏదో సరదాగా ఆట పట్టిస్తున్నారంతే. నాకలాంటి ఆలోచనలేవీ లేవు' అన్నాను. బహుశా ఇది తను ఊహించని సమాధానమనుకుంటా. అందుకే 'బాయ్' అంటూ చరున అక్కడి నుంచి వెళ్లిపోయింది. తప్పేం చేయలేదు. ఉన్నది ఉన్నట్టే చెప్పాను అంతే కదా! మనసులో ఫిక్స్ కానిదేదీ కృత్రిమంగా నాకు పెదవులు దాటి రాదు. తనపై ఎలాంటి ఫీలింగ్స్ లేనప్పుడు... తన సంతృప్తి కోసం లేని భావాలు ముఖంపైకి



తెచ్చి ఎలా మాట్లాడగలను? రాత్రంతా ఇవే ఆలోచనలు. నిద్ర పట్టలేదు. బాధ పెట్టానా... బాధ పడుతున్నానా? అర్థం అయ్యేలోపు తెల్లారింది. వెళ్లి అనూకు సారీ చెప్పి, జరిగింది చెప్పాలనుకున్నా. కానీ ఇప్పుడే చెబితే తనను మరింత బాధ పెట్టినవాడినవుతానని రెండు రోజులు ఆగాను. ఆ రెండు రోజులూ తను ఆఫీసులో కనిపించలేదు. అడిగితే రాలేదన్నారు. పని చేయబుద్ధి కావడం లేదు. తన ఆలోచనలే. ఎక్కడ ఉందో... ఏం చేస్తుందోనని! ఇంటికి వెళ్లిన తరువాత ధైర్యం చేసి తనకు ఫోన్ చేశాను. 'హాయ్... దిస్ ఈజ్ వేణు. హౌ ఆర్ యూ' అన్నాను. 'షట్ అప్' అని ఫోన్ పెట్టేసింది. ఇలా కాదని రాత్రి అప్పటికప్పుడు తన ఇంటికి వెళ్లాను. నన్ను చూడగానే తను భోరున ఏడ్చేసింది. 'ఇంకెప్పుడూ నీ లైఫ్‌లోకి రానులే. డోంట్ వర్రీ' అంటూ లోపలకు వెళ్లి తలుపు వేసుకుంది. ఇది గమనించిన వాళ్ల అక్క చెప్పింది... అను చాలా సెన్సిటివ్ అని. తనను ఇక డిస్టర్బ్ చేయవద్దని! అదే చివరి సారిగా అనూని చూసింది. ఆ తరువాత ఊరు, ఉద్యోగం వదిలి వెళ్లిపోయింది. తొలి పరిచయంలోనే ఇష్టం లేదంటూ తనను రిజెక్ట్ చేసిన తీరు అనూని బాగా బాధ పెట్టిందని అర్థమయింది. కానీ... తను దూరమైనప్పుడు తెలిసింది... అను లేని నేను లేనని. ప్రేమంటే పరిచయాలతో పుట్టి... పార్కుల్లో పెరిగి... ఇంకెక్కడో వికసిస్తుందని నమ్మిన నేను అను రూపంలో దొరికిన స్వచ్ఛమైన ప్రేమను వదులుకున్నాను. ఆ బాధ గుండె కోత పెడుతోంది.

ఎక్కడ ఉన్నా... ఏంచేస్తున్నా తన కోసమే జీవిస్తున్నా. ఈ విషయం ఒక్కసారి అనూను కలిసి చెప్పాలని మూడేళ్లుగా ఎదురుచూస్తున్నా.

- వేణు (పేర్లు మార్చాం)

మీ మనసులో మాట మాతో పంచుకోండి: navya@andhrajyothy.com

సెలబ్ కార్నర్

ఈ బ్యూటీ... గోల్డ్ గురూ!



మందారా కరిమి... హాట్ హాట్ బికినీ ఫొటోలతో సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్న బాలీవుడ్ బ్యూటీ. ఒక పక్క అభిమానుల పొగడ్తలు, ఇంకో పక్క బోల్డెన్ని విమర్శలతో ఆమె ఫొటోలపై కామెంట్లు క్యూ కడుతున్నాయి. అయినా ఆమె డోన్ట్ కేర్ అంటూ ముందుకు దూసుకెళ్లిపోతున్నారు. మందారా తండ్రి ఇరానియన్, తల్లి భారతీయురాలే. కొన్నేళ్ల క్రితం భారత్‌లో స్థిరపడ్డారు. మొదట్లో ఈ ఇరానియన్ బ్యూటీ ఫొటో షూట్లతో, ర్యాంప్‌వాక్స్‌తో యూత్‌ను ఆకట్టుకున్నారు. ఆ తర్వాత సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. సినిమాలు చేసినా రాని గుర్తింపు, బిగ్‌బాస్‌తో వచ్చేసింది. 'బిగ్‌బాస్-9' సెకండ్ రన్నరప్‌గా నిలిచారు.ఈ క్రేజ్ ఆమెకు కొన్ని బాలీవుడ్ చిత్రాల ఆఫర్లనూ సంపాదించి పెట్టింది. ఇలా అవకాశాలు వస్తున్న సమయంలోనే ఆమెకు పెళ్లయింది. అది కూడా చేదు అనుభవాన్ని మిగిల్చింది. మనస్పర్థల కారణంగా భర్త నుంచి విడిపోయారు. అతని మీద గృహహింస కేసు కూడా పెట్టడంతో ఆమె వార్తల్లోకి ఎక్కారు. పెళ్లయి, వ్యక్తిగత జీవితంలో కాస్త కుదుపులు వచ్చినా సరే ఆమె మాత్రం మనోధైర్యాన్ని కోల్పోలేదు. అలాగే తన సొంత కంపెనీ ద్వారా కొంత మంది పేద పిల్లలకు ఆటల పరంగా ప్రోత్సాహం అందిస్తున్నారు. ఈ ఏడాది మహిళా దినోత్సవం (మార్చి 8) సందర్భంగా ఓ ఈవెంట్‌కు హాజరైన మందారా గోల్డెన్ కలర్ ఫ్రాక్‌తో మళ్లీ నెటిజన్ల హృదయాలను కట్టి పడేశారు!

కొత్త బండి గురూ!

అందానికి చిహ్నం యారిస్

టయోటా కిర్లోస్కర్ ఇప్పుడు అత్యంత పోటీ ఉన్న సీ-సెగ్మెంట్‌లోకి ప్రవేశించింది. ఇటీవల జరిగిన ఆటో ఎక్స్‌పోలో 'టయోటా యారిస్'ను లాంఛనంగా ఆవిష్కరించింది. ఏప్రిల్‌లో బుకింగ్స్ ప్రారంభించి... మే లేదా జూన్‌లో మార్కెట్‌లోకి ఈ వాహనాన్ని విడుదల చేయనున్నట్టు సమాచారం. ఇప్పటికే ఈ సెగ్మెంట్‌లో సత్తా చాటుతున్న హోండా సిటీ, హ్యూండయ్ వెర్నా, మారుతీ సియాజ్, స్కోడా ర్యాపిడ్, వోక్స్‌వాగన్ వెంటోలకు పోటీ ఇస్తుందని భావిస్తున్నయారిస్‌లో విశేషాలెన్నో...

ప్రత్యేకతలెన్నో...

'యారిస్' పేరును గ్రీకు దేవత చారిస్ నుంచి తీసుకున్నారు. అందానికి చిరునామాగా కూడా చారిస్‌ను భావిస్తారు. టయోటా కూడా ఈ నమ్మకంతోనే దీనికి యారిస్ అని పేరుపెట్టింది. ప్రస్తుతానికి పెట్రోల్ వెర్షన్‌లోనే కారును విడుదల చేసిన టయోటా... తమ ఎటియోస్, కొరల్లా ఆల్టిస్‌ల మధ్యనున్న గ్యాప్‌ను పూరించడమే లక్ష్యంగా ఈ వాహనం సిద్ధం చేసింది. తమ సెగ్మెంట్‌లో మొట్టమొదటిసారి అనదగ్గ ఫీచర్లు ఎన్నో ఇందులో ఉన్నాయి. ఏడు ఎయిర్ బ్యాగ్స్, వెనుక సీటులో కూర్చున్న ప్రయాణికులకూ ఏసీ వెంట్స్, పవర్ ఎడ్జస్టబుల్ ఫ్రంట్ సీట్స్, ఫ్రంట్ పార్కింగ్ సెన్సార్, రియర్ చార్జింగ్ పాయింట్స్, కీ లెస్ ఎంట్రీ వంటివి ఉన్నాయి. డిజైన్ పరంగా ఆసియాలో ఇప్పటికే విక్రయిస్తున్న థర్డ్ జనరేషన్ యారిస్‌కు ఫేస్‌లిఫ్ట్ వెర్షన్ అన్నది ఆటో పండితుల భావన.

1.5 లీటర్ పెట్రోల్ ఇంజిన్‌ను 6 స్పీడ్ మాన్యువల్ లేదంటే 7 స్పీడ్ సీవీటీ అంటూ రెండు ఆప్షన్స్‌తో ఆవిష్కరించారు. సీవీటీ గేర్‌బాక్స్‌ని దీనికి జోడించడం వల్ల ఫ్రంట్ వీల్ డ్రైవ్‌గానే ఉంటుంది. భారత రోడ్లకు తగినట్టుగా వీల్ బేస్ ఉంచడంతో పాటు సెడాన్ ఎత్తు కూడా పెంచడం వల్ల ఇంజిన్ కింద భాగంలో ప్రమాదం ఏర్పడే అవకాశాలను తగ్గించింది. వీల్స్ 15 అంగుళాలగానే ఉంచి 180 సెక్షన్ టైర్లను జోడించడం ద్వారా ఇంధన సామర్థ్యానికి భరోసా ఇస్తోంది. ధర రూ.10 లక్షల నుంచి రూ.12 లక్షల వరకు ఉండవచ్చని అంచనా.



ట్రెండింగ్ హిట్

వ్యూస్: 3,23,230

స్టోరీ ఆఫ్ రావణ్..!

రామాయణం గురించి అందరికీ తెలిసిందే. మరి రావణాయణం?...... హిందూ పురాణాల ప్రకారం 'రాముడు' అంటే దేవుడు. అందుకే సినిమాల్లో, సీరియళ్లలో కూడా హీరో పేరు కూడా రామ్ అనే ఉంటుంది. ఎందుకంటే రాముడు అంటే హీరో... రావణుడు అంటే విలన్. ఎన్నో ఏళ్ల నుంచి తెరపై చూస్తున్నది ఇదే! పైగా రావణ్ అనే పేరు పిల్లలకు ఎవరూ పెట్టరు కూడా! అదే హీరో పేరు రావణ్, అతని చెల్లి పేరు శూర్పణఖ అయితే..... కాస్త వెరైటీ కదూ!



నెల రోజుల క్రితం విడుదలైన 'రావణాయణం' అనే లఘుచిత్రం కథాకథనాలు కూడా ఇలాగే ఉంటాయి. ఇందులో హీరో పేరు రావణ్. అతని చెల్లి పేరు శూర్ప. తండ్రి శ్రీలంకలో పుట్టి పెరిగి, భారత్‌లో స్థిరపడిన వ్యక్తి. అందుకే వీరిద్దరికీ ఆ పేర్లు పెట్టాడు. అతనికి రావణాసురుడు దేవుడు. కానీ ఈ ఇద్దరూ మాత్రం రాముణ్ణి దైవంలా పూజిస్తారు. ఎంతో హ్యాపీ ఫ్యామిలీ. ఇలా సాగిపోతున్న అతని జీవితంలో హఠాత్తుగా ఓ కల్లోలం. చెల్లెలి జీవితాన్ని సరిదిద్దాల్సి వచ్చింది. దాన్ని ఎలా పరిష్కారించాడన్నదే మిగతా కథ. అరుణ్.జి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ షార్ట్‌ఫిలిమ్‌ను ఇప్పటివరకూ దాదాపు మూడు లక్షలకు పైగా నెటిజన్లు వీక్షించారు.

డ్రోన్ షాట్స్‌కి కష్టపడ్డాం: దర్శకుడు అరుణ్



సినిమా అంటే నాకు ప్యాషన్. ప్రస్తుతం డిగ్రీ చదువుతున్న నేను నా ప్యాషన్‌ను కూడా బ్యాలెన్స్ చేసుకుంటున్నా. డైరెక్టర్‌గా ఎంత ఇన్‌వాల్వ్ అయితే ఔట్‌పుట్ అంత బాగా వస్తుందని నా ఫీలింగ్. ఇది నా మొదటి లఘు చిత్రం. ఇంతకు ముందు ఎక్కడా అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేసిన అనుభవం లేదు. ఎలాగైనా నా మొదటి చిత్రమే కొత్తగా తీద్దామన్న ప్రయత్నంతో ఈ స్క్రిప్ట్ రాసుకొన్నా. అయితే షూటింగ్ కోసం ఆరు రోజుల సమయం పట్టింది.

ఈ షార్ట్ ఫిలిమ్ కోసం 'సోనీ ఎస్2, ఆర్2 కెమెరాలు ఉపయోగించాం. కెమెరామ్యాన్‌గా భానుప్రసాద్ కానీ మేము బాగా కష్టపడిందల్లా డ్రోన్ షాట్ల కోసమే. ఎందుకంటే డ్రోన్స్‌ను క్లైమాక్స్ కోసం ఉపయోగించాం. నాగార్జునసాగర్ సమీపంలో ఉన్న అడవుల్లో ఈ క్లైమాక్స్ చిత్రీకరణలో మాకు ఇబ్బందులు ఎదురయ్యాయి. ఇందులో చేతబడి చేసే సీన్ ఒకటి ఉంది. దానికి సంబంధించిన వస్తువులతో అక్కడికి దగ్గర్లో ఉన్న తండాలో షూటింగ్ చేస్తుంటే స్థానికులు గొడవ చేశారు. అప్పటికే సాయంత్రం 6 గంటలు దాటింది. దాంతో మళ్లీ లోకేషన్ వెతుక్కొంటూ మరో చోటికి వెళ్లాం. అక్కడ అంతా నడకే! అర్థరాత్రి 12 గంటల నుంచి తెల్లవారుజామున 5 గంటల వరకూ షూటింగ్ చేశాం.

హోమియోలో పైల్స్‌కు సరైన వైద్యం

ఫైల్స్, అర్షమొలలు, మొలలు, హెమరాయిడ్స్ పర్యాయపదాలు ఏవైనా ఎక్కువగా ఫైల్స్ అని వింటూ ఉంటాం. ఫైల్స్‌తో ఉన్న వారి బాధ వర్ణనాతీతం. మల విసర్జన తర్వాత వీరి బాద కొన్ని గంటల వరకూ ఉంటుంది. నొప్పి, మంట, దురద లక్షణాలు ఎక్కువగా ఉంటాయి. దీని వల్ల సూదులతో గుచ్చుతున్నట్లు ఉండి వీరు ఒక చోట కూర్చోలేరు, నిల్చోలేరు. ఈ మొలలు చిట్లడం వల్ల రక్తస్రావం జరుగుతుంది. కొంతమంది రోగులు దీనిని ఎవరికి చెప్పుకోరు. చాలా రోజు వరకు రక్తస్రావం అయితే శరీరంలో ఉన్న హిమోగ్లోబిన్ శాతం తగ్గి ఎనీమియా వచ్చే అవకాశం ఉంది. దీనిని వైద్యశాస్త్రంలో అతి పురాతన సమస్యగా పరిగణించవచ్చు. ఆహారపు అలవాట్లు, వాహనాలు అధికంగా నడపడం, నీళ్ల సరిగ్గా తాగకపోవడం లాంటి కారణాలతో ఇవి వస్తాయి. మలద్వారంతో కలిసి ఉన్న పెద్ద పేగు చివరి బాగ మలనాళాన్ని రెక్టమ్ అంటారు. ఈ కణజాలాల్లో అధికంగా ఉండే రక్తనాళాల వాపు వల్ల ఈ పరిస్థితి వస్తుంది. పురీషనాళం వెలుపలి భాగం వస్తే బాహ్య హెమరాయిడ్‌లు, లోపలి భాగంలో వస్తే లోపలి హెమరాయిడ్‌లు అని అంటారు. గుండ్రని ఆకారంలో గులాబీ రంగులో ఉంటాయి. ఈ స్థితిని మూలశంక వ్యాధి అని కూడా అంటారు.

మూలశంక ఎవరికి వస్తుంది?

గర్భిణీ స్త్రీలలో, ప్రొస్టేట్ గ్రంథి వాపు ఉన్న పురుషుల్లో సాధారణంగా చూస్తాం. పిల్లల్లో అరుదుగా ఈ వ్యాధిని అరుదుగా చూస్తాము.

కారణాలు:

- మలబద్ధకం, దీర్ఘకాలిక విరేచనాలు
- గర్భస్థ పిండం ఒత్తిడి, అధికంగా ఉత్పత్తి అయ్యే హార్మోన్ల వల్ల
- అధిక బరువు, స్థూలకాయం
- పీచు పదార్థాలు తక్కువగా తీసుకోవడం వల్ల

హెమరాయిడ్‌లు- రకాలు



మొదటి తరగతి (ఫస్ట్ డిగ్రీ ఫైల్స్): రెక్టమ్ బయటకు కనిపించకుండా ఉంటుంది

రెండో తరగతి (రెండో డిగ్రీ ఫైల్స్): మలనాళము గోడల బయటకు చొచ్చుకొని వచ్చే హెమరాయిడ్‌లు. పురీషద్వారం తెరచుకొని ఉన్నప్పుడు వెలుపలికి వచ్చి, మలద్వారం మూసుకొని వెంటనే లోపలికి వెళిపోతాయి.

మూడో తరగతి (థర్డ్ డిగ్రీ ఫైల్స్): పురీషనాళం తెరచుకొని బయటకు వచ్చినప్పుడు, లోపలికి చొప్పించినప్పుడు వెంటనే వెళిపోతాయి.

నాల్గో తరగతి (ఫోర్త్ డిగ్రీ): మలద్వారం వెలుపల శాశ్వతంగా వేలాడుతూ ఉంటాయి.

లక్షణాలు: మలద్వారం తెరుచుకొన్న వెంటనే తాజా రక్తం మలద్వారం బయటకు వస్తుంది. ఈ ద్వారం చుట్టూ దురద ఉండవచ్చు. రక్తం కనిపించిన వెంటనే డాక్టరు దగ్గరికి వెళ్లి పరీక్ష చేయించుకోండి.

అర్షమొలల నివారణ: మొలలతో బాధపడేవారు ముందుగా వారి ఆహారపు అలవాట్లలో మార్పు తెచ్చుకోవాలి. ముఖ్యంగా తాజా పండ్లు, కూరగాయలు, ప్రతి రోజూ పది నుంచి పన్నెండు గ్లాసుల నీరు, అలాగే వ్యాయామంతో ఈ వ్యాధిని నివారించవచ్చు.

- మలబద్ధకం నివారణ
- గట్టిగా మలవిసర్జన జరిగే పరిస్థితి రాకూడదు
- రోజూ ద్రవపదార్థాలు, నీరు అధికంగా తీసుకోవాలి
- మాంసాహారం, మసాలాలకు దూరంగా ఉండాలి

ఆధునిక వైద్యం ఎలా ఉంటుంది?

శస్త్ర చికిత్స ద్వారా ఈ ఫైల్స్‌ను తొలగించవచ్చు. అయితే ఈ సమస్యకు శస్త్ర చికిత్స శాశ్వత పరిష్కారం కాదు. మలబద్ధకం తరచుగా వచ్చే అవకాశం ఉంది.

హోమియో చికిత్స వల్ల ప్రయోజనం ఉంటుందా?


మొదటి మూడు దశల్లోని హెమరాయిడ్‌లను పూర్తిగా నయం చేయడమే కాకుండా శస్త్రచికిత్స అవసరం లేకుండా చేస్తుంది. అంతే హెమరాయిడ్‌ల వల్ల వచ్చే బలహీనతలను తగ్గిస్తుంది. హోమియోలో ఆస్కులస్ హిప్, అర్సెనికమ్ ఆల్బమ్, హేమమెలిస్, నక్స్ వోమికా వంటి మందులు బాగా పనిచేస్తాయి.



రోగనిరోధక వ్యవస్థ పటిష్టానికి హోమియోకేర్

వాతావరణంలో మార్పుల వల్ల చాలామంది అనేక వ్యాధుల బారిన పడుతుంటారు. అకస్మాత్తుగా ఏర్పడే వాతావరణ మార్పులకు కొన్నిసార్లు శరీరం సిద్ధంగా లేకపోవడం, ఆ సమయంలో పరాన్నజీవులు శరీరంపై దాడి చేయడం వల్ల రోగనిరోధక శక్తి తగ్గిపోవడం, తద్వారా వ్యాధులకు గురికావడం జరుగుతుంది. అధిక మానసిక ఒత్తిడి వల్ల కూడా రోగనిరోధక వ్యవస్థ అసమతుల్యతకు గురవుతుంది. కనుక రోగనిరోధక వ్యవస్థ (ఇమ్యూన్ సిస్టమ్) ఏ విధంగా పనిచేస్తుంది? హోమియో వైద్య విధానంలో ఇది ఏ విధంగా బలాన్ని పొందుతుందో తెలుసుకోవడం అవసరం.

రోగనిరోధక వ్యవస్థ మన శరీరంలోని వివిధ అవయవాలు, వాటి ప్రక్రియల సమ్మేళనం. ఇది వ్యాధులను కలిగించే బ్యాక్టీరియా, వైరస్, ఫంగస్ వంటి వాటి నుంచి శరీరానికి సహజంగా రక్షణ కల్పించే కీలక వ్యవస్థ. ఇది కొంత వరకు వారసత్వంగా ఏర్పడితే... మరికొంత మన జీవన శైలి వల్ల వస్తుంది. రోగనిరోధక వ్యవస్థ శరీరంలోని ప్రతి కణంలో ఉంటుంది. ఈ వ్యవస్థలో చర్మం కింది భాగం, బోన్ మ్యారో, లింఫ్ గ్రంథులు, రక్తం, ప్లీహం వంటివన్నీ ప్రధాన పాత్ర పోషిస్తాయి.



సాధారణంగా శరీరంలో చాలా రకాల బ్యాక్టీరియాలు, వైరస్‌లు మనతో సహజీవనం సాగిస్తాయి. ఏ కారణంతోనైనా ఈ వ్యవస్థ అసమతుల్యతకు గురైతే అవి (బ్యాక్టీరియా వంటివి) శరీరంపై దాడి చేసి, వ్యాధులను కలిగిస్తాయి. ఈ క్రమంలో రోగనిరోధక వ్యవస్థ ఆరోగ్యాన్ని స్వయంగా సరిచేసుకునే ప్రక్రియ కారణంగా శరీరంలో ఇన్‌ఫ్లమేషన్ ఏర్పడుతుంది. ఉదాహరణకు జలుబు, టాన్సిలైటిస్ వంటివి.

సరైన పోషకాహారం ఆరోగ్యానికి ఎంతో అవసరమన్న సంగతి తెలిసిందే. అలాగే నిద్ర, విశ్రాంతి, ఉద్యోగం, వ్యాయామం, నీళ్లు వంటివి ఆరోగ్యం విషయంలో కీలక పాత్ర పోషిస్తాయి. కానీ అవి శరీరానికి అవసరమైన మోతాదులో అందినప్పుడే ఆరోగ్యం సమతుల్యంగా ఉంటుంది. ఉదాహరణకు ఎక్కువ మోతాదులో ఆహారం తీసుకోవడం వల్ల స్థూలకాయం, తక్కువ తీసుకుంటే పోషకాహార లోపం వస్తాయి. అలాగే రోగనిరోధక శక్తి ఉండవలసిన దానికంటే ఎక్కువ ఉత్తేజితంగా ఉంటే అది కొన్ని రకాల ఆటోఇమ్యూన్ వ్యాధుల (ఉదా: రుమటాయిడ్ ఆర్థరైటిస్, సోరియాసిస్)కు దారితీస్తుంది.

ఇతర వైద్య విధానాల్లో వ్యాధి లక్షణాలను మాత్రమే తగ్గించడం వల్ల వ్యాధి పూర్తిగా అణిచివేయబడి, వ్యాధి మూలాలు శరీరంలో అలాగే ఉండిపోతాయి. తద్వారా వ్యాధి తిరగబెట్టే అవకాశం ఉంటుంది. ఆ మూలాలను సైతం శరీరం నుంచి పూర్తిగా తొలగించాలంటే ప్రకృతిసిద్ధమైన విధానాన్ని పాటించాలి. అలాంటి వాటిలో హోమియోపతి ఒకటి. ఇది ప్రకృతిసిద్ధమైన 'లా ఆఫ్ సిమిలర్స్' సిద్ధాంతంపై పనిచేస్తుంది. వ్యాధిని నివారించే ఔషధాలు ఆరోగ్యంగా ఉన్న వ్యక్తులపై ఉపయోగించినప్పుడు, అవి ఆ వ్యాధి లక్షణాలను కనబరుస్తాయి. దీన్నే 'లా ఆఫ్ సిమిలర్స్' అంటారు. ఈ ఔషధాలను తక్కువ మోతాదులో ఆల్కహాల్ ద్రావకంలో గానీ, నీటిలో గానీ విలీనపరిచి ఎక్కువసార్లు కుదించడం ద్వారా దాని ప్రాణాధార శక్తి అయిన వైటల్ ఫోర్స్ పెరిగి, అవి అసమతుల్యతలకు గురవుతాయి. తద్వారా రోగనిరోధక శక్తికి బలం చేకూరుతుంది. ఇలా బలాన్ని పొందిన రోగనిరోధక వ్యవస్థ తనంతట తానుగా వ్యాధిని సమూలంగా నిర్మూలించగలుగుతుంది. తద్వారా వ్యాధి తిరగబెట్టకుండా, ఎలాంటి దుష్ఫలితాలు లేకుండా నియంత్రించే అవకాశం ఉంటుంది. హోమియోపతి వైద్య విధానంలో వ్యాధికి మాత్రమే కాకుండా... రోగికి సరైన చికిత్స అందించడం జరుగుతుంది. ఇది ఆ రోగిని 'లా ఆఫ్ ఇండివిడ్యువలైజేషన్' ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది. అంటే ఏ ఇద్దరి ప్రవర్తనా ఒకేలా ఉండదు. అలాగే అనారోగ్యంబారిన పడిన వారిలో కూడా ఒక్కొరికీ కొన్ని ప్రత్యేక లక్షణాలుంటాయి. వీటిని గుర్తించడాన్నే 'లా ఆఫ్ ఇండివిడ్యువలైజేషన్' అంటారు. దీని ద్వారా వ్యాధి మూలాలపై సమగ్ర అధ్యయనం చేసి, ఆ వ్యక్తికి సరిపడిన ఔషధం అందించడం ద్వారా రోగనిరోధక వ్యవస్థను బలపరిచి, వ్యాధిని సమర్థవంతంగా నియంత్రించడం జరుగుతుంది.

హోమియోకేర్ ఇంటర్నేషనల్‌లో చికిత్స: హోమియోకేర్ ఇంటర్నేషనల్‌లో మాత్రమే అందించే అధునాతన జెనెటిక్ కాన్‌స్టిట్యూషనల్ చికిత్సా విధానం ద్వారా అనుభవజ్ఞులైన వైద్య బృందంచే రోగి సమస్యపై అధ్యయనం చేస్తాం. తద్వారా వ్యాధి మూలాలను గుర్తించిన అనంతరం చికిత్స అందించడం జరుగుతుంది. ఫలితంగా డయాబెటిస్, కీళ్ళు, హార్మోన్, సంతాన లేమి, థైరాయిడ్, చర్మ సమస్యల వంటి వాటిని నియంత్రణలో ఉంచడం జరుగుతుంది.





ఇలియానా

వేధింపుల ఊసెత్తితే...
మా కెరీర్ క్లోజే!

"మహిళలు చిత్రపరిశ్రమలో తాము ఎదుర్కొంటున్న సమస్యల గురించి మాట్లాడారో... అంతే సంగతులు! ఎవరి గొంతు లేస్తే... వారికి మరో ఛాన్స్ రాదు" అంటున్నారు ఇలియానా. క్యాస్టింగ్ కౌచ్ (అవకాశాల పేరుతో అమ్మాయిలను లోబరుచుకోవడం, లైంగిక వేధింపులకు గురి చేయడం).. క్యాస్టింగ్ కౌచ్... ఈ సంస్కృతికి వ్యతిరేకంగా ఎందరో నటీమణులు గళం విప్పుతున్నారు. అయితే... చాలామందిలో క్యాస్టింగ్ కౌచ్ గురించి మాట్లాడితే తమ కెరీర్ క్లోజ్ అవుతుందనే అభిప్రాయం, భయాలు ఉన్నాయి! దీనిపై మీరేమంటారు? అని ఇలియానాను ప్రశ్నిస్తే... "మీకు పిరికితనంతో మాట్లాడుతున్నాని అనిపించవచ్చు. కానీ, నిజం ఏంటంటే... లైంగిక వేధింపుల గురించి హీరోయిన్లు పబ్లిగ్గా మాట్లాడితే... అక్కడితో కెరీర్ క్లోజ్ అయిపోతుంది" అని కుండ బద్దలుగొట్టినట్టు చెప్పారు. అంతే కాదు... ఓ జూనియర్ ఆర్టిస్ట్‌కి దక్షిణాది బడా నిర్మాత అటువంటి ప్రతిపాదన పంపిస్తే... ఆమె నన్ను సలహా అడిగిందన్నారు. "చాలా ఏళ్ళ క్రితం, దక్షిణాదిలో సినిమాలు చేస్తున్నప్పుడు ఓ జూనియర్ ఆర్టిస్ట్ నా దగ్గరకు వచ్చింది. బడా నిర్మాత ఆమెకు అటువంటి ప్రతిపాదన చేశారట! 'నేనేం చేయాలి' అని నన్ను సలహా అడిగింది. నీ జీవితం గురించి నేను నిర్ణయం తీసుకోలేనని చెప్పా ఎందుకంటే... అటువంటి విషయాలలో ఎవరూ మహిళలను బలవంతం చేయకూడదు. స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోవాలి. అవకాశాల కోసం చాలామంది మహిళలు అటువంటి పనులకు అంగీకరిస్తున్నారు. అందువల్ల, ముందుకు వెళ్ళాలా? లేదా? అనేది వాళ్ళిష్టానికి వదిలేయాలి" అని ఇలియానా పేర్కొన్నారు. కానీ, ఆ బడా నిర్మాత ఎవరో చెప్పలేదు. ఇంకొకటి... హీరోలను అమితంగా ఆరాధించే మన దేశంలో వారు అటువంటి పనులు చేస్తారని నిరూపించడమూ, ప్రజలను నమ్మించడమూ కష్టమేనన్నారు. దీనిపై ఇలియానా మాట్లాడుతూ "ఒకవేళ పెద్ద పెద్ద స్టార్లపై లైగింక వేధింపులకు సంబంధించిన ఆరోపణలు వస్తే... పెద్ద పెద్ద హీరోలు, హీరోయిన్లతో సహా ఎక్కువమంది ప్రజలు ముందుకు వస్తే తప్ప మార్పు తీసుకురాలేం. మన దేశంలో నటులను ప్రేక్షకులు ఎంతగానో ఆరాధిస్తారు. అలాంటి నటుల్లో నీచమైన ప్రవృత్తి కూడా ఉందని నిరూపించాలంటే చాలామంది గొంతు విప్పాలి. ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి అలాంటివాడే అని చెప్పాలి. నేను ఇకపై కెవిన్ స్పేసీ (హాలీవుడ్ నటుడు) షో చూడను. ఇంతకు ముందు నేను అతణ్ణి , అతని నటనను ఇష్టపడ్డాను. ఇప్పుడు అతను లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని ఆరోపణలు వచ్చాయి. వ్యక్తిగా అతనంటే నాకు అసహ్యం వేస్తోంది" అన్నారు.

థ్రిల్లింగ్ లవ్‌స్టోరీ



తేజ, హరిణి రెడ్డి

తేజ, హరిణి రెడ్డి జంటగా రాజేష్ కనపర్తి దర్శకత్వంలో 'డ్రీమ్ బాయ్' చిత్రం సోమవారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. రేణుక నరేంద్ర నిర్మాత. ముహూర్తపు సన్నివేశానికి రాజ్ కందుకూరి క్లాప్ కొట్టగా, ఎం.వి. రావు కెమెరా స్విచాన్ చేశారు. దర్శకుడు మాట్లాడుతూ "థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో సాగే క్యూట్ స్టోరీ ఇది. కొత్త, పాత నటీనటులతో లావిష్‌గా తెరకెక్కించనున్నాం. ఆద్యంతం వినోదాన్ని పంచుతూ ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుందన్న నమ్మకముంది" అని అన్నారు. నిర్మాత రేణుక నరేంద్ర మాట్లాడుతూ "ప్రేమకథకు కమర్షియల్ ఎలిమెంట్స్ జోడించి తెరకెక్కిస్తున్నాం. కంటిన్యూగా హైదరాబాద్‌లో రెగ్యులర్ షూటింగ్ చేస్తాం" అని తెలిపారు. ధనరాజ్, రాకేష్, గౌతమ్ రాజు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: నాని, సంగీతం: సుభాష్ ఆనంద్.

పెద్దారెడ్డి ప్రేమకథ!



సతీశ్‌రెడ్డి, మౌర్యానీ

సతీశ్‌రెడ్డి , మౌర్యానీ, ముంతాజ్ హీరోహీరోయిన్లుగా దర్శకుడు వీజే రెడ్డి రూపొందించిన 'నెల్లూరి పెద్దారెడ్డి' చిత్రం ఈ శుక్రవారం విడుదల కానుంది. గ్రామీణ నేపథ్యంలో రూపుదిద్దుకొన్న ప్రేమకథ ఇదనీ, 28 రోజుల్లో చిత్రనిర్మాణం పూర్తయిందనీ నిర్మాతలు చెప్పారు. దర్శకుడు వీజే రెడ్డి మాట్లాడుతూ 'నలుగురికి మంచి చేసే పెద్దారెడ్డి ఓ యువతి కుటుంబానికి ఆశ్రయమిస్తాడు.దాని వల్ల అతనికి ఎదురైన పరిస్థితులేమిటన్నది చిత్రకథాంశం. చింతామణి నాటక రిహార్సల్స్ సన్నివేశాలు చిత్రానికి ప్రత్యేక ఆకర్షణ' అని తెలిపారు.

16 నుండి తమిళ షూటింగ్‌లు బంద్

- విడుదల కోసం 44 సినిమాల ఎదురుచూపు
- రూ.50కోట్ల మేరకు నష్టం!

థియేటర్లలో సినిమాల ప్రదర్శనకు అవసరమైన సాంకేతికతను అందించే డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్లు (డీఎస్పీ) నిర్మాతల నుండి అధికంగా ఫీజులు వసూలు చేస్తుండడాన్ని వ్యతిరేకిస్తూ కోలీవుడ్ బంద్‌ను తీవ్రతరం చేయాలని నిర్ణయించింది. దక్షిణాదిలోని నాలుగు సినీ పరిశ్రమలు గత మార్చి 1 నుండి సంయుక్తంగా బంద్ చేపట్టినా, తెలుగు పరిశ్రమ కొన్ని రోజుల క్రితం విరమించుకుంది. అయితే ఇప్పుడు బంద్ నిలిపివేస్తే సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని భావించిన తమిళ నిర్మాతల మండలి కఠిన నిర్ణయాలు తీసుకుంది. ఈ నెల 16 నుండి చెన్నైలో తమిళంతోపాటు ఇతర భాషా చిత్రాల షూటింగ్ నిలిపివేయాలని, 25వ తేదీ నుండి అవుట్‌డోర్ షూటింగ్, ఇతర రాష్ట్రాలు, విదేశాల్లో సైతం తమిళ చిత్రాలకు సంబంధించిన షూటింగ్‌లు కూడా జరుపకూడదని నిర్ణయించినట్లు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది. మరోవైపు 16 నుంచి పోస్టు ప్రొడక్షన్ పనులు కూడా జరుపకూడదని నిర్ణయించడంతోపాటు, గతంలో ప్రకటించిన మేరకు కొత్త చిత్రాలను విడుదల చేయకూడదన్న నిర్ణయంలో మార్పు లేదని స్పష్టం చేసింది. ఇక కొత్త చిత్రాలు ప్రారంభోత్సవాలు, పూజా కార్యక్రమాలు, ఆడియో వేడుకలు, టీజర్ విడుదల, పత్రికల్లో ప్రకటనలు వంటి ప్రచార కార్యక్రమాలు కూడా నిలిపివేస్తున్నట్లు సంఘం ప్రకటించింది. కన్నడ పరిశ్రమ కూడా ఈ నిర్ణయాలను అమలు పరుస్తామని తెలిపింది. ఈ తరహా నిర్ణయాలను గతంలో ఎన్నడూ ఏ సినీ పరిశ్రమ తీసుకోలేదు.

తగ్గించాల్సిందే - నిర్మాతల మండలి

ఈ వ్యవహారంపై సంఘం అధ్యక్షుడు విశాల్ స్పందిస్తూ... ప్రింట్ నుండి డిజిటల్‌కి మారినప్పుడు ఇచ్చిన హామీలకు పక్కనబెట్టి నిర్మాతల నుండి భారీగా వసూలు చేస్తున్నారని, దీనికి ఫుల్‌స్టాప్ పెట్టేంత వరకు బంద్ కొనసాగిస్తామని చెప్పారు. ముఖ్యంగా డీఎస్పీలు తమ డిమాండ్లను అంగీకరించకపోతే ఇతర రాష్ట్రాల నుండి డీఎస్పీలను తీసుకొచ్చేందుకు వెనుకాడబోమని విశాల్ స్పష్టం చేశారు.

మా తప్పేం లేదు - క్యూబ్

డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్ సంస్థల్లో ఒకటైన క్యూబ్ సహ వ్యవస్థాపకుడు సెంథిల్ కుమార్ స్పందిస్తూ... ఈ విషయంలో తమ తప్పేమి లేదని, థియేట్రికల్ రన్ ఆధారంగానే దరలు నిర్ణయించామని, అప్పటికే 18 నుండి 23 శాతం రాయితీలు కూడా ఇచ్చామని వివరణ ఇచ్చారు.

రూ.50 కోట్ల నష్టం?

ఇదిలా ఉండగా, గత మార్చి 1 నుండి కొత్త సినిమాలు విడుదల చేయకపోవడంతో చాలా వరకు థియేటర్లలో పాత సినిమాలను, రీరిలీజ్ సినిమాలను ప్రదర్శిస్తున్నారు. దీంతో చాలా వరకు థియేటర్లు ప్రేక్షకుల లేక వెలవెలబోతున్నాయి. దాదాపు 44 కొత్త సినిమాలు విడుదలకు సిద్ధంగా ఉండగా, బంద్ కారణంగా దిక్కుల తోచని పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. మొత్తానికి ఈ బంద్ కారణంగా తమిళ సినిమాకి దాదాపు రూ.50 కోట్ల వరకు నష్టం వాటిలినట్లు సమాచారం.

- ఆంధ్రజ్యోతి, చెన్నై

డైలీ సుడోకు - 131

		9		1			6	3
			2					1
	1			8	5			
			6			7	2	
	6						1	
	5	7			8			
			4	6			7	
7					1			
4	8			2		1		

ఎలా పూరించాలి?

ప్రతి బాక్స్‌లోనూ 9 గళ్లు ఉంటాయి.

నిలువుగానూ, అడ్డంగానూ ప్రతీ లైనులోనూ 1 నుంచి 9 వరకు అంకెలను పూరించాలి.

ఒకసారి పూరించిన అంకెను తిరిగి వాడకూడదు.

సుడోకు- 130 సమాధానం

3	9	5	6	1	8	2	4	7
1	4	8	2	9	7	3	6	5
2	6	7	4	5	3	8	1	9
4	5	2	7	6	1	9	8	3
6	7	9	3	8	2	4	5	1
8	1	3	5	4	9	6	7	2
9	3	4	8	7	5	1	2	6
7	2	6	1	3	4	5	9	8
5	8	1	9	2	6	7	3	4

నవ్య చిత్రజ్యోతి



ఎన్టీఆర్



కండలు తిరిగాయోచ్!

గాయాల్లేవ్... గీయాల్లేవ్... ఎన్టీఆర్ హ్యాపీగా జిమ్‌లో వర్కవుట్స్ చేసుకుంటున్నారు. ఇటీవల రాజమౌళి దర్శకత్వంలో నటించే సినిమా కోసం రామ్‌చరణ్‌తో కలిసి ఆయన విదేశాలు వెళ్ళిన సంగతి తెలిసిందే. అక్కడ అమెరికాలో ఆయనకు గాయలు అయ్యాయని ఓ యూట్యూబ్ ఛానల్ రిపోర్ట్ చేసింది. సదరు వార్తలపై ఎన్టీఆర్ టీమ్ ఆగ్రహం వ్యక్తం చేసింది. చెత్త వార్తలని కొట్టిపారేసింది. "తారక్ హైదరాబాద్ తిరిగొచ్చారు. ఆయనకు ఏం కాలేదు. బాగున్నారు. కండలు తిరిగిన దేహం కోసం జిమ్‌లో వర్కవుట్స్ చేస్తున్నారు" అంటూ ఎన్టీఆర్ ఫొటోని ఒకదానిని విడుదల చేశారు. 'థింగ్స్ ఆర్ గెట్టింగ్ సీరియస్' అని ఎన్టీఆర్ జిమ్ ట్రయినర్ లాయిడ్ స్టీవెన్స్ ఈ ఫొటో(ఇన్‌సెట్‌లో...)ని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ ఫొటో చూసి అభిమానులు చాలా హ్యాపీ. ఎన్టీఆర్ ట్రైసెప్స్ చూసి 'కండలు తిరిగాయోచ్!' అని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

స్టార్ హీరోతో చేస్తా!

- అనిల్ సుంకర


"నేను దర్శకుణ్ణి కావాలని చిత్రపరిశ్రమకు వచ్చా. కానీ, ముందు నిర్మాతనయ్యా. దర్శకుడిగా మారి తొలి ప్రయత్నంగా తీసిన 'యాక్షన్ త్రీడీ'కి ఆశించిన రీతిలో డబ్బులు రాలేదు. త్రీడీలో చేయాలనుకోవడంలో ఖర్చు పెరిగింది. హాలీవుడ్ హిట్ 'హ్యాంగోవర్'ను చాలామంది చూడటం కూడా సినిమాపై ప్రభావం చూపింది. అందుకని, ఈసారి సొంత కథతో చేయాలని నిర్ణయించుకుని కథలు రాసుకున్నా. నా దర్శకత్వంలో స్టార్ హీరోతో సినిమా చేస్తా" అన్నారు నిర్మాత అనిల్ సుంకర. నిఖిల్ హీరోగా శరణ్ కొప్పిశెట్టిని దర్శకుడిగా పరిచయం చేస్తూ, ఆయన నిర్మాణ సంస్థ ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్‌లో రూపొందించిన సినిమా 'కిరాక్ పార్టీ'. రామబ్రహ్మం సుంకర నిర్మాత. శుక్రవారం విడుదలవుతోంది. అనిల్ సుంకర మాట్లాడుతూ "లైఫ్‌లో 'శివ'లాంటి సినిమా చేయాలనే నా కోరిక ఈ సినిమాతో తీరింది. ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థుల జీవితాలను తెరపై ఆవిష్కరించే చిత్రమిది. సాధారణంగా నేను చిత్రాల్లో వినోదం ఎక్కువ ఉంటుంది. కానీ, ఇందులో చివరి ఇరవై నిమిషాలు కన్నీళ్లు పెట్టిస్తుంది. 'హ్యాపీడేస్'లోని మధుర జ్ఞాపకాలు, 'శివ'లోని రాజకీయాలు.. రెండూ 'కిరాక్ పార్టీ'లో ఉంటాయి. బయట వార్తలు వస్తున్నట్టు నేను దర్శకత్వంలో జోక్యం చేసుకోలేదు. ఇక, రాజ్‌తరుణ్ హీరోగా నిర్మించిన 'రాజుగాడు'ని వేసవిలో విడుదల చేస్తాం. అలాగే, 'అల్లరి' నరేశ్ హీరోగా నిర్మించే సినిమా, వెంకటేశ్ హీరోగా సురేష్ ప్రొడక్షన్స్‌తో కలిసి నిర్మించే సినిమా చిత్రీకరణలు ఈ నెలాఖరులో మొదలవుతాయి" అన్నారు.

శివాని తల్లిగా భాగ్యశ్రీ!



'ప్రేమ పావురాలు' సినిమాను గుర్తుచేసుకోగానే భాగ్యశ్రీ పేరు చటుక్కున స్ఫురిస్తుంది. నిన్నటితరం యువతకు కలలరాణి ఆమె. హిందీలో ఆమె నటించిన తొలి చిత్రం 'మైనే ప్యార్‌కియా'కు అనువాదమే 'ప్రేమ పావురాలు'. ఆ తర్వాత తెలుగులోనూ 'ఓంకారం', 'రాణా' చిత్రాల్లో నటించారు భాగ్యశ్రీ. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ఇప్పుడు తెలుగులో ఓ సినిమాకు సంతకం చేశారు. బాలీవుడ్ 'టూ స్టేట్స్'కు రీమేక్‌గా తాజా చిత్రం రూపొందుతోంది. లక్ష్య ప్రొడక్షన్స్ పతాకంపై తెరకెక్కిస్తున్నారు. అడవి శేష్, శివాని జంటగా నటిస్తున్నారు. వెంకట్ రెడ్డి దర్శకుడు. అనూప్ రూబెన్స్ సంగీతాన్ని సమకూరుస్తున్నారు. ఎం.ఎల్.వి.సత్యనారాయణ నిర్మాత. ఎగ్జిక్యూటివ్ నిర్మాత ఎం.ఎస్.కుమార్ మాట్లాడుతూ "మా చిత్రంలో హీరోయిన్ శివాని తల్లిగా నటించడానికి భాగ్యశ్రీ అంగీకరించారు. ఏప్రిల్ 5 నుంచి హైదరాబాద్‌లో రెగ్యులర్ షూటింగ్ మొదలుపెడతాం. ఏప్రిల్ 9 నుంచి 13 వరకు భాగ్యశ్రీ పాల్గొనే సన్నివేశాలను తెరకెక్కిస్తాం. ఆ తర్వాత కోల్‌కతాలో ఓ షెడ్యూల్, యు.ఎస్‌లో మరో షెడ్యూల్ ఉంటుంది" అని అన్నారు.


TRIDENT ARTS
NORTHSTAR ENTERTAINMENT PVT. LTD.
ఉగాది శుభాకాంక్షలతో
MARCH 16TH RELEASE
HIGHLY ACCLAIMED AWARD WINNING FILM
LADY SUPERSTAR Nayanthara in
కర్తవ్యం
PRODUCERS
SHARRATH MARAR - R. RAVINDRAN
WRITTEN & DIRECTED BY
GOPI NAINAR
SINDHU GRAFIX PAVANKUMAR
EXECUTIVE PRODUCER M.SRINIVASA RAO
PETER HEIN GHIBRAN RUBEN OMPRAKASH LALGUDI N ILAYARAJA GULABI SRINU
RAJESH M. MURTHY UMA DEVI RAVI RANGANATHAN RAJU RAJA KRISHNAN NAREN-MURTHY S. KALAI SELVAN PRO. SKN

ఐదు నామినేషన్లలో నాలుగు ఓకే!

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ నుంచి మూడు రాజ్యసభ స్థానాల కోసం జరుగుతున్న ఎన్నికల్లో ఐదు నామినేషన్లు దాఖలు కాగా, పరిశీలన అనంతరం మంగళవారం ఒకరి నామినేషన్‌ను తిరస్కరించారు. ముగ్గురు టీఆర్ఎస్ అభ్యర్థులు జోగినిపల్లి సంతోష్‌కుమార్, బండా ప్రకాశ్, బడుగుల లింగయ్య యాదవ్, కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ నామినేషన్లు ఓకే అయ్యాయి. శ్రమశక్తి పార్టీ తరపున స్వతంత్ర అభ్యర్థిగా జాజుల భాస్కర్ వేసిన నామినేషన్.. నిబంధనల ప్రకారం లేదని అధికారులు గుర్తించారు. దీంతో ఆయన వేసిన నామినేషన్‌ను తిరస్కరించారు.

టీఆర్టీ 'కీ' విడుదల

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): టీఆర్టీ రాత పరీక్షల ప్రాథమిక 'కీ'లను టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. దీనిపై ఈ నెల 21 నుంచి 31 వరకు అభ్యంతరాలు స్వీకరించనున్నట్లు కార్యదర్శి వాణీప్రసాద్ పేర్కొన్నారు.

టీజీసెట్ దరఖాస్తుల గడువు పొడిగింపు

హైదరాబాద్, మార్చి13(ఆంధ్రజ్యోతి): తెలంగాణ గురుకులాల సెట్ (టీజీసెట్) దరఖాస్తుల గడువును ఈ నెల 20 వరకు పొడిగిస్తున్నట్లు కన్వీనర్ ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ మంగళవారం ప్రకటించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, సాధారణ గురుకులాల్లో ప్రవేశాలకు టీజీసెట్ పరీక్ష నిర్వహిస్తున్నారు.

తెలంగాణ రెడ్డి జేఏసీ ఏర్పాటు

మన్సూరాబాద్/హైదరాబాద్, మార్చి 13: రెడ్డి సంఘాలన్నీ కలిసి తెలంగాణ రెడ్డి జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడ్డాయి. మంగళవారం జరిగిన సమావేశం లో జేఏసీ కన్వీనర్‌గా సత్యనారాయణరెడ్డి, సెక్రటరీ జనరల్‌గా వెంకటేశ్వరరెడ్డి, మహిళా కన్వీనర్‌గా మంజులారెడ్డి, కోకన్వీనర్లుగా ఏనుగు సంతోష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, రాంరెడ్డి, కేశవరెడ్డి,జయ్‌పాల్‌రెడ్డిని ఎన్నుకున్నారు.

45 నిమిషాల ముందే చేరుకోవాలి

5 నిమిషాలు ఆలస్యంగా వచ్చినా అనుమతి.. రేపటి నుంచే పదో తరగతి పరీక్షలు

- హాల్‌టికెట్ చూపిస్తే బస్సుల్లో ఉచిత ప్రయాణం
- వెల్లడించిన పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ కిషన్



హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి) : పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు పరీక్ష కేంద్రానికి 45 నిమిషాల ముందే చేరుకోవాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ జి.కిషన్ సూచించారు. పదో తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో మంగళవారం ఆయన వివరాలను వెల్లడించారు. గురువారం నుంచి ప్రారంభం కానున్న పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా 11,103 పాఠశాలలకు చెందిన 5,38,867 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2,542 కేంద్రాలు ఏర్పాటు చేశామని, పరీక్షలు ముగిసే వరకూ ఆయా కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని చెప్పారు. కేంద్రాల సమీపంలోని జిరాక్స్ షాపులను మూసివేయించాలని ఇప్పటికే పోలీసులకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా పరీక్ష కేంద్రాల్లో లైట్లు, ఫ్యాన్లు, మంచి నీళ్ల, టాయిలెట్లు ఉండేలా చర్యలు తీసుకున్నామని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రాథమిక చికిత్స నిపుణులను అందుబాటులో ఉంచుతున్నామన్నారు. విద్యార్థులు తమ హాల్ టికెట్లు చూపిస్తే ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చని వివరించారు.

కాపీయింగ్ నిరోధానికి చర్యలు

పరీక్షల్లో కాపీయింగ్ నిరోధానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కిషన్ తెలిపారు. 430కిపైగా కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, 26 సమస్యాత్మక కేంద్రాల్లో పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. విద్యార్థి కాపీయింగ్‌కు పాల్పడితే.. ఇన్విజిలేటర్లే బాధ్యత వహించాలని, ఇందుకు సంబంధించి కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్‌కు లిఖితపూర్వక డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. వీరితో పాటు డీఈవో, ఎంఈవోలు కూడా బాధ్యత వహించాల్సి ఉంటుందని తేల్చిచెప్పారు. ప్రతి పరీక్ష కేంద్రంలో సంబంధిత అధికారుల ఫోన్ నంబర్లను ప్రదర్శించాలని, ఇన్విజిలేటర్లు, ఇతర అధికారులెవరూ పరీక్ష కేంద్రాల్లోకి ఫోన్లు తీసుకెళ్లరాదని ఆదేశించినట్లు చెప్పారు. విద్యార్థులు వారి ప్రశ్నపత్రంపై హాల్‌టికెట్ నంబరు రాశారా లేదా అన్న విషయాన్ని ఇన్విజిలేటర్లే పరిశీలించాలని ఆదేశించారు. ఏ పాఠశాలకు చెందిన విద్యార్థులైనా.. సివిల్ డ్రెస్‌లోనే పరీక్షకు హాజరు కావాలని సూచించారు. పరీక్ష సమయంలో సంబంధిత స్కూల్ మేనేజ్‌మెంట్ సహా సిబ్బంది ఎవరూ కేంద్రంలోకి రాకూడదన్నారు. అన్ని జిల్లాల్లో డీఈవో, ఎంఈవో ఆఫీసులతో పాటు డైరెక్టరేట్‌లో ఫిర్యాదు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమస్యలపై 040-23230942 నంబరుతోపాటు 1800-4257462 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు.

అండర్‌టేకింగ్‌పై ఉపాధ్యాయ సంఘాల ఆగ్రహం

విద్యార్థులు కాపీయింగ్‌కు పాల్పడితే తమదే బాధ్యత అంటూ ఇన్విజిలేటర్లు అండర్‌టేకింగ్ (సంతకం చేయాలన్న) ఇవ్వాలన్న పాఠశాల విద్యాశాఖ ఆదేశాలపై ఉపాధ్యాయ సంఘాలు భగ్గుమంటున్నాయి. ఈ నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని, లేకుంటే పరీక్షలను బహిష్కరిస్తామని పీఆర్‌టీయూ అధ్యక్షుడు సరోత్తం రెడ్డి, ఎస్‌టీయూ అధ్యక్షుడు భుజంగరావు, యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి చావ రవి, పీఆర్‌టీయూ తెలంగాణ అధ్యక్షుడు అంజిరెడ్డి, డీటీఎఫ్ అధ్యక్షుడు రఘుశంకర్‌రెడ్డి హెచ్చరించారు. ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు.

నకిలీ ఈటీఆర్‌లపై విచారణ

హైదరాబాద్ జిల్లా పరిధిలో వెలుగు చూసిన పలు అక్రమాలపై విచారణ చేపట్టినట్లు కమిషనర్ కిషన్ తెలిపారు. డీఈవో ఆఫీసులోని ఉద్యోగులు తీసుకున్న హౌసింగ్ అడ్వాన్సులు, ప్రైవేటు పాఠశాలలకు నకిలీ ఈటీఆర్(గుర్తింపు పొడగింపు ధ్రువపత్రం)ల జారీపై ఇప్పటికే విచారణ ప్రారంభించినట్లు చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై త్వరలోనే చర్యలు తీసుకుంటామన్నారు. ఇదే తరహా మోసాలు ఇతర జిల్లాల్లో ఏమైనా జరిగాయా అన్న అంశంపై ఆరా తీస్తున్నామని, ఇందుకు సంబంధించి డీఈవోలకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ప్రైవేటు పాఠశాలలకు జారీ చేసే గుర్తింపు పొడిగింపు ధ్రువీకరణ పత్రాలను ఏప్రిల్‌లోపే జారీ చేస్తామని, ఆ తర్వాత ఇచ్చే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

పదో తరగతి పరీక్షల షెడ్యూల్

తేదీ	సబ్జెక్టు, పేపర్	సమయం
15-03-2018 గురువారం	ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్-1(గ్రూప్-ఎ) ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్-1(కాంపోసైట్ కోర్సు)	9:30- 12:15 9:30- 12:45
16-03-2018 శుక్రవారం	ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్-2(గ్రూప్-ఎ) ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్-2(కాంపోసైట్ కోర్సు)	9:30- 12:15 9:30- 10:45
17-03-2018 శనివారం	సెకండ్ లాంగ్వేజ్	9:30- 12:45
19-03-2018 సోమవారం	ఇంగ్లిషు పేపర్-1	9:30- 12:15
20-03-2018 మంగళవారం	ఇంగ్లిషు పేపర్-2	9:30- 12:15
21-03-2018 బుధవారం	మ్యాథ్స్ పేపర్-1	9:30- 12:15
22-03-2018 గురువారం	మ్యాథ్స్ పేపర్-2	9:30- 12:15
23-03-2018 శుక్రవారం	జనరల్ సైన్స్ పేపర్-1	9:30- 12:15
24-03-2018 శనివారం	జనరల్ సైన్స్ పేపర్-2	9:30- 12:15
27-03-2018 మంగళవారం	సోషల్ స్టడీస్ పేపర్-1	9:30- 12:15
28-03-2018 బుధవారం	సోషల్ స్టడీస్ పేపర్-2	9:30- 12:15
29-03-2018 గురువారం	ఓఎస్ఎస్‌సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్-1 (సంస్కృతం, అరబిక్, పర్షియన్)	9:30-12:45
31-03-2018 శనివారం	ఓఎస్ఎస్‌సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్-2 (సంస్కృతం, అరబిక్, పర్షియన్)	9:30-12:45
02-04-2018 సోమవారం	ఎస్ఎస్‌సీ ఒకేషనల్ కోర్సు(థియరీ)	9:30-11:30

పట్టణాలకు టీయూఎఫ్ఐడీసీ నిధులు

- ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయండి
- వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి కేటీఆర్

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలోని మునిసిపాలిటీల అభివృద్ధికి తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీయూఎఫ్ఐడీసీ) ద్వారా మరిన్ని నిధులు అందజేస్తామని రాష్ట్ర మునిసిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. మునిసిపాలిటీలకు ఇప్పటికే అందజేస్తున్న ప్రత్యేక నిధులకు వీటిని అదనంగా సమకూరుస్తామని తెలిపారు. మంగళవారం సచివాలయం నుంచి జిల్లాల కలెక్టర్లు, మునిసిపల్ కమిషనర్లతో మంత్రి కేటీఆర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో 39 శాతం జనాభా పట్టణ ప్రాంతాల్లోనే ఉందని, త్వరలో ఏర్పాటు కానున్న కొత్త మునిసిపాలిటీలతో ఇది మరింత పెరగనుందన్నారు. ప్రజావసరాల మేరకు.. పట్టణాల్లో మౌలిక వసతులు మెరుగుపడాల్సిన అవసరం ఉందని వివరించారు. కొత్తగా ఏర్పడిన జిల్లా కేంద్రాలు, ఇతర పట్టణాలను ప్రణాళికాబద్ధంగా.. పక్కా రోడ్డు మ్యాపుతో అభివృద్ధి చేయాలన్నారు. పట్టణాలకు టీయూఎఫ్ఐడీసీ ద్వారా అందించే నిధులతో పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పట్టణాల అభివృద్ధి పనుల విషయంలో సిద్దిపేటను రోల్‌మోడల్‌గా తీసుకోవాలని మంత్రి కేటీఆర్ సూచించారు. జంక్షన్ టూ జంక్షన్ రోడ్ల అభివృద్ధి, మోడల్ మార్కెట్లు, ఫుట్‌పాత్‌లు, బస్‌బేలు, మురుగు కాలువల అభివృద్ధి, శ్మశాన వాటికలు, పార్కుల అభివృద్ధి తదితర కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ఈ పనులు పూర్తి చేస్తే పట్టణాల్లో గుణాత్మక మార్పు వస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు ఒక్కో పట్టణాన్ని దత్తత తీసుకుంటే అభివృద్ధి పనులు మరింత వేగంగా జరిగే అవ కాశం ఉంటుందన్నారు. తెలంగాణలోని ప్రతి పట్టణానికి ఒక ఫేస్ లిఫ్ట్ ఉండేలా అధికారులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే అన్నిచోట్లా మిషన్‌భగీరథ పనులు ప్రారంభమయ్యాయన్నారు. టీయూఎఫ్ఐడీసీ పనులను.. పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం పర్యవేక్షిస్తుందని చెప్పారు. ఈ నిధులతో ఏఏ పనులు చేపట్టాలో.. సాధ్యమైనంత త్వరగా గుర్తించి, మార్చి నెలాఖరుకు వివరాలను అందించాలన్నారు. ప్రతి పనికీ గడువును నిర్దేశించుకోవాలని, కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పనులను పర్యవేక్షించాలన్నారు. ప్రతివారం పనుల పురోగతిపై సమీక్షించాలని మంత్రి కేటీఆర్ సూచించారు. సమావేశంలో ముఖ్యకార్యదర్శి అర్వింద్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.



రాజకీయం తప్ప.. ఏదైనా

'నేను రాజకీయాల్లోకి వచ్చి నాలుగేళ్లే అయ్యింది. ప్రస్తుత రాజకీయాలపై పెద్దలు మాట్లాడుతారు. ఆ ఒక్క అంశం తప్ప ఏదైనా అడగండి సమాధానం ఇస్తా'. కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై స్పందించాలని విలేకరులు అడిగిన ప్రశ్నకు మంత్రి కేటీఆర్ ఇచ్చిన సమాధానం. మంగళవారం సచివాలయంలో సిరిసిల్లలో కంపెనీ ఏర్పాటు ఒప్పందం కార్యక్రమానికి హాజరైన కేటీఆర్ పై విధంగా చిరునవ్వుతో స్పందించారు.

విద్యా సంవత్సరానికి ముందే బదిలీలు

- బంగారు తెలంగాణలో టీచర్లు భాగం
- టీయూటీఎఫ్ మహాసభల్లో మంత్రి హరీశ్

హైదరాబాద్ సిటీ, మార్చి 13(ఆంధ్రజ్యోతి): వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే ఉపాధ్యాయుల బదిలీలు, కొత్తనియామకాలను పూర్తి చేసేలా ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి నిర్ణయం తీసుకున్నారని భారీ నీటి పారుదలశాఖ మంత్రి టి.హరీశ్‌రావు చెప్పారు. రవీంద్రభారతిలో టీయూటీఎఫ్ రాష్ట్రమహాసభలను పురస్కరించుకుని 'పాఠశాల విద్య-సంస్కరణలు' అంశంపై మంగళవారం నిర్వహించిన సదస్సులో హరీశ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సీపీఎస్ రద్దు విషయం రాష్ట్ర పరిధిలో లేదని, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సీఎం కేసీఆర్‌కు విజ్ఞప్తి చేస్తానన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఏర్పాటైన టీయూటీఎఫ్ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వీరోచితంగా పోరాడిందని గుర్తుచేశారు. అప్పటిప్రభుత్వం ఎంత నిర్బంధం విధించినా టీయూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామిరెడ్డి, ఆ సంఘం సభ్యులు భయపడకుండా ఉద్యమించారన్నారు. ఉపాధ్యాయులు ప్రభుత్వాన్ని ఆశీర్వదించి, బంగారు తెలంగాణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్వామిరెడ్డి సేవలను పార్టీ పరంగా, ప్రభుత్వ పరంగా వినియోగించుకుంటామని తెలిపారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే చర్యలు చేపట్టిందన్నారు. టీయూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు స్వామిరెడ్డి, మల్లారెడ్డి మాట్లాడుతూ పాఠశాలలకు ఉచితంగా విద్యుత్తు సరఫరా చేయాలని కోరారు. కార్యక్రమంలో విప్ సుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, బ్రూవరీస్ కార్పొరేషన్ ఛైర్మన్ దేవీప్రసాద్, కారం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



టీయూటీఎఫ్ మహాసభల్లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు స్వామిరెడ్డి దంపతులను సన్మానిస్తున్న హరీశ్‌రావు

ఎంపీ కవితకు తెలుగులో మోదీ శుభాకాంక్షలు



హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): టీఆర్ఎస్ ఎంపీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత జన్మదినం సందర్భంగా ప్రధాని మోదీ, సీఎం కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు కవితకు తెలుగులో శుభాకాంక్షలు తెలుపుతూ ప్రధాని మోదీ ఓ లేఖను పంపించారు. "మీ జన్మదినం సందర్భంగా నా హృదయపూర్వక శుభాకాంక్షలు స్వీకరించండి. దేశ ప్రజలకు మీరు సేవలు అందించేందుకు వీలుగా కావలసిన ఆరోగ్యకర, ఆనందమయ జీవితాన్ని ప్రసాదించాలని భగవంతుడిని కోరుతున్నాను" అని లేఖలో పేర్కొన్నారు. కాగా, "మీరు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల ప్రజలకు సేవలందించాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నాను"అని కవితకు పంపిన లేఖలో కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు.

భూసేకరణ ప్రక్రియ ఆపండి

- సూర్యాపేట-ఖమ్మం ఎన్‌హెచ్ విస్తరణపై హైకోర్టు ఆదేశం

ఆర్డర్.. ఆర్డర్..



హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట నుంచి ఖమ్మం వరకు నాలుగు లేన్ల జాతీయ రహదారి విస్తరణకు సంబంధించిన భూసేకరణ, అవార్డు ప్రక్రియను నిలిపివేయాలని, భూములను స్వాధీనం చేసుకోరాదని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ రహదారి విస్తరణకు భూమిని సేకరించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేర్వేరుగా ప్రకటనలు ఇవ్వడంపై ధర్మాసనం విస్మయం వ్యక్తం చేసింది. కేంద్రం జారీచేసిన భూసేకరణ నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకునే వరకూ స్వాధీన ప్రక్రియకు సంబంధించిన అన్ని చర్యలనూ ఆపాలని ఆదేశించింది. ఈ మేరకు ఏసీజే రమేశ్ రంగనాథన్ నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం ఉత్తర్వులు జారీచేసింది. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధి వెంకటేశ్వరరావు దాఖలు చేసిన పిల్‌ను ధర్మాసనం విచారించింది. ఏజెన్సీ పరిధిలోకి వచ్చే భూముల స్వాధీనానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేర్వేరుగా నోటిఫికేషన్ జారీచేశాయని, ప్రజలను భయపెట్టి భూములిచ్చేలా ఒత్తిడి తెస్తున్నాయని పిటిషనర్ తరపు న్యాయవాది రచనారెడ్డి వాదనలు వినిపించారు. సమన్వయ లోపంతోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేర్వేరుగా భూసేకరణకు నోటిఫికేషన్లు ఇచ్చాయని ఏజీ దేశాయ్ ప్రకాశ్‌రెడ్డి నివేదించారు. దీనిపై స్పందించిన ధర్మాసనం.. కేంద్ర నోటిఫికేషన్ ఉపసంహరించుకోని పక్షంలో.. రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్‌ను వెనక్కి తీసుకోవాలని ఆదేశించింది.

బార్ కౌన్సిళ్ల ఏర్పాటు తర్వాతే ఎన్నికలు : సుప్రీం

న్యూఢిల్లీ, మార్చి13(ఆంధ్రజ్యోతి): తెలుగు రాష్ట్రాలకు విడివిడిగా బార్ కౌన్సిళ్లను ఏర్పాటుచేయాలని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను సుప్రీంకోర్టు ఆదేశించింది. బార్ కౌన్సిల్ ఎన్నికలపై తెలంగాణ అడ్వకేట్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా దాఖలు చేసిన వ్యాజ్యం న్యాయమూర్తి జస్టిస్ ఆర్‌కే అగర్వాల్ నేతృత్వంలోని ధర్మాసనం ముందుకు మంగళవారం విచారణకు వచ్చింది. దేశవ్యాప్తంగా బార్ కౌన్సిల్ ఎన్నికలు జరపాలంటూ ఏ సంగ్వాని దాఖలు చేసిన వ్యాజ్యంపై గత ఆదేశాల ప్రకారం ఏపీ బార్ కౌన్సిల్ ఎన్నికలు జరిపేందుకు సిద్ధమయ్యింది. దానికి అభ్యంతరం తెలుపుతూ తెలంగాణ అడ్వకేట్ అసోయేషన్ సుప్రీంకోర్టును ఆశ్రయించి అదే కేసులో ఇంప్లీడ్ అయ్యింది. వారి తరపున న్యాయవాది అల్లంకి రమేష్ హాజరయ్యారు. ఈ కేసు పూర్వపరాలు పరిశీలించిన ధర్మాసనం రెండు రాష్ట్రాలకు విడివిడిగా బార్ కౌన్సిళ్లు ఏర్పాటు చేయాలని ఆదేశాలిచ్చింది. న్యాయవాదులు ఏ కౌన్సిల్‌లో ఉండాలో వారే నిర్ణయించుకునే అవకాశం కల్పించింది. మొత్తం 3 నెలల్లోనే ఈ ప్రక్రియను పూర్తిచేసి జూన్ నెలాఖరు నాటికి నివేదిక ఇవ్వాలని ఆదేశాలిచ్చింది.

వాదనలు వినకుండా నిర్ణయించలేం: హైకోర్టు

హైదరాబాద్, మార్చి 13(ఆంధ్రజ్యోతి): పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సంబంధించి బీజేపీ నేత నాగం జనార్దనరెడ్డి దాఖలు చేసిన వ్యాజ్యంలో కాంట్రాక్టు పొందిన 'మెయిల్' సంస్థను ప్రతివాదిగా చేర్చాలని హైకోర్టు ఆదేశించింది. 'మెయిల్' వాదనలు వినకుండా నిర్ణయం తీసుకోలేమని ధర్మాసనం స్పష్టం చేసింది.

రైతులు, బడుగులకే పట్టం

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

బడ్జెట్‌లో పెద్ద పద్దు వారికే.. 'పంట పెట్టుబడి'కి 12వేల కోట్లు.. సాగునీటి రంగానికీ పెద్ద పీట

- ఎఫ్ఆర్‌బీఎం కింద 3.5% సాధిస్తాం
- కేంద్రం నుంచి 16వేల కోట్లు ఆశిస్తున్నాం
- బడ్జెట్‌పై 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూలో ఈటల

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): "ఈసారి రైతులు, బడుగు బలహీన వర్గాలే మా లక్ష్యం. వారికే బడ్జెట్‌లో పెద్ద పద్దులను కేటాయిస్తున్నాం. ముఖ్యంగా పంట పెట్టుబడి మద్దతు పథకం కింద రూ.12 వేల కోట్ల వరకు కేటాయించబోతున్నాం. బీసీలకు ప్రత్యేక అభివృద్ధి నిధి కింద సొమ్ములివ్వబోతున్నాం. బీసీలను మూడు రకాలుగా విభజించి ఆర్థిక సాయాన్ని అందించనున్నాం. మొత్తం మీద మా బడ్జెట్ రైతు, బడుగుల కేంద్రీకృతంగా ఉండనుంది" అని ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. శాసనసభలో గురువారం ఆయన 2018-19బడ్జెట్‌ను ప్రవేశపెట్టబోతున్నారు. ఈ సందర్భంగా మంగళవారం రాత్రి 'ఆంధ్రజ్యోతి'కి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

ప్రశ్న: 2018-19 బడ్జెట్‌లో లక్షిత వర్గాలేవి?

ఈటల: రైతులు, బడుగు బలహీన వర్గాలను సమున్నతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కేటాయింపులు ఉంటాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన రైతులకు పంట పెట్టుబడి మద్దతు పథకానికి రూ.12 వేల కోట్ల మేర నిధులు కేటాయించనున్నాం. ఖరీఫ్, రబీ సీజన్లకు కలిపి ఈ నిధులను వెచ్చించనున్నాం. తెలంగాణ వ్యవసాయ ఆధారిత రాష్ట్రం. ఇక్కడ 70 శాతం మంది వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. అందుకే రైతుల కోసం పంట పెట్టుబడి మద్దతు పథకాన్ని ప్రవేశ పెడుతున్నాం. ముందు 12వేల కోట్లు అనుకుంటున్నాం కానీ, అవసరాన్ని బట్టి ఎక్కువ నిధులే వెచ్చిస్తాం. రాష్ట్రం లో 36 ప్రాజెక్టులు నిర్మాణ దశల్లో ఉన్నాయి. అందుకే ఏటా సాగునీటి రంగానికి రూ.25 వేల కోట్ల మేర నిధులను కేటాయిస్తున్నాం.



ప్రశ్న: బడుగులకు ఎలాంటి వరాలుంటాయి?

ఈటల: ఈసారి రైతులతో పాటు బడుగు బలహీన వర్గాలు కూడా మా లక్ష్యమే. రాష్ట్రంలో 52 శాతంగా ఉన్న బీసీలకూ పెద్ద మొత్తంలో నిధులు కేటాయించనున్నాం. బీసీలకు ప్రత్యేక అభివృద్ధి నిధిని పెట్టాలన్న యోచన ఉంది. బీసీలకు కూడా ప్రత్యేక అభివృద్ధి నిధి మార్గదర్శకాలను అమలు చేయనున్నాం. బీసీలను మూడు వర్గాలుగా విభజించి 'ఆర్థిక దన్ను' కల్పించబోతున్నాం. ఆశ్రిత వర్గాలు(డిపెండెంట్), సేవా వర్గాలు(సర్వీస్ ఓరియెంటెడ్), ఆస్తులు సృష్టించే వర్గాలుగా విభజించి నిధులు కేటాయిస్తాం. ఆశ్రిత వర్గాల కింద ఉండే సంచార జాతులు, అత్యంత వెనకబడిన వర్గాలకు అధిక ప్రాధాన్యమివ్వనున్నాం. సేవా వర్గాలైన నాయీ బ్రాహ్మణులు, రజకులు వంటివారికి సమాఖ్యల ద్వారా నిధులు విడుదల చేస్తాం. ఇక గొర్రెలు, చేపల పెంపకం కోసం ఇప్పటికే ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంది.

ప్రశ్న: రాబడుల అంచనాలు ఎలా ఉన్నాయి?

ఈటల: ఈసారి పన్నుల రాబడి ఆశాజనకంగా ఉంది. ఇప్పటికే పన్నుల వృద్ధి 19 శాతం మేర నమోదైంది. స్టాంపులు రిజిస్ట్రేషన్లు, ఎక్సైజ్ ఆదాయం బాగానే ఉంది. 2017-18లో నిర్దేశించుకున్న లక్ష్యాలకు మించి ఆదాయం వస్తుందని ఆశిస్తున్నాం. వీటి ఆధారంగా బడ్జెట్ అంచనాలను రూపొందించాం.

ప్రశ్న: కేంద్రం నుంచి మద్దతు ఎలా ఉంది?

ఈటల: ఈసారి కేంద్ర బడ్జెట్‌లో మేము ఆశించిన నిధులు రాలేదు. మిషన్ భగీరథకు రూ.19,500 కోట్లు, మిషన్ కాకతీయకు రూ.5000 కోట్లు ఇవ్వాలంటూ నీతి ఆయోగ్ సిఫారసు చేసింది. ఈ నిధులు ఇవ్వాలంటూ కేంద్రాన్ని కోరాం. కాళేశ్వరం ప్రాజెక్టుకు కనీసం రూ.10 వేల కోట్లనైనా కేటాయించాలని అడిగాం. కానీ, కేంద్రం రాష్ట్రాన్ని పట్టించుకోలేదు. కేంద్ర పన్నుల నుంచి రావాల్సిన 42 శాతం వాటా, కేంద్ర ప్రాయోజిత పథకాల(సీఎస్ఎస్) ద్వారా ఈసారి రావాల్సిన నిధులు వస్తాయని భావిస్తున్నాం. ఎంత లేదన్నా ఈ రెండింటి కింద రూ.16 వేల కోట్లు వస్తాయని అంచనా వేస్తున్నాం.

ప్రశ్న: 3.5% ఎఫ్ఆర్‌బీఎం పరిమితి సాధిస్తారా?

ఈటల: తప్పకుండా ఈసారి 3.5 శాతం మేర ఎఫ్ఆర్‌బీఎం పరిమితిని సాధిస్తాం. ఎందుకంటే ఎఫ్ఆర్‌బీఎం నియమాలన్నీ మాకు అనుకూలంగా ఉన్నాయి. ప్రధానంగా మూడు షరతులను చూడాల్సి ఉంటుంది. రాష్ట్రాన్ని రెవెన్యూ మిగులుగా చూపుతాం. రెవెన్యూ రాబడుల్లో 10% మాత్రమే వడ్డీల కింద చెల్లించాలి. జీఎస్‌డీపీలో రుణాలు 25% లోపే ఉండాలి. ఆ ప్రకారమే రుణాలు తీసుకుంటాం. అందుకే రాష్ట్రానికి కేంద్రం నుంచి 3.5% ఎఫ్ఆర్‌బీఎం పరిమితి వస్తుంది.

ప్రశ్న: 2017-18 బడ్జెట్ వాస్తవ వ్యయాలు ఎలా ఉండబోతున్నాయి?

ఈటల: 2017-18లో ప్రభుత్వం రూ.1,49,646 కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. బడ్జెట్ కేటాయింపులే కాకుండా, మిషన్ భగీరథ, కాళేశ్వరం వంటి ప్రాజెక్టులకు బడ్జెటేతర నిధులను కూడా వెచ్చించాం. దీంతో వాస్తవ వ్యయాలు తప్పకుండా 10 శాతం అటూఇటుగా ఉంటాయి.

ప్రశ్న: ప్రధాన ప్రతిపక్షం లేకుండా ఆమోదించుకునే బడ్జెట్‌కు విలువ ఉంటుందా?

ఈటల: అంత సాంకేతికంగా ఇప్పుడే ఏమీ చెప్పలేం. బడ్జెట్‌ను మాత్రం శాసనసభ ఆమోదిస్తే చాలు.



ప్రపంచంలోనే వృద్ధి చెందుతున్న పరిశ్రమల్లో గేమింగ్ ప్రధానమైనది. శరవేగం ఈ రంగానికి చాలా బాగే నప్పే పదబంధం. స్మార్ట్ ఫోన్‌లు, మొబైల్ గేమ్‌లు విరివిగా వస్తున్న నేపథ్యంలో ప్రత్యేక పరికరం లేదా వయస్సుకు సంబంధించి ఎలాంటి ఆంక్షలు గేమింగ్ విస్తృతికి ఆటంకం కావడంలేదు. సరికొత్త సామాజిక మాధ్యమంగా గేమింగ్ అలరారుతోంది. ఖాళీ సమయాల్లో ప్రజలను బిజీగా ఉంచడంలో సముచిత పాత్ర పోషిస్తోంది. మేధోసామర్థ్య పెంపు లేదా పరీక్షించుకునేందుకు గేమింగ్ ఉపయోగపడుతోంది. ఒత్తిడి నుంచి ఉపశమనం (స్ట్రెస్‌బస్టర్)గానూ ఉపకరిస్తోంది.

వినోదం, ఉల్లాసం దృష్ట్యా అత్యున్నత స్థాయిలో ప్రభావపూరితంగా రూపుదిద్దుకున్న గేమింగ్ ఉపాధిపరంగా కూడా అనేకానేక అవకాశాలను యువతకు కల్పిస్తోంది. దీన్ని గుర్తించిన కాలేజీలు, యూనివర్సిటీలు గేమింగ్ డెవలపర్, డిజైనర్ కావాలనుకునే యువత కోసం వివిధ పార్ట్ టైమ్, ఫుల్‌టైమ్ కోర్సులను ఆఫర్ చేస్తున్నాయి.

గేమింగ్ ఇండస్ట్రీలో ఉండే వ్యక్తులు చాలా బాగా ఆడగలరన్న తప్పుడు భావన అత్యధికుల్లో ఉంటుంది. అయితే గేమింగ్‌కు సంబంధించి నిర్దేశిత అర్హతలు లేదా వయస్సు రీత్యా గ్రూపుల అవసరం లేనే లేదు. విపరీతమైన ఆసక్తి ఒక్కటే గేమింగ్ పరిశ్రమలో కొలువు పొందేందుకు అవసరమైన ఏకైక అర్హత. దానికి తోడు కంప్యూటర్ ప్రోగ్రామింగ్, అడ్వాన్స్‌డ్ లాంగ్వేజ్‌లు ప్రత్యేకించి ఆబ్జెక్టు ఓరియెంటెడ్ లాంగ్వేజెస్ లేదంటే గేమ్ డిజైన్ అండ్ డెవలప్‌మెంట్‌లో సర్టిఫికెట్లు ఉంటే మంచిది. గేమ్ డిజైన్‌కు సంబంధించిన సాఫ్ట్‌వేర్స్ అంటే 2డి, 3డి గేమ్ డిజైన్ సాఫ్ట్ వేర్స్; అప్లికేషన్స్ అంటే లైట్‌వేవ్ 3డి, సినిమా 4డి కూడా అవసరమవుతాయి. గేమింగ్‌లో వైవిధ్యం చాలా ఎక్కువ. తనదైన ముద్ర వేసుకునే అవకాశం ఈ పరిశ్రమలో చేరిన ప్రతి ఒక్కరికి ఉంటుంది. అయితే అది వ్యక్తి ఆలోచన సరళి, చేసే కృషిని అనుసరించి ఉంటుంది.

గేమింగ్ ఇండస్ట్రీలో పలు పాత్రలు పోషించే అవకాశం ఉంటుంది వాటిలో కొన్ని.....

- **ఐటి:** వినియోగదారుల డేటాబేస్, కంపెనీల సర్వర్లను నిర్వహించాల్సిన పని ఐటి ప్రొఫెషనల్స్‌పైనే ఉంటుంది. ఐటి సపోర్ట్ కూడా చాలా అవసరం. గేమింగ్ అని ప్రత్యేకంగా చెప్పుకొన్నప్పటికీ చివరికి అవి సాంకేతిక కంపెనీలే అన్నది గుర్తుంచుకోవాలి.
- **ప్రొడక్ట్ మేనేజర్లు:** టెక్నాలజీ, బిజినెస్ మధ్య వారధులుగా వీరు వ్యవహరిస్తారు. ప్రీమియర్ ఇంజనీరింగ్ కాలేజీలు, బిజినెస్ స్కూళ్ళ నుంచి వచ్చే బృందాలు ఎక్కువగా గేమ్ రూపకల్పనను ఒక ప్రొడక్ట్‌గా భావిస్తాయి. ప్లేయర్‌గా అదే సమయంలో కంపెనీకి ప్రయోజనం కలిగించేలా చూస్తారు. ఈ వ్యక్తులకు విజన్‌కు తోడు ఆయా పనులు నిర్వర్తించే నైపుణ్యం చాలా అవసరం.
- **డెవలపర్స్:** వీరికి పలు లాంగ్వేజెస్ - కంప్యూటర్ కోడ్స్ తెలిసి ఉండాలి. ప్రొడక్ట్ టీమ్ విజన్‌ను ప్రొడక్ట్‌గా మార్చాలి. ప్రొడక్ట్ టీమ్ బ్లూప్రింట్‌ను రూపొందిస్తుంది. అందుకు అనుగుణంగా గేమ్‌ను డెవలపర్ సిద్ధం చేయాలి. గేమింగ్ కంపెనీలకు తోడు అన్ని టెక్నాలజీ సంస్థల్లో మంచి డెవలపర్లకు డిమాండ్ ఎప్పుడూ ఉంటుంది.
- **అనలిటిక్స్:** టెక్ కంపెనీలన్నీ ఈ రోజుల్లో అనలిటిక్స్‌పై విపరీతంగా ఆధారపడుతున్నాయి. యూజర్ బిహేవియర్ నుంచి గేమ్ ప్లే, ఒక ప్రొడక్ట్ విజయం, వైఫల్యం అలాగే కొత్త ఫీచర్ల వరకు అన్నింటినీ విశ్లేషించాల్సి ఉంటుంది.
- **సృజనాత్మకత:** గేమ్ లుక్, కనిపించే తీరు విషయంలో వీరు బాధ్యత వహించాల్సి ఉంటుంది. గేమ్‌కు సంబంధించి సృజనాత్మక అంశాలన్నింటినీ వీరే చూడాలి. గేమ్ ఆడే వ్యక్తులు మరింత మందిని ఆకట్టుకునేలా కృషి చేయడం వీరివంతు.
- **గేమ్ డిజైనర్:** గేమ్ ఎలా ఉండాలి, ఎలా ఆడాలి వంటి అంశాలన్నీ పర్యవేక్షించాల్సిది గేమ్ డిజైనరే. గేమ్ నియమ నిబంధనలన్నింటినీ నిర్దేశిస్తారు. పాయింట్లు లేదంటే ఒక గేమ్‌ను ఎంత మంది ఆడవచ్చనేది కూడా వారే తేలుస్తారు.
- **టెస్టర్స్:** గేమ్‌ను రూపొందించి బైటికి పంపారు అంటే చాలు అది లోపరహితమని భావించాలి. బగ్స్ ఫిక్సింగ్, గేమ్‌లో ఇష్యూస్ విషయంలో వీరే సహకరిస్తారు. గేమ్ పనితీరు బాగుంది, అన్నీ సక్రమంగా ఉన్నాయి, వినియోగదారుడిని ఆకట్టుకునేలా ఉన్నాయి అన్నది టెస్టర్స్ నిర్ధారిస్తారు.

"గేమింగ్ ఇండస్ట్రీలో పనిచేయాలని అనుకునే వారికి పలు ఆప్షన్స్ ఉంటాయి. గేమింగ్ రూపకల్పనలో ఉండే వివిధ అంశాలపై అవగాహనకు ఆ వర్గీకరణ ఉపకరిస్తుంది. ప్రత్యేకించి ఒక డొమైన్‌లో ప్రవేశించి నైపుణ్యం సాధించవచ్చు. పూర్తి స్థాయిలో కొత్తదనం కనబరిచి ఆశించిన స్థానం పొందవచ్చు. టెక్నాలజీ పరిశ్రమలో మాదిరిగానే ఈ రంగంలో వేతనాలు ఉంటాయి. ఇందులో పరిపూర్ణ పరిజ్ఞానం, తగు అనుభవం ఉంటే మిగతా రంగాల్లో మాదిరిగానే మంచి వేతనం పొందే అవకాశం ఉంటుంది. ఈ రంగంలో ఆగిపోవడం, ఎక్కడో ఒక చోట నిలిచి పోవడం అంటూ ఉండదు. ఆసక్తి, కష్టపడే తత్వానికి సృజనాత్మకత తోడైతే గేమింగ్ రంగంలో పొజిషన్, వేతనపరంగా అంబరాన్ని తాకవచ్చు."



- హరి ఈమని,
హెడ్ ఆఫ్ టాలెంట్ అక్విజిషన్,
హెడ్ ఇన్ఫోటెక్

గవర్నమెంట్ జాబ్స్

ఎయిమ్స్ జోధ్‌పూర్

ఖాళీలు 755

జోధ్‌పూర్‌లోని ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ - డైరెక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- పోస్టులు: అసిస్టెంట్ నర్సింగ్ సూపరింటెండెంట్ 28, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ 127, నర్సింగ్ ఆఫీసర్ 600
- అర్హత: నాలుగేళ్ల బిఎస్సీ (నర్సింగ్) / బిఎస్సీ (పోస్ట్ సర్టిఫికెట్) / రెండేళ్ల బిఎస్సీ - నర్సింగ్ (పోస్ట్ బేసిక్) / బిఎస్సీ నర్సింగ్ (ఆనర్స్) ఉత్తీర్ణతతోపాటు ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ గుర్తింపు పొంది ఉండాలి. సూపరింటెండెంట్లకు ఆరేళ్లు, నర్సింగ్ ఆఫీసర్లకు మూడు/ రెండేళ్ల అనుభవం ఉండాలి.
- వయసు: సూపరింటెండెంట్లకు 25 నుంచి 40 ఏళ్ల మధ్య సీనియర్ నర్సులకు 31 నుంచి 35 ఏళ్ల మధ్య నర్సులకు 18 నుంచి 30 ఏళ్ల మధ్య ఉండాలి.
- ఎంపిక: సూపరింటెండెంట్లను ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేస్తారు. నర్సులకు రాత పరీక్ష ఉంటుంది.
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఏప్రిల్ 8
- వెబ్‌సైట్: www.aiimsjodhpur.edu.in

నాబార్డ్

ఖాళీలు 92

నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ (నాబార్డ్)- అసిస్టెంట్ మేనేజర్(గ్రేడ్ ఏ) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి 50 శాతం మార్కులతో డిగ్రీ (ఎకనామిక్స్ / అగ్రికల్చర్ ఇంజనీరింగ్ / ప్లాంటేషన్ & హార్టికల్చర్ / యానిమల్ హజ్‌బెండ్రీ / ఫిషరీస్ / ఫుడ్ ప్రాసెసింగ్ / సోషల్ వర్క్) / సీఏ / ఎంబిఏ పూర్తిచేసి ఉండాలి.
- వయసు: 21 నుంచి 30 ఏళ్ల మధ్య ఉండాలి
- ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఏప్రిల్ 2
- వెబ్‌సైట్: www.nabard.org

బీఈసీఐఎల్

ఖాళీలు 131

బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- పోస్టులు: పేషెంట్ కేర్ మేనేజ్‌మెంట్ 35, పేషెంట్ కేర్ కోఆర్డినేటర్ 96
- అర్హత: మేనేజర్ పోస్టులకు డిగ్రీ (లైఫ్ సైన్సెస్)తోపాటు పీజీ (హాస్పిటల్ / హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్) పూర్తిచేసి ఉండాలి. కనీసం ఏడాది అనుభవం ఉండాలి. కో ఆర్డినేటర్ పోస్టులకు డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు ఏదేని ఆసుపత్రిలో కనీసం ఏడాది పనిచేసిన అనుభవం ఉండాలి.
- వయసు: మేనేజర్‌కు 40 ఏళ్లు, కో ఆర్డినేటర్‌కు 35 ఏళ్లు మించకూడదు.
- నెలవారీ వేతనం: మేనేజర్లకు రూ.30,000 కో ఆర్డినేటర్లకు రూ.17,916
- దరఖాస్తు ఫీజు: రూ.300 (ఎస్సీ / ఎస్టీ / దివ్యాంగులకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది)
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఏప్రిల్ 9
- వెబ్‌సైట్: www.becil.com

ఎన్‌ఎల్‌సీలో ఇండస్ట్రియల్ ట్రైనీలు

ఖాళీలు 50

నైవేలీ లిగ్నైట్ కార్పొరేషన్ (ఎన్‌ఎల్‌సీ)- ఇండస్ట్రియల్ ట్రైనీ (ఫైనాన్స్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- అర్హత: ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఛార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా లేదా ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా నుంచి ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణులై ఉండాలి.
- వయసు: మార్చి 1 నాటికి 28 ఏళ్లు మించకూడదు.
- ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
- స్టయిపెండ్: నెలకు రూ.10,000
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: మార్చి 27
- వెబ్‌సైట్: www.nlcindia.com

వైజాగ్ స్టీల్

ఖాళీలు 14

విశాఖపట్నంలోని రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్- మేనేజ్‌మెంట్ ట్రైనీల నియామకానికి ప్రకటన విడుదల చేసింది.

- విభాగాలవారీ ఖాళీలు: హెచ్ఆర్ 8, మార్కెటింగ్ 6
- అర్హత: 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు ఎంబీఏ / పీజీ/ పీజీ డిప్లొమా (హెచ్ఆర్/ మార్కెటింగ్ మేనేజ్‌మెంట్) పూర్తిచేసి ఉండాలి.
- వయసు: ఫిబ్రవరి 1 నాటికి 27 ఏళ్లు మించకూడదు.
- ఎంపిక: యుజిసి నెట్ (జూలై 2018) స్కోరు, ఇంటర్వ్యూ ద్వారా
- నెట్‌లో రాయాల్సిన పేపర్ కోడ్స్: హెచ్ఆర్ విభాగానికి 55, మేనేజ్‌మెంట్ విభాగానికి 17
- ట్రైనింగ్ & ప్రొబెషన్: రెండేళ్లు
- వేతనం: నెలకు రూ.20,600
- దరఖాస్తు ఫీజు: రూ.500(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.100)
- ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభం: జూన్ 25
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 16
- వెబ్‌సైట్: www.vizagsteel.com

ఐఐటీ పాలక్కడ్

ఖాళీలు 34

పాలక్కడ్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)- కింది ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

- పోస్టులు: డిప్యూటీ రిజిస్ట్రార్ 1, అసిస్టెంట్ రిజిస్ట్రార్ 3, టెక్నికల్ ఆఫీసర్/ కంప్యూటర్ సిస్టం అడ్మినిస్ట్రేటర్ 1, జూనియర్ సూపరింటెండెంట్ 6, జూనియర్ టెక్నికల్ సూపరింటెండెంట్ / సీనియర్ ప్రొఫెషనల్ అసిస్టెంట్ 2, జూనియర్ టెక్నికల్ సూపరింటెండెంట్ 6, జూనియర్ టెక్నీషియన్ 7, జూనియర్ అసిస్టెంట్ 8
- అర్హత: 55 శాతం మార్కులతో పీజీ/ ఎంబిఏ/ ఎంసీఏ/ బీఈ/ బీటెక్/ డిగ్రీ/ ఎంఈ/ ఎంటెక్ ఉత్తీర్ణులై ఉండాలి. ఆయా పోస్టులకు నిర్దేశించిన మేర అనుభవం ఉండాలి.
- ఎంపిక: షార్ట్‌లిస్ట్, సెలెక్షన్ టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఏప్రిల్ 11
- వెబ్‌సైట్: https://iitpkd.ac.in

ఏఎస్‌ఆర్‌బీలో డైరెక్టర్లు

ఖాళీలు 19

అగ్రికల్చరల్ సైంటిస్ట్స్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ (ఏఎస్ఆర్‌బీ) - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- పోస్టులు: అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్, డైరెక్టర్, జాయింట్ డైరెక్టర్
- వయసు: ఏప్రిల్ 4 నాటికి 60 ఏళ్లు మించకూడదు
- అర్హత: డాక్టోరల్ డిగ్రీ (డెయిరీ / వెటరినరీ / యానిమల్ సైన్సెస్ / డెయిరీ టెక్నాలజీ / డెయిరీ ఇంజనీరింగ్ / ప్లాంట్ పాథాలజీ) పూర్తిచేసి ఉండాలి.
- కాంట్రాక్ట్ వ్యవధి: అయిదేళ్లు
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఏప్రిల్ 19
- వెబ్‌సైట్: www.asrb.org.in

ప్రైవేట్ జాబ్స్

ఒరాకిల్

- ఉద్యోగం: సాఫ్ట్‌వేర్ టెస్ట్ ఇంజనీర్
- అర్హత: బ్యాచిలర్స్ డిగ్రీ
- అనుభవం: రెండు సంవత్సరాలు
- వెబ్‌సైట్: https://oracle.taleo.net/career-section/2/jobdetail.ftl?job=170017PF&tz=GMT-06:00&src=DJ

యాంగ్లరిటెక్

- ఉద్యోగం: డాట్ నెట్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్
- అర్హత: ఏదైనా డిగ్రీ
- అనుభవం: 1 - 2 సంవత్సరాలు
- వెబ్‌సైట్: angleritech.com/careers/asp-net-software-engineers-1-to-2years/

ఏబిబి

- ఉద్యోగం: టెక్నికల్ రైటర్
- అర్హత: బ్యాచిలర్స్ డిగ్రీ
- అనుభవం: 3 సంవత్సరాలు
- వెబ్‌సైట్: https://jobs.abb.com/jobsearch/index.html?source_info=DJ#/posting/IN60615190_E3

సిలికాన్ వెబ్ టెక్నాలజీ

- ఉద్యోగం: సేల్స్ అండ్ మార్కెటింగ్
- అర్హత: ఏదైనా డిగ్రీ
- అనుభవం: 1 - 3 సంవత్సరాలు
- వెబ్‌సైట్: https://www.siliconwebtech.com/jobs-vacancy/sales-marketing/

దిక్సూచి

'వేదాలకు తరలండి' నినాదం ఇచ్చిందెవరు?

పోటీ పరీక్షల ప్రత్యేకం
హిస్టరీ

భారతదేశంలో పందొమ్మిదో శతాబ్దంలో మూఢ విశ్వాసాలు, దురాచారాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు సాంఘిక, సాంస్కృతిక పునరుజ్జీవ ఉద్యమాలను నడిపించిన వారిలో హెన్రీ వివియన్ డి రాజియో, ఈశ్వర చంద్ర విద్యాసాగర్, స్వామి దయానంద సరస్వతి ముఖ్యులు. వారి గురించి తెలుసుకుందాం..

హెన్రీ వివియన్ డి రాజియో (1809 - 31)

ఈయన భారతదేశ మొదటి జాతీయ కవి. ఇతడు ఈస్ట్ ఇండియా, బెంగాల్ స్పెక్టేటర్, హెస్పరెస్ అనే పత్రికలను స్థాపించారు. రాజియో బెంగాల్ సంస్కృతిని వ్యాప్తి చేసేందుకు యువ బెంగాల్ ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ ఉద్యమాన్ని సురేంద్రనాథ్ బెనర్జీ ప్రశంసించారు. రాజియో 1826లో హిందూ కాలేజీ ఆంగ్ల చరిత్ర అధ్యాపకునిగా నియమితులయ్యారు. 1831లో ఇతన్ని హిందూ కాలేజీ నుంచి తొలగించారు. అదే ఏడాది కలరా వ్యాధితో రాజియో మరణించారు.

ఈశ్వర చంద్ర విద్యాసాగర్ (1820 - 1891)

ఇతడు 1820లో కలకత్తాలోని వీరాసింగి గ్రామంలో జన్మించారు. నదులన్నీ సముద్రంలో విలీనమైనట్లు మతాలన్నీ భగవంతునిలోకి చేరుకుంటాయని ఈశ్వరచంద్ర ప్రవచించారు. కలకత్తా సంస్కృత కళాశాలకు ప్రిన్సిపల్‌గా వ్యవహరించారు. 35 పాఠశాలలకు ఇన్‌స్పెక్టర్‌గా పనిచేశారు. మహిళలను, వెనకబడిన తరగతుల వారిని పాఠశాలల్లో బోధనా సిబ్బందిగా నియమించారు.

- ★ ఈయనకు పండిట్, విద్యాసాగర్, చాంపియన్ ఆఫ్ విమెన్ రిఫార్మర్ ఇన్ ఇండియా అనే బిరుదులు ఉన్నాయి. సోమ్ ప్రకాశ్ (బెంగాలీ) అనే పత్రికను నిర్వహించారు. బెంగాలీలో బహు వివాహ్ అనే ప్రాథమిక వాచకాన్ని రచించారు. ఇది ఇప్పటికీ అక్కడి పాఠశాలల్లో బోధనాంశంగా ఉంది. వితంతు వివేకం అనే గ్రంథాన్ని కూడా రచించారు. ఫిలిప్ డ్రింక్ వాటర్ సహకారంతో కలకత్తాలో బాలికల విద్య కోసం చితూన్ పాఠశాలలను స్థాపించారు.
- ★ ఇతని పోరాట ఫలితంగానే గవర్నర్ జనరల్ డల్హౌసి 1856లో వితంతు పునర్వివాహ చట్టాన్ని (153)ని ప్రవేశపెట్టాడు. 1856 డిసెంబరు 7న కలకత్తాలో మొదటి అధికారిక వితంతు పునర్వివాహాన్ని (శ్రీచంద్ విద్యారత్న, కాలిమతాదేవిలకు) జరిపించారు.



స్వామి దయానంద సరస్వతి (1824 - 83)

ఈయన 1824లో గుజరాత్‌లోని మెర్వి జిల్లా టంకారా గ్రామంలో జన్మించారు. అసలు పేరు మూల శంకర్. ఈయన మధురలోని విరజానందుడు అనే అంధ సన్యాసి దగ్గర శిష్యరికం చేశారు. విరజానందుని కోరిక మేరకు మూల శంకర్ తన పేరును దయానంద సరస్వతిగా మార్చుకొన్నారు. ఈయనకు స్వామి అనే బిరుదు ఉంది. ఇతడు బొంబాయి (1875)లో ఆర్య సమాజాన్ని స్థాపించారు. తరవాతి కాలంలో ఆర్య సమాజ కేంద్రాన్ని లాహోర్‌కు తరలించారు. 1882లో గోరక్షా సంఘాన్ని స్థాపించారు. వేదాలపై హిందీలో సత్యార్థ ప్రకాశిక అనే భాష్యాన్ని రాశారు. వేద భూమిక, వేద రహస్యం, వేద భాష్య, సంధ్యోపాసనం అనే గ్రంథాలను రచించారు.

- ★ మతం మారిన వారిని తిరిగి హిందూ మతంలోకి తీసుకొచ్చేందుకు శుద్ధి ఉద్యమాన్ని ప్రారంభించారు. ఇది దయానంద సరస్వతి చేసిన అత్యంత వివాదాస్పదమైన సంస్కరణ. దీన్ని సామాజిక, రాజకీయ ఐక్యతకు చిహ్నంగా ఆర్య సమాజ సభ్యులు భావించారు. విశ్వ విజ్ఞానానికి వేదాలే మూలమని వేదాల గొప్పతనాన్ని తెలిపారు.
- ★ 'వేదాలకు తరలండి' అనే నినాదాన్ని ఇచ్చారు. వేదాల ప్రామాణికతను అంగీకరిస్తూ విగ్రహారాధన, బాల్య వివాహాలను ఖండించారు. పాశ్చాత్య విద్యా వ్యాప్తిని సమర్థించాడు. మోక్ష మార్గానికి పది సూత్రాలను ప్రతిపాదించారు. పరోపకారి సభను స్థాపించారు. పరిపాలనకు సంబంధించి స్వరాజ్య పదాన్ని మొదటగా ఉపయోగించారు. హిందీని జాతీయ భాషగా ప్రకటించాలని కోరారు. ఆంగ్లేయుల పాలన కంటే స్వపరిపాలన ఉత్తమమని పేర్కొన్నారు. ఈయన 1883లో అజ్మీర్‌లో మరణించారు. తరవాత విద్యాభివృద్ధి కోసం దయానంద ఆంగ్లో వేదిక్ పాఠశాల (1886) ప్రారంభమైంది. లాహోర్‌లోని ఈ పాఠశాలకు లాలా హన్స్‌రాజ్ మొదటి ప్రిన్సిపాల్. ఆర్య సమాజం 1893లో గురుకుల, కళాశాల వర్గంగా చీలిపోయింది.
- ★ **గురుకుల వర్గం:** దీన్ని హరిద్వారలో గురుదత్త స్థాపించారు. లాలా మున్షిరాయ్ ఈ వర్గ అభివృద్ధికి కృషి చేశారు. ఇతన్నే స్వామి శ్రద్ధానంద అంటారు. ప్రాచీన భారతీయ సంస్కృతిని సనాతన పద్ధతులతో రక్షించడానికి గురుకుల వర్గం కృషి చేసింది.
- ★ **కళాశాల వర్గం:** దీన్ని లాహోర్‌లో లాలా హన్స్‌రాజ్ స్థాపించారు. లాలా లజపతిరాయ్ కూడా ఈ వర్గానికి చెందిన వ్యక్తే. భారతదేశాన్ని పాశ్చాత్య విధానాల ద్వారా అభివృద్ధి చేయడానికి ఈ వర్గం కృషి చేసింది. 1890లో డీఏవీ ఆధ్వర్యంలో జలంధర్‌లో ఆర్య కన్యా పాఠశాలలను స్థాపించారు. 1896లో కన్యా మహా విద్యాలయాన్ని, మహిళ విద్యను ప్రోత్సహించేందుకు పంచల్ పండిట్ అనే హిందీ మాస పత్రికను ప్రారంభించారు.

బి.వి. నారాయణరెడ్డి






కూలిన ఐస్ బ్రిడ్జ్



అర్జెంటీనాలో ఓ హిమనీనదంలో భాగమైన ఐస్ బ్రిడ్జ్ కుప్పకూలింది. పటగోనియా ప్రాంతంలోని లాస్ గ్లేసియర్స్ నేషనల్ పార్క్‌లో సహజసిద్ధమైన వంపు వంతెనగా మారింది. పెరిటో మరేనో అని పిలిచే ఈ ఐస్ బ్రిడ్జ్‌ను చూడటానికి వేలాదిమంది పర్యాటకులు వస్తూ ఉంటారు. ప్రపంచ వారసత్వ సంపదగా కూడా పటగోనియా హిమనీనదాన్ని 'యునెస్కో' గుర్తించింది. అయితే ఆదివారం అర్ధరాత్రి తుఫాను తీవ్రతకు మంచు వంతెన ధ్వంసమైంది. దీంతో సోమవారం నుంచి పార్కును మూసివేశారు. గత పదహారేళ్లలో మంచు వంతెన కూలడం ఇదే మొదటిసారి! తొలుత మంచు ముక్కలు నీటిలో పడ్డాయి. కొంత సేపటికి 250 మీటర్ల వెడల్పు, 70 మీటర్లు ఎత్తైన ఐస్ బ్రిడ్జ్ మొత్తం సరస్సులో కుప్పకూలింది. దీంతో లాస్ గ్లేసియర్స్‌కు వచ్చిన పర్యాటకులు నిరాశకు గురయ్యారు.



గ్రహశకలం వద్దకు నాసా అంతరిక్ష నౌక
20 లక్షల కిలోమీటర్ల ప్రయాణం
ఖనిజ సంపదను దోచుకోవడానికే!




బెన్నూ ఖనిజాలపై
నాసా కన్ను

గ్రహశకలాలు.. విలువైన ఖనిజ సంపదకు అవి నెలవు. అందుకే భూమిని ఢీకొట్టడానికి దూసుకొస్తున్న ఓ గ్రహశకలాన్ని దోచేయడానికి నాసా సిద్ధమైంది. మన సౌర వ్యవస్థలోనే 'బెన్నూ' అనే గ్రహశకలం.. ప్రతి ఆరు సంవత్సరాలకు ఒకసారి భూమివైపు దూసుకొస్తోంది. ఐఫిల్ టవర్(324 మీటర్లు) కన్నా 186 మీటర్ల ఎత్తు ఎక్కువగా ఉండే ఆ గ్రహశకలం భూమిని ఢీకొడితే ప్రమాదమే. అందుకే దాని సంగతేంటో చూద్దామని నాసా 'ఒసిరిస్-ఎక్స్' అంతరిక్ష నౌకను దానిపైకి పంపేందుకు సిద్ధం చేస్తోంది. ఇప్పటికే 130 కోట్ల కిలోమీటర్లు ప్రయాణించి ఏడాది కాలంగా సూర్యుడి చుట్టూ తిరుగుతున్న ఈ నౌక బెన్నూ కోసం మరో 20లక్షల కిలోమీటర్ల దూరం ప్రయాణించనుంది. వచ్చే ఆగస్టులో బెన్నూ తొలి చిత్రాన్ని బంధించి, డిసెంబరులో తన ప్రయాణాన్ని మొదలుపెట్టనుంది. ఏడాదిపాటు దాని చుట్టూ పరిభ్రమించి డేటాను నాసాకు పంపుతుంది. 2020 జూలైలో బెన్నూ ఉపరితలంపై చేరి ఐదు సెకన్ల కాలంలోనే మూడు రకాల నమూనాలను సేకరిస్తుంది. బెన్నూ ఆకారం, అక్కడి వాతావరణం, రసాయనిక స్థితిని విశ్లేషిస్తుంది. 2021 మార్చిలో తిరుగు ప్రయాణమై 2023 సెప్టెంబరు నాటికి భూమికి దగ్గరగా వస్తుంది. పారాచూట్ సాయంతో నమూనాలను భూమిపైకి విసిరేస్తుంది. ఆ నమూనాలను పరిశోధించి ఖనిజ విలువను శాస్త్రవేత్తలు లెక్క కడతారు.

ఈ గ్రహశకలంపై నాసా దృష్టి ఎందుకంటే..

బెన్నూపై 10శాతం ఇనుము, నికెల్ ఉందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. గ్రహశకలాలపై ఖనిజ సంపదను లెక్కగట్టే ప్లానెటరీ రిసోర్సెస్ ప్రకారం.. వాటి విలువ.. 15 క్వింటిలియన్ డాలర్లు(కొన్ని లక్షల కోట్ల కోట్లు). ఆ లెక్కన ప్రపంచ స్థూల దేశీయోత్పత్తి కంటే 1,92,283 రెట్లు ఎక్కువ. ఆ ఖనిజ సంపదను చేజిక్కించుకునేందుకే నాసా అంత కష్టపడి బెన్నూపైకి అంతరిక్ష నౌకను పంపుతోంది.





ట్రంప్ సొమ్ము వెనక్కిచ్చేస్తా

నాడేం జరిగిందో చెప్పేస్తా...శృంగార తార స్టార్మీ డేనియల్స్ ప్రకటన

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రాసలీల బాగోతం మరో కీలకమలుపు తిరిగింది. 2006లో ట్రంప్‌తో సంబంధం పెట్టుకున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న శృంగార తార స్టెఫానీ క్లిఫోర్డ్ అలియాస్ స్టార్మీ డేనియల్స్ మంగళవారం ఓ బాంబు పేల్చింది ట్రంప్‌తో బంధాన్ని బయటపెట్టకుండా ఉండేందుకు తనకు చెల్లించిన రూ 87 లక్షల మొత్తం (1,30,000 డాలర్లు) తిరిగి ఆయనకే ఇచ్చేస్తానని ప్రకటించింది.

ఆ లైంగిక సంబంధం వివరాలను ఎన్నటికీ బయటపెట్టకుండా ఉండేందుకు ఒప్పందం కుదుర్చుకుని ఈ మొత్తాన్ని ట్రంప్ తరఫున ఆయన న్యాయవాది కోహెన్ 2016 అధ్యక్ష ఎన్నికల ప్రచార సమయంలో చెల్లించారు. అయితే మీడియా కథనాలతో ఇది రచ్చ రచ్చ అయిపోయింది. దీంతో స్టార్మీ ఆ డబ్బు వెనక్కి ఇచ్చేసి- పన్నెండేళ్ల కిందట ఏం జరిగిందో బయటపెట్టాలని నిర్ణయించుకుంది. దీని వల్ల ట్రంప్ మరింతగా ఇరుక్కోనున్నారు. ఇప్పటికే అనేకమంది మహిళలతో సంబంధాలున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ట్రంప్‌కు- ఈ కేసు వల్ల రాజకీయంగా కూడా చిక్కులు తప్పకపోవచ్చని అంటున్నారు. స్టార్మీ డేనియల్స్ తో తనకు అసలు సంబంధమే లేదని, అసలామె ఎవరో తెలీదని ట్రంప్ మొదట్లో బుకాయించారు. స్టార్మీ నోరు మెదపకుండా ఉండేందుకే ఆ డబ్బు చెల్లించారని, అది కూడా కోహెన్ తాలూకు న్యాయ సలహా సంస్థ నుంచి చెల్లింపు జరిగిందని అంటూ మీడియాలో నాటి ఒప్పందం ప్రతులు వచ్చేసరికి నిర్ఘాంతపోవడం ట్రంప్ వంతయింది. ఈ 'హష్' సొమ్ము కారణంగా స్టార్మీ చట్టపరంగా నోరు మెదపలేని స్థితి ఏర్పడింది. దీనిపై మీడియా కథనాలు ఆగకపోవడంతో ఆమె మైఖేల్ అవెనాటి అనే లాయర్‌ను సంప్రదించింది. ఆ సొమ్ము వెనక్కి ఇచ్చేస్తే 2006లో ట్రంప్ నెరిపిన బాగోతం మొత్తాన్ని బయటపెట్టవచ్చని అంతా భావించడంతో "ఈ డబ్బు ఇచ్చేసి అప్పట్లో ట్రంప్ పంపిన సందేశాలు, దిగిన ఫొటోలు, టెక్ట్స్ మెసేజ్‌లు, ఇచ్చిన హామీలు.. అన్నీ బయటపెడతానని, తద్వారా అమెరికన్ ప్రజలకు నిజానిజాలేంటో, ఎవరు తప్పు చేశారో, నిజంగా తనకూ, ట్రంప్‌కూ మధ్య అఫైర్ ఉందో లేదో తెలుస్తుందని" స్టార్మీ డేనియల్స్ ఓ ఇంటర్వ్యూలో తెలిపింది. ఈ శుక్రవారం లోగా ట్రంప్ తరఫు న్యాయవాది చెప్పిన అకౌంట్లోకి డబ్బు బదలాయిస్తామని లాయర్ అవెనాటి తెలిపారు. అయితే దీనిపై అటు కొహెన్‌గానీ, వైట్ హౌస్ గానీ ఇంతవరకూ స్పందించలేదు. మూడో భార్యను పెళ్లి చేసుకున్న ఏడాది తర్వాత ఓ రిసార్ట్‌లో ట్రంప్. స్టార్మీ డేనియల్స్ వెంటపడినట్లు ఆరోపణ. ఆరు నెలల పాటు ఆ రాసలీలలు సాగాయి. 2016లో ట్రంప్ రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి అయినపుడు అప్పటి ఆ బంధం బయటపడకుండా ఉండేందుకు ఆమెకు భారీగా చెల్లించారు. అయితే ఒప్పంద పత్రంపై ట్రంప్ సంతకం చేయలేదు. న్యాయవాది కోహెన్ సంతకం చేశారు. అందులో ట్రంప్ పేరును నేరుగా ప్రస్తావించకుండా డేవిడ్ డెనిసన్ అనీ, స్టార్మీ పేరును పెగ్గీ పీటర్సన్ అనీ పేర్కొన్నారు. ఈ ఒప్పందాన్ని స్టార్మీ అంటే పెగ్గీ ఉల్లంఘిస్తే కోర్టు ఆమెకు 10 లక్షల డాలర్ల దాకా జరిమానా విధించవచ్చు. 'ఒప్పందాన్ని ఉల్లంఘించి ఏం జరిగిందో చెప్పు.. ఆ జరిమానా మేం కడతాం' అంటూ ఇప్పటి దాకా తనకు 10మంది ప్రపోజ్ చేశారని స్టార్మీ తెలిపింది. అయితే వారి పేర్లు బయటపెట్టలేదు.



ఫోన్ నంబర్‌తో ఆధార్ లింక్ చేయండిలా..




మొబైల్ నంబర్‌కు ఆధార్‌ను అనుసంధానం చేయడానికి ఎక్కడికీ వెళ్లనవసరం లేదు. వినియోగదారులు తమ ఫోన్ నుంచే ఈ ప్రక్రియను సులభంగా పూర్తి చేయవచ్చు. ఈ సమయంలో ఆధార్ కార్డు దగ్గర పెట్టుకోవాలి. ఇక మీరు చేయాల్సింది ఏమిటంటే...

- మొబైల్ నుంచి టోల్ ఫ్రీ నంబర్ 14546కు ఫోన్ చేయాలి.
- భాషను ఎంచుకున్న తర్వాత ఆధార్ అనుసంధానానికి సమ్మతి తెలియజేసేందుకు 1 నొక్కాలి.
- ఆ తర్వాత ఆధార్ నంబర్‌ను నమోదు చేయాలి. దాన్ని ధ్రువీకరించేందుకు 1 నొక్కాలి. ఆ తర్వాత మన ఫోన్ నంబర్‌కు ఒక ఓటీపీ (వన్‌టైమ్ పాస్‌వర్డ్) వస్తుంది.
- ఆ తర్వాత మన ఫోన్ నంబర్‌ను నమోదు చేయాలి.
- ఆధార్ కార్డు డేటా ఆధారంగా మనకు సంబంధించిన వివరాలను మొబైల్ నెట్‌వర్క్ ఆపరేటర్ తీసుకునేందుకు మన సమ్మతి కోరుతుంది. దాన్ని ధ్రువీకరించాలి.
- ఆ తర్వాత మనకు వచ్చిన ఓటీపీని నమోదు చేయాలి. పూర్తయిన తర్వాత 1 నొక్కి పునఃధ్రువీకరించాలి.
- కార్పొరేట్ ప్లాన్‌లో ఉన్న వినియోగదారులు, జియో సిమ్ వాడుతున్న వారు పునఃధ్రువీకరణ చేయనవసరం లేదు.
- ఒకవేళ మరొక సిమ్ వాడుతున్న వారు 2 నొక్కి, ఇదే పద్ధతిలో ప్రక్రియను పూర్తి చేయవచ్చు.

సూర్యుడికి మీ పేరు చెబుతారా?

» నాసా అందిస్తోంది సువర్ణ అవకాశం




మన సౌర వ్యవస్థ రారాజు.. సూర్యుడికి మీ పేరు చెప్పాలనుకుంటున్నారా? అదెలా సాధ్యమని ఆశ్చర్యపోతున్నారా? అందుకే 'మీ పేరు సూర్యుడికి అందజేస్తాం.. వివరాలు పంపించండి' అని నాసా సువర్ణ అవకాశం అందిస్తోంది. 'పార్కర్ సోలార్ ప్రోబ్' పేరుతో భానుడి వాతావరణం తెలుసుకునేందుకు జూలైలో నాసా ప్రయోగం చేయబోతోంది. అంతరిక్ష నౌక దాదాపు 63 లక్షల కిలోమీటర్ల దూరం ప్రయాణించి సూర్యుడి కాంతి వలయం వద్దకు చేరుకుంటుంది. అక్కడి నుంచి సౌర మంట, నక్షత్రానికి సంబంధించి కీలక సమాచారాన్ని భూమికి చేరవేస్తుంది. అందువల్ల పనిలో పనిగా ఓ మైక్రోచిప్‌లో భూవాసుల పేర్లు పంపాలని నిర్ణయించింది. దీనిలో భాగంగానే వచ్చే నెల 27లోగా పార్కర్ సోలార్ ప్రోబ్ వెబ్‌సైట్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని సూచిస్తోంది.

స్మార్ట్ ఫోన్‌తోనే బీపీ పరీక్ష

కొత్త యాప్ అభివృద్ధి చేసిన పరిశోధకులు

భారత సంతతి సైంటిస్ట్ నేతృత్వంలో రిసెర్చ్



సంప్రదాయ బీపీ పరికరాలకు కాలం చెల్లుతోంది. ఎలక్ట్రానిక్ మెషీన్లు కూడా పాతవైపోతున్నాయి. కొత్తగా బీపీ యాప్ టెక్నాలజీని వచ్చేసింది. మీ స్మార్ట్‌ఫోన్‌తోనే బీపీ పరీక్ష చేసుకోవడానికి వీలుగా అప్లికేషన్, హార్డ్‌వేర్‌ను భారతీయ సంతతి సైంటిస్ట్ నేతృత్వంలోని బృందం అభివృద్ధి చేసింది. ప్రస్తుత బీపీ పరికరాలన్నింటి కంటే ఇది అత్యంత కచ్చితంగా రక్తపోటును లెక్కగడుతుందని మిషిగన్ స్టేట్ వర్సిటీ, వర్సిటీ ఆఫ్ మేరీల్యాండ్ పరిశోధకుల బృందం చెబుతోంది. 'మేం విభిన్నమైన నాడిని లక్ష్యంగా చేసుకున్నాం. వేలికొన ద్వారా కచ్చితమైన బీపీ విలువ తెలుసుకోవచ్చు' అని పరిశోధనకు నేతృత్వం వహించిన ఆనంద్ చంద్రశేఖర్ పేర్కొన్నారు.

యాప్‌తో బీపీ ఎలా తెలుసుకోవచ్చు?

ఈ ప్రక్రియలో రెండు సెన్సార్లు ఉంటాయి. మొదటిది యాప్‌లోని ఆప్టికల్ సెన్సార్. రెండోది స్మార్ట్ ఫోన్ వెనుక అమర్చే ఒక సెంటీ మీటరు మందంతో ఉండే సెన్సార్ యూనిట్! బీపీ చెక్ చేసుకోవాలనుకుంటే మొదట యాప్‌ను ఆన్ చేసి..ఫోనును గుండెకు సమాంతరంగా ఉంచి..వేలి కొనను సెన్సార్ యూనిట్‌పై ఉంచాలి. కాసేపటికి యాప్‌కు డేటా అందుతుంది. దానిని బీపీ రీడింగ్‌గా మార్చి.. స్మార్ట్ ఫోన్ స్క్రీన్‌మీద చూపిస్తుంది. సెన్సార్ యూనిట్‌పై నిర్దీత సమయంలో వేలి కొన కల్గించే ఒత్తిడి.. కచ్చితత్వానికి దోహదం చేస్తుందంటున్నారు పరిశోధకులు! ఒక్కోసారి హైబీపీ గుండెపోటుకు దారితీయవచ్చు. అందుకే రక్తపోటుతో బాధపడేవారు ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకుంటూ ఉండాలి. తమ బీపీ యాప్ ద్వారా ప్రతిరోజూ సులభంగా బీపీ చెక్ చేసుకోవడానికి, కచ్చితమైన ఫలితం పొందడానికి అవకాశం ఉంటుందంటున్నారు పరిశోధకులు!

యూకేలో 'హింగ్లిష్' క్లాసులు

పోర్ట్స్‌మౌత్ కాలేజ్‌లో కోర్సు ప్రారంభం.. హిందీ+ఇంగ్లిష్‌ల కలబోతే 'హింగ్లిష్'

మీకు తెలిసిన హిందీ సినిమా పేర్లు చెప్పండి..! 'ఏక్ థా టైగర్', 'లవ్ ఆజ్ కల్', 'షాదీ కే సైడ్ ఎఫెక్ట్స్', 'జబ్ వి మెట్' ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో! ఈ టైటిల్స్ అన్నీ హిందీ, ఇంగ్లిష్‌ల కలగలుపే! ఆమాటకొస్తే చాలామంది మాట్లాడేది హిందీ, ఇంగ్లిష్‌లు కలబోసిన 'హింగ్లిష్'! ఇప్పుడు వస్తున్న చాలా బాలీవుడ్ సినిమాలు 'హింగ్లిష్' మయమే! ఆ మాటకొస్తే 17వ శతాబ్దం నుంచి ఈ హైబ్రిడ్ భాష భారత్‌లో కొనసాగుతోంది. అందుకే హింగ్లిష్‌ను నేర్చుకోవడం బ్రిటన్‌లో ఇప్పుడు ట్రెండ్‌గా మారింది. యూకేలో స్థిరపడిన ప్రవాస భారతీయుల పిల్లలతోబాటు..భారత్‌లో వ్యాపారాలు చేయాలనుకునే బ్రిటీష్ యువత ఈ భాషను నేర్చుకోవడానికి ఆసక్తి చూపుతోంది. వారి కోసం యూకేలో మొట్టమొదటిసారిగా పోర్ట్స్‌మౌత్ కాలేజ్‌లో 'హింగ్లిష్' కోర్సును ప్రారంభించారు. 'బాలీవుడ్ సినిమాల్లో టైటిల్స్ నుంచి స్క్రిప్ట్ వరకూ ప్రతీదీ హింగ్లిషే' అని పోర్ట్స్‌మౌత్ కాలేజ్ టీచర్ విరాజ్ షా వ్యాఖ్యానించారు. 'భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ భాషను పరిచయం చేశాం. సామాజికంగా ఎదురయ్యే సవాళ్లకు ఎదుర్కోవడానికి యువతను సమాయత్తం చేస్తున్నాం' అని శాఖాధిపతి జేమ్స్ వాటర్స్ పేర్కొన్నారు. మన దేశంలో ఇంగ్లిష్ వ్యామోహం అంతా ఇంతా కాదు! 200 ఏళ్ల పాటు సాగిన బ్రిటీష్ వలస పాలన అంతరించినా..వాళ్లు పరిచయం చేసిన ఇంగ్లిష్‌పై మోజు కొనసాగుతూనే ఉంది. ఇప్పుడు బ్రిటన్‌లో హిందీ-ఇంగ్లిష్ కలగలసిన 'హింగ్లిష్' పాఠాలు చెప్పడం సరికొత్త సంచలనం!! భవిష్యత్తుల్లో వ్యాపార, ఉద్యోగ అవసరాలను తీర్చే భాషగా హింగ్లిష్‌ను భావించడమే ఇందుకు కారణం!!

–సెంట్రల్ డెస్క్





ఈ ఏడాదిలో వడ్డీ రేట్ల తగ్గింపు లేనట్లే

» మార్కెట్ విశ్లేషకుల అంచనా

ముంబై: ఫిబ్రవరి నెల రిటైల్ ధరల ద్రవ్యోల్బణం కాస్త దిగివచ్చినప్పటికీ ఈ ఏడాదిలో ఆర్‌బిఐ కీలక వడ్డీ రేట్లను తగ్గించకపోవచ్చని మార్కెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. రైతులకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) పెంపు నిర్ణయంతో వచ్చే ఆర్థిక సంవత్సరం ద్రవ్యోల్బణం మళ్లీ ఎగువ ముఖం పట్టవచ్చని అభిప్రాయపడ్డారు. ఆర్‌బిఐ మానిటరీ పాలసీ కమిటీకి వడ్డీరేట్లపై నిర్ణయం సవాలేనంటోన్న జపాన్ బ్రోకరేజీ సంస్థ నోమురా.. బడ్జెట్‌లో ప్రకటించిన ఎంఎస్‌పి పెంపుతో రెండో త్రైమాసికం నుంచి ధరల సూచీ ఎగబాకే అవకాశం ఉందని, దాంతో పరపతి విధానంలో ఆర్‌బిఐ కఠినంగా వ్యవహరించవచ్చని భావిస్తోంది. దీంతో ఈ ఏడాదంతా రెపో రేట్లను యథాతథంగానే కొనసాగించవచ్చని అంటోంది. సింగపూర్ బ్యాంక్ డిబిఎస్ కూడా ఇదే అభిప్రాయం వ్యక్తపర్చింది.

పబ్లిక్ ఇష్యూకు నెక్కంటి సీ ఫుడ్స్

» రూ.750 కోట్ల సమీకరణకు సన్నాహాలు

» జూలై నాటికి నెల్లూరు ప్రాసెసింగ్ ప్లాంట్ రెడీ

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్) : ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న నెక్కంటి సీ ఫుడ్స్ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూ (ఐపిఒ)కు వస్తోంది. ఇష్యూకు సంబంధించి మార్కెట్ నియంత్రణ సంస్థ సెబికి డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (డిఆర్‌హెచ్‌పి) దాఖలు చేసింది. ఈ ఇష్యూ ద్వారా 250 కోట్ల రూపాయలకు కొత్త షేర్లను జారీ చేయనుండగా 80 లక్షల షేర్లను ప్రమోటర్లు, ఇతర వాటాదారులు సెకండరీ మార్కెట్ ద్వారా విక్రయించనున్నారు. పబ్లిక్ ఇష్యూ ద్వారా 700-750 కోట్ల రూపాయలు సమీకరించాలని నెక్కంటి ఫుడ్స్ భావిస్తోంది.

కాగా ఆంధ్రప్రదేశ్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న సంధ్య మెరైన్స్ లిమిటెడ్, దేవి సీఫుడ్స్.. పబ్లిక్ ఇష్యూకు వచ్చేందుకుగాను సెబికి ముసాయిదా పత్రాలు సమర్పించాయి. మరోవైపు విశాఖపట్నం కేంద్రంగా ఉన్న దేవి ఫిషరీస్ కూడా ఐపిఒకు వచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది.

తొమ్మిది నెలల్లో రూ.1,100 కోట్ల టర్నోవర్...

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబరుతో ముగిసిన తొమ్మిది నెలల కాలానికి గాను నెక్కంటి ఫుడ్స్ కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన 1,074.76 కోట్ల రూపాయల రాబడిపై 116.96 కోట్ల రూపాయల నికర లాభాన్ని నమోదు చేసింది. 2016-17 ఆర్థిక సంవత్సరంలో 830.2 కోట్ల రూపాయల రాబడిపై 55.21 కోట్ల రూపాయల లాభాన్ని సాధించింది. కాగా పబ్లిక్ ఇష్యూ ద్వారా సమీకరించనున్న మొత్తాల్లో 185 కోట్ల రూపాయలను మూలధన అవసరాలతో పాటు సాధారణ కార్పొరేట్ అవసరాల కోసం నెక్కంటి ఫుడ్స్ వినియోగించనుంది. 1983లో ఏర్పాటైన నెక్కంటి సీ ఫుడ్స్.. 1985లో కాకినాడలో సీ ఫుడ్ ప్రాసెసింగ్ కేంద్రాన్ని లీజుకు తీసుకోవటం ద్వారా వాణిజ్య కార్యకలాపాలను ప్రారంభించింది. 1989లో విశాఖపట్నంలో సొంతంగా ప్రాసెసింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసింది. ప్రస్తుతం నెక్కంటి.. ఆంధ్రప్రదేశ్‌లో మూడు ప్రాసెసింగ్ ప్లాంట్లను నిర్వహిస్తోంది. కొత్తగా నెల్లూరు జిల్లాలో ప్రాసెసింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోంది.ఈ ప్లాంట్ జూలై నాటికి అందుబాటులోకి రానుంది.

బ్రాడ్‌కామ్-క్వాల్‌కామ్ డీల్‌కు ట్రంప్ మోకాలడ్డు

» దేశ భద్రతను సాకుగా చూపిన అమెరికా సర్కారు



న్యూఢిల్లీ: ప్రపంచ టెక్నాలజీ రంగంలో అతిపెద్ద ఒప్పందానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అడ్డుకట్ట వేశారు. సింగపూర్‌కు చెందిన మైక్రోచిప్ తయారీదారు బ్రాడ్‌కామ్ 11,700 కోట్ల డాలర్ల (రూ.7,60,500 కోట్లు)తో అమెరికన్ టెక్నాలజీ దిగ్గజం క్వాల్‌కామ్‌ను కొనుగోలు చేయాలని ప్రతిపాదించింది. కానీ దేశ భద్రతలను కారణంగా చూపుతూ ట్రంప్ సర్కారు ఈ డీల్‌ను నిరాకరించింది. ప్రతిపాదన దశలో ఉన్నప్పుడే ఈ కొనుగోలుపై 'కమిటీ ఆన్ ఫారిన్ ఇన్వెస్ట్‌మెంట్ ఇన్ యునైటెడ్ స్టేట్స్' (సిఎఫ్ఐయుఎస్) దర్యాప్తు చేపట్టింది. దేశ భద్రతను సాకుగా చూపి అనుమతివ్వలేమంది. సిఎఫ్ఐయుఎస్ అనేది అమెరికా ఆర్థిక శాఖ అధ్యక్షతన ఏర్పాటైన మల్టీ ఏజెన్సీ కమిటీ. విదేశీ కంపెనీలు అమెరికా వ్యాపారాల కొనుగోలులో జాతీయ భద్రతకు భంగం వాటిల్లుతుందా అన్న దిశగా ఈ కమిటీ దర్యాప్తు చేస్తుంది.


చైనా కంపెనీ హువేను నిలువరించేందుకేనా..?

థర్డ్ పార్టీ సంస్థలతో బ్రాడ్‌కామ్‌కున్న సన్నిహిత సంబంధాలు భవిష్యత్‌లో తమకు ప్రమాదంగా పరిణమించవచ్చన్న అమెరికా భయాలే ఈ డీల్‌ను అడ్డుకోవడానికి అసలు కారణమని తెలుస్తోంది. స్వల్పకాలిక లాభాల కోసం బ్రాడ్‌కామ్ పరిశోధన, అభివృద్ధి (ఆర్ అండ్ డి) విభాగాల్లో పెట్టుబడులను భారీగా తగ్గించే అవకాశం ఉందని, దాంతో చైనా కంపెనీ హువే టెక్నాలజీస్ కంపెనీ ప్రధాన సరఫరాదారుగా అవతరించే ప్రమాదం ఉందని అమెరికా ఆందోళన. ఆధునిక టెక్నాలజీ సరఫరా వియంలో ఇప్పటికే హువే, క్వాల్‌కామ్ మధ్య తీవ్రపోటీ నెలకొంది. క్వాల్‌కామ్ బ్రాడ్‌కామ్‌లో విలీనమైతే భవిష్యత్‌లో హువేపైనే ఆధారపడాల్సి వస్తోందని రక్షణ విభాగాలు ఈ డీల్‌పై అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు సమాచారం.

ఎల్‌ఒయులకు మంగళం

» ఆర్‌బిఐ నిర్ణయం





ముంబై : పిఎన్‌బి కుంభకోణం అసలుకే ఎసరు తెచ్చింది. వాణిజ్య, పారిశ్రామిక రంగాలు విరివిగా వినియోగించుకునే బ్యాంకు గ్యారంటీ సాధనాలు లెటర్ ఆఫ్ అండర్‌టేకింగ్, లెటర్ ఆఫ్ కంఫర్ట్‌ను భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బిఐ) రద్దు చేసింది. ఇకపై ఈ ఇన్‌స్ట్రుమెంట్స్‌ను జారీ చేయవద్దని బ్యాంకులను ఆదేశించింది. లెటర్స్ ఆఫ్ అండర్ టేకింగ్ (ఎల్‌ఒయు)ను ఉపయోగించే వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పిఎన్‌బి)ను 13,000 కోట్ల రూపాయల మేర దగా చేసిన విషయం తెలిసిందే. అయితే ఎప్పటి నుంచో వాణిజ్య వర్గాలు బ్యాంకుల సర్వీసుల్లో భాగంగా ఉపయోగించుకుంటున్న బ్యాంకు గ్యారంటీలు, లెటర్ ఆఫ్ క్రెడిట్ సౌకర్యాలు మాత్రం యథాతథంగా కొనసాగుతాయి. సాధారణంగా ఎల్‌ఒయుల్లో వ్యాపార సంస్థ మోసానికి పాల్పడితే జారీ చేసిన బ్యాంకు నెత్తిన భారం పడుతుంది. నీరవ్ మోదీ విషయంలో మొత్తం నష్టాన్ని పిఎన్‌బి భరిస్తున్న విషయం తెలిసిందే. బ్యాంకు గ్యారంటీలు, ఎల్‌ఓసిల విషయంలో కస్టమర్ ఆర్థిక పరిస్థితిని బ్యాంకులు ముందుగానే మదింపు వేయడంతో పాటు నష్టం జరగకుండా పూచీలను పకడ్బందీగా తీసుకుంటాయి. ఎల్‌ఓసిలపై దిగుమతుల పూర్తి వివరాలు, జారీ చేసిన తేదీ, ఎక్స్‌పైరీ డేట్, ఇతర లావాదేవీల వివరాలు ఉంటాయి. లెటర్ ఆఫ్ క్రెడిట్ సౌకర్యాన్ని వినియోగించుకున్న సంస్థలు బ్యాంకులకు టోపీ వేయడం దాదాపు అసాధ్యం.

కార్పొరేట్లపై పెను భారం...

వాణిజ్య రంగంలో ముఖ్యంగా ఎగుమతి, దిగుమతుల రంగంలో అత్యంత కీలకమైన ఎల్‌ఒయుల రద్దు కార్పొరేట్ సంస్థలకు నిధుల సమీకరణకు భారంగా మారుస్తుంది. ఎక్కువ వడ్డీ రేట్లతో నిధులను సమకూర్చుకోవాల్సి వస్తుంది. ఎల్‌ఒయులను ఉపయోగించుకునే మోసపూరిత పద్ధతుల్లో నీరవ్ మోదీ, మెహుల్ చోక్సీ పిఎన్‌బిని వంచించడంతో ఈ రకమైన వెసులుబాటును రద్దు చేయాలని ఆర్‌బిఐ నిర్ణయించింది.

"భారత్‌లోకి దిగుమతి చేసుకునే వస్తువులకు సంబంధించి ట్రేడ్ క్రెడిట్ కోసం ఎల్‌ఒయులు జారీ చేసే విధానాన్ని రద్దు చేయాలని నిర్ణయం తీసుకున్నాం" అని ఆర్‌బిఐ ఒక ప్రకటనలో వెల్లడించింది.

చెల్లింపులకు అంగీకరించిన పిఎన్‌బి

నీరవ్ మోదీ స్కామ్‌లో పిఎన్‌బి పేరుతో జారీ అయిన ఎల్‌ఒయులకు సంబంధించి ఇతర బ్యాంకులకు చెల్లించాల్సిన సొమ్మును చెల్లించేందుకు పిఎన్‌బి అంగీకరించింది. పిఎన్‌బి జారీ చేసిన ఎల్‌ఒయుల ఆధారంగా విదేశాల్లోని పలు బ్యాంకుల శాఖలు నీరవ్ మోదీ, చోక్సీల కంపెనీలకు ఫారెక్స్ రుణాలు ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే జారీలో జరిగిన మోసం లాంటిదే బ్యాంకులు శాఖలు ఎల్‌ఒయులను ఆమోదించి రుణాలు ఇవ్వడంలోనూ జరిగి ఉంటుందని తేలితే మళ్లీ తమ సొమ్మును వెనక్కి ఇవ్వాలని పిఎన్‌బి షరతు విధించింది. ఈ షరతుకు లోబడే చెల్లింపులు చేస్తామని స్పష్టం చేసింది.

నీరవ్ మోదీ కంపెనీలకు 1213 గ్యారంటీలు

ముంబైలోని పిఎన్‌బి బ్రాడీహౌజ్ శాఖ నీరవ్ మోదీ కంపెనీలకు 2011 మార్చి 10న తొలి ఎల్‌ఒయును జారీ చేసింది. ఆ తర్వాత 74 నెలల కాలంలో అనధికార పద్ధతుల్లో, మోసపూరితంగా సుమారు 1212 ఎల్‌ఒయులను బ్యాంకు నుంచి నీరవ్ మోదీ కంపెనీలు రాబట్టాయి. ఈ వివరాలను ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ మంగళవారం నాడు రాజ్యసభలో వెల్లడించారు.

రూ.6000 కోట్లు ముంచిన ఇండియన్ టెక్నోమాక్

» నీరవ్‌మోదీ తర్వాత వెలుగులో మరో భారీ స్కామ్

పిఎన్‌బి స్కామ్ తర్వాత మరో భారీ ఆర్థిక కుంభకోణం బయటపడింది. హిమాచల్ ప్రదేశ్ కేంద్రంగా ఉన్న ఇండియన్ టెక్నోమాక్ కంపెనీ ఆదాయ పన్ను శాఖను, బ్యాంకులు, రాష్ట్ర ప్రభుత్వాన్ని 6,000 కోట్ల రూపాయల మేర ముంచినట్టుగా వెల్లడైంది. నోబుల్ అల్లాయిస్ తయారీలోని ఇండియన్ టెక్నోమాక్ 2009 నుంచి 2011 మధ్య కాలంలో ఈ స్కామ్‌కు పాల్పడినట్టు చెబుతున్నారు. 2011 తర్వాత కంపెనీ ఏకంగా మూతబడింది. ఈ కంపెనీకి సంబంధించిన వ్యవహారం హిమాచల్ అసెంబ్లీలో సిపిఎం ఎమ్మెల్యే రాకేష్ సింగ్ లేవనెత్తారు. ఈ కంపెనీ ఫోర్జ్‌డ్ డాక్యుమెంట్లతో సెంట్రల్ సేల్స్ టాక్స్ మినహాయింపులను పొందిన ఈ సంస్థ వ్యాట్ ఎగవేతల ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని 2,175 కోట్ల రూపాయల మేర ముంచిందని రాకేష్ సింగ్ పేర్కొన్నారు. ఇది కాకుండా బ్యాంకులు, ఆదాయ పన్ను శాఖ, ఇతర సంస్థలను మరో 4,000 కోట్ల రూపాయల మేర వంచించినట్టు వెల్లడైంది. ఇందులో 3,500 కోట్ల రూపాయలు బ్యాంకుల రుణాలు కాగా మరో 780 కోట్ల రూపాయలు ఆదాయం పన్ను శాఖ బకాయిలు, మరో 20 కోట్ల రూపాయల మేర పిఎఫ్, లేబర్ డిపార్ట్‌మెంట్, విద్యుత్ శాఖ బకాయిలున్నాయి.

ఇండిగో, గో ఎయిర్
విమాన ప్రయాణికుల కష్టాలు

ఎ320 నియోలో ఇంజిన్ సమస్యలు.. 65 సర్వీసులు రద్దు



ముంబై : ఇండిగో, గో ఎయిర్ విమాన ప్రయాణికులు తీవ్ర చిక్కుల్లో పడ్డారు. ఈ రెండు సంస్థలు నడిపే 65 ఎయిర్‌బస్ ఎ320 నియో విమాన సర్వీసులు మంగళవారం రద్దయ్యాయి. ప్రాట్ అండ్ విట్నీస్ సంస్థకు చెందిన 1100 ఇంజిన్లతో నడిచే ఈ విమానాల్లో సాంకేతిక లోపాలు తలెత్తడంతో ఇలాంటి 11 ఎ320 నియో విమానాలు పక్కన పెట్టాలని డిజిసిఎ ఆదేశించడంతో ఈ పరిస్థితి ఎదురైంది. దీంతో హైదరాబాద్, ముంబై, ఢిల్లీతో సహా ఎనిమిది నగరాల మధ్య నడిచే 47 ఎ320 నియో విమాన సర్వీసులు రద్దు చేసినట్టు ఇండిగో ప్రకటించింది. ఆసక్తి ఉన్న ప్రయాణికులనే అదే చార్జీతో ఇతర విమాన సర్వీసుల్లో గమ్యస్థానాలకు చేరుస్తున్నట్టు తెలిపింది. ప్రయాణాన్ని రద్దు చేసుకునే వారికి ఎలాంటి క్యాన్సిలేషన్ ఛార్జీలు లేకుండా టిక్కెట్ చార్జీలు పూర్తిగా చెల్లిస్తున్నట్టు పేర్కొంది.

సమస్య ఏంటంటే...

ప్రాట్ విట్నీస్ 1100 ఇంజిన్లతో నడిచే ఎ320 నియో విమానాల్లో ఎప్పటి నుంచో సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి. ఇంజిన్ సరిగా స్టార్ట్ కాకపోవడం, స్టార్ట్ అయినా గాల్లో ఉండగానే ఇంజిన్ ఆగిపోతున్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయి. సోమవారం అహ్మదాబాద్ నుంచి లక్నో బయలు దేరిన ఇండిగో ఎ320 నియో విమానంలో బయలు దేరిన 40 నిమిషాలకే సాంకేతిక సమస్య తలెత్తింది. విమానంలోని రెండు ఇంజిన్లలో ఒకటైన ప్రాట్‌విట్నీస్ 1100 ఇంజిన్ మధ్యలో ఆగిపోయింది. దాంతో ఆగమేఘాలపై పైలెట్ ఆ విమానాన్ని తిరిగి అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టుకి తీసుకొచ్చారు. అంతకు ముందు కూడా ఈ ఇంజిన్లతో నడిచే ఎ320 నియో విమానాలపై ఇలానే ఫిర్యాదులు వచ్చాయి. దీంతో ఈ ఇంజిన్లతో నడిచే ఇండిగో, గో ఎయిర్ సంస్థలకు చెందిన 11 ఎ320 నియో విమానాలు పక్కన పెట్టాలని డిజిసిఎ ఆదేశించింది.

ప్రయాణికుల భద్రత కోసమే : సురేశ్ ప్రభు

డిజిసిఎ నిర్ణయాన్ని పౌర విమానయాన శాఖ మంత్రి సురేశ్ ప్రభు సమర్థించారు. ప్రయాణికుల భద్రత కోసమే డిజిసిఎ ఈ నిర్ణయం తీసుకుందన్నారు. విమానయాన సంస్థలు త్వరలోనే ఈ లోపాన్ని సరిదిద్దుకుంటాయని ఆశిస్తున్నట్టు చెప్పారు. 'ప్రయాణికుల భద్రత కోసమే ఈ నిర్ణయం తీసుకున్నాం. విమానయాన సంస్థలు కూడా దీనిపై సానుకూలంగా స్పందించాయి. ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా అవి ఫ్లయిట్ సర్వీసులను పునరుద్ధరిస్తాయి' అన్నారు.

యూరప్‌లో..

నిజానికి 2016, జనవరి నుంచి ప్రపంచ వ్యాప్తంగా అనేక పౌర విమానాలు ప్రాట్ విట్నీస్ 1100 ఇంజిన్లతో నడుస్తున్నాయి. అప్పటి నుంచే నెలకు ఒక ఇంజిన్లో అయినా ఇలాంటి సమస్యలు ఏర్పడుతున్నాయి. మన దేశంలోనూ వీటిని ఉపయోగిస్తున్న ఇండిగో, గో ఎయిర్ సంస్థలూ ఇదే సమస్యతో సతమతమవుతున్నాయి. ఒక ఇంజిన్ మొరాయించినా మరో ఇంజిన్‌తో విమానం సురక్షితంగా ప్రయాణించే అవకాశం ఉందని యూరోపియన్ సివిల్ ఏవియేషన్ ప్రకటించినా, డిజిసిఎ మాత్రం విమాన భద్రతపై ఏ మాత్రం రాజీపడలేమని ఈ నిర్ణయం తీసుకుంది.

కాల్ డ్రాప్స్‌పై టెల్కోలకు షోకాజ్ నోటీసులు

» జియోపై ఎలాంటి ప్రత్యేక శ్రద్ధా లేదు: ట్రాయ్ చీఫ్ శర్మ

న్యూఢిల్లీ : కాల్ డ్రాప్స్‌పై టెలికాం కంపెనీలపై చర్యలకు రెగ్యులేటరీ సంస్థ 'ట్రాయ్' చర్యలకు సిద్ధమైంది. దీనిపై కంపెనీలకు ఇప్పటికే షోకాజ్ నోటీసులు జారీ చేసినట్టు ట్రాయ్ చైర్మన్ ఆర్ఎస్ శర్మ చెప్పారు. అయితే ఏయే కంపెనీలకు నోటీసులు జారీ చేసింది వెల్లడించేందుకు నిరాకరించారు. కొత్త నిబంధనల ప్రకారం సర్కిల్స్ వారీగానే ఈ నోటీసులు జారీ చేసినట్టు చెప్పారు. సర్కిళ్ల వారీగా ఏ కంపెనీకి ఎన్ని నోటీసులు జారీ చేశారనే విషయం వెల్లడించేందుకూ శర్మ నిరాకరించారు. కంపెనీలు ఈ నోటీసులకు ఈ వారంలోగా జవాబివ్వాలి. నోటీసులు అందిన నెలరోజుల్లో అన్ని విషయాలు పరిశీలించి అవసరమనుకుంటే టెలికాం కంపెనీలపై చర్యలు తీసుకుంటామని ట్రాయ్ చీఫ్ చెప్పారు. గత ఏడాది అక్టోబర్-డిసెంబరు కాలానికి సంబంధించి వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా కంపెనీలకు ట్రాయ్ ఈ షోకాజ్ నోటీసులు జారీ చేసింది.

ఆరోపణలు అబద్ధం: ట్రాయ్ నియంత్రణ నిబంధనలు, విధానాలు పరోక్షంగా కొత్తగా వచ్చిన రిలయన్స్ జియోకు మేలు చేసేలా ఉన్నాయన్న ఆరోపణలను ట్రాయ్ చీఫ్ తోసిపుచ్చారు. తమ విశ్వసనీయతను దెబ్బ తీసేందుకే ప్రస్తుత ఆపరేటర్లు ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. కొల్ల గొట్టేలా ఉండే ఛార్జీలపై (ప్రిడేటరీ టారిఫ్‌లు) గతంలో అందరితే చర్చించే తమ విధానాన్ని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ విషయంలో ఎలాంటి దాపరికమూ లేదన్నారు.

భారత్ డైనమిక్స్
ఇష్యూకు దరఖాస్తు చేస్తున్నారా?

BHARAT DYNAMICS LTD.

ప్రభుత్వ రంగంలోని ప్రతిష్ఠాత్మక సంస్థ భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బిడిఎల్) పబ్లిక్ ఇష్యూ మంగళవారం నాడు ప్రారంభమైంది. హైదరాబాద్ కేంద్రంగా ఉన్న ఈ రక్షణ రంగ సంస్థ భూతలం నుంచి గగనతలంలోకి ప్రయోగించే క్షిపణులను (ఎస్ఎఎంలు) ట్యాంక్ విధ్వంసక క్షిపణులను, అండర్ వాటర్ వెపన్స్, టార్పెడోస్, లాంచర్స్‌ను తయారు చేస్తోంది. హైదరాబాద్, మెదక్, విశాఖపట్నం మూడు ప్రాంతాల్లో ఈ సంస్థకు ఉత్పత్తి కేంద్రాలున్నాయి. దాదాపు అన్ని బ్రోకరేజ్ సంస్థలు ఈ ఇష్యూను ఇన్వెస్టర్లకు సిఫారసు చేస్తున్నాయి. ఈ ఇష్యూకు సంబంధించిన కొన్ని విశేషాలు..


- ప్రభుత్వం డిజిన్వెస్ట్‌మెంట్‌లో భాగంగా ఈ పబ్లిక్ ఇష్యూకు వస్తోంది. సర్కారు షేర్లను విక్రయిస్తున్న కారణంగా ఇష్యూ ద్వారా సమీకరించే మొత్తం సర్కారు ఖజానాకే పోతుంది.
- ఇష్యూ మార్చి 15న ముగుస్తుంది. మొత్తం 2.24 కోట్ల ఈక్విటీ షేర్లను ఆఫర్ చేస్తున్నారు. ఒక్కో షేరు ముఖ విలువ 10 రూపాయలు. ఇందులో 4.58 లక్షల షేర్లను ఉద్యోగుల కోసం ప్రత్యేకించారు.
- ఇష్యూ ఆఫర్ ధర 413-428 రూపాయలు. రిటైల్ ఇన్వెస్టర్లకు 10 శాతం డిస్కౌంట్ ఉంటుంది. కనీస ధర వద్ద 927 కోట్ల రూపాయలు గరిష్ఠ ధర వద్ద 960 కోట్ల రూపాయలు సంస్థకు లభిస్తాయి. తొలి రోజు ఈ ఇష్యూ 32 శాతం సబ్‌స్క్రైబ్ అయింది.
- కనీసం 35 షేర్లకు దరఖాస్తు చేయాలి. ఆపై ఎన్ని 35 లైనా కలుపుకోవచ్చు.
- ప్రస్తుతం బిడిఎల్‌లో 100 శాతం వాటా ప్రభుత్వం చేతుల్లో ఉంది. ఈ ఇష్యూ తర్వాత ప్రభుత్వం వాటా 87.75 శాతానికి తగ్గుతుంది.

రూ. 100 కోట్లతో
అపెరల్ సూపర్ హబ్

» 15 వేల మంది మహిళలకు ఉపాధి

» చేనేత, ఐటి శాఖ మంత్రి కెటిఆర్

హైదరాబాద్, సిరిసిల్ల (ఆంధ్రజ్యోతి): సిరిసిల్లలో 80 ఎకరాల్లో నెలకొల్పుతున్న అపెరల్ పార్కులో ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంలో అపెరల్ సూపర్ హబ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి, పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి కె తారకరామారావు వెల్లడించారు. మంగళవారం నాడిక్కడ మంత్రి కెటిఆర్ సమక్షంలో అపెరల్ హబ్ ఏర్పాటుకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం, కెఎవై వెంచర్స్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ.. అపెరల్ సూపర్ హబ్ మొత్తం పెట్టుబడి 100 కోట్ల రూపాయలుండగా, ప్రత్యక్షంగా 15వేల మందికి పరోక్షంగా మరో 15 వేల మంది మహిళలకు ఉపాధి లభిస్తుందన్నారు. అపెరల్ పార్క్‌లో సూపర్ హబ్‌ను 20 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. వస్త్ర రంగంలో ఉన్న ప్రముఖ కంపెనీలను ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు. సిరిసిల్ల నేత కార్మికుల సంక్షేమానికి ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నో చర్యలు తీసుకుంటున్నారని, గత బడ్జెట్‌లోనే చేనేత రంగానికి రూ.1200 కోట్లు కేటాయించామని అన్నారు. 50 శాతానికిపైగా మరమగ్గాలు సిరిసిల్లలోనే ఉన్నాయని, సూరత్, భీవండికి వలస వెళ్లిన నేతన్నలు తిరిగి స్వరాష్ట్రానికి వచ్చేలాగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దేశంలోనే అతిపెద్ద మెగా టెక్స్‌టైల్ పార్క్‌కు తెలంగాణలో శ్రీకారం చుట్టామన్నారు. నూలు, రసాయనాల మీద 50 శాతం సబ్సిడీ ఇస్తున్నామని, నేతన్నలకు చేయూత పథకంతో సామాజిక భద్రత కల్పిస్తున్నామని తెలిపారు. సిరిసిల్ల కార్మికులకు రూ.15 వేల వేతనం అందాలని, మహిళలకు అపెరల్ పార్క్ ద్వారా మరో 10 వేలు కలిపి కనీసం రూ.25 వేల చొప్పున కుటుంబానికి రావాలనే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఉన్నారని అన్నారు. తెలంగాణ టెక్స్‌టైల్ అపెరల్ పార్క్ విధానాన్ని తీసుకొచ్చామని, సిరిసిల్ల రూపు రేఖలు మార్చేలా పరిశ్రమలు రాబోతున్నాయని అన్నారు.



కెటిఆర్ సమక్షంలో ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న ప్రతినిధులు

పబ్లిక్ రిలేషన్స్‌లో జిఎంఆర్‌కు 6 అవార్డులు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్) : కమ్యూనికేషన్ విభాగంలో అద్భుతమైన ప్రతిభను కనబరిచినందుకు గాను ఆరు ప్రతిష్ఠాత్మకమైన అవార్డులను గెలుచుకున్నట్లు జిఎంఆర్ గ్రూప్ తెలిపింది. ఇటీవల పుణెలో పబ్లిక్ రిలేషన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పిఆర్‌సిఐ) నిర్వహించిన 12 వ గ్లోబల్ కమ్యూనికేషన్ కాంక్లేవ్‌లో ఈ అవార్డులను అందుకున్నట్లు తెలిపింది. సోషల్ మీడియా క్యాంపెయిన్, కార్పొరేట్ ఈవెంట్, కార్పొరేట్ ఫిలిమ్, కార్పొరేట్ బ్రోచర్, పిఆర్ కేస్ స్టడీ, సిఎస్ఆర్ ఫిల్మ్‌కు గాను ఈ అవార్డులను అందుకుంది.

ఎన్ఎండిసికి కూడా..

ప్రభుత్వ రంగంలోని ఐరన్ ఓర్ దిగ్గజం ఎన్ఎండిసి కూడా ఐదు అవార్డులను గెలుచుకంది. కార్పొరేట్ అడ్వర్‌టైజ్‌మెంట్, యాన్యువల్ రిపోర్ట్, బ్రోచర్, కార్పొరేట్ అడ్వర్‌టైజింగ్ క్యాంపెయిన్ విభాగాల్లో ఈ అవార్డులను దక్కించుకున్నట్లు ఎన్ఎండిసి తెలిపింది.

పల్ప్ ప్రొక్యూర్‌మెంట్ విధానం మరింత పటిష్ఠం : ఐటిసి


హైదరాబాద్ : పల్ప్ ఉడ్ సాగులో రైతులకు గిట్టుబాటు ధరలను కల్పించేందుకు గాను పలు చర్యలు తీసుకున్నట్లు ఐటిసి తెలిపింది. ప్రొక్యూర్‌మెంట్‌కు సంబంధించిన వ్యవస్థలను మరింత పటిష్ఠం చేయటంతో పాటు ఇతరత్రా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది. భద్రాది-కొత్తగూడెం జిల్లా సారపాకలోని పేపర్ మిల్లుకు పల్ప్‌ను సరఫరా చేసేందుకు రైతులతో ఎప్పటికప్పుడు ఒప్పందాలు కుదుర్చుకుంటోంది.

మార్కెట్లోకి హోండా ఎక్స్-బ్లేడ్



న్యూఢిల్లీ: దేశీయ టూ వీలర్ కంపెనీ హోండా మోటార్ సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా (హెచ్ఎంఎస్ఐ) 160 సిసి సామర్థ్యం కలిగిన సరికొత్త స్పోర్టీ బైక్‌ను మార్కెట్లోకి విడుదల చేసింది. ఎక్స్-బ్లేడ్ పేరుతో విడుదల చేసిన ఈ మోటార్ సైకిల్ ధరను రూ.78,500గా (ఢిల్లీ షోరూం) నిర్ణయించింది. గతనెల ఢిల్లీలో జరిగిన ఆటోషోలో సంస్థ ఈ బైక్‌ను ప్రదర్శించింది. ఎక్స్‌పోలో ప్రకటించిన విధంగా ఈ నెలలోనే ఎక్స్-బ్లేడ్ బైక్‌లను అందుబాటులోకి తీసుకొచ్చామని హెచ్ఎంఎస్ఐ మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ యద్వీందర్ సింగ్ గులేరియా పేర్కొన్నారు. ప్రధానంగా యువతను దృష్టిలో పెట్టుకొని ఈ బైక్‌ను డిజైన్ చేసినట్లు ఆయన చెప్పారు.

'ప్యాషన్ ప్రో'లో కొత్త వేరియంట్స్



న్యూఢిల్లీ: దేశంలో అతిపెద్ద ద్విచక్ర వాహన తయారీదారు హీరో మోటోకార్ప్.. సరికొత్త ప్యాషన్ ప్రో, ప్యాషన్ ఎక్స్‌ప్రో మోడళ్లను మార్కెట్లోకి విడుదల చేసింది. వీటి రేట్లను రూ.53,189, రూ.54,189గా (ఢిల్లీ షోరూం) నిర్ణయించింది. 100-110 సిసి సెగ్మెంట్‌లో మార్కెట్ వాటాను పెంచుకునే వ్యూహంతో కంపెనీ ఈ రెండు కొత్త వేరియంట్‌లను విడుదల చేసింది. బిఎస్-4 ప్రమాణాలకు అనుగుణంగా 110 సిసి ఇంజిన్ సామర్థ్యంతో ఈ రెండు బైక్‌లను డిజైన్ చేశారు. దేశీయ మోటార్ సైకిల్ మార్కెట్‌లో తమ సంస్థ 50 శాతానికి పైగా వాటా కలిగి ఉందని, 100-110 సిసి విభాగంలోనైతే 75 శాతానికిపైగా మార్కెట్ వాటా తమదేనని హీరో మోటోకార్ప్ సేల్స్, కస్టమర్ కేర్ విభాగ హెడ్ అశోక్ భాసిన్ తెలిపారు.

ఆఖర్లో అమ్మకాల ఒత్తిడి

స్టాక్ మార్కెట్లో సోమవారం కనిపించిన రిలీఫ్ ర్యాలీకి మంగళవారం బ్రేక్ పడింది. రోజంతా ఆటుపోట్లతో సాగిన సెన్సెక్స్ చివరికి 61.16 పాయింట్ల నష్టంతో 33856.78 దగ్గర ముగిసింది. నిఫ్టీ మాత్రం 5.45 పాయింట్ల స్వల్ప లాభంతో 10426.85 దగ్గర క్లోజైంది. కొన్ని బ్యాంకింగ్, ఎఫ్ఎంసిజి షేర్లలో లాభాల స్వీకరణ, టిసిఎస్ షేర్లలో అమ్మకాలు సెన్సెక్స్‌ను కుంగదీశాయి. ఐటి, టెక్నాలజీ, ఎఫ్ఎంసిజి కంపెనీల షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. ఆయిల్ అండ్ గ్యాస్, రియల్టీ, పిఎస్‌యు, కన్స్యూమర్ డ్యూరబుల్స్, హెల్త్‌కేర్, మెటల్, బ్యాంకెక్స్, ఇన్‌ఫ్రా, పవర్, ఆటో, క్యాపిటల్ గూడ్స్ కంపెనీల షేర్లు మాత్ర మే స్వల్ప లాభాలతో ముగిశాయి. సోమ వారం వెలువడిన రిటైల్ ద్రవ్యోల్బణం, ఐఐపి గణాంకాలు మార్కెట్లో సెంటిమెంట్‌ను పెంచాయి. అయితే ఐటి, కొన్ని బ్యాంకింగ్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి పెరగడం సెంటిమెంట్‌ను దెబ్బతీసిందని జియోజిత్ ఫైనాన్సియల్ సర్వీసెస్ రీసెర్చి హెడ్ వినోద్ నాయర్ చెప్పారు. ఆసియా మార్కెట్లు కూడా లాభాల బాట పట్టకపోవటం కూడా దేశీ మార్కెట్లలో సెంటిమెంట్‌ను దెబ్బతీసింది.

టిసిఎస్ షేర్లు ఢమాల్

టిసిఎస్ ఈక్విటీలో తనకున్న వాటా నుంచి టాటా సన్స్ దాదాపు రూ.9,000 కోట్ల విలువైన షేర్లను విక్రయించింది. దీంతో టిసిఎస్ షేర్లు మంగళవారం భారీగా నష్టపోయాయి. ఈ అమ్మకాల హోరుతో బిఎస్ఇలో టిసిఎస్ షేర్లు 5.22 శాతం నష్టంతో రూ.2,892.45 దగ్గర ముగిసింది. దీంతో మంగళవారం ఒక్క రోజే టిసిఎస్ వాటాదారులు రూ.30,513 కోట్లు నష్టపోయారు. బిఎస్ఇ, ఎన్ఎస్ఇల్లో మొత్తం 421.98 లక్షల టిసిఎస్ షేర్లు ట్రేడయ్యాయి.

భారీ లాభాల్లో బ్యాంక్ ఆఫ్ ఇండియా షేరు

బ్యాంక్ ఆఫ్ ఇండియా (బిఒఐ) షేర్లు మంగళవారం చురుగ్గా ట్రేడయ్యాయి. స్టాండ్ బై లెటర్ ఆఫ్ క్రెడిట్ ద్వారా బ్యాంక్ ఇప్పటికే రూ.7,000 కోట్లు వసూలు చేసుకుందన్న వార్తలతో ఈ స్టాక్ భారీ లాభాలతో ట్రేడైంది. బిఎస్ఇలో ఒక దశలో 14.98 శాతం లాభంతో రూ.109.35ను తాకింది. చివరకు 7.47 శాతం లాభంతో రూ.102.20 దగ్గర క్లోజైంది.

16న హెచ్ఎఎల్ ఐపిఒ ప్రారంభం

ప్రభుత్వ రంగంలోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఎఎల్) పబ్లిక్ ఇష్యూ శుక్రవారం ప్రారంభమవుతోంది. మొత్తం రూ.4,230 కోట్ల సమీకరణ కోసం ఈక్విటీలో 20.20 శాతం షేర్లను కంపెనీ ఈ ఇష్యూ ద్వారా విక్రయిస్తోంది. ఒక్కో షేరు ధరను రూ.1,215-1,240గా నిర్ణయించారు. పెట్టుబడుల విక్రయం ద్వారా ఈ ఆర్థిక సంవత్సరం రూ.75,000 కోట్లు సమీకరించాలన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా హెచ్ఎఎల్ పబ్లిక్ ఇష్యూకి వస్తోంది. ఈ నెల 20న హెచ్ఎఎల్ ఇష్యూ ముగుస్తుంది.

ఐపిఒకు రెడీ అవుతున్న హెచ్‌డిఎఫ్‌సి ఎఎంసి

హెచ్‌డిఎఫ్‌సి గ్రూప్ నుంచి మరో కంపెనీ పబ్లిక్ ఇష్యూకి సిద్ధమైంది. హెచ్‌డిఎఫ్‌సి అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ (ఎఎంసి) ఈక్విటీలో తన వాటా నుంచి నాలుగు శాతం షేర్లను పబ్లిక్ ఇష్యూ ద్వారా విక్రయించాలని హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్ నిర్ణయించింది. కంపెనీ బోర్డు ఏర్పాటు చేసిన కమిటీ ఆఫ్ డైరెక్టర్స్ కూడా ఇందుకు ఆమోదం తెలిపినట్టు రెగ్యులేటరీ సంస్థలకు తెలిపింది. ఈ ఐపిఒ ద్వారా ఒక్కోటి రూ.5 ముఖ విలువ ఉండే దాదాపు 85.92 లక్షల ఈక్విటీ షేర్లకు విక్రయించనున్నట్టు పేర్కొంది.

పెనాల్టీ చార్జీలు 75 శాతం తగ్గింపు

ఎస్‌బిఐ కనీస నిల్వ నిబంధనల్లో ఊరట .. ఏప్రిల్ 1 నుంచి అమలులోకి



» 25 కోట్ల మంది ఖాతాదారులకు లబ్ధి

ముంబై: ప్రభుత్వ రంగ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ఖాతాదారులకు పెనాల్టీ చార్జీల నుంచి భారీ ఊరట కల్పించింది. బ్యాంక్ ఖాతాలో కనీస నగదు నిల్వ ఉంచని వారికి గాను విధించే పెనాల్టీ చార్జీలను ఏప్రిల్ 1 నుంచి 75 శాతం తగ్గిస్తున్నట్టు ఎస్‌బిఐ ప్రకటించింది. జరిమానా రుసుము పేరిట భారీగా లాభాలు దండుకుంటున్నారని కస్టమర్లు గగ్గోలు పెట్టిన నేపథ్యంలో బ్యాంక్ వెనక్కి తగ్గింది. అయితే, కనీస నగదు నిల్వ పరిమితిని మాత్రం యథాతథంగా కొనసాగించింది. మెట్రో నగరాల్లోని శాఖలకు చెందిన కస్టమర్లకు నెలవారీ కనీస నిల్వ పరిమితిని రూ.3,000గా నిర్ణయించింది. సెమీ అర్బన్ బ్రాంచ్ కస్టమర్లకు రూ.2వేలు, గ్రామీణ శాఖల్లోని ఖాతాదారులకు రూ.1,000గా ఉంది. కస్టమర్ల ప్రయోజనాలే బ్యాంక్ మొదటి ప్రాధాన్యమని, వారి అంచనాలను అందుకునేందుకు ప్రయత్నాల్లో భాగంగానే జరిమానా రుసుమును తగ్గించినట్టు ఎస్‌బిఐ రిటైల్, డిజిటల్ బ్యాంకింగ్ విభాగ ఎండి పికె గుప్తా పేర్కొన్నారు.

గత ఏప్రిల్ నుంచి మొదలైన వడ్డన

గత ఏడాది ఏప్రిల్‌లో ఎస్‌బిఐ పెనాల్టీ చార్జీలను తిరిగి అమలులోకి తెచ్చింది. తొలుత మెట్రో నగరాల్లోని బ్రాంచ్ కస్టమర్లకు కనీస నిల్వ పరిమితిని రూ.5,000గా నిర్ణయించింది. ప్రజల నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేకత వ్యక్తమవడంతో గత అక్టోబర్‌లో ఈ పరిమితిని రూ.3వేలకు తగ్గించడంతోపాటు జరిమానా రుసుము విషయంలోనూ స్వల్ప ఊరట కల్పించింది. అయినప్పటికీ గత ఏడాదిలో ఏప్రిల్ నుంచి నవంబర్ వరకు పెనాల్టీ చార్జీల రూపంలో బ్యాంక్‌కు రూ.1,771.67 కోట్ల ఆదాయం లభించింది. ఈ మొత్తం బ్యాంక్ రెండో త్రైమాసిక లాభం కంటే అధికం. బ్యాంక్ తాజా నిర్ణయంతో ఆదాయానికి భారీగా గండి పడనుంది.

41 కోట్ల పొదుపు ఖాతాలు

ప్రస్తుతం ఎస్‌బిఐలో 41 కోట్ల మంది కస్టమర్లున్నారు. జరిమానా రుసుము తగ్గింపు నిర్ణయంతో 25 కోట్ల మంది కస్టమర్లకు లబ్ధి చేకూరనుంది. బ్యాంక్ తమ ఖాతాదారులకు సాధారణ సేవింగ్ అకౌంట్‌ను బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ (బిఎస్‌బిడి) మారే అవకాశం కల్పిస్తోందని గుప్తా తెలిపారు. బిఎస్‌బిడితో పాటు జన్‌ధన్ ఖాతాలకు పెనాల్టీలు వర్తించవు. కాగా ఖాతాల్లో కనీస నిల్వ ఉంచలేదన్న కారణంతో ఎస్‌బిఐ దాదాపు 41.16 లక్షల ఖాతాలను క్లోజ్ చేసింది.

ప్రైవేట్ బ్యాంకులతో పోలిస్తే తక్కువే..

ఎస్‌బిఐ ప్రస్తుతం విధిస్తున్న పెనాల్టీ చార్జీలు ప్రైవేట్ బ్యాంక్‌లతో పోలిస్తే మాత్రం తక్కువే. మెట్రో, అర్బన్ ప్రాంతాల్లో ఐసిఐసిఐ బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ బ్రాంచీల్లో నెలవారీ కనీస నిల్వ పరిమితి రూ.10వేలు. ఖాతాలోని నగదు నిల్వ కనీస స్థాయి కంటే తగ్గిన పక్షంలో ఐసిఐసిఐ బ్యాంక్ రూ.100తోపాటు తగ్గిన మొత్తంలో 5 శాతాన్ని జరిమానాగా వసూలు చేస్తోంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌తైతే ఏకంగా రూ.600 వరకు పెనాల్టీ విధిస్తోంది.

ఎటిఎం లావాదేవీల్లో నష్టపోతున్నాం..

సేవింగ్స్ ఖాతాలపై ఎస్‌బిఐ ఛైర్మన్ రజనీశ్ కుమార్ గత నెలలో స్పందిస్తూ.. వీటి లావాదేవీల నిర్వహణ వ్యయం అధికంగా ఉంటుందని అన్నారు. ఎస్‌బిఐ కస్టమర్ తన డెబిట్ కార్డును ఇతర బ్యాంక్ ఎటిఎంలో ఉపయోగించినప్పుడు, ఎస్‌బిఐ ఆ బ్యాంక్‌కు రూ.17 చెల్లించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ఇలా ఏటా రూ.1500 కోట్ల మేర ఇతర బ్యాంకులకు చెల్లించాల్సి వస్తోందని, ఈ ఖర్చులను ఏదో రూపంలో రికవర్ చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

ఎస్‌బిఐ పెనాల్టీ చార్జీల సవరణ వివరాలు

మెట్రో, అర్బన్ శాఖలు (మినిమమ్ బ్యాలెన్స్ రూ.3000) కనీస నిల్వలో	ప్రస్తుత జరిమానా (నెలకు రూ.లలో)	తగ్గించిన జరిమానా (నెలకు రూ.లలో)
50 శాతం కంటే తగ్గితే..	30	10
50 నుంచి 75 శాతం వరకు	40	12
75 శాతానికి పైగా..	50	15
సెమీ అర్బన్ (రూ.2000)		
50 శాతం కంటే తగ్గితే..	20	7.50
50 నుంచి 75 శాతం వరకు	30	10
75 శాతానికి పైగా..	40	12
గ్రామీణ శాఖలు (రూ.1000)		
50 శాతం కంటే తగ్గితే..	20	5
50 నుంచి 75 శాతం వరకు	30	7.50
75 శాతానికి పైగా..	40	10

పెనాల్టీ చార్జీలపై జిఎస్‌టి అదనం

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్

హైదరాబాద్	65.00	విజయవాడ	66.00
కరీంనగర్	65.00	గుంటూరు	66.00
వరంగల్	65.00	ఒంగోలు	68.00
మహబూబ్‌నగర్	65.00	చిత్తూరు	64.00
కర్నూలు	65.00	నెల్లూరు	64.00
విశాఖపట్నం	72.00	అనంతపురం	62.00
గోదావరి	66.00		

రిటైల్ (ఒక గుడ్డు) ధర రూ. 3.90 — నెక్ (100 గుడ్లు)

హైదరాబాద్	330.00	చిత్తూరు	362.00
వరంగల్	332.00	చెన్నై	370.00
విజయవాడ	322.00	నమక్కల్	360.00
గోదావరి	322.00	బెంగళూరు	365.00
విశాఖపట్నం	332.00	ముంబై	370.00

బులియన్

బంగారం (10 గ్రాములు)	హైదరాబాద్	విజయవాడ	విశాఖపట్నం	ప్రొద్దుటూరు	చెన్నై
24 క్యారెట్లు	31,320	31,300	31,350	31,300	30,420
క్రితం ముగింపు	31,420	---	31,320	31,330	30,460
22 క్యారెట్లు	29,000	29,000	28,840	29,010	28,970
క్రితం ముగింపు	29,090	---	28,810	29,030	29,010
వెండి (కిలో)	39,400	39,800	39,600	39,500	41,400
క్రితం ముగింపు	39,600	---	39,200	39,600	41,400

డిఐఎఎల్‌కు పర్యావరణ అవార్డులు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్) : పర్యావరణ పరిరక్షణకు పాటుపడినందుకు గాను ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయం లిమిటెడ్ (డిఐఎఎల్) రెండు ప్రతిష్ఠాత్మకమైన అవార్డులను గెలుచుకుందని జిఎంఆర్ గ్రూప్ తెలిపింది. ఎసిఐ-ఆసియా-పసిఫిక్ గ్రీన్ ఎయిర్‌పోర్ట్స్ రికగ్నిషన్ 2018 కింద పౌర విమానయాన శాఖ, ఫిక్కీ నిర్వహించిన వింగ్స్ ఇండియాలో ఈ అవార్డును అందుకున్నట్లు డిఐఎఎల్ తెలిపింది. కార్బన్ న్యూట్రాలిటీ, గ్రీన్ బిల్డింగ్ ప్రోగ్రామ్, ఎనర్జీ, వాటర్ మేనేజ్‌మెంట్, పునరుత్పాదక ఇంధన వినియోగం వంటి వాటిపై డిఐఎఎల్ ప్రత్యేకంగా దృష్టి పెడుతూ వస్తోంది.

ఆంధ్రప్రదేశ్‌లో వికాట్ గ్రూప్ సిమెంట్ ప్లాంట్

» రూ.510 కోట్ల పెట్టుబడి

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్) : ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం వద్ద 510 కోట్ల రూపాయల పెట్టుబడితో సిమెంట్ గ్రైండింగ్ యూనిట్ నెలకొల్పుతున్నట్లు ఫ్రెంచ్ సిమెంట్ దిగ్గజం వికాట్ గ్రూప్ వెల్లడించింది. కలబుర్గి సిమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో కార్యకలాపాలు సాగిస్తున్న వికాట్ గ్రూప్ ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు (ఎపిఇడిబి)తో అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. ఇటీవల ఢిల్లీలో జరిగిన ఇండో-ఫ్రెంచ్ ఎకనామిక్ పార్ట్‌నర్‌షిప్ సమావేశంలో ఈ అవగాహనా ఒప్పందం సంతకాలు చేసుకున్నట్లు కంపెనీ తెలిపింది. భారతీయ భాగస్వామి వికాట్ సాగర్ సిమెంట్ ప్రైవేట్ లిమిటెడ్‌తో 2008లో వికాట్ గ్రూప్ భారత మార్కెట్లోకి అడుగుపెట్టింది. 2014లో ఈ జాయింట్ వెంచర్ నుంచి సాగర్ సిమెంట్ తప్పుకోవటంతో వికాట్‌కు వంద శాతం యాజమాన్య హక్కులు లభించాయి. దీంతో కంపెనీ పేరును కలబుర్గి సిమెంట్ ప్రైవేట్ లిమిటెడ్‌గా మార్చింది.

ప్రస్తుతం కర్ణాటకలోని కలబుర్గి వద్ద కంపెనీ ఏటా 27.5 లక్షల టన్నుల సామర్థ్యం గల సిమెంట్ ప్లాంట్‌ను నిర్వహిస్తోంది. కాగా భారత్‌లో 1,735 కోట్ల రూపాయల వరకు పెట్టుబడులు పెట్టాలని చూస్తున్నట్లు వికాట్ గ్రూప్ తెలిపింది.

10500 వద్ద నిరోధం

టెక్ వ్యూ

నిఫ్టీ సానుకూలంగా ప్రారంభమై అప్‌ట్రెండ్‌ను కనబరిచి తదుపరి నిరోధ స్థాయిలైన 10500 చేరువకు వెళ్లింది. అనంతరం గరిష్ఠ స్థాయిల వద్ద ఇంట్రాడేలో స్వల్ప రియాక్షన్‌ను చవిచూసి సుదీర్ఘ కన్సాలిడేషన్ ట్రెండ్ కనబరిచింది. టెక్నికల్‌గా మార్కెట్ ఇంకా మైనర్ రిలీఫ్ ర్యాలీలో ఉంది. పూర్తి స్థాయి ర్యాలీలోకి అడుగుపెట్టలేదు. ప్రస్తుతం స్వల్పకాలిక ట్రెండ్ నిర్ణాయక స్థాయిలకు చేరువలో ఉంది. ఇది కీలక స్థాయి. 20 రోజుల చలన సగటు వద్ద పరీక్షను ఎదుర్కొంటోంది.

బుధవారం స్థాయిలివే...

నిరోధం : 10500 **మద్దతు :** 10380

- రికవరీ కనబరిస్తే 10500 వద్ద పరీక్షను ఎదుర్కొంటుంది.
- అప్‌ట్రెండ్ కనబరచాలంటే ఈ స్థాయిలకు ఎగువన పటిష్ఠంగా ముగియాల్సి ఉంటుంది.
- ఒకవేళ మైనర్ ఇంట్రాడే మద్దతు స్థాయిలైన 10380 దిగువకు చేరితే బలహీనతను సూచిస్తుంది.

■ వి.సుందర్ రాజా

మిడ్ సెషన్ నిస్తేజం

ఆస్ట్రో వ్యూ

తిథి: ఫాల్గుణ కృష్ణ ద్వాదశి
నక్షత్రం: శ్రావణ / ధనిష్ఠ

పునర్వసు, విశాఖ, పూర్వాభద్ర నక్షత్ర జాతకులు, కుంభ, మిథున రాశులవారు అప్రమత్తంగా ఉండాలి.

నిఫ్టీ : 10426.85 (+5.45)

ట్రెండ్ మార్పు వేళలు : మధ్యాహ్నం 3.05

ధోరణి : గ్రహగతులను బట్టి నిలకడగా ప్రారంభమై 10.30 వరకు అదే ధోరణిలో ట్రేడవుతూ ఆ తర్వాత 12,45 గంటల వరకు ఓ మోస్తరుగా సాగుతుంది. తిరిగి 2,55 వరకు నిస్తేజంగా ఉంటూ 3.05 తర్వాత బెటర్ మారి ట్రేడయ్యే అవకాశం ఉంది.

ట్రేడింగ్ వ్యూహం...

నిఫ్టీ ఫ్యూచర్స్ 12.45 సమయానికి ప్రారంభ స్థాయి/సగటు (ఎటిపి) కన్నా దిగువన ట్రేడవుతుంటే తగు స్టాప్‌లాస్‌తో షార్ట్ పొజిషన్లు తీసుకుని 2.45 సమయానికి క్లోజ్ చేసుకోవాలి. 3.05 తర్వాత ఎటిపి కన్నా ఎగువకు వస్తే లాంగ్ పొజిషన్లు తీసుకుని ముగింపులో క్లోజ్ చేసుకోవాలి.

నిరోధం: 10465, 10500
మద్దతు స్థాయిలు: 10385, 10350

ఇంట్రాడే ట్రేడింగ్‌కు ప్రారంభ స్థాయి కీలకం. అంత కన్నా దిగువన మాత్రమే షార్ట్ పొజిషన్లు శ్రేయస్కరం.

గమనిక : ఇది పూర్తిగా ఆస్ట్రోటెక్నికల్ అంశాల ఆధారంగా ఇచ్చిన సూచన. మార్కెట్ వాస్తవిక కదలికల ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలి.

■ డా.భువనగిరి అమరనాథశాస్త్రి
www.thefinancialastrologer.blogspot.in

బిఎస్ఇలో తెలుగు రాష్ట్రాల కంపెనీల షేర్లు

ACI INFOCOM 3.75(3.94)100
ADITYA SPIN. 8.66(8.25)140
AGRO TECH FO 625.25(625.95)3808
AISHWARYA TE 5.94(5.66)3495
ALPHAGEO (I) 768.35(748.55)3235
ALU FLUORIDE 107.85(107.7)7658
AMAR RAJA BA 801.1(812.95)34998
ANDHRA BANK 39.45(35.85)2888369
ANDHRA CEMEN 9.93(9.7)55786
ANDHRA PETRO 56.95(58.9)105540
ANJANI PORTL 183.85(178)6217
ASTRA MICRO 86.1(86.25)460873
AUROB.PHARMA 581.6(582)181687
AVANTEL LTD 573.35(546.6)12239
AVANTI FEEDS 2450.4(2281.7)33633
B.N.RATHI SE 39.65(39.55)23976
BALAJI AMINE 582.55(572.5)11650
BAMBINO AGRO 234.35(225.05)481
BARTRONICSIN 11.83(12.03)10279
BHAGIRA.CHEM 283.3(282)110
BHAGYA INL 49.6(45.3)74198
BHARATFIN 1058.1(1062.85)81746
BNR UDYOG 31.75(30.7)228
CAMBRIDGE 72.25(72.7)338
CAT TECHN. .99(1.04)701
CCHHL 13.53(13.43)15436
CCL PRODUCTS 292(287.6)1973
CELESTIAL 14.65(14.55)27128
CIL SECURITS 26.85(26.9)5579
COROM INTER 504.5(506.65)5880
CUBEX TUBING 23.75(22.7)3851
CYBERMATE 3.08(3.03)35983
CYIENT 625.3(624.5)6080
DANLAW TECH. 73.6(73.7)967
DECAN CEMENT 547.95(539)715
DHAN ROTO SP 48.9(47.5)4597
DIAMONPOWER 12.39(11.73)56996
DIVI'S LAB. 1035.45(1010.7)32056
DIVYA.GRANIT 94(94.95)1538
DQ ENT 13(13.05)5521
DR.REDDY'S 2181.4(2147.1)30519
EMPEE SUGARS 3.48(3.55)22927
EVEREST ORG. 138.95(137)268
FACOR ALLOYS 2.8(2.82)123826
FIRSTOBJ 15.05(15.2)25484
GATI LTD. 102.7(101.15)55421
GAYATRI BIO 7.18(7.52)16889
GAYATRI PROJ 205.95(206.2)4861
GENNEX LAB 3.96(3.91)75891
GMR INFRASTR 17.6(17.4)1892651
GODAVARI DRU 32.4(32.55)612
GOLDST INFRA 196.55(196.35)17880
GOLDSTONE EN 13.7(13.36)3150
GRANULES (I) 109.95(108.6)163072
GVK POWERINF 16.1(15.35)662025
HBL P SYS 49.25(48.25)141670
HERITGFOOD 701.95(694)630
HIND.FLUROCA 9.7(9.54)36
I.C.S.A. IND 3.22(3.25)6785
IKF TECHNO .61(.61)82818
INCAP LTD. 84.5(80.5)718
IPAPPM 301.2(297.8)19241
IVRCL LTD 3.82(3.76)331443
KAKATIYA CEM 269.95(264.05)4705
KALLAM SPG. 31.75(31.3)43866
KAVERI SEED 486.1(483.15)27495
KCP LTD 117.15(115.9)19104
KERNEX MICRO 37.5(37.25)4005
KNR CONST 295.55(294.35)6833
KREBS BIOCHM 197.4(204.15)971
LANCO INFRA 1.06(1.01)1984069
LOKESH MACH 58(58.25)38590
LOTUS CHOC 49(49.95)3803
MADHUCON PRJ 24.65(24.05)13041
MOLD-TEK TEC 53.75(53.85)1245
MOSCHIP SEMI 31.4(31.15)81536
MSR INDIA 48.15(49.7)3832
N C L IND. 229.1(222.6)5490
NACLIND 42.75(41.15)14708
NATCO PHARM 743.7(729.55)28708
NCC 124.8(122.8)506960
NEHA INTER. 6.21(6.57)22706
NETTLINX LTD 74.1(75.15)6081
NEULAND LAB. 700(704.6)476
NIHAR INFO 13.5(12.86)410
NILE LTD. 705.65(699.1)4187
NTL 3.52(3.7)2548
OIL COUNTRY 38.1(37.05)12558
PADMALAYA TE 3.43(3.61)19308
PALRED 76.7(76.8)3952
PANYAM CEMEN 44.2(42.45)13857
PENNAR STEEL 55.9(55.8)67404
PFL INFOTECH 7.96(8.37)5835
PHYTOCHEM I. 62.8(61.85)1295
PITTI LAMIN. 86.1(86.1)12926
POKARNA LTD 196.8(193.15)1541
PRAJAY ENGS. 12.62(12.51)8622
PREMIER EXPL 365.55(364.5)891
PRISM CEMENT 117.8(116.4)302208
RAIN 394.1(392.45)375145
RAJ PACKAGIN 42.9(41.3)21953
REG.CERAMIC 5.36(5.64)3401
RESTILE CER. 6.77(7.15)8475
SAGAR CEM. 911.5(934.55)1802
SAMKRG PIST. 293.45(291.1)2850
SAMPRE NUTRI 53.9(54.95)1245
SANGHI IND. 124.9(118.4)87413
SATVAH.ISPAT 19.4(20.1)23715
SAVEN TECHNO 26.1(26.8)18267
SMPL 1.22(1.27)88813
SMS PHARMACE 77.45(77.4)9998
SREE RAYALA 158(150.5)1092
STEEL EXCH 25.85(24.7)16802
SUJANA INDUS .75(.77)129401
SURANATP 4.96(4.95)8686
SURYACHAKRA .9(.94)94889
SURYAMBA SP 72(70.45)300
SURYLAK.COTT 70.9(72.05)19047
SUVEN LIFE S 179(178.7)35153
TAJ GVK HOTL 156.05(154.8)1894
TANLA 33.15(33.15)129450
TRANSCORP IN 33.9(32.85)1796
TRANSGENE BI 2.34(2.25)34716
TRANSPORT CO 260.45(256.4)6594
USHER AGRO 5.25(5.21)3505
VICEROY HOTE 14.15(13.95)10590
VIJAY TEXTIL 44.7(43.1)4097
VIMTA LABS 194.65(199.45)2058
VIRAT CRANE 60.2(58.85)9985
VIRINCHI 107.8(101.65)114662
VISAKA IND. 688.3(663.15)9678
VISTA PHARMA 42.8(42.5)86710
VIVIMED LABS 76.85(75.45)160694
VST INDUS. 2822.1(2946.75)421
WATERBASE 284.4(258.55)189595
XLENERGY 2.38(2.5)14064
YBRANTDIGI 5.1(5.04)122434
ZEN TECH 134.6(133)50067
ZENOTECH 41.45(39.55)25391

ఎన్ఎస్ఇ-500

షేర్ల ప్రస్తుత, క్రితం ముగింపు ధరలు, వాణిజ్య పరిమాణం వరుసగా

AARTIDRUGS 542.1(533)25343
AARTIIND 1193.9(1156.55)112367
ABAN 163.3(157.55)1695575
ABB 1410.8(1433.6)38286
ABFRL 150.25(145.05)284390
ABGSHIP 9.35(9.25)22355
ACC 1575.35(1559.9)441704
ADANIENT 159.75(162.25)15160439
ADANIPORTS 385.2(386.6)2175696
ADANIPOWER 26.7(26.35)11166266
ADANITRANS 184.4(185.3)750055
AEGISCHEM 238.25(242.95)149404
AHLUCONT 381.2(373.25)23622
AIAENG 1447.9(1442.95)8448
AJANTPHARM 1384.95(1353.2)132665
AKZOINDIA 1851.85(1830.45)30602
ALBK 47.95(45.4)11059413
ALLCARGO 160.3(155.8)294501
ALOKTEXT 3.15(3)5001844
AMARAJABAT 801.95(813.55)582103
AMBUJACEM 238.8(240.85)1942169
AMTEKAUTO 26(26.05)1848090
ANANTRAJ 52.35(51)1436822
ANDHRABANK 39.5(35.95)39493440
APARINDS 756.75(753.8)22388
APLLTD 542.2(543.25)7861
APOLLOHOSP 1095.9(1129.65)386569
APOLLOTYRE 264.55(262.15)1798681
ARVIND 399.75(402.45)3048982
ASHIANA 161.1(155.7)65936
ASHOKA 230.05(226.7)604708
ASHOKLEY 149.9(145.4)24601040
ASIANPAINT 1140.3(1131.5)711550
ASTRAL 871.75(864.35)26058
ASTRAZEN 969.95(975.95)1474
ATUL 2629.8(2694.05)2427
AUROPHARMA 581.65(582.85)2285767
AVANTIFEED 2450.5(2283.55)305626
AXISBANK 531.5(519.2)7846232
BAJAJ-AUTO 2971.75(2957.75)287288
BAJAJCORP 466.05(466.2)67727
BAJAJELEC 611.7(576.55)1321940
BAJAJFINSV 5098.4(5040.05)92570
BAJAJHIND 10.1(10.05)2640608
BAJAJHLDNG 2706.3(2745.35)8989
BALKRISIND 1049.7(1042.55)255010
BALLARPUR 13.05(12.85)1630197
BALMLAWRIE 224.15(225.9)54085
BALRAMCHIN 90.25(86.9)5805539
BANKBARODA 141.55(132.1)31216963
BANKINDIA 102.15(95.1)68002667
BASF 2040.65(2083.9)8700
BATAINDIA 715.35(710.9)566988
BBTC 1346.75(1349.9)130101
BEML 1106.6(1122.55)878793
BERGEPAINT 246.8(245.9)382305
BFUTILITIE 408.45(402.95)614329
BGRENERGY 109.05(105.6)71085
BHARATFIN 1056.6(1066.9)692305
BHARATFORG 737.75(735.6)1032311
BHARTIARTL 426.3(421.55)5148679
BHEL 86.9(86.95)8051617
BHUSANSTL 42.3(42.25)3647660
BIOCON 603.8(595.25)3084553
BIRLACORPN 781.5(802)38037
BLISSGVS 183.65(183.3)65708
BLUEDART 4182.45(4179.65)8582
BLUESTARCO 792.2(789.95)94395
BOMDYEING 244.8(241.45)2955526
BOSCHLTD 18487.9(18247.45)8229
BPCL 466.65(446.75)4170537
BRFL 49.15(46.85)326235
BRIGADE 275.2(273.5)30237
BRITANNIA 4869.95(4866.8)109033
CADILAHC 390.45(389.3)899152
CANBK 252(238.6)23787685
CAPF 649.25(643.15)843270
CARERATING 1345.35(1345.15)47185
CASTEXTECH 4.25(4.45)4258650
CASTROLIND 205.75(207)1822015
CCL 291.85(288.4)36177
CEATLTD 1598.2(1552.45)606838
CENTRALBK 73.45(74.6)1612005
CENTURYPLY 326.45(322.7)166412
CENTURYTEX 1214.6(1186.25)813347
CERA 3204.5(3183.65)6080
CESC 982.6(968.75)422082
CHAMBLFERT 161.1(158.7)501901
CHENNPETRO 367.75(347.05)1074778
CHOLAFIN 1446.15(1445.5)138429
CIPLA 578.75(580.65)801792
CLNINDIA 552.75(550.85)9631
COALINDIA 294.85(297.65)6306692
COLPAL 1044.9(1043.95)178164
CONCOR 1241.4(1238.25)190308
COROMANDEL 504(506)114688
CORPBANK 29.75(29)1125542
COX&KINGS 250.1(250.6)96593
CRISIL 1954.1(1952.7)17083
CUB 184.25(181.7)1924267
CUMMINSIND 773.75(776.2)257696
CYIENT 628.2(626.8)41469
DABUR 325.15(327.75)2618470
DALMIABHA 2869.35(2843.1)194967
DBCORP 326.05(322.85)22975
DBREALTY 55.5(53.85)730598
DCBBANK 163.45(161.2)1792853
DCMSHRIRAM 495.65(484.7)116810
DEEPAKFERT 336.9(323.35)225763
DELTACORP 314.15(319.9)2090397
DEN 93.1(94.15)294401
DENABANK 19.4(18.4)2762322
DHANUKA 588.65(582.6)13433
DHFL 516.15(513.9)5171004
DISHTV 66.6(65.8)1882238
DIVISLAB 1035.45(1013.8)839762
DLF 219.9(217.7)6433609
DREDGECORP 664.7(665.85)155196
DRREDDY 2181.5(2148.4)519269
DYNAMATECH 1801.4(1739)3646
ECLERX 1337.9(1355.95)14378
EDELWEISS 272.1(264.95)1173281
EICHERMOT 28849.35(28316.9)41271
EIDPARRY 300.05(298.95)74313
EIHOTEL 169.25(168.7)87317
ELECTCAST 28.45(27.85)369616
ELGIEQUIP 283.1(280.55)27107
EMAMILTD 1063.15(1061.55)93156
ENGINERSIN 167.1(163.45)2020407
EROSMEDIA 179.9(173.55)759895
ESCORTS 854.4(857.55)626822
ESSDEE 50.65(52.1)19360
ESSELPACK 252.95(253.05)13871
EVEREADY 366.15(354.8)153017
EXIDEIND 214.5(213.1)1344277
FCONSUMER 60.1(50.3)32190550
FDC 281.8(284.8)104430
FEDERALBNK 96.35(94.45)13541557
FINCABLES 709.55(707.85)121027
FINPIPE 656.65(644.4)45823
FLFL 389.65(387.15)80728
FORTIS 152.55(149.3)10381464
FSL 49.65(49.35)5050130
GAIL 455.95(446.45)2779069
GATI 102.9(101.65)722400
GDL 213.65(208.1)71918
GEPIL 830.05(846.8)7089
GESHIP 359.05(355.05)32677
GET&D 386.8(390.4)22984
GILLETTE 6608.25(6599.65)3078
GLAXO 2269.3(2256.15)9145
GLENMARK 538.15(536.65)501265
GLOBOFFS 26.8(26.35)147484
GMDCLTD 128.5(128.35)198398
GMRINFRA 17.55(17.45)26497276
GODFRYPHLP 873.25(833.65)155122
GODREJCP 1092.45(1078.6)288849
GODREJIND 547.55(538.55)369094
GODREJPROP 763.4(736.2)157756
GPPL 140.05(143.2)304938
GRANULES 109.9(108.5)1648683
GREAVESCOT 119(119.4)460160
GREENPLY 326(323.6)36844
GRINDWELL 506.8(505.15)65145
GRUH 556.5(553.35)308068
GSFC 123.9(122.25)1486987
GSKCONS 6625.45(6836.65)13360
GSPL 195.8(195.4)385439
GUJFLUORO 782.9(776.35)32403
GUJGASLTD 849.7(853.35)11500
GULFOILLUB 946.35(924.35)22765
GVKPIL 16.1(15.35)1876513
HATHWAY 33.35(33.5)653591
HAVELLS 514.3(505.2)1185899
HCC 31.65(31.3)6028133
HCL-INSYS 54.65(54.1)2828807
HCLTECH 957(967.65)1256754
HDFC 1868.5(1858.05)3264920
HDFCBANK 1860.25(1867.25)1281050
HDIL 44.1(41.4)22420865
HEIDELBERG 151.4(149.95)243510
HEROMOTOCO 3701.2(3694.5)233650
HEXAWARE 384.3(375.15)1335230
HFCL 27.6(27.05)7317714
HIMATSEIDE 346.65(331.6)30133
HINDALCO 226.15(227.65)9990633
HINDCOPPER 65.85(64.75)2108466
HINDPETRO 382.95(366.75)6020643
HINDUNILVR 1320.55(1324.2)1067772
HINDZINC 319(318.85)2762603
HMT 29.55(29.95)1342
HMVL 231.35(229.1)17439
HONAUT 15876.15(15891.95)594
HOTELEELA 18.05(17.5)599637
HSIL 411.45(405.1)41267
HTMEDIA 86.65(86)172935
IBREALEST 207.5(203.7)7802612
IBULHSGFIN 1231.8(1210.45)1461671
ICICIBANK 304.35(300.65)15966647
ICRA 3705.85(3755.5)10819
IDBI 67.25(64.85)76856000
IDEA 80.65(78.5)15257207
IDFC 51.3(50.15)6765039
IFBIND 1362.15(1331.4)4952
IFCI 21.75(20.95)23240585
IGARASHI 798.3(795.3)188808
IIFL 853.55(847.9)1528061
IL&FSTRANS 66.85(66.9)220515
INDHOTEL 130(128.7)1397514
INDIACEM 150.5(149.55)3182654
INDIANB 293.55(283.65)4988144
INDOCO 258.2(240.85)688053
INDUSINDBK 1729.5(1735.3)797998
INEOSSTYRO 892.05(894.85)1169
INFRATEL 349(339.5)2491061
INFY 1183.8(1185.75)4290526
INGERRAND 713.1(713.35)2665
INOXLEISUR 264.45(262.65)24556
INOXWIND 121.7(119.95)234649
INTELLECT 178.45(178.05)250938
IOB 18.2(18)3046269
IOC 407.85(400.65)18612673
IPAPPM 300.25(296.75)62659
IPCALAB 676.85(683.8)299501
IRB 215.85(216.4)1982119
ITC 269.45(270.1)8326884
J&KBANK 62(60.5)492691
JAGRAN 164.15(162.65)60835
JAICORPLTD 131.2(128.85)2019038
JBCHEPHARM 302.75(301.55)34789
JBFIND 122.15(135.8)524145
JCHAC 2499.85(2497.05)12369
JETAIRWAYS 699.3(689)2913967
JINDALPOLY 344.6(339.35)58655
JINDALSTEL 229.9(230.4)9704491
JISLJALEQS 110.3(107.85)9589722
JKCEMENT 991.45(1005.85)55724
JKIL 300.1(295.6)88749
JKLAKSHMI 425.4(422.6)133916
JKTYRE 155.35(153.75)875922
JMFINANCIL 138.35(130.75)1006301
JPASSOCIAT 14.95(14.6)64049726
JPINFRATEC 9.75(9.6)5581448
JPPOWER 6.8(6.15)22411735
JSWENERGY 79.85(77.5)2533986
JSWHL 1672(1665.05)20801
JUBILANT 827.95(804.25)746452
JUBLFOOD 2060.1(2084.05)524075
JUSTDIAL 439.65(428.55)2444900
JYOTHYLAB 356.95(353.5)24336
KALPATPOWR 462.7(459.85)40642
KANSAINER 504.8(494.9)181791
KEC 394.7(389)484716
KESORAMIND 117.75(115.2)388108
KIRLOSENG 362.7(363.5)19674
KITEX 251.55(251.65)52556
KOLTEPATIL 327.75(324.35)141725
KOTAKBANK 1083.9(1100.6)1380164
KPIT 219.9(217.5)1544206
KRBL 462.9(469.15)263803
KSCL 486.35(482.45)392718
KSK 9.9(9.45)1599460
KTKBANK 120.25(115.9)5073901
KWALITY 95.55(89.75)3938599
L&TFH 164.6(162.5)3538125
LAKSHVILAS 102.6(101)1045839
LAOPALA 649.5(650.25)25135
LAXMIMACH 6453.25(6424.85)4652
LICHSGFIN 513.05(492.55)2631177
LITL 1.05(1)5061819
LT 1302.75(1310.05)1915199
LUPIN 780.6(769.8)881387
M&M 733(737.1)1823994
M&MFIN 426.05(414.9)3100131
MAGMA 162.1(157.65)48977
MAHINDCIE 225(225.7)221207
MAHLIFE 445.05(445.9)15459
MANAPPURAM 105.15(104.35)3986023
MANPASAND 385.75(380.1)181124
MARICO 309.55(309.45)1099876
MARKSANS 35.75(35.25)2312740
MARUTI 8756.05(8810.3)521943
MAYURUNIQ 508.85(513.4)19101
MCDOWELL-N 3081.4(3134.1)440492
MCLEODRUSS 151.1(152.75)236239
MERCK 1503.2(1516.45)5246
MHRIL 296.85(295.8)36552
MINDACORP 186.55(180.3)251211
MINDTREE 800.85(815.15)1627811
MMTC 51.6(48.15)2461587
MOIL 204.3(205.3)324615
MONSANTO 2589.95(2591.25)9993
MOTHERSUMI 318.8(319.2)3049023
MOTILALOFS 1161.3(1135.2)82571
MPHASIS 849.8(856.85)210714
MRF 71717.3(71094.2)4148
MRPL 119.6(116.45)972706
MTNL 20.05(19.95)1679494
MUTHOOTFIN 398.05(378.15)952319
NATCOPHARM 744.7(730.05)371696
NATIONALUM 63.9(63.85)2993835
NAUKRI 1250.75(1228.5)9091
NAVKARCORP 158.7(158.75)145072
NCC 125.1(123.15)5778600
NETWORK18 55.15(53.8)2497661
NHPC 27(26.65)4271473
NIITTECH 903.55(910.6)1223149
NITINFIRE 5.15(5)247369
NLCINDIA 96.45(96.95)260024
NMDC 124.2(123.75)2637163
NTPC 169.4(171.15)3126930
OBEROIRLTY 556.95(532)1111325
OFSS 3932.1(3934.35)6765
OIL 327.2(326.7)416802
OMAXE 226.65(227.25)199050
ONGC 183.6(183.85)2457755
ORIENTBANK 95.5(89.35)16185763
ORIENTCEM 145.6(145.6)44041
ORISSAMINE 1633.15(1623.75)2380
PAGEIND 21901.9(21626.75)14801
PARSVNATH 15.7(15.8)376924
PCJEWELLER 365.1(338.5)11878717
PEL 2481.9(2415.55)220810
PERSISTENT 849.95(826.5)508220
PETRONET 239.35(231)6727675
PFC 89.85(88.25)12792730
PFIZER 2185.45(2200.05)9613
PFS 26.75(26.2)1306757
PGHH 9435.6(9402.45)1100
PHOENIXLTD 675.1(680.15)243997
PIDILITIND 899.85(890.25)394375
PIIND 866.15(862.7)44984
PNB 97.95(94.6)86099105
POLARIS 472.25(471.95)22627
POWERGRID 195.05(195)5951992
PRAJIND 78.35(77.55)795314
PRESTIGE 296.25(303.8)410590
PRISMCEM 117.85(116.5)721673
PTC 94.65(92.05)2065257
PUNJLLOYD 17.8(17.45)1051370
PURVA 145.1(140.05)495235
PVR 1322.6(1324.3)101729
RADICO 334.75(332.9)1053258
RAIN 394.65(393.3)3216525
RAJESHEXPO 797.25(805.4)77969
RALLIS 236.2(231.75)188920
RAMCOCEM 737.15(736.65)145199
RAMCOSYS 417.2(423.95)23028
RATNAMANI 887.05(890.5)7593
RAYMOND 926.4(923.45)476174
RCF 74.9(73.25)2227706
RCOM 23.35(23)80956215
RECLTD 130.25(126.45)4526082
REDINGTON 142.9(141.95)201638
RELAXO 623.75(618.35)16937
RELCAPITAL 438.55(432.55)5564942
RELIANCE 931.85(930.3)5096825
RELINFRA 451.65(430.75)4174719
RENUKA 15.45(15.45)1417597
REPCOHOME 568.95(561.45)167853
RIIL 435.6(429.15)447894
RKFORGE 751.45(751.15)131551
RNAVAL 35.95(35.1)7259328
ROLTA 63(63.25)915852
RPOWER 39.35(39.15)5920433
RTNPOWER 5.8(5.6)4129914
RUCHISOYA 16.85(16.8)448238
SADBHAV 381.5(383.75)255159
SADBHIN 132.65(129.85)1084090
SAIL 72.6(72.35)13828988
SANOFI 5229.25(5079.4)6375
SBIN 254.7(252.85)37647221
SCHAEFFLER 5621(5293.45)10180
SCHNEIDER 115.25(109.2)681612
SCI 64.3(63.4)776236
SHARDACROP 382.05(376.05)99528
SHILPAMED 446.7(447)29576
SHK 268.85(272.2)40814
SHOPERSTOP 538.55(538.95)59478
SHREECEM 16795.55(16151.5)17535
SHRIRAMCIT 2005(2019.35)124020
SIEMENS 1118.95(1106.85)143431
SIMPLEXINF 533.6(544.3)15273
SINTEX 18.25(18.4)3631907
SITINET 14.9(14.65)541514
SJVN 35.45(34.9)1697875
SKFINDIA 1729.7(1726.1)9562
SMLISUZU 766(763.15)12109
SNOWMAN 48.2(48.25)645351
SOBHA 543.6(548.35)231904
SOMANYCERA 669.4(655.5)66930
SONATSOFTW 309.1(314.75)318749
SOUTHBANK 25.1(24.7)8487226
SPARC 411.25(408.85)196832
SREINFRA 82.25(81.65)2487582
SRF 1866.45(1868.95)90378
SRTRANSFIN 1356.5(1343.7)1017247
STAR 676.5(667.95)234061
STCINDIA 142.15(140.35)49719
SUNDARMFIN 1646.85(1659.05)38459
SUNDRMFAST 611(579.05)659220
SUNPHARMA 523.3(512.65)4795084
SUNTV 900.25(893)1310159
SUPREMEIND 1196(1185.85)13731
SUVEN 179.55(178.15)154454
SUZLON 11.55(11.35)30407378
SWANENERGY 191.1(181.55)603101
SYMPHONY 1796.45(1799.95)13904
SYNDIBANK 57.75(54.35)12154551
SYNGENE 567.2(578.1)105646
TAKE 172.3(170.7)274838
TATACHEM 691.25(689.55)667251
TATACOFFEE 122.4(121.55)387889
TATACOMM 634.05(625.6)227934
TATAELXSI 1010.7(1013.55)267919
TATAGLOBAL 278.2(276.05)3095190
TATAMOTORS 353.15(352.6)6184241
TATAMTRDVR 197.1(197.65)2019386
TATAPOWER 81.35(80.85)5000216
TATASPONGE 1001.5(984.25)188933
TATASTEEL 628.85(622.9)10490405
TBZ 99.55(96.75)925836
TCS 2886.8(3052.15)44033577
TECHM 619.15(619.55)2306960
TECHNO 350.9(357.35)9081
TEXRAIL 89.15(88.85)492392
THERMAX 1159.5(1164.3)7550
THOMASCOOK 262(261.55)328908
TIDEWATER 6311.8(6256.75)1018
TIMKEN 757(747.05)19254
TITAN 851.95(829.1)2754435
TNPL 373.9(364.5)165370
TORNTPHARM 1305.5(1311.85)110900
TORNTPOWER 254.65(254.05)604191
TREEHOUSE 9.9(9.95)260547
TRIDENT 68.1(67.35)347318
TRITURBINE 110.15(112.2)52049
TTKPRESTIG 6630.1(6661.4)3484
TTML 5.85(5.6)605107
TV18BRDCST 63.8(63.8)8120319
TVSMOTOR 641.6(650.1)588964
TVSSRICHAK 3432.3(3459.1)7828
TVTODAY 455.65(451.8)36910
UBL 1020.85(1033.2)206353
UCOBANK 23.8(23.2)2285443
UFLEX 349.35(332.05)347608
ULTRACEMCO 4170(4176)138444
UNICHEMLAB 340.35(335)99685
UNIONBANK 97.5(91.15)24571377
UNITECH 6.1(6.05)22367959
UPL 722.8(717.95)1452302
VAIBHAVGBL 694.6(691.3)17274
VAKRANGEE 215.65(205.4)7259124
VEDL 321.05(317.4)17819886
VIDEOIND 14.7(14)3396533
VIJAYABANK 55.25(53.6)1811229
VINATIORGA 789.85(782.05)10744
VIPIND 328.4(321.75)305314
VOLTAS 639.75(638.85)1700031
VRLLOG 402.9(397.75)83336
VSTIND 2814.85(2941.2)5395
VTL 1320.25(1326.95)13385
WABAG 499.65(502.35)95011
WABCOINDIA 7659.55(7665.3)910
WELCORP 159.2(158.45)335694
WELSPUNIND 62.2(60.75)1157628
WHIRLPOOL 1559.45(1560.9)75111
WIPRO 296.6(290.7)3204842
WOCKPHARMA 773.35(766.6)1105911
WONDERLA 357.95(358.05)32974
ZEEL 579.15(576.25)1279371
ZEELEARN 36.95(37.1)389101
ZENSARTECH 889.2(891)4913
ZYDUSWELL 1248.8(1263.45)8864



పరుల కోసం చేసేదే అసలైన ప్రార్థన



సిద్ధపురుషులు తాము సాధించుకున్న లేదా సహజంగా పొందిన సిద్ధులను తమ కోసం ఎన్నడూ వాడుకోరు. మేఘం తన వద్ద ఉన్న నీటితో దాహం తీర్చుకోదు. ఆవు తన పాలను తాను తాగదు. అలాగే సిద్ధపురుషులు కూడా తమ సంకల్పాలను, సిద్ధులను లోక కళ్యాణం కోసం, లోక శోకాన్ని తొలగించటానికి మాత్రమే వినియోగిస్తారు. శంకర భగవత్పాదులు బాల్యంలో భిక్షాటనకు వెళ్లినపుడు.. ఆయనకు పెట్టడానికి ఉసిరికాయ తప్ప తన వద్ద ఏమీ లేదని ఒక నిరుపేద గృహిణి బాధపడింది. దీంతో కరుణాలయమైన శంకరుల హృదయం ఆర్ద్రమైంది. మనసు సంకల్పించింది. ఆయన అమృత వాక్ప్రవాహం.. సర్వైశ్వర్యదాయినియైన శ్రీమహాలక్ష్మిని అశువుగా స్తుతించింది. శంకరులే అర్థిస్తే అమ్మ కదలదా? కరగదా? కనికరించదా? అదే జరిగింది. కనకధార సాగింది. బీద యిల్లాలి యిల్లు సర్వసంపదాలయమైంది. ఆమె దీనత్వం లయించింది. దివ్యత్వం పల్లవించింది. ఆనందం వెల్లివిరిసింది. ఆనాటి శంకర హృదయగీతికే ఈనాడు ఆరాధనా గీతికగా, జనుల నాల్కలపై నడయాడే దివ్యగానమైంది. శ్రీ మహాలక్ష్మిని ఎట్లా ప్రార్థిస్తే, ఎట్లా అర్థిస్తే ఆ తల్లి అనుగ్రహిస్తుందో పేదరికం నశించి సంపద లభిస్తుందో సూచించే కనకధారాస్తవం దివ్యకవితా మాలికైంది. అదీ పరుల కోసం చేసే సిద్ధపురుషుల గొప్పదనం. పరుల కోసం చేసే ప్రార్థనలో ఉన్న గొప్పదనం. అదే అసలు ప్రార్థన. అదే శుద్ధి. అదే సిద్ధి. ధనమే బలంగా మారిన ఆధునిక ప్రపంచానికి, ఆచార్య స్వామి సందేశం యిదే.

- వి.యస్.ఆర్.మూర్తి, ఆధ్యాత్మిక శాస్త్రవేత్త

Paramjyothi పరంజ్యోతి

ఏపీ కనపడదా?

(మూడో పేజీ తరువాయి)

సుదీర్ఘంగా ప్రసంగించారు. ఆయా అంశాలను గణాంకాలతో సహా వివరిస్తూ... కేంద్రంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వివరాలు ముఖ్యమంత్రి మాటల్లోనే...


ఇదేనా మీ వైఖరి...

బెంగళూరు మెట్రోకు రూ.15వేల కోట్లు, ఆర్థిక రాజధాని ముంబైలో బుల్లెట్ రైలుకు రూ.20వేల కోట్లు ఇచ్చారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో మెట్రో ప్రాజెక్టుకు 10,773 కోట్లు కేటాయించారు. ఆర్థిక మిగులు ఉన్న అన్ని రాష్ట్రాలకు ఒకే బడ్జెట్‌లో అన్ని వేల కోట్లు ఇచ్చారు. కష్టాల్లో ఉన్న ఏపీలో రాజధాని నిర్మాణానికి ఇప్పటిదాకా ఇచ్చింది రూ.1500 కోట్లు! అమరావతి కోసం 40వేల కోట్ల విలువైన భూములిచ్చిన రైతుల పట్ల కేంద్రం వైఖరి ఇదే నా?

విష్ణుకుమార్ రాజూ...
60ఏళ్ల పాటు సంపాదించుకున్న ఆస్తులు పోతే మీరు ఎలా ఫీల్ అవుతారు? ఇప్పుడు రాష్ట్రం కూడా అలాగే బాధపడుతోంది. సెంటిమెంట్‌తో నిధులు ఇవ్వలేమని కేంద్రం అంటోంది! మరి... అదే సెంటిమెంట్ పేరుతో రాష్ట్రాన్ని విభజించారు కదా? కట్టుబట్టలతో వచ్చిన వారికి నిధులు ఇవ్వరా?

ఆర్థిక నేరగాళ్లు ప్రధాని కార్యాలయానికి ఎలా దగ్గరవుతున్నారు? రామ్‌నాథ్ కోవింద్ బిహార్ గవర్నర్‌గా ఉండగానే, నాకంటే ముందే ఆయన రాష్ట్రపతి అభ్యర్థిత్వం గురించి విజయసాయి రెడ్డికి ఎలా తెలిసింది? మోదీపై విశ్వాసముందంటూ... కేంద్రంపై అవిశ్వాసం ఎలా పెడుతున్నారు? ఆహా... ఏం పవర్‌ఫుల్ లాబీయింగ్?

- చంద్రబాబు



బాబు-మోదీ జోడీ చేస్తుందన్నారు

రాజధాని అమరావతి కోసం దేశచరిత్రలోనే లేనట్లుగా 40వేల కోట్ల విలువైన 33వేల ఎకరాలను రైతులు ఇచ్చారు. బాధ్యత కలిగిన ప్రభుత్వాలుగా మనం ఇచ్చేది రూ.1500 కోట్లా? మోదీ అమరావతి శంకుస్థాపనకు వచ్చినప్పుడు.. విభజన చట్టం స్ఫూర్తిని దెబ్బతినకుండా అమలుపరుస్తామన్నారు. 'బాబు-మోదీల జోడీ సంపూర్ణంగా అమలుచేస్తుంది' అని అన్నారు. ప్రధాని ఆలోచించాలి. ప్రపంచానికి తెలుగోడి సత్తా చూపించేలా అమరావతి నిర్మిస్తాం.

ప్రత్యేక హోదా ఐదేళ్లు ఇస్తామని మోదియే చెప్పారు. అది కూడా... నెల్లూరు బిడ్డ వెంకయ్య నాయుడు వల్లే ప్రత్యేక హోదా వచ్చిందనీ అన్నారు. కానీ... ఇవ్వలేదు. హోదాకు బదులుగా ఇస్తామన్న ప్రత్యేక ప్యాకేజీ కింద ఈఏపీల ద్వారా ఏటా రూ.3,500కోట్ల చొప్పున ఐదేళ్లు రూ.17,500 కోట్ల వరకు రావాలి. నాలుగేళ్లయినా ఒక్క పైసా ఇవ్వలేదు. ఇప్పుడేదో స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పీవీ) పెట్టుకోండి. చెక్ రెడీగా ఉంది అంటే ఎలా కుదురుతుంది? ఐదేళ్లలో నాలుగేళ్ల సమయం గడిచాక ఇప్పుడేదో చేస్తామంటే ఎలా?

రోడ్ల గురించి మాట్లాడొద్దు!

జాతీయ రహదారులతో రాష్ట్రానికి చాలా చేశాం అంటున్నారు. అవన్నీ పీపీపీలో, టోల్ వసూలు చేసే పద్ధతిలో ఇచ్చినవే. ఒకరకంగా చెప్పాలంటే వాటిద్వారా కేంద్రానికి రాష్ట్రమే సాయం చేసింది. దయచేసి ఇక వాటిగురించి మాట్లాడకండి! హోదాలో పారిశ్రామిక రాయితీలు లేవని విష్ణుకుమార్ రాజు అంటున్నారు. హోదా కింద 90 శాతం నిధులు మాత్రమే వస్తాయని సింప్లిఫై చేయొద్దు. హోదా ఉన్న రాష్ట్రాలకు పారిశ్రామిక రాయితీలు ఇస్తున్నారు. 40 ఏళ్ల రాజకీయ అనుభవం నాది. దేశంలోనే సీనియర్ నాయకుడిని. 1995లోనే ముఖ్యమంత్రిని అయ్యా. 60ఏళ్ల పాటు తాను సంపాదించుకున్న ఆస్తులు పోతే విష్ణుకుమార్ రాజు ఎలా ఫీలవుతారు? ఇప్పుడు రాష్ట్రం కూడా అదే అనుకుంటోంది! దుగరాజపట్నం పోర్టు, కాకినాడ పెట్రో కెమికల్ కాంప్లెక్స్, కడప ఉక్కు కర్మాగారం, విశాఖ రైల్వేజోన్... వీటన్నింటిపై ఆరునెలల్లో నిర్ణయం తీసుకుని వేగంగా అమలు చేయాలని విభజన చట్టంలో ఉంది. కానీ... ఇన్నేళ్ల తర్వాత దుగరాజపట్నం సాధ్యంకాదని, ప్రత్యామ్నాయం చెపాలని అంటున్నారు. రైల్వేజోన్ వీలుకాదు అంటున్నారు. కడప ఉక్కుకు రాష్ట్రంలో ఉన్న ఇనుప ఖనిజం మొత్తం ఇస్తామన్నా... నాలుగేళ్లు గడిపేశారు. చివరి బడ్జెట్‌లో కూడా ఏమీ పెట్టలేదు. అసలు ఏపీ ప్రస్తావనే తేలేదు. ఇక బీజేపీని ప్రజలు ఎలా అర్థం చేసుకోవాలి? రైల్వేజోన్ ఏర్పాటు చేయలేమని సోమవారం ఒక అధికారి అన్నారు. ఇది ఆయన అన్నారా, లేక ఆయనతో అనిపించారా? రాజకీయ నిర్ణయాలు తీసుకోవడం ముఖ్యం. ఆర్థిక లోటు విషయంలో కేంద్రం తప్పుడు లెక్కలు వేసింది. రాష్ట్రం గవర్నర్ పాలనలో ఉన్నప్పుడు ఆర్థిక లోటు తేల్చేందుకు కేంద్ర అధికారులతో ఒక కమిటీ వేశారు. ఆ కమిటీ రూ.16వేల కోట్లపైన ఆర్థిక లోటు ఉన్నట్లు నిర్ధారించింది. పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా చేపడతామని, పునరావాసం ఖర్చు ఎంతైనా భరిస్తామని యూపీఏ ప్రభుత్వం చివరి మంత్రివర్గ సమావేశంలో తీర్మానించారు. ఆ తర్వాత ఎన్డీయే ప్రభుత్వం కూడా పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా చేస్తామంది. 2014 ఏప్రిల్ ఒకటికంటే ముందు ఈ ప్రాజెక్టుపై పెట్టిన ఖర్చు రాష్ట్రానిదే అంది. దీనివల్ల వెయ్యికోట్ల వరకు రాష్ట్రానికి భారం పడుతుంది. అయినా, సరే అనుకున్నాం. పోలవరం ద్వారా 2018కి నీళ్లిస్తామన్నాం. కానీ ఇప్పుడు 2019కైనా ఇవ్వాలి కదా! అలా చేయాలంటే పోలవరం డీపీఆర్-2ను వెంటనే ఆమోదించాలి. నియోజకవర్గాల సంఖ్యను పెంచుతామని చట్టంలో పేర్కొన్నారు. అడిగితే రాజకీయ లబ్ధికోసమే అడుగుతున్నామని అంటారని... దీని గురించి పట్టించుకోలేదు. చట్టంలో ఉంది కాబట్టే చెబుతున్నాను. ప్రజలు గెలిపించేటప్పుడు అవి 175స్థానాలైనా, 225స్థానాలైనా ఒకటే.



బాబు కంటి తడి

రాజధాని అమరావతి గురించి మాట్లాడుతున్నప్పుడు చంద్రబాబు భావోద్వేగానికి గురయ్యారు. 'ఇంత పెద్ద నగరాన్ని నిర్మించాలని అంటే... సాయం చేయకుండా డ్రీమ్ సిటీ అంటారా? రైతుల త్యాగాలను అవమానపరుస్తారా?' అంటూ గద్గద స్వరంతో అన్నారు. ఈ సమయంలో ఆయన కంట తడి కనిపించింది.

ఆహా... ఏం లాబీయింగ్!

- కోవింద్ అభ్యర్థిత్వం నాకంటే ముందే ఎలా తెలిసింది?
- ప్రధాని వద్దకు ఏ1, ఏ2 ఎందుకు, ఎలా వెళ్తున్నారు?: వైసీపీపై చంద్రబాబు ధ్వజం

వైసీపీతో తమకు పొత్తుమీ లేదని బీజేపీ నేత విష్ణుకుమార్ రాజు అంటున్నారు! సరే...! ఏ1, ఏ2లు ప్రధానమంత్రి దగ్గరకు ఎందుకు వెళ్తున్నారు? అదే విషయం ప్రధానినే అడిగాను. వారు అక్రమంగా సంపాదించిన ఆస్తులు రాష్ట్ర ప్రజలవి. అవి రాష్ట్రానికే చెందాలి. రాష్ట్రపతి అభ్యర్థిగా ఎవరిని ఎంపికచేశారన్నది నాకంటే ముందు వైసీపీకి ఎలా తెలిసింది? బిహార్ గవర్నర్‌గా ఉన్న కోవింద్ దగ్గరకు వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి అందరికంటే ముందుగా వెళ్లి అభినందనలు ఎలా చెప్పగలిగారు? కోవింద్ రాష్ట్రపతి అభ్యర్థి అని ఆ తర్వాతే నాకు తెలిసింది. అహా! ఎంత పవర్‌ఫుల్ లాబీయింగ్! ఒకవైపు వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి ప్రత్యేక హోదా ఇచ్చే శక్తి మోదీకే ఉందంటారు. ఆయనే చేయగలరంటారు. మరోవైపు అవిశ్వాసం పెడతామంటారు. దానిపై మా పార్టీ ఎంపీలు సంతకాలు చేయాలంటారు. ఇలా చేయడమంటే కుక్క తోక పట్టుకుని గోదారి ఈదడం లాంటిదే. తప్పులు చేసినవారికి అధికారం దగ్గర స్వేచ్ఛ ఇవ్వకూడదు. కేసుల్లో ఉన్నవారు ప్రధాని కార్యాలయానికి ఎలా దగ్గరయ్యారు? ప్రత్యేక హోదాపై రాష్ట్రంలో బీజేపీ ఎమ్మెల్యేలకు లేని విశ్వాసం వైసీపీకి ఎలా ఉంది? ఇలాంటి కుట్రలతో ప్రజలను మోసం చేయలేరు. కుట్రలు చేసిన వారు శాశ్వతంగా నష్టపోతారు.



ఆధార్‌కు గడువు లేదు

న్యూఢిల్లీ, మార్చి 13: మీ మొబైల్‌కు ఆధార్ లింక్ చేసుకోవడానికి హడావుడి పడక్కర్లేదు. మీ బ్యాంకు అకౌంట్‌కు ఆధార్ నంబరును లింకు చేసుకోవడానికి పరుగు పెట్టక్కర్లేదు! ఆధార్ లింకేజీకి మార్చి 31 డెడ్‌లైన్‌ను సుప్రీం కోర్టు నిరవధికంగా పొడిగించింది. ఆధార్ రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై తీర్పు వెలువరించే వరకు మంగళవారం నాటి మధ్యంతర ఉత్తర్వులు అమల్లో ఉంటాయని స్పష్టం చేసింది. అయితే, సబ్సిడీలు, ఆధార్ చట్టంలోని సెక్షన్ 7 కింద అందే ప్రయోజనాలకు మాత్రం మార్చి 31లోపే ఆధార్ లింకు చేసుకోవాలని ప్రకటించింది. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రా నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం మంగళవారం ఈ మేరకు స్పష్టం చేసింది. ధర్మాసనంలో జస్టిస్‌లు ఏకే సిక్రీ, ఏఎం ఖన్విల్కర్, డీవై చంద్రచూడ్, అశోక్ భూషణ్ కూడా సభ్యులు. బ్యాంకు ఖాతాలు, మొబైల్ నంబర్లకు ఆధార్‌ను ఇంకా అనుసంధానం చేసుకోని వారికి సుప్రీం ఆదేశాలు పెద్ద ఊరట. తత్కాల్ పాస్‌పోర్టు జారీ చేయడానికైనా సరే ఆధార్ తప్పనిసరి అని ప్రభుత్వం ఒత్తిడి చేయరాదని స్పష్టం చేసింది. ఆధార్ చట్టంలోని కొన్ని ప్రొవిజన్లు ప్రాథమిక హక్కులను కాలరాసేవిగా, వ్యక్తుల గోప్యతకు భంగం కలిగించేవిగా ఉన్నాయని పిటిషనర్ల తరపున న్యాయవాదులు తమ వాదనల్లో వివరించారు. పాస్‌పోర్టుల జారీకి ప్రభుత్వం కొత్త నిబంధనలను తెచ్చిందని, ఆధార్ లేనిదే తత్కాల్ పాస్‌పోర్టు ఇవ్వడం లేదని తెలిపారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం... గడువు నిరవధిక పొడిగింపు తత్కాల్ పాస్‌పోర్టులకు కూడా వర్తిస్తుందని స్పష్టం చేసింది. వివిధ సంక్షేమ పథకాలు, సేవలకు ఆధార్ అనుసంధానానికి మార్చి 31 వరకు గడువు పొడిగిస్తూ గత ఏడాది డిసెంబరు 15న సుప్రీం కోర్టు ఆదేశాలిచ్చిన సంగతి తెలిసిందే. ఆధార్ చట్టం రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై నిర్ణయం తీసుకోవడం ఈ నెల 31లోపు సాధ్యమయ్యే పని కాదని గతవారమే సుప్రీం కోర్టు తేల్చిచెప్పింది. ఆధార్ లింక్ జరగకపోతే ఫోన్లు పనిచేయవని, బ్యాంకు ఖాతాలను స్తంభింపజేస్తారన్న ప్రచారం ఇన్నాళ్లూ హడలెత్తించింది. సుప్రీం తాజా ఆదేశాలతో ఆ భయాలు తొలగిపోయాయి.

యూఐడీఏఐ మెలిక

కొత్త బ్యాంకు ఖాతాలు తెరవడానికి, తత్కాల్ పాస్‌పోర్ట్ పొందడానికి ఆధార్ తప్పనిసరి అని ఆధార్ ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) ప్రకటించింది. సుప్రీం కోర్టు మంగళవారం ఇచ్చిన ఆదేశాల ప్రకారం ఈ నిబంధన కొనసాగుతుందని పేర్కొంది. తత్కాల్ పాస్‌పోర్ట్‌కు కూడా గడువు పొడిగింపు వర్తిస్తుందని సుప్రీం కోర్టు ఆదేశించిదని న్యాయవాదులు చెబుతుండగా... యూఐడీఏఐ ప్రకటన ఆశ్చర్యానికి గురి చేసింది.



పేలుడు జరిగిన ప్రాంతం



జవాన్ల మృతదేహాలు

మావోయిస్టుల ప్రతీకారం

సీఆర్‌పీఎఫ్ వాహనం పేల్చివేత
తొమ్మిది మంది జవాన్లు మృతి

భద్రాచలం/ చింతూరు/ రాయ్‌పూర్, మార్చి 13: ఛత్తీస్‌గఢ్ అడవులు భారీ పేలుడు, కాల్పుల మోతతో దద్దరిల్లాయి. ఇటీవల పోలీసులు జరిపిన ఎన్‌కౌంటర్‌లో 10మంది సహచరుల మృతిపై రగిలిపోతున్న మావోయిస్టులు ప్రతీకారం తీర్చుకున్నారు! సీఆర్పీఎఫ్ బృందం ప్రయాణిస్తున్న వాహనాన్ని లక్ష్యంగా చేసుకొని.. పెద్ద మొత్తంలో ఐఈడీలతో పేల్చారు! ఈ ఘటనలో కనీసం 9మంది సీఆర్పీఎఫ్ జవాన్లు మృతిచెందారు. ఛత్తీస్‌గఢ్‌లోని నక్సల్ ప్రభావిత జిల్లా అయిన సుక్మాలో ఈ ఘటన చోటుచేసుకుంది. జిల్లాలోని కిష్టారం పోలీసు స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. కిష్టారం పరిధిలో విధులు నిర్వహిస్తున్న 212 బెటాలియన్ సీఆర్పీఎఫ్‌కు చెందిన 11మంది జవాన్లు మంగళవారం ఉదయం 10 గంటలకు మైన్ ప్రొటెక్టెడ్ వాహనంలో పలోడీ పోలీస్ క్యాంప్‌కు బయలుదేరారు. వారి వెనకాల మరో పది మంది జవాన్లు ద్విచక్రవాహనాలపై బయలుదేరారు. నిర్దేశించుకున్న ప్రాంతానికి జవాన్లు ప్రయాణం చేస్తున్న వాహనం రాగానే.. ముందుగా సిద్ధం చేసుకున్న ఐఈడీ పదార్థాలను మావోయిస్టులు పేల్చివేశారు. మధ్యాహ్నం 12:30 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. పేలుడు ధాటికి వాహనం వంద అడుగులకు పైగా గాల్లోకి ఎగిరి పడింది. జవాన్ల మృతదేహాలు చెల్లాచెదురుగా పడ్డాయి. అనంతరం వాహనాన్ని బైకలతో అనుసరిస్తున్న జవాన్లపై మావోయిస్టులు కాల్పులు జరిపారు. పెట్రోలు బాంబులు విసిరారు. అప్రమత్తమైన జవాన్లు ఎదురుకాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఓ మావోయిస్టు మరణించినట్టు పోలీసులు చెబుతున్నారు. ఘటన జరిగిన వెంటనే.. పోలీసు ఉన్నతాధికారులు, సహాయక సిబ్బంది హెలికాప్టర్ ద్వారా ఘటనాస్థలికి చేరుకున్నారు. మావోయిస్టులకు సంబంధించిన పెట్రోలు బాంబులు, చైనామేడ్ రేడియో, ఇతర సామాగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గాయపడిన ఇద్దరు జవాన్లను చికిత్స నిమిత్తం రాయ్‌పూర్‌లోని ఆస్పత్రికి తరలించారు. ఐఈడీ పేల్చిన సమయంలో ఘటనాస్థలం వద్ద దాదాపు 100మంది సాయుధులైన మావోయిస్టులు, వారి అనుచరులు ఉన్నట్టు పోలీసులు భావిస్తున్నారు. పేలుడు కోసం 50కేజీలకు పైగా ఐఈడీని వాడినట్టు గుర్తించారు. కాగా మంగళవారం ఉదయం 8 గంటలకు ఇదే ప్రాంతంలో సీఆర్‌పీఎఫ్ జవాన్లు, మావోయిస్టుల మధ్య కాల్పులు జరిగాయని, అనంతరం మావోయిస్టులు ఈ చర్యకు పాల్పడ్డారని అధికారులు తెలిపారు. ఘటనతో అప్రమత్తమైన ఛత్తీస్‌గఢ్ యాంటీ నక్సల్స్ ఆపరేషన్ డీజీ డీఎం అవస్థి నేతృత్వంలోని పోలీసుల బృందం కిష్టారం, పలోడి క్యాంపుల మధ్యగల అటవీప్రాంతంలో కూంబింగ్ ముమ్మరం చేసింది. కొన్నేళ్లుగా మావోయిస్టులు-సీఆర్‌పీఎఫ్ బలగాల మధ్య పరస్పర దాడులతో సుక్మా జిల్లా అట్టుడుకుతోంది. 2017 మార్చి 11వ తేదీన మావోయిస్టులు జరిపిన దాడిలో 12మంది జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. ఏప్రిల్ 24 ఇదే ప్రాంతంలో మావోయిస్టులు మళ్లీ దాడులు జరపడంతో 25మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లు మరణించారు. మరోవైపు మావోయిస్టుల చర్యను కేంద్రం తీవ్రంగా ఖండించింది. సుక్మాలో మావోయిస్టులు జరిపిన భారీ పేలుడులో 9మంది సీఆర్పీఎఫ్ జవాన్ల మృతిపై ప్రధాని మోదీ విచారం వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట సమయంలో దేశం యావత్తు మృతుల కుటుంబీకుల వెంటే ఉందని అన్నారు. వీర మరణం పొందిన జవాన్లకు దేశం సెల్యూట్ చేస్తోందన్నారు. సుక్మా ఘటన తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని కేంద్ర హోం మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. మృతుల కుటుంబీకులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అటవీప్రాంతంలో జరుగుతున్న ఎన్నో అభివృద్ధి పనుల కారణంగా తమ చర్యలకు ఆటంకం కలుగుతోందన్న దుగ్ధతోనే మావోయిస్టులు ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని ఆక్షేపించారు. బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కూడా ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. 'నక్సల్స్ దాడిలో సీఆర్పీఎఫ్‌కు చెందిన 9మంది ప్రాణాలు కోల్పోవడం నన్ను తీవ్రంగా కలిచివేసింది. వీర మరణం పొందిన జవాన్లకు జోహార్లు. మృతుల కుటుంబీకులకు నా ప్రగాఢసానుభూతిని తెలుపుతున్నాను' అని ఆమె ట్విటర్‌లో రాశారు. కాగా మావోయిస్టుల చర్యలను అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వ పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ విమర్శించింది. కేంద్ర అనుసరిస్తున్న అస్పష్ట విధానాల వల్లే ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటాయని మీడియా ఇన్‌చార్జి రణ్‌దీప్ సుర్జేవాలా ఆరోపించారు. ఘటనలో ప్రాణాలు కోల్పోయిన జవాన్ల కుటుంబీకులకు ఆయన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అటు సుక్మా పేలుళ్ల ఘటన నేపథ్యంలో తెలంగాణ, ఏపీ, ఛతీస్‌గఢ్ సరిహద్దులో హై అలర్ట్ ప్రకటించారు. సాయుధ పోలీసు బలగాలు కూంబింగ్‌లు నిర్వహిస్తున్నాయి. అనుమానిత వాహనాలను ఆపి తనిఖీలు నిర్వహిస్తున్నారు. సుక్మా ఘటనతో ఆదివాసీల్లో భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయి. ఏ క్షణాన ఏం జరుగుతోందోనని వారు ఆందోళన చెందుతున్నారు. కొందరు గ్రామాలను విడిచి వెళుతున్నట్టు సమాచారం.



మావోయిస్టులు వదిలివెళ్లిన పేలుడు సామగ్రి

మృతిచెందిన జవాన్లు వీరే

ఏఎస్సై ఆర్కేఎస్ తోమర్, కానిస్టేబుల్స్ అజయ్ యాదవ్, మనోరంజన్ లంక, జితేంద్ర సింగ్, శోభిత్ శర్మ, మనోజ్ సింగ్, ధర్మేంద్ర సింగ్, చంద్ర హెచ్‌ఎస్, హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మణ్

లోకం తీరు



ఉష్ణోగ్రతలు

కేంద్రం	గరిష్ఠం	కనిష్ఠం
రామగుండం	39.2	21.4
ఆదిలాబాద్	39.0	21.8
విశాఖపట్నం	38.4	23.0
హైదరాబాద్	36.8	20.5
విశాఖపట్నం	38.4	23.0


ఈ ఏడాది వర్షాలు తక్కువే..!

సింగపూర్: భారత్‌లో ఈ ఏడాది సాధారణకంటే తక్కువగా వర్షాలు పడతాయని, రుతుపవనాలు ఆశించినంత చురుగ్గా ఉండకపోవచ్చని వాతావరణ శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. "లా నినో క్రమేణా బలహీనపడుతోంది.. తటస్థ వాతావరణ పరిస్థితులు తొలుత ఏర్పడి- ఈ ఏడాది చివర్లో ఎల్ నినో పరిస్థితులు ప్రారంభమవుతాయి" అని అమెరికాకు చెందిన ఓ వాతావరణ హెచ్చరిక పరిశోధన కేంద్రం తెలిపింది. 'ఎల్ నినో వల్ల పంటలపై గట్టి ప్రభావం పడుతుంది. సోయాబిన్, వేరు శెనగ, పత్తి మొదలైన వాటిపై ఇది ప్రభావం చూపుతుంది' అని రేడియెంట్ సొల్యూషన్స్ అనే శాస్త్రవేత్త కైల్ టాప్లే తెలిపారు.



గౌతమికే బాకీ తీర్చని కమల్ ప్రజలకేం చేస్తారు?

తన సినిమాలకు పనిచేసిన నటి గౌతమికే కమల్ హాసన్ బాకీ చెల్లించలేదు. అలాంటి వ్యక్తి ప్రజలకు ఎలా సేవలు చేస్తారు? సినిమాల్లో అవకాశాలు లేనందువల్లే 67 ఏళ్ల వయసులో కమల్ పార్టీ స్థాపించారు. - తమిళనాడు సీఎం పళనిస్వామి



దావూద్ పనిమనిషిని కూడా భారత్‌కు రప్పించలేరు

దావూద్ ఇబ్రహీంకు పాకిస్థాన్ పూర్తి భద్రత కల్పించింది. కరాచీలోని క్లిఫ్టన్‌లో పాక్ రేంజర్ల రక్షణలో ఆయన, ఆయన కుటుంబం సురక్షితంగా ఉంది. దావూద్‌ను కాదు కదా.. ఆయన పనిమనిషిని కూడా భారత్‌కు రప్పించలేరు.

- దావూద్ అనుచరుడు ఫరూక్ టక్లా

నేటి పెట్రో ధరలు (లీ.)

పెట్రోల్	డీజిల్
పాత ధర రూ.76.74	పాత ధర 68.28
కొత్త ధర రూ.76.74	కొత్త ధర 68.28
మార్పులేదు	మార్పులేదు



డెంగీతో బ్రెయిన్ స్ట్రోక్!

బీజింగ్, మార్చి 13: డెంగీ వ్యాధితో బాధపడేవారిలో బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదం రెండు రెట్లు ఎక్కువగా ఉందని తైవాన్‌లోని చైనా మెడికల్ వర్సిటీ శాస్త్రవేత్తలు హెచ్చరించారు. 'రక్తస్రావం, అవయవాల పనితీరు వైఫల్యం చెందడం, చనిపోవడం లాంటి సంఘటనలు డెంగీ బాధితుల్లో కనబడుతాయి. దానికి నాడీ సంబంధ లోపమే కారణం.' అని వివరించారు. దాదాపు 14వేల మంది రోగుల డేటాను పరిశీలించగా డెంగీతో బాధపడిన వారిలో 2.49రెట్లు ఎక్కువగా బ్రెయిన్ స్ట్రోక్ వచ్చినట్లు గుర్తించామని పేర్కొన్నారు.

బీపీని తగ్గించే 'ట్రిపుల్ పిల్'

మెల్‌బోర్న్, మార్చి 13: అధిక రక్తపోటును తగ్గించేందుకు ఆస్ట్రేలియాకు చెందిన న్యూ సౌత్‌వేల్స్ వర్సిటీ శాస్త్రవేత్తలు సరికొత్త 'ట్రిపుల్ పిల్ (మూడు ఔషధాల కలయిక)'ను తయారుచేశారు. ఈ మందుబిళ్ల కేవలం 6 నెలల కాలంలో 55 శాతం రక్తపోటును తగ్గిస్తుందట. బీపీని అదుపులో ఉంచడానికి రోజూ మందులు మింగడం బాధితుడికి నరకం లాంటిదని, ఆ సమస్య నుంచి గట్టెక్కించేందుకు తాము ట్రిపుల్ పిల్‌ను తయారు చేశామని పరిశోధకులు తెలిపారు.

ఉదయం 9.30
స్టార్ స్పోర్ట్స్-2లో



రెస్టాఫ్ ఇండియా సారథి కరుణ్ నాయర్

విదర్భ X రెస్ట్

• నేటి నుంచి ఇరానీ కప్


నాగ్‌పూర్: రంజీ చాంపియన్ విదర్భ మరో టైటిల్‌పై కన్నేసింది. బుధవారం ప్రారంభం కానున్న ఇరానీ కప్‌లో రెస్టాఫ్ ఇండియాతో విదర్భ తలపడనుంది. విదర్భ క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో ఈ నెల 14 నుంచి 18 వరకు టోర్నీ జరగనుంది. అయితే ఐపీఎల్‌కు ముందు ఫస్ట్‌క్లాస్ మ్యాచ్ నిర్వహించడం అసంబద్ధంగా ఉందనే విమర్శలు వస్తున్నా.. బోర్డు మాత్రం వాటిని పట్టించుకోలేదు. భారత జట్టులో చోటు కోసం తీవ్రంగా కృషి చేస్తున్న ప్లేయర్లతో రెస్టాఫ్ ఇండియా పటిష్ఠంగా కనిపిస్తోంది. బ్యాటింగ్‌లో కెప్టెన్ కరుణ్ నాయర్, మయాంక్‌లతో బలంగా కనిపిస్తోంది. తెలుగు ఆటగాళ్లు హనుమ విహారి, శ్రీకర్ భరత్ సత్తాచాటేందుకు సిద్ధమవుతున్నారు. మరోవైపు విదర్భ.. ఈ కప్ నెగ్గి రంజీ విజయం గాలివాటం కాదని నిరూపించాలన్న పట్టుదలతో ఉంది.

మీడియాపై షమి భార్య దాడి

వీడియో కెమెరా విరగ్గొట్టిన జహా

కోల్‌కతా: పేసర్ షమి భార్య హసీన్ జహా పాత్రికేయులపై దాడి చేయడం సంచలనంగా మారింది. ఇప్పటి వరకు మీడియాతో శాంతంగా వ్యవహరించిన హసీన్ మంగళవారం మాత్రం తీవ్ర అసహనం ప్రదర్శించింది. విలేకరులు అడిగిన వ్యక్తిగత ప్రశ్నలకు హసీన్ జవాబులు చెప్పలేక పోయింది. ఆగ్రహంతో వీడియో కెమెరాలను పగలగొట్టింది. ఈ దాడిలో ఓ వీడియో జర్నలిస్ట్ చేతికి స్వల్ప గాయాలయ్యాయి. తర్వాత ఆమె అర్ధంతరంగా అక్కడి నుంచి వెళ్లి పోవడంతో అంతా షాకయ్యారు. 'ఆమె తొలి వివాహం గురించి గోప్యంగా ఉంచడానికి ప్రయత్నిస్తోంది. సూటిగా ప్రశ్నలు అడగడం ఆమెకు నచ్చడంలేదు' అని ఓ విలేకరి చెప్పాడు.

గోపీ అకాడమీకి జపాన్ గుడ్లు



హైదరాబాద్: నగరంలోని పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీకి కోడిగుడ్లు సరఫరా చేసేందుకు జపాన్‌కు చెందిన ఇసే ఫుడ్స్ కంపెనీతో సోమవారం ఒప్పందం కుదిరింది. ఈ మేరకు ఆ కంపెనీ వెబ్‌సైట్‌లో వివరాలను వెల్లడిస్తూ 2020 టోక్యో ఒలింపిక్స్ వరకు గోపీచంద్ అకాడమీకి గుడ్లు సరఫరా చేసేందుకు ఒప్పందం చేసుకున్నట్టు తెలిపింది. క్రీడాకారులకు అవసరమయ్యే పోషక విలువలు లభించడంతో పాటు పలు యాంటీ యాక్సిడెంట్స్‌తో కూడిన జపాన్ 'ప్రీమియమ్' బ్రాండ్ గుడ్లకు గోపీచంద్ అకాడమీ ప్రాధాన్యమిస్తూ ఈ ఒప్పందం కుదుర్చుకుంది.



శ్రీకాంత్

సిక్కిరెడ్డి

మెరుగైన అశ్విన్ ర్యాంక్

• టాప్‌లో రబాడ

దుబాయ్: దక్షిణాఫ్రికా యువ పేసర్ కగిసో రబాడ టెస్టు బౌలర్ల రేటింగ్‌లో 900 పాయింట్లను అధిగమించి టాప్ స్థానాన్ని దక్కించుకున్నాడు. ఆస్ట్రేలియాతో ముగిసిన రెండో టెస్టులో 11 వికెట్లు పడగొట్టి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన రబాడ తిరిగి అగ్రస్థానానికి చేరుకున్నాడు. రబాడ రేటింగ్స్‌లో 902 పాయింట్లు సాధించాడు. భారత స్పిన్నర్ అశ్విన్ రెండు స్థానాలు మెరుగుపరుచుకుని నాలుగో స్థానానికి చేరుకున్నాడు. బ్యాట్స్‌మెన్‌లో స్మిత్ అగ్రస్థానంలో కొనసాగుతుండగా, కోహ్లి 2, పుజార 6వ స్థానంలో ఉన్నారు. టెస్టు జట్ల ర్యాంకింగ్స్‌లో భారత జట్టు టాప్‌లోనే ఉండగా దక్షిణాఫ్రికా రెండో స్థానంలో కొనసాగుతోంది.



అక్క చేతిలో చెల్లి ఓటమి

ఇండియన్ వెల్స్: ఇటీవలే బిడ్డకు జన్మనిచ్చిన స్టార్ క్రీడాకారిణి సెరెనా విలియమ్స్‌కు తన అక్క వీనస్ చేతిలో పరాజయం ఎదురైంది. మూడో రౌండ్‌లో వీనస్ 6-3, 6-4 స్కోరుతో సెరెనాపై గెలుపొందింది. ఈ విజయంతో వీనస్ ప్రీ క్వార్టర్స్‌కు చేరుకున్నది. ఇతర మ్యాచ్‌లలో కరోలిన్ వోజ్నియాకి 6-4, 2-6, 6-3తో అలెగ్జాండ్రా సస్నోవిచ్‌పై, ఏంజెలిక్ కెర్బర్ 7-5, 6-2తో ఎలెనా వెస్నినాపై, డేనియెల్ కొలిన్స్ 6-4, 6-4తో సోఫియా జుక్‌పై గెలుపొందారు.

ఎదురులేని ఫెడరర్: పురుషుల విభాగంలో రోజర్ ఫెడరర్ మూడో రౌండ్‌లో ఫిలిప్ క్రాజినోవిక్‌ను 6-2, 6-1తో చిత్తుగా ఓడించాడు.

హెచ్‌సీఏ అడ్మినిస్ట్రేటివ్ కమిటీని కొనసాగించండి

• హైకోర్టును కోరిన బీసీసీఐ

హైదరాబాద్, (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) పరిపాలనా వ్యవహారాలను తాత్కాలికంగా పర్యవేక్షించేందుకు మాజీ న్యాయమూర్తులతో ఏర్పాటు చేసిన అడ్మినిస్ట్రేటివ్ కమిటీని మరికొంత కాలం కొనసాగించాలని బీసీసీఐ ఉమ్మడి హైకోర్టుకు నివేదించింది. హెచ్‌సీఏలో లోధా కమిటీ సిఫార్సులను అమలు చేయడంతోపాటు బంగ్లాదేశ్‌తో టెస్ట్ మ్యాచ్ నిర్వహణను పర్యవేక్షించేందుకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఏఆర్ దవే, హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జీవీ సీతాపతిలతో గతంలో హైకోర్టు అడ్మినిస్ట్రేటివ్ కమిటీ వేసింది. అయితే వీరి బాధ్యతలు ముగిసిన నేపథ్యంలో ఆ కమిటీని మరికొంత కాలం పొడిగించాలంటూ బీసీసీఐ అఫిడవిట్ దాఖలు చేసింది. హెచ్‌సీఏలో లోధా కమిటీ సిఫారసులను అమలు చేసేలా ఆదేశాలు జారీచేయాలన్న ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేశ్ రంగనాథన్, జస్టిస్ విజయలక్ష్మిలతో కూడిన ధర్మాసనం మంగళవారం మరోసారి విచారించింది. లోధా కమిటీ సిఫార్సులు అమలు చేస్తున్న నేపథ్యంలో అడ్మినిస్ట్రేషన్ కమిటీ తప్పుకుంటుందని, ఈ నేపథ్యంలో కమిటీని మరికొంత కాలం కొనసాగించాలని బీసీసీఐ తరఫు న్యాయవాది నివేదించారు. ఇక, తెలంగాణ టీ 20 పేరుతో నిర్వహించిన మ్యాచ్‌లో అక్రమాలు జరిగాయని, ఈమేరకు వచ్చిన ఫిర్యాదులపై బీసీసీఐ సీఈవో రాహుల్ జోహ్రి అఫిడవిట్ దాఖలు చేశారని తెలిపారు. అలాగే బీసీసీఐ అవినీతి నిరోధక విభాగం ఇచ్చిన నివేదికను కూడా ధర్మాసనానికి అందజేశారు. ఈ నివేదికను అడ్మినిస్ట్రేషన్ కమిటీకి ఇస్తామని, దీన్ని ఎవరికి ఇవ్వాలనే దానిపై కమిటీ నిర్ణయం తీసుకుంటుందని నివేదించారు. దీంతో ధర్మాసనం విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది.

ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్.. జీవితంలో ఒక్కసారైనా విజేతగా నిలవాలని ప్రతీ షట్లర్ కలలు కనే టోర్నీ.. టెన్నిస్‌కు వింబుల్డన్ ఎలాగో బ్యాడ్మింటన్‌కు ఇదీ అలాగే! అప్పుడెప్పుడో ప్రకాశ్ పదుకోన్.. గోపీచంద్ మాత్రమే ఇందులో చాంపియన్‌గా నిలవగలిగారు. ఆ తర్వాత కొంతకాలం ఆ స్థాయి ఆటగాళ్లు మనకు కనిపించలేదు. కానీ గోపీచంద్ కోచ్‌గా మారాక బ్యాడ్మింటన్ ముఖచిత్రమే మారిపోయింది. అతడి ఆధ్వర్యంలో మెరికల్లాంటి షట్లర్స్ తెరపైకి వచ్చారు. సైనా నెహ్వాల్, పీవీ సింధు ఏకంగా ఒలింపిక్స్‌లో పతకాలు అందించగలిగారు. కానీ ఆల్ ఇంగ్లండ్ మాత్రం వారిని ఊరిస్తూనే ఉంది. 2015లో సైనా ఆశలు రేపినా రన్నరప్‌గానే సరిపెట్టుకుంది. సింధు ఈసారి టోర్నీలో తన చెత్త ప్రదర్శనను మెరుగుపర్చుకోవాలని భావిస్తోంది. అటు పురుషుల విభాగంలో స్టార్ షట్లర్ కిడాంబి శ్రీకాంత్ ఫామ్‌లో ఉన్నాడు. ప్రపంచ నెంబర్‌వన్ విక్టర్ ఆక్సెల్‌సన్ ఈసారి దూరం కావడం అతడి అవకాశాలను మరింతగా పెంచినట్టయింది.

ఈసారైనా దక్కేనా..!

సా. 4.30 గం.
నుంచి
స్టార్ స్పోర్ట్స్-2 లో

టైటిల్‌పై సింధు, శ్రీకాంత్ గురి • సైనాకు తొలి రౌండ్‌లోనే అగ్నిపరీక్ష

• నేటి నుంచి ఆల్ ఇంగ్లండ్ చాంపియన్‌షిప్



సింధు

బర్మింగ్‌హామ్: ఇటీవలి కాలంలో వరుస విజయాలతో అదరగొడుతున్న భారత షట్లర్స్.. ప్రతిష్ఠాత్మక ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో అదృష్టం పరీక్షించుకునేందుకు సిద్ధమవుతున్నారు. 119 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ మెగా టోర్నీ బుధవారం నుంచి ఆదివారం వరకు జరుగుతుంది. ఇందులో కేవలం రెండుసార్లు (1980, 2001) మాత్రమే పురుషుల విభాగంలో భారత్ విజేతగా నిలవగలిగింది. ఇక మహిళల నుంచి సైనా నెహ్వాల్ ఫైనల్‌కు చేరడమే చరిత్రగా ఉంది. పీవీ సింధు ఐదుసార్లు ఆడినా క్వార్టర్ ఫైనల్స్ (2017లో) కూడా దాటలేకపోయింది. గతేడాది సూపర్ ఫామ్‌తో అలరించిన కిడాంబి శ్రీకాంత్‌కు అరుదైన చరిత్ర సృష్టించే అవకాశాలున్నాయి. ఈసారి సింధు, శ్రీకాంత్‌లపై అందరికీ భారీ అంచనాలే ఉండగా వీరిద్దరికీ తొలి రౌండ్‌లో బలహీన ప్రత్యర్థులు ఎదురవుతున్నారు. సాయి ప్రణీత్, ప్రణయ్‌కు తొలి రౌండ్‌లో కఠిన పోరు తప్పదు. మరోవైపు సైనా మాత్రం ఆరంభ మ్యాచ్‌లోనే ప్రపంచ నెంబర్‌వన్ తై జు యింగ్ (చైనీస్ తైపీ)తో తలపడాల్సి ఉంది. ఇప్పటికే సైనాపై ఆమెకు 9-5తో విజయాల రికార్డు ఉంది. అదీకాకుండా చివరి ఏడుసార్లు సైనాకు ఆమెతో పరాజయాలే ఎదురయ్యాయి. ఈ ఏడాది ఆరంభంలో జరిగిన ఇండోనేసియా మాస్టర్స్ ఫైనల్లోనూ సైనాను ఓడించింది. అయితే తైజుపై చక్కటి ప్రణాళికతో బరిలోకి దిగుతున్నట్టు సైనా తెలిపింది.



సైనా

ఈసారి జాంగ్‌ను ఓడిస్తా..: ఇండియా ఓపెన్ ఫైనల్లో బీవెన్ జాంగ్ చేతిలో అనూహ్యంగా ఓడిన పీవీ సింధుకు ఈసారి తను రెండో రౌండ్‌లో ఎదురుపడుతుంది. అయితే ఇప్పుడు మాత్రం ఆమెను ఓడిస్తానని చెబుతోంది. 'ఆరు వారాలుగా కఠోర శిక్షణ పొందాను. అందుకే ఆల్ ఇంగ్లండ్‌లో ఈసారి మెరుగైన ఫలితం సాధిస్తానని అనుకుంటున్నాను. జాంగ్‌పై ఎలా గెలవాలో నాకు తెలుసు' అని సింధు ఆత్మవిశ్వాసాన్ని కనబరిచింది. తొలి రౌండ్‌లో ఆమె అనామక చోచువాంగ్ (థాయ్‌లాండ్)తో తలపడుతుంది.

గెలిస్తే నెంబర్‌వన్...: గతేడాది నాలుగు సూపర్ సిరీస్ టైటిళ్లతో అదరగొట్టిన కిడాంబి శ్రీకాంత్‌కు అరుదైన అవకాశం ముంగిట ఉంది. గాయం నుంచి కోలుకుని పూర్తి ఫిట్‌నెస్‌తో ఉన్న శ్రీకాంత్ ఈసారి చాంపియన్‌గా నిలిస్తే ప్రపంచ నెంబర్‌వన్‌గా ఆవిర్భవిస్తాడు. ఇప్పటికే గాయంతో టాప్ ఆటగాడు విక్టర్ ఆక్సెల్‌సన్ దూరమవడం అతడికి లాభించనుంది. శ్రీకాంత్‌కంటే మెరుగైన ర్యాంకర్లు లీ చోంగ్ వీ, చెన్ లాంగ్, సన్ వాన్ హో నాకౌట్‌కు ముందే పరాజయం పాలైతే ప్రస్తుతం ప్రపంచ మూడో ర్యాంకర్‌గా ఉన్న ఈ తెలుగు తేజం క్వార్టర్స్‌కు చేరినా టాప్ ర్యాంకుకు ఢోకా ఉండదు. 24 ఏళ్ల శ్రీకాంత్‌కు 75,695 పాయింట్లు ఉన్నాయి. ఆక్సెల్‌సన్‌కన్నా 3885, లీ చోంగ్ వీకన్నా 1229 పాయింట్లు వెనకబడి ఉన్నాడు. గతేడాది ఇండోనేసియా ఓపెన్, ఆస్ట్రేలియన్ ఓపెన్, డెన్మార్క్ ఓపెన్, ఫ్రెంచ్ ఓపెన్‌లను గెలుచుకుని శ్రీకాంత్ చరిత్ర సృష్టించాడు. అయితే ఈ టోర్నీ అనుకున్నంత సులువేమీ కాదని అభిప్రాయపడుతున్నాడు. ఇక్కడ ఎవరినీ తక్కువ అంచనా వేయకూడదని అన్నాడు. అయితే తన సన్నాహకాలు అద్భుతంగా ఉన్నాయని, నాలుగు వారాల సమయం చిక్కడంతో మెరుగైన శిక్షణ తీసుకున్నానని చెప్పాడు. గాయం నుంచి పూర్తి స్థాయిలో కోలుకున్నట్టు స్పష్టం చేశాడు. తొలి రౌండ్‌లో తను లెవెర్డెజ్ (ఫ్రాన్స్)తో తలపడతాడు.

డబుల్స్‌లో..: ఈసారి డబుల్స్ విభాగంలోనూ భారత్ నుంచి ఫలితాలను ఆశిస్తున్నారు. ఇండోనేసియా ఓపెన్ సెమీఫైనలిస్ట్ చిరాగ్ శెట్టి-సాత్విక్ సాయిరాజ్ తొలి రౌండ్ అడ్డంకిని దాటితే రెండో సీడ్స్ మథియాస్ బో- మోగెన్‌సెన్ (డెన్మార్క్) రూపంలో కఠిన ప్రత్యర్థులు ఎదురవుతారు. మను అత్రి-సుమీత్ రెడ్డి కూడా బరిలో ఉన్నారు. మహిళల డబుల్స్‌లో అశ్విని పొన్నప్ప-సిక్కిరెడ్డి తొలి రౌండ్‌లో మట్సుమోటో-టకాహషి (జపాన్)తో తలపడతారు. మేఘన-పూర్విష.. మిక్స్‌డ్ డబుల్స్‌లో సిక్కిరెడ్డి- ప్రణవ్‌కు అవకాశాలు అంతంత మాత్రమే..

కొత్త నిబంధనలు ఏం చేస్తాయో..!: ఇప్పుడు ప్రపంచ బ్యాడ్మింటన్ రంగంలో చర్చనీయాంశంగా ఉన్న నూతన సర్వీస్ రూల్స్‌ను ఆల్ ఇంగ్లండ్ టోర్నీలో అమలుపరచనున్నారు. సర్వీస్ చేసేటప్పుడు రాకెట్‌ను తాకే సమయంలో షటిల్.. కోర్టు ఉపరితలం నుంచి 1.15 మీటర్ల (3.8 అడుగులు)కు మించి ఎత్తులో ఉండకూడదు. ఇది పొడగరి ఆటగాళ్లను చికాకు పెట్టే అంశం. సింధు, ప్రణయ్, సాత్విక్ ఈ ఇబ్బందిని ఎలా అధిగమిస్తారో.. అయితే టెక్నికల్ అధికారి వేమూరి సుధాకర్‌తో ఈ నిబంధనపై భారత ఆటగాళ్లు ఇప్పటికే చర్చించి అవగాహన పెంచుకున్నారు. అలాగే వివిధ దేశాల ఆటగాళ్లు కూడా ఈ నిబంధనను ఎలా ఎదుర్కొంటారనేది ఆసక్తికరంగా మారింది.

ఫైనల్‌పై గురి పెట్టి..!



రాత్రి 7 గం. నుంచి
డీస్పోర్ట్స్, డీడీ స్పోర్ట్స్‌లలో

• బంగ్లాదేశ్‌తో భారత్ మ్యాచ్ నేడు

• ప్రయోగాలకు ఆస్కారం లేనట్టే!

కొలంబో: వరుసగా రెండు విజయాలతో జోరు మీదున్న టీమిండియా నిదహాస్ ట్రోఫీలో ఫైనల్‌పై గురి పెట్టింది. బంగ్లాదేశ్‌తో బుధవారం జరిగే తమ చివరి లీగ్ మ్యాచ్‌లో గెలిచి ఎలాంటి గణాంకాలతో సంబంధం లేకుండా నేరుగా తుదిపోరుకు దూసుకెళ్లాలని చూస్తోంది. తొలి మ్యాచ్‌లో శ్రీలంక చేతిలో అనూహ్య పరాజయం నేర్పిన పాఠం దృష్ట్యా ఈ మ్యాచ్‌లో భారత్ ప్రయోగాలు చేసే అవకాశం కనిపించడం లేదు. అదే సమయంలో శ్రీలంకపై 215 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించి అద్భుత విజయాన్ని ఖాతాలో వేసుకున్న బంగ్లా కూడా ఈ మ్యాచ్‌లో గెలిచి ఫైనల్ అవకాశాలను సజీవంగా ఉంచుకోవాలని చూస్తోంది. ఈ పోరులో ఓడితే భారత్ పని అయిపోదుగానీ.. ఫైనల్ బెర్తు కోసం బంగ్లా-లంక చివరి లీగ్ ఫలితంపై ఆధారపడాల్సి ఉంటుంది. అదే సమయంలో నెట్‌రన్ రేట్ కూడా కీలకం అవుతుంది. ఇప్పటికైతే రెండు విజయాలతో రోహిత్‌సేన మెరుగైన (+0.21) రన్‌రేట్‌తో ఉన్నది.

ఆ ముగ్గురు బెంచ్‌కే..: వాస్తవానికి ఈ టోర్నీ ఆరంభానికి ముందు టీమిండియా లక్ష్యం కుర్రాళ్లకు అవకాశాలు ఇచ్చి వారిని పరీక్షించడమే. కానీ, జట్టు పనితీరుకు ఫలితాలే గీటురాయి కావడంతో ఆ లక్ష్యం పూర్తిగా నెరవేరడం లేదు. ఆరంభ పోరులోనే లంక చేతిలో ఓటమి తర్వాత తుదిజట్టు ఎంపికలో భారత్ సాహసోపేత నిర్ణయాలు తీసుకోలేకపోతోంది. దీపక్ హుడా, మహమ్మద్ సిరాజ్, అక్షర్ పటేల్ టోర్నీలో ఒక్క అవకాశం కూడా దక్కించుకోలేకపోయారు. ఈ మ్యాచ్‌లోనూ వాళ్లు బెంచ్‌కే పరిమితమయ్యేలా ఉన్నారు. దాంతో, ఈ టోర్నీకి ద్వితీయ శ్రేణి జట్టును పంపిన సెలెక్టర్ల ఉద్దేశ్యం పూర్తిగా నెరవేరనట్టే. ఆటగాళ్ల ప్రదర్శన విషయానికి వస్తే.. కెప్టెన్ రోహిత్ ఫామ్‌పైనే జట్టు ఆందోళనంతా! ఒకవైపు శిఖర్ ధవన్ మెరుగ్గా రాణిస్తున్నా రోహిత్ వైఫల్యం కారణంగా జట్టుకు శుభారంభాలు దక్కడం లేదు. గత మూడు మ్యాచ్‌ల్లోనూ పేలవంగా అవుటయ్యాడు. ఒక మంచి ఇన్నింగ్స్‌తో రోహిత్ తిరిగి ఫామ్ అందిపుచ్చుకోవాలని చూస్తున్నాడు. ఇక, సురేశ్ రైనా ప్రతీ మ్యాచ్‌లో 20 పైచిలుకు స్కోర్లతో ఫర్వాలేదనిపిస్తుండగా.. మిడిలార్డర్‌లో మనీశ్ పాండే నిలకడగా రాణిస్తున్నాడు. శ్రీలంకపై దినేశ్ కార్తీక్ సత్తా చాటాడు. ఈ మ్యాచ్‌లో లోకేశ్ రాహుల్‌ను ఓపెనర్‌గా పంపించి కెప్టెన్ రోహిత్ నాలుగో నెంబర్‌లో ఆడతాడేమో చూడాలి. ఐపీఎల్‌లో ఆ స్థానంలో రోహిత్‌కు మంచి రికార్డున్నది. రాహుల్.. లంకపై క్రీజులో ఉన్నది కాసేపే అయినా మెరుగ్గా కనిపించాడు. అయితే, హిట్-వికెట్‌గా వెనుదిరిగిన అతను మరింత జాగ్రత్తగా ఉండడం అవసరం.

ఇక, బలంగా ఉన్న బౌలింగ్ కంటే ఊహకందని బంగ్లాదేశ్ బ్యాటింగ్ లైనప్‌తోనే భారత్‌కు సవాల్ ఎదురయ్యే ఆస్కారం ఉంది. బంగ్లాతో తొలి మ్యాచ్‌లో భారత్ ఆ జట్టును 139 పరుగులకే కట్టడి చేయడంలో విజయం సాధించింది. కానీ, తమ తర్వాతి మ్యాచ్‌లోనే బంగ్లా బ్యాట్స్‌మెన్ తమీమ్ ఇక్బాల్, లిటన్ దాస్, ముష్ఫికర్ రహీమ్ లంక బౌలింగ్‌ను చీల్చి చెండాడిన తీరును ఎవరూ అంత త్వరగా మరిచిపోలేరు. వారి ధాటికి.. శ్రీలంక గడ్డపై అత్యధిక లక్ష్యం ఇట్టే కరిగిపోయింది. ఈ నేపథ్యంలో భారత బౌలర్లు మరింత జాగ్రత్తగా ఉండాల్సిందే. అయితే, లెఫ్టార్మ్ పేసర్ జయ్‌దేవ్ ఉనాద్కట్ వికెట్లు తీస్తున్నప్పటికీ పరుగులను నియంత్రించలేకపోతున్నాడు. అతని కంటే వేగంగా బౌలింగ్ చేయగల హైదరాబాదీ సిరాజ్ అవకాశం కోసం ఎదురుచూస్తున్నా.. టీ20ల్లో తన అనుభవం దృష్ట్యా ఉనాద్కట్ తుది జట్టులో కొనసాగవచ్చు. గత రెండు మ్యాచ్‌ల్లో శార్దూల్ ఠాకూర్‌తో పాటు ఆల్‌రౌండర్ విజయ్ శంకర్ మెరుగ్గా బౌలింగ్ చేయడం సానుకూలాంశం. స్లో బౌలర్లలో అనుభవజ్ఞుడు చాహల్ ఎక్కువ పరుగులు ఇస్తున్నా.. యువ ఆఫ్ స్పిన్నర్ వాషింగ్టన్ సుందర్ గొప్పగా రాణిస్తున్నాడు. మొత్తంగా.. లంకేయులపై చెలరేగిన బంగ్లా బ్యాట్స్‌మెన్‌ను మన బౌలర్లు ఏ మేరకు కట్టడి చేస్తారనే దానిపైనే మ్యాచ్ ఫలితం ఆధారపడనుంది.



బంగ్లా ఆటగాళ్లు



శ్రీజేష్ రీఎంట్రీ

• సర్దార్, రమణ్‌దీప్‌పై వేటు

• కామన్వెల్త్ హాకీ జట్టు ప్రకటన

న్యూఢిల్లీ: గాయం నుంచి కోలుకున్న గోల్ కీపర్ శ్రీజేష్ సుమారు ఏడాది తర్వాత భారత హాకీ జట్టులోకి రీఎంట్రీ ఇవ్వగా.. సీనియర్లు సర్దార్ సింగ్, రమణ్‌దీప్ సింగ్‌పై వేటు పడింది. వచ్చే నెలలో గోల్డ్‌కోస్ట్‌లో జరిగే కామన్వెల్త్ గేమ్స్‌కు మన్‌ప్రీత్ సారథ్యంలో 18 మంది సభ్యుల భారత జట్టును మంగళవారం ప్రకటించారు. పూల్-బిలో భారత్‌తోపాటు పాకిస్థాన్, మలేసియా, వేల్స్, ఇంగ్లండ్ ఉన్నాయి. ఏప్రిల్ 7న జరిగే తొలి మ్యాచ్‌లో పాకిస్థాన్‌తో భారత్ తలపడనుంది. గత ఏడాది మన్‌ప్రీత్ సారథ్యంలో ఆసియా కప్ నెగ్గిన భారత్.. హాకీ వరల్డ్ లీగ్ ఫైనల్లో కాంస్యం సాధించింది. గాయపడిన శ్రీజేష్ మళ్లీ జట్టులోకి రావడం భారత్ బలాన్ని మరింతగా పెంచింది. ఇటీవల జరిగిన అజ్లాన్ షా కప్‌లో పేలవ ప్రదర్శన చేసిన సీనియర్ సర్దార్ సింగ్‌పై వేటు ఊహించిందే. అయితే అదే టోర్నీలో మెరుగైన ఆటను కనబరిచిన రమణ్‌దీప్ సింగ్‌ను జట్టునుంచి తప్పించడం ఆశ్చర్యానికి గురి చేసింది. యువ ప్లేయర్లు దిల్‌ప్రీత్ సింగ్, వివేక్ సాగర్ ప్రసాద్‌కు మరో అవకాశం లభించింది. డ్రాగ్ ఫ్లికర్ రూపిందర్ పాల్, హర్మన్‌ప్రీత్ సింగ్, వరుణ్ కుమార్, కొతాజిత్, సురీందర్ సింగ్, అమిత్ రోహిదాస్ డిఫెన్స్ బాధ్యతలు మోయనున్నారు.

భారత జట్టు:

గోల్‌కీపర్లు: పీఆర్ శ్రీజేష్, సూరజ్ కర్కేరా; డిఫెండర్లు: రూపిందర్‌పాల్ సింగ్, హర్మన్ ప్రీత్ సింగ్, వరుణ్ కుమార్, కొతాజిత్ సింగ్, గురీందర్ సింగ్, అమిత్ రోహిదాస్; మిడ్‌ఫీల్డర్లు: మన్‌ప్రీత్ సింగ్ (కెప్టెన్), చింగ్లేసనా సింగ్ (వైస్ కెప్టెన్), సుమీత్, వివేక్ సాగర్ ప్రసాద్; ఫార్వర్డ్లు: ఆకాష్‌దీప్ సింగ్, ఎస్‌వీ సునీల్, గుర్జంత్ సింగ్, మన్‌దీప్ సింగ్, లలిత్ కుమార్ ఉపాధ్యాయ్, దిల్‌ప్రీత్ సింగ్.

సోనియా విందు రాజకీయం సక్సెస్

న్యూఢిల్లీ, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): కేసీఆర్ థర్డ్ ఫ్రంట్ ప్రకటనతో క్రియాశీలమైన యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ.. 19 ప్రతిపక్ష పార్టీల నేతలతో మంగళవారం టెన్ జన్‌పథ్‌లో విందు సమావేశం నిర్వహించారు. 2019 ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయేను ఓడించేందుకు బలమైన ప్రత్యామ్నాయ కూటమిని ఏర్పాటు చేసే అవకాశాలపై ఈ విందు సమావేశంలో నేతలు చర్చించినట్లు సమాచారం. అయితే సోనియాగాంధీ ఈ విందును రాజకీయాల కోసం కాక.. స్నేహపూర్వకంగా నిర్వహించారని కాంగ్రెస్ అధికార ప్రతినిధి రణదీప్ సూర్జేవాలా తెలిపారు. దీని వెనుక రాజకీయ ఉద్దేశాలు లేవని అన్నారు. డిన్నర్ అనంతరం రాహుల్‌గాంధీ దీనిపై ట్వీట్ చేశారు. వివిధ పార్టీల నేతలు ఒక చోట చేరి లాంఛనంగా మాట్లాడుకోవడానికి మంచి అవకాశం లభించిందని పేర్కొన్నారు. 2019 ఎన్నికల్లో సమగ్రకూటమికి ఈ సమావేశంతో తొలి అడుగు పడిందని శరద్ యాదవ్, తేజస్వి యాదవ్ అన్నారు. మరి రాహుల్‌గాంధీ నాయకత్వానికి ఏకగ్రీవ ఆమోదం లభించిందా అని విలేకరులు ప్రశ్నించగా.. ప్రధాని అభ్యర్థిపై నిర్ణయానికి ఇంకా సమయం రాలేదన్నారు. టీడీపీ మంత్రుల రాజీనామాల నేపథ్యంలో.. ఎన్డీయే పక్షాలు విడిపోతుండగా, విపక్షాలు కలుస్తున్నాయని నర్మగర్భంగా వ్యాఖ్యానించారు. ఈ విందు సమావేశాన్ని రాజకీయాలపై చర్చలు లేని రాజకీయ సమావేశంగా టీఎంసీ, వామపక్ష నేతలు అభివర్ణించారు. ఈ విందుకు టీడీపీ, టీఆర్ఎస్, బీజేడీకి ఆహ్వానం పంపలేదని సమాచారం.



విందులో రాహుల్‌తో ఖర్గే తదితరుల ముచ్చట్లు

హాజరైంది వీరే..

విందులో కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, ఎంపీలు గులాం నబీ ఆజాద్, మల్లికార్జునఖర్గే, అహ్మద్ పటేల్, ఏకే ఆంటోనీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నేతలు శరద్ పవార్ (ఎన్సీపీ), శరద్‌యాదవ్ (జేడీయూ బహిష్కృత నేత), అజిత్‌సింగ్ (ఆర్ఎల్డీ), రామ్‌గోపాల్‌యాదవ్ (సమాజ్‌వాదీ పార్టీ), సతీశ్ చంద్ర మిశ్రా (బీఎస్‌ఎఫ్), మాజీ సీఎంలు ఒమర్ అబ్దుల్లా (నేషనల్ కాన్ఫరెన్స్), బాబూ లాల్ మరాండీ (ఝార్ఖండ్ వికాస్ మోర్చా-ప్రజాతంత్రిక్), హేమంత్ సోరెన్ (ఝార్ఖండ్ ముక్తి మోర్చా); జితన్‌రామ్ మాంఝీ (హిందుస్థానీ అవామ్ మోర్చా), తేజస్వి యాదవ్, మీసాభారతి (లాలూ ప్రసాద్ యాదవ్ పిల్లలు-ఆర్జేడీ), సుదీప్ బందోపాధ్యాయ (టీఎంసీ), డి.రాజా (సీపీఐ), మహ్మద్ సలీం (సీపీఎం) కనిమొళి (డీఎంకే) బద్రుద్దీన్ అజ్మల్ (ఏఐయూడీఎఫ్), కుపేందర్‌రెడ్డి (జేడీ-ఎస్), కున్హాలి కుట్టి (ఐయూఎంఎల్), ఎన్కే ప్రేమచంద్రన్ (రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ) తదితరులు పాల్గొన్నారు.



ఫైల్

ఇదేమి 'రక్షణ'

బడ్జెట్ కేటాయింపులపై ఆర్మీ పెదవి విరుపు.. ఆశలు ఆవిరయ్యాయంటూ ఆవేదన

రూ.12వేలకోట్లు తక్కువయ్యాయి.. పార్లమెంటరీ కమిటీకి ఆర్మీ వైస్ చీఫ్ ఫిర్యాదు

న్యూఢిల్లీ, మార్చి 13: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2018-19 బడ్జెట్‌లో రక్షణ శాఖకు కేటాయింపులపై భారత ఆర్మీ పెదవి విరిచింది. నిధుల కేటాయింపుపై తన అసంతృప్తిని వెళ్లగక్కుతూ బీజేపీ ఎంపీ బీసీ ఖండూరి నేతృత్వంలోని పార్లమెంటరీ కమిటీకి ఫిర్యాదు చేసింది. చైనా రక్షణ శాఖకు ఆ దేశ ప్రభుత్వం భారీగా బడ్జెట్ కేటాయించిన నేపథ్యంలో.. కమిటీకి లేఖ రాస్తూ బడ్జెట్ కేటాయింపుపై ఆవేదన వ్యక్తం చేసింది. 'ఆర్మీని ఆధునికీకరించాలన్న మా ఆశల్ని 2018-19 బడ్జెట్ ఆవిరి చేసింది. ఇప్పటి వరకు మేం ఏదైతే సాధించామో దానికి ఎదురుదెబ్బ తగిలింది. ఈ పరిమితి పెంపు పన్నులు చెల్లించడానికి కూడా సరిపోవు. ఆర్మీ ఆధునికీకరణకు కేటాయించిన రూ.21,338కోట్లు కనీసం ఒప్పుకున్న చెల్లింపుల(రూ.29,033కోట్లు)కు కూడా సరిపోవు.' అని ఆర్మీ వైస్ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ శరత్ చంద్ పేర్కొన్నారు. అత్యవసరంగా ఏదైనా సేకరించాల్సి వస్తే నిధుల కోసం ఇబ్బందులు పడాల్సి వస్తుందని తెలిపారు. 'సాధారణంగా ఒక ఆర్మీకి మూడింట ఒక వంతు పాత ఆయుధాలు, మరో వంతు ఆధునిక ఆయుధాలు, ఇంకో వంతు అత్యాధునిక ఆయుధాలు ఉండాలి. కానీ, ప్రస్తుతం 68% పాత ఆయుధాలే'నని ఆయన వాపోయారు. మేకిన్ ఇండియాలో భాగంగా 25 ప్రాజెక్టులున్నాయని, వాటికీ చెల్లించేందుకు తమకు నిధులు సరిపోవని, దీంతో వాటిని పక్కనపెట్టాల్సిన పరిస్థితి ఏర్పడే అవకాశం ఉందని ఫిర్యాదు చేశారు. మొత్తంగా రక్షణ శాఖకు రూ.12,296కోట్ల నిధులు తక్కువయ్యాయని వెల్లడించారు. డోక్లాం సమస్య కొనసాగుతోందని, చైనా మరింత ధృడంగా మారుతోందని వివరించారు. 'కనీసం సినో-ఇండియా సరిహద్దు వద్ద వ్యూహాత్మక రోడ్లు నిర్మించేందుకూ తమ వద్ద తగిన బడ్జెట్ లేదు' అని తెలిపారు. కాగా, బడ్జెట్‌పై అసహనం వెళ్లగక్కుతూ ఆర్మీ ఫిర్యాదు చేయడం అసాధారణమే. బడ్జెట్‌లో రక్షణ శాఖకు ఈసారి కేంద్రం 2,95,511 కోట్ల నిధులు కేటాయించింది. ఇది గత ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన బడ్జెట్‌తో పోల్చితే కేవలం 7.81% ఎక్కువ. మరోవైపు, చైనా సరిహద్దులో నాలుగు రైల్వే లైన్లు నిర్మించేందుకు రూ.2.1 లక్షల కోట్లు కేటాయిస్తూ 2015 డిసెంబరులోనే కేబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ(సీసీఎస్) ఆమోదం తెలుపగా ఇప్పటిదాకా నిధులు విడుదల చేయకపోవడం గమనార్హం.

గేట్ తరహాలో జేఈఈ

» **మే 20న ఉదయం, సాయంత్రం సెషన్లలో పరీక్షలు**

కోల్‌కతా,మార్చి 13: ఐఐటీ-జేఈఈ(అడ్వాన్స్‌డ్) పరీక్షలను తొలిసారి ఆన్‌లైన్‌లో నిర్వహించాలని పరీక్షల నిర్వహణ ఉపసంఘం నిర్ణయించింది. మంగళవారం ఇక్కడ జరిగిన సమావేశంలో కమిటీ కీలక నిర్ణయాలు తీసుకుంది. గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజనీరింగ్(గేట్) తరహాలోనే మే 20న ఈ పరీక్షను పూర్తిస్థాయిలో ఆన్‌లైన్‌లో నిర్వహించనున్నారు. అభ్యర్థులు నిర్దేశిత సమయానికి కనీసం అరగంట ముందు పరీక్షాకేంద్రానికి చేరుకోవాలి. హాల్‌టికెట్ల జారీ సమయంలో పూర్తిస్థాయి నిబంధనలను సూచించనున్నారు. వివరాలిలా ఉన్నాయి..

- అభ్యర్థులు పరీక్ష సమయానికి 30-40 నిమిషాల ముందు కేటాయించిన కంప్యూటర్ ముందు కూర్చుని లాగిన్ అవ్వాలి.
- పరీక్ష విధివిధానాలను అభ్యర్థులు 20 నిమిషాల్లో చదువుకోవాలి.
- పరీక్షను రెండు సెషన్ల(ఉదయం 9.30, మధ్యాహ్నం 2.30)లో నిర్వహిస్తారు. నిర్దేశిత సమయం దాటితే అనుమతించరు.
- అభ్యర్థులు సైంటిఫిక్ కాలిక్యులేటర్‌ను తేవొద్దు. కంప్యూటర్ తెరపైనే వర్చువల్‌గా ఆ సదుపాయం ఉంటుంది. ఎలక్ట్రానిక్ పరికరాలను నిషేధించారు.
- పరీక్ష సమయంలో సాఫ్ట్‌వేర్‌ను ట్యాంపర్ చేసినా, వేరే యాప్‌ను తెరిచినా.. విద్యార్థుల అభ్యర్థిత్వం రద్దయిపోతుంది.

జేఈఈ మెయిన్ అడ్మిట్ కార్డుల జారీ

డౌన్‌లోడ్ చేసుకోండి: సీబీఎస్ఈ

న్యూఢిల్లీ, మార్చి 13: జేఈఈ మెయిన్-2018 అడ్మిట్ కార్డులను ఆన్‌లైన్‌లో అందుబాటులో పెట్టినట్లు సెంట్రల్ బోర్డ్‌ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్(సీబీఎస్ఈ) ప్రకటించింది. దరఖాస్తుల పరిశీలన, పరీక్షా కేంద్రాల కేటాయింపు ప్రక్రియ త్వరితగతిన పూర్తవ్వడంతో అడ్మిట్ కార్డులను త్వరగా పెట్టినట్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. అభ్యర్థులు www.jeemain.nic.in వెబ్‌సైట్‌లో లాగిన్ అయ్యి.. తమ అడ్మిట్‌కార్డుల్ని డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించింది. పరీక్ష రోజు వరకు కూడా ఇవి అందుబాటులో ఉంటాయని పేర్కొంది. కాగా.. వచ్చేనెల 8న ఆఫ్‌లైన్, ఏప్రిల్ 15, 16 తేదీల్లో ఆన్‌లైన్‌లో పరీక్షలు నిర్వహించాలని సీబీఎస్ఈ నిర్ణయించిన విషయం తెలిసిందే.

అడ్మిట్ కార్డు డౌన్‌లోడ్ ఇలా..

- అభ్యర్థులు www.jeemain.nic.in వెబ్‌సైట్‌లో ఉన్న 'డౌన్‌లోడ్ జేఈఈ మెయిన్ 2018' లింకును క్లిక్ చేయాలి.
- కొత్తగా ఓపెనయ్యే విండోలో.. దరఖాస్తు సంఖ్య, పాస్‌వర్డ్‌లను ఎంటర్ చేయాలి.
- దీంతోపాటు.. సెక్యూరిటీ కోడ్‌ను పేర్కొనాల్సి ఉంటుంది.
- ఆ తర్వాత ఓపెన్ అయ్యే వెబ్ పేజీలో హాల్‌టికెట్ (అడ్మిట్ కార్డు) కనిపిస్తుంది.
- అక్కడున్న ఆప్షన్ల ద్వారా అడ్మిట్ కార్డును నేరుగా ప్రింట్ తీసుకోవచ్చు. లేదా.. పీడీఎఫ్ ఫైల్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.



1000 కోట్ల ఆస్తులు!

అత్యంత ధనిక ఎంపీగా జయాబచ్చన్

న్యూఢిల్లీ, మార్చి 13: యూపీ నుంచి సమాజ్‌వాదీ పార్టీ తరపున రాజ్యసభకు పోటీచేస్తున్న బాలీవుడ్‌నటి జయాబచ్చన్ దేశంలోనే అత్యంత సంపన్న పార్లమెంటు సభ్యురాలిగా నిలవనున్నారు. రాజ్యసభ ఎన్నికల నిమిత్తం నామినేషన్‌తో పాటు ఆమె దాఖలు చేసిన అఫిడవిట్‌లో తనకు రూ.1000 కోట్ల విలువైన ఆస్తులున్నట్లు వెల్లడించారు. ఇప్పటివరకు బీజేపీ ఎంపీ రవీంద్ర కిషోర్ రూ.800 కోట్ల ఆస్తులతో ధనిక ఎంపీగా ఉన్నారు. 2014లో రాజ్యసభ ఎన్నికల్లో భాగంగా ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.

ఆస్తుల చిట్టా..

- అమితాబ్ బచ్చన్‌కు, జయకు కలిపి ఉన్న స్థిరాస్తులు రూ.460 కోట్లు. 2012లో ఇవి రూ.152 కోట్లు.
- ఇక చరాస్తులు 2012లో రూ.343 కోట్లు ఉన్నట్లు చూపగా.. ఇప్పుడు రూ.540 కోట్లుగా చూపారు.
- రూ.62 కోట్ల బంగారు ఆభరణాలు. వీటిలో అమితాబ్‌కు రూ.36 కోట్లు, జయకు రూ.26 కోట్ల విలువైన ఆభరణాలు ఉన్నాయి.
- రూ.13 కోట్లు విలువ చేసే 12 వాహనాలు. వీటిలో రోల్స్ రాయిస్, మూడు మెర్సిడెస్ బెంజ్‌లు, ఒక పోర్షే, రేంజ్ రోవర్ కార్లు ఉన్నాయి. అమితాబ్‌కు టాటానానో, ట్రాక్టర్ కూడా ఉన్నాయి.
- అమితాబ్‌కు రూ.3.4 కోట్ల విలువైన చేతిగడియారాలుండగా.. జయకు రూ.51 లక్షల విలువైనవి ఉన్నాయి.
- రూ.9 లక్షలకు పైగా విలువైన పెన్ను.
- ఫ్రాన్స్‌లో 3175 చదరపు మీటర్ల నివాస స్థలం. లఖ్‌నవూ, బారాబంకి తదితర చోట్ల భూములు ఉన్నాయి.

తెలుగులోనూ వాయిస్ నేవిగేషన్

» **గూగుల్ మ్యాప్స్‌లో నాలుగు కొత్త ఫీచర్లు**

» **ఆల్ఫా-న్యూమరిక్ చిరునామా వ్యవస్థ**

» **క్లిష్టమైన అడ్రస్‌లను 'స్మార్ట్'గా వెతకొచ్చు**



న్యూఢిల్లీ, మార్చి 13: 'టేక్ థర్డ్ ఎగ్జిట్.. అంటూ పాశ్చాత్య దేశాల్లో వినియోగించే పలు పదాలు గూగుల్ వాయిస్ నేవిగేషన్‌ను వినియోగించేవారికి కొంత ఇబ్బందికరంగా ఉంటాయి. ఇకపై ఆ సమస్య ఉండదు. తెలుగులోనూ వాయిస్ నావిగేషన్‌ను వినియోగించుకోవచ్చు. ఈ ఫీచర్‌తో.. డ్రైవింగ్‌లో అచ్చతెలుగులో గూగుల్ మ్యాప్ ద్వారా సూచనలు వినవచ్చు. ఈ సదుపాయాన్ని గూగుల్ ఇండియా మంగళవారం ప్రారంభించింది. ప్రస్తుతం హిందీ సహా.. పలు ఉత్తరాది భాషల్లో ఈ ఫీచర్ అందుబాటులో ఉండగా.. తాజాగా దక్షిణాదిలోని తెలుగు, తమిళం, కన్నడ, మలయాళంతోపాటు.. బెంగాలీ, గుజరాతీ భాషలు గూగుల్ మ్యాప్స్‌లో అందుబాటులోకి వచ్చాయి. దీంతోపాటు.. 'ప్లస్ కోడ్'ను పరిచయం చేశారు. చాట బారెడు సైజులో ఉండే ప్రాంతాల పేర్లను ఆల్ఫా-న్యూమరిక్ (ఆంగ్ల అక్షరాలు - అంకెలు) రూపంలోకి తీసుకువచ్చారు. ఈ కోడ్‌లోని తొలి నాలుగు అక్షరాలు.. సంబంధిత ప్రాంతం పేరులోని మొదటి నాలుగు అక్షరాలు అని గూగుల్ మ్యాప్స్ డైరెక్టర్ సురేన్ రుహెలా తెలిపారు. మిగతా అక్షరాలు, అంకెలు సమీప ప్రాంతాలు, పట్టణాలు, నగరాలను సూచిస్తాయన్నారు. "గూగుల్ మ్యాప్స్‌లో భారత్‌లోని చాలా ప్రాంతాలను ఇంకా గుర్తించాల్సి ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో మ్యాప్స్ వాడాలనుకునే వారికి కొన్ని ప్రాంతాలకు రూట్‌మ్యాప్ దొరకడం లేదు. ఇలాంటి పరిస్థితులను అధిగమించేందుకు 'స్మార్ట్ అడ్రస్ సెర్చ్' ఫీచర్‌ను అందుబాటులోకి తెచ్చాం. పలు దేశాల్లో ఈ వ్యవస్థ ఉంది. దీని వల్ల.. యూజర్లకు వారు ఎంపిక చేసుకున్న ప్రాంతాలకు కచ్చితత్వంతో మార్గం చూపలేకపోయినా.. పేరున్న సమీప ప్రాంతాలకు చేరుకునే వెసులుబాటు ఉంటుంది" అని ఆయన వివరించారు.

అమెరికా విదేశాంగ మంత్రిపై ట్రంప్ వేటు

» **ఆయన స్థానంలో ఇంటెలిజెన్స్ చీఫ్ నియామకం**



పాంపియో



గినా హాస్పెల్

వాషింగ్టన్, మార్చి 13: అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మంగళవారం మరో షాకింగ్ నిర్ణయం తీసుకున్నారు. విదేశాంగ శాఖ మంత్రి రెక్స్ టిలర్సన్‌ను ఆ పదవి నుంచి తొలగించారు. ఉత్తర కొరియాతో కీలకమైన చర్చలకు ముందు ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం సంచలనం సృష్టిస్తోంది. కొంత కాలంగా టిలర్సన్, ట్రంప్ మధ్య ఏర్పడ్డ విభేదాలే ఇందుకు కారణమని తెలుస్తోంది. కొత్త విదేశాంగ మంత్రిగా అమెరికా నిఘా సంస్థ (సీఐఏ) డైరెక్టర్ మైక్ పాంపియోను నియమిస్తున్నట్లు ట్రంప్ ట్విటర్‌లో తెలిపారు. ప్రస్తుతం సీఐఏ డిప్యూటీ డైరెక్టర్‌గా ఉన్న గినా హాస్పెల్‌ను ఆ సంస్థ కొత్త డైరెక్టర్‌గా ప్రకటించారు. సీఐఏ చీఫ్‌గా ఒక మహిళను నియమించడం ఇదే తొలిసారి. సీఐఏ చీఫ్‌గా ఒక మహిళను నియమించడం ఇదే తొలిసారి.

నలుగురిపై ఎన్ఐఏ చార్జిషీట్

తెలంగాణ, తమిళనాడులో ఐఎస్ శిబిరాలు నిర్వహించినందుకు..

న్యూఢిల్లీ, మార్చి 13: తెలంగాణ, తమిళనాడులో ఐఎస్ ఉగ్రవాద సంస్థ తరపున పని చేస్తున్నారన్న ఆరోపణలపై నలుగురు వ్యక్తులపై ఎన్ఐఏ మంగళవారం చార్జిషీటు దాఖలు చేసింది. భారత సంతతికి చెందిన సింగపూర్ పౌరుడు హజా ఫకురుద్దీన్, ఖాజా మొయిద్దీన్, షకుల్ హమీద్, అన్సర్ మీరన్‌లపై ఐపీసీ, ఉగ్రవాద నిరోధక చట్టంలోని పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. తమిళనాడుకు చెందిన 8 మంది, తెలంగాణకు చెందిన ఒక వ్యక్తి ఐఎస్ కార్యకలాపాలకు సహకరిస్తున్నారని కేంద్ర హోం శాఖకు సమాచారం అందింది. దీనిపై దర్యాప్తు జరపాలన్న ఆదేశాలపై గత ఏడాది జనవరిలో ఎన్ఐఏ కేసు నమోదు చేసింది. ప్రధాన నిందితుడు ఫకురుద్దీన్ నిధుల సేకరణ కోసం, కొత్తవారిని ఐఎస్‌లో చేర్చడానికి తమిళనాడులో పలుచోట్ల రహస్య సమావేశాలను నిర్వహించాడని ఎన్ఐఏ పేర్కొంది. మరో ముగ్గురు వ్యక్తులు మసూద్ అసరుద్దీన్, సాదిఖ్ బాషా, నోమన్ జమీల్ పాత్రపై దర్యాప్తు చేస్తున్నామని ఎన్ఐఏ తెలిపింది.

విదేశీ లాయర్లకు భారత్‌లో నో ఎంట్రీ: సుప్రీం

న్యూఢిల్లీ, మార్చి 13: విదేశీ న్యాయ సంస్థలకు, లాయర్లకు భారత్‌లో ప్రవేశం లేదని, ఇక్కడికొచ్చి ఆఫీసులు పెట్టి, భారతీయ న్యాయస్థానాల్లో వాదించడానికి అనుమతి ఇవ్వబోమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అయితే వారు ఏదేనా ఓ కేసుకు సంబంధించి తమ క్లయింట్‌లకు- భారత్ వచ్చి- న్యాయసలహా ఇచ్చి వెళ్లిపోవచ్చని (ఫ్లై ఇన్- ఫ్లై ఔట్)- వివరించింది. అంతర్జాతీయ వివాదాలకు సంబంధించి, తమ దేశ చట్టాలను ఇక్కడి లాయర్లకో లేక తమ కక్షిదారులకో వివరించడమే తప్ప ఇక్కడికొచ్చి ప్రాక్టీసు పెట్టుకోడానికి వీల్లేదని తేల్చిచెప్పింది. కేవలం పరిమితమైన అర్థంలోనే ఈ ఫ్లై ఇన్- ఫ్లై ఔట్ వర్తిస్తుందని వెల్లడించింది.

నేపాల్ అధ్యక్షురాలిగా రెండోసారి విద్యాదేవి



ఖాట్మండు, మార్చి 13: నేపాల్ అధ్యక్షురాలిగా విద్యాదేవి భండారి రెండోసారి ఎన్నికయ్యారు. నేపాల్ అధ్యక్ష పదవికి మంగళవారం జరిగిన ఎన్నికల్లో నేపాలీ కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మీరాయిపై వామపక్ష కూటమి సీపీఎన్ (యూఎంఎల్), సీపీఎన్(మావోయిస్టు) అభ్యర్థి విద్యాదేవి భండారి భారీ ఆధిక్యంతో గెలుపొందారు. ఈ ఎన్నికల్లో వామపక్షాల తరపున ఫెడరల్ పార్లమెంటు నుంచి 213మంది, ప్రాంతీయ అసెంబ్లీ నుంచి 351మంది చట్టసభ్యులు విద్యాదేవి భండారీకి ఓటేశారు. నేపాలీ కాంగ్రెస్ తరపున పార్లమెంటు నుంచి 76మంది, ప్రాంతీయ అసెంబ్లీల నుంచి 113మంది చట్టసభ్యులు కుమారి లక్ష్మీరాయికి ఓటేశారు. సంఘీయ సమాజ్‌వాదీ ఫోరమ్-నేపాల్, ఇతర చిన్న పార్టీలు కూడా విద్యాదేవికే మద్దతు పలకడంతో అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు.

సౌదీలో టూరిజానికి ముస్లిమేతరులకు అనుమతి

రియాద్, మార్చి 13: తమ దేశంలోని జెద్దా, రియాద్, మదాయిన్ సలేహ్ వంటి చారిత్రక స్థలాలను సందర్శించేందుకు ముస్లిమేతర టూరిస్టులను అనుమతిస్తామని సౌదీ అరేబియా తెలిపింది. కొన్ని షరతులు, నిబంధనలకు లోబడి ముస్లిమేతరులకు వీసాలిస్తామని సౌదీ అరేబియా పేర్కొంది. అయితే ముస్లిమేతర సందర్శకులను ఎట్టి పరిస్థితులలో పవిత్ర మక్కా, మదీనాలకు అనుమతించబోమని సౌదీ స్పష్టం చేసింది.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd., printed at Aamoda Press, H.No.5-9-287/10 & 11, Plot No. 53 & 54, Prasanth Towers, Rajeev Gandhi Nagar, Moosapet, Balanagar (Mandal), Kukatpally Municipality, Ranga Reddy District and Published at Plot No.76, Ashwini Layout, Huda Heights, Road No.70, Jubilee Hills, Hyderabad-500033. Editor: K. Srinivas. Fax No. 23558288, Phone No: 23558233 / 44 / 55, Regd. No.H/HD 674, RNI No.44903 / 86. Managing Director: Vemuri Radha Krishna, Founder: K.L.N.Prasad.